


THE LARGEST CIRCULATED TELUGU WEEKLY
స్వాతి
ESTABLISHED 1984
₹20
5.1.2018
సపరివార పత్రిక
2018
క్యాలెండర్ ఉచితం
B.K.S. Varma



చెప్పితే అర్థం కావు,
సువాసన మరువలేము
AVT
GOLD
cup
PREMIUM
dust tea
COLOUR
TASTE
STRENGTH
100% ASSAM BLEND
100% ASSAM
FREE
WORTH ₹30
WITH EVERY 250g PACK
25,000 టీ కప్పుల
రుచి చూసి
తెలుసుకొనబడింది
*Limited period offer



www.dwarakatirumala.org eo_dwarakatirumala@yahoo.co.in

శ్రీ వేంకటేశ్వరస్వామి వారు (ద్వయమూర్తులు)

శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానము (చిన్న తిరుపతి) ద్వారకాతిరుమల, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్

Sri Venkateswara Swamy Vari Devastanam (Chinna Tirupathi) Dwaraka Tirumala, West Godavari Dist., A.P. : Ph: 08829-271469, 271427, 271436

THE LARGEST CIRCULATED TELUGU WEEKLY

స్వాతి

సచిత్ర వారపత్రిక

FOUNDER PROPRIETOR EDITOR : VEMURI BALARAM

2018 HAPPY NEW YEAR

ESTABLISHED 1984 | సంపుటి 34 | 5.1.2018 | సంచిక 27

అనిల్ బిల్డింగ్స్ సూర్యారావుపేట పోస్ట్ బాక్స్ 339 విజయవాడ 520 002



పాఠక దేవుళ్ళకు నమస్కారం

మీ కృషి, పట్టుదల
మీ మాట, చేత
నీతి, నిజాయితీ
ప్రేమ, వాత్సల్యం
అన్నీ మీ బాటే
అదే మీ విజయపంథా
మీ బంగారపు అడుగుజాడలలో
నడిచేవారెందరో!
మీ మార్గదర్శకత్వంలో
మీ వెంటవుండే వారికి
మీకు, మీ కుటుంబసభ్యులకు
నూతన సంవత్సర శుభాకాంక్షలు

మీ
వేమూరి బలరామ్

ముఖచిత్రం : కనులు కనులు కలిసిన వేళ చిత్రకారుడు : బి.కె.ఎస్.వర్మ

చందాను www.swatipublications.com వెబ్‌సైట్ ద్వారా చెల్లించవచ్చు
E-mail: advtswati@gmail.com swativja@eth.net

విడిప్రతి ₹20 12 నెలలకు ₹1076
విదేశాలకు సంవత్సర చందా (ఎయిర్ మెయిల్) ₹6666 (100 డాలర్లు)

Editor : VEMURI BALARAM Swati Publications Anil Buildings Suryaraopet Vijayawada 520 002 Printed and Published by the owner VEMURI BALARAM

Printed at Anil Swati Press Autonagar Vijayawada Cover at Kala Jyothi Process Pvt.Ltd., Hyderabad

Tel.: (0866) 243 1862 243 4017 Advt. 243 1233 Mktg. 243 3938 Fax: 0866-243 0433



ఏకపీఠంపై శ్రీ బాలపార్వతీ సమేత శ్రీ జలధీశ్వరస్వామి ఘంటసాల

521 133 కృష్ణాజిల్లా A.P.

జలం జీవులకు ప్రాణాధారం. దేహాన్ని పరిశుద్ధం చేసేదీ, ఆరోగ్యాన్నిచ్చేదీ, ఆయుష్షును పెంచేదీ జలమే. జలంనుంచి జనించి జలధీశ్వరునిగా భక్తులచే పూజలందుకుంటున్న కృష్ణా జిల్లా ఘంటసాలలోని శ్రీ బాలపార్వతీ సమేత శ్రీ జలధీశ్వర స్వామిని దర్శించండి. ఆరోగ్యవంతులుకండి.

జయ జయ శ్రీ జలధీశ్వరస్వామివారికి జలమంటే ఇష్టం. కాసిన్ని నీళ్ళతో ఆయన్ని అభిషేకిస్తే చాలు, తృప్తిపడి కరుణతో మన శరీరంలో వున్న వ్యాధులన్నింటినీ ఆయన కడిగేస్తాడు. భక్తులు అభిషేకించిన నీరే తీర్థమై, ఆ తీర్థమే మహౌషధమై, సర్వరోగాలను హరించివేస్తుంది.ఆరోగ్యవంతుల్ని చేస్తుంది.

ఈ స్వామి ఆరోగ్యప్రదాత. శ్రీ జలధీశ్వరస్వామికి మూడు ప్రదక్షిణలు చేసి అభిషేక తీర్థాన్ని సేవిస్తే, సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది. ఎందరో భక్తులకు అనుభవైకవేద్యమది. ఏక పీఠంపై వెలసిన శ్రీ బాలపార్వతీ సమేత శ్రీ జలధీశ్వర స్వామి విశిష్టత ఇది.

సతీసమేతంగా కొలువైన నవగ్రహ మండపం ఇక్కడి ప్రత్యేకత. ఒకే ఆవరణలో తన కుమారులైన విఘ్నేశ్వర సుబ్రహ్మణ్యేశ్వరులతో శ్రీ బాలపార్వతీ సమేత శ్రీ జలధీశ్వరస్వామి దర్శనభాగ్యం, భక్తుల పాలిటి మహద్భాగ్యం.

ఇక్కడి సుబ్రహ్మణ్యస్వామికి సుబ్రహ్మణ్యషష్ఠినాడు విశేషమైన పూజలు జరుగుతాయి. గ్రహానుగ్రహంకోసం, గ్రహ దోషాలను పోగొట్టుకోదలచినవారు ఈ సతీసమేత నవగ్రహాలను వ్యక్తిగతంగా ఆరాధిస్తే, అత్యంత త్వరగా తమ సమస్యలన్నింటినుండి బయటపడతారు.

బస్సు మార్గం : విజయవాడ నుంచి ఘంటసాలకు (ఉయ్యూరు, కూచిపూడిల మీదుగా) దూరం 40 మైళ్ళు.
మోపిదేవి నుంచి ఘంటసాలకు - 8 మైళ్ళు, కూచిపూడి నుంచి ఘంటసాలకు - 8 మైళ్ళు.

సమగ్ర సమాచారంకోసం సెల్ : 99494 92410 E-mail: jaladheeswara@gmail.com

ఆరోగ్యప్రదాతా! జలధీశ్వరా! పాహిమాం రక్షమాం!



అత్యధిక సర్క్యులేషన్‌గల ఏకైక తెలుగు వారపత్రిక

22.12.2017

ప్రతి గురువారాన్ని 'స్వాతి' వారంగా చేసిన స్వాతి సపరివార పత్రిక సంపాదకులు శ్రీ బలరామ్‌గారు అభినందనీయులు. కథలన్నీ బాగుంటాయి.

స్వాతి ఎవరింట్లో ఉంటుందో ఆ ఇల్లు ఒక సరస్వతీదేవి నిలయం. ఒక రమణీయ, గమనీయ భావనను స్వాతి మాకు కల్పిస్తోంది.

దశాబ్దాల తరబడి చేస్తున్న ఈ సాహితీ సేవ నిరంతరం కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాను. పేరులోనే సరస్వతిని కలిగివున్న స్వాతికి నిండునూరేళ్ళు.

పి.వి.డి.ఎస్.ప్రకాష్ సికింద్రాబాద్

'సత్యాన్వేషణ' శీర్షికలో ఎన్నో తెలియని, తెలుసుకోవాల్సిన మంచి విషయాలు తెలియజేస్తున్నది.

'మనిషిలో మనిషి', 'అఆఇఈ', 'జై భారత్' సీరియల్స్ బాగున్నాయి.

ఎన్.ఎస్.బి.బోస్ విశాఖపట్నం

ఉత్తరాఖండ్‌లో మా అభిమాన నటుడు రజనీ చేసే వార్షిక యాత్ర గురించి 'ఆధ్యాత్మిక అవతారంలో రజనీకాంత్' ఆర్టికల్‌లో తెలుసుకున్నాం.

'స్టార్ హంట్', 'వ్యక్తిగత వికాసం' కథలు చాలా బాగున్నాయి.

'జై భారత్', 'అఆఇఈ', 'మనిషిలో మనిషి', 'వసంతసేనా చారుదత్తం' సీరియల్స్ ఆసక్తికరంగా ఉన్నాయి.

జి.వి.మురళీమోహన్ ముచ్చుమిల్లి

మీరు ఇతరులను అవమానిస్తే ఆ అవమానమే మిమ్మల్ని శిక్షిస్తుంది.

సుఖంగాని, దుఃఖంగానీ మీకు మీరే సంపాదించుకున్నదే ఎవ్వరినీ దూషించకండి, ఇతరులపై నిందలు వేయకండి అంటూ 'శాంతి మార్గం' సంపాదకీయం ద్వారా మంచి విషయాలను నేర్పించారు. అభినందనలు.

రక్తహీనతకు గురిఅయ్యే పిల్లలను గుర్తించేలా తల్లిదండ్రులకు అమూల్యమైన వివరాలను 'ఐరన్‌బేబీలు' ఫీచర్ ద్వారా తెలిపారు.

డా॥ శివభూషణం కర్నూలు

స్పెషల్ ఫీచర్ చదివిన తరువాత అక్క ఒక వరమని తెలిసింది.

'ఐరన్‌లోపం' అనేది ఒక అనారోగ్య సూచిక అని 'ఐరన్ బేబీలు' ఫీచర్ చదివాక తెలుసుకున్నాం.

'ఈ శీర్షిక మీదే', 'B హ్యాపీ' శీర్షికలో జోక్స్ బాగా నవ్విస్తున్నాయి.

ఎస్.వి.ఆర్.ఆంజనేయులు హైదరాబాద్

వచ్చేవారం స్పెషల్

గుండె మార్పిడికి 50 ఏళ్ళు

'నా ఆయుష్షుకూడా పోసుకుని...' కథ చదివాం. కామెడీగా వుంది.

'ఎవరికైనా అక్క ఒక వరం' శీర్షిక బాగుంది. తోడునీడగా, తొలి గురువుగా, రక్షణ కవచంలా అక్కను ఉపయోగించుకోవచ్చు అని- అక్క పాత్ర గురించి చక్కగా తెలియజేశారు.

బి.రాజేశ్వర్ నిర్మల్

'ఆధ్యాత్మిక అవతారంలో రజనీకాంత్'- వీరు స్వతహాగా రాఘవేంద్ర స్వామి భక్తుడని, తన మిత్రుడి హరి ద్వారా, క్రియాయోగ సాధనకు ఏ విధంగా ఉపక్రమించారో తెలిపారు.

ఆర్.రఘుభీర్‌సింగ్ ఏలూరు

ఇది మంచి సమయం

28.12.2017 నుండి 3.1.2018 వరకు శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు, పుష్యమాసం, శుక్లపక్షం.

28.12.2017 గురువారం
తిథి: దశమి రా. 12.17 వరకు
నక్షత్రం: అశ్విని రా. 12.38 వరకు
వర్జ్యం:రా.8.48 నుండి 10.20 వరకు
దుర్ముహూర్తం : ప. 10.03-10.47 వరకు. మ. 2.29-3.13 వరకు
రాహుకాలం: మ. 1.17 నుండి 2.39 వరకు
మంచి సమయం: ప. 8.40 నుండి 9.30 వరకు
సూర్యోదయం: 6.32కి
సూర్యాస్తమయం: 5.36కి

29.12.2017 శుక్రవారం
తిథి: ఏకాదశి రా. 9.54 వరకు
నక్షత్రం: భరణి రా. 10.56 వరకు
వర్జ్యం: ప.9.34 నుండి 11.03 వరకు
దుర్ముహూర్తం: ప.8.32 నుండి 9.17 వరకు. మ. 12.14-12.59 వరకు
రాహుకాలం: ప.10.31-11.54 వరకు
మంచి సమయం: లేదు
సూర్యోదయం: 6.33కి
సూర్యాస్తమయం: 5.37కి

30.12.2017 శనివారం
తిథి: ద్వాదశి సా. 6.55 వరకు
నక్షత్రం: కృత్తిక రా. 8.38 వరకు
వర్జ్యం: ప. 9.47 నుండి 11.14 వరకు
దుర్ముహూర్తం: ఉ.6.18-7.48 వరకు
రాహుకాలం: ప. 9.06-10.29 వరకు
మంచి సమయం: లేదు
సూర్యోదయం: 6.33కి
సూర్యాస్తమయం: 5.37కి

31.12.2017 ఆదివారం
తిథి: త్రయోదశి మ. 3.29 వరకు
నక్షత్రం: రోహిణి సా. 5.53 వరకు
వర్జ్యం: ప. 10.48 నుండి 12.13 వరకు. రా. 10.47 నుండి 12.11 వరకు
దుర్ముహూర్తం : సా.3.57-4.41 వరకు
రాహుకాలం: సా. 4.01-5.26 వరకు
మంచి సమయం: ఉ. 7.35 నుండి 8.35 వరకు
సూర్యోదయం: 6.34కి
సూర్యాస్తమయం: 5.38కి

1.1.2018 సోమవారం
తిథి: చతుర్దశి ప. 11.45 వరకు
నక్షత్రం: మృగశిర మ. 2.53 వరకు
వర్జ్యం: రా.10.12 నుండి 11.36 వరకు
దుర్ముహూర్తం : మ. 12.28 నుండి 1.12 వరకు. మ. 2.41-3.25 వరకు
రాహుకాలం: ఉ. 7.59-9.21 వరకు
మంచి సమయం: ప. 10.40 నుండి 11.00 వరకు
సూర్యోదయం: 6.34కి
సూర్యాస్తమయం: 5.38కి

2.1.2018 మంగళవారం
తిథి: పూర్ణిమ ఉ. 7.54 వరకు. బహుళ పాడ్యమి తె. 4.08 వరకు
నక్షత్రం: ఆర్ద్ర ప. 11.47 వరకు
వర్జ్యం : రా. 10.17-11.41 వరకు
దుర్ముహూర్తం: ప. 8.48 నుండి 9.32 వరకు. రా. 10.49-11.33 వరకు
రాహుకాలం: మ.2.52-4.15 వరకు
మంచి సమయం: లేదు
సూర్యోదయం: 6.35కి
సూర్యాస్తమయం: 5.39కి



3.1.2018 బుధవారం
తిథి : విదియ రా. 12.38 వరకు
నక్షత్రం: పునర్వసు ప. 8.48 వరకు. పుష్యమి తె. 6.07 వరకు
వర్జ్యం : ప. 3.54-5.20 వరకు
దుర్ముహూర్తం: ప.11.45-12.29 వరకు
రాహుకాలం: మ. 12.57 నుండి 1.30 వరకు. ఉ. 5.00-5.40 వరకు
మంచి సమయం: ఉ. 5.00 నుండి 5.40 వరకు. ప.9.40-10.30 వరకు
సూర్యోదయం: 6.35కి
సూర్యాస్తమయం: 5.40కి

*ఒకరోజు ఓగు, మరొక రోజు బాగు సహజమే.

క్యాన్సర్‌కు రోబోటిక్ రేడియో సర్జరీ - రేడియేషన్ థెరపీలో అత్యాధునిక పరిజ్ఞానం 'సైబర్‌నైఫ్'

టెక్నాలజీ రంగంలో రాకెట్ వేగంతో మానవాళి ముందుకు దూసుకుపోతోంది. నిన్న ఉన్న పద్ధతులు ఇవ్వాళ, ఇవ్వాళ ఉన్నవి రేపటికి పాతవి అయిపోతున్నాయి. టెక్నాలజీ అన్నా, ఆధునికత అన్నా ఇష్టం ఉన్నవాళ్లు కొత్తదనాన్ని అంది పుచ్చుకోవటంలో పరుగులు పెట్టాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అయినా మానవాళికి అంతు చిక్కని ప్రశ్నలు కొన్ని వెంటాడుతూనే ఉన్నాయి. అలాంటి వాటిలో క్యాన్సర్ ఒక సవాల్ లాంటిది. ఎప్పుడు ఈ కణాలకు సమాధానం చెబుదామా అని నిరంతర పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి, చికిత్సా పద్ధతులలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. ఇప్పుడిప్పుడే వీటిలో కొత్తదనాలతో, ఈ అంతు చిక్కని కణం మీద విజయం సాధించే దిశగా అడుగులు వేస్తున్నాము. అంతు చిక్కకుండా, అంతే లేకుండా విస్తరించే క్యాన్సర్ కణాలను వివిధ చికిత్సల ద్వారా కంట్రోల్ చేయడమే కాకుండా, దుష్ఫలితాలు బాగా తక్కువగా ఉండేటట్లు చూసి, త్వరగా చికిత్సకు ముగింపు పలకడం ఈ కొత్తదనాల ముఖ్య లక్ష్యంగా ఉంటుంది. ఇటువంటి లక్ష్యాలకు, క్యాన్సర్‌కు, రేడియేషన్ థెరపితో సమాధానం చెప్పడానికి వచ్చిన అత్యాధునిక విధానం 'సైబర్‌నైఫ్'.

మనలో చాలా మందికి ఇప్పటికీ క్యాన్సర్ కణానికి కత్తి తగిలితే ఇంకా ఎక్కువ వేగంతో విస్తరిస్తుంది అనే అపోహలు ఉన్నాయి. అదికేవలం అపోహ మాత్రమే అని నిస్సందేహంగా చెప్పవచ్చు. జబ్బు ముదురిన దశలో సర్జరీ చేయించుకున్నప్పుడు ఎటువంటి ఉపయోగంలేని పరిస్థితులలో ఏర్పడిన అనుమానంగా పేర్కొనవచ్చు. తొలి దశలో గుర్తించినప్పుడు క్యాన్సర్ కణాలు ఉన్న భాగాన్ని, చుట్టూ ఉన్న కణజాలాన్ని, లింఫ్‌నోడ్స్‌ను తీసి వేయటం ద్వారా పూర్తిగా నయం చేయడం కూడా సాధ్యం అవుతుంది. అయితే ఇప్పుడు కొన్ని సందర్భాలలో కత్తి కూడా అవసరం లేకుండా సర్జరీ చేయగలగటం ఒక గొప్ప పరిణామంగా చెప్పుకోవచ్చు. మెదడు, వెన్నెముక, ఊపిరితిత్తులు, ప్రోస్టేట్, ప్యాంక్రియాజ్ వంటి భాగాలలో వచ్చిన కణితులను, సర్జరీ చేయటం కష్ట సాధ్యంగా ఉన్నప్పుడు, ఒక్కొక్కసారి క్యాన్సర్ కాని కణితులను కూడా, ఎటువంటి కోత లేకుండా మిస్సైల్ టెక్నాలజీతో సరిసమానమైన పరిజ్ఞానంతో కణితిని మాత్రమే టార్గెట్ చేస్తూ, చుట్టు ఉన్న కణాలను ఏమాత్రం నాశనం చేయకుండా మటుమాయం చేయగలిగే ఈ రేడియేషన్ పద్ధతిని రోబోటిక్ రేడియో సర్జరీ అంటారు. మనిషి ఇచ్చే సూచన లతో క్యాన్సర్ కణాలే లక్ష్యంగా, శరీరంలో ఏభాగానైనా చేరగలిగే ఖచ్చితమైన ట్రీట్‌మెంట్ అందించే ఈ రేడియేషన్ పరికరాన్ని 'సైబర్ నైఫ్' అని అంటారు.

120 సంవత్సరాలకు పైగా చరిత్ర ఉన్న రేడియేషన్‌ను 1896 నుండి క్యాన్సర్ ట్రీట్‌మెంట్‌కు ఉపయోగిస్తూ వస్తున్నారు. మరీ ముఖ్యంగా నోబెల్ బహుమతి గ్రహీత మేరిక్యూరి - పోలోనియం, రేడియమ్ వంటి రేడియో యాక్టివ్ ఎలిమెంట్స్‌ను కనుగొన్నాక ఈ ట్రీట్‌మెంట్ మరింత ప్రాధాన్యత సంతరించుకున్నది. శతాబ్ద కాలంలో ఈ చికిత్సలో ఊహించని మార్పులు, ఆధునికతలు చోటు చేసుకున్నాయి. 1970 కు ముందు X-Ray సహాయంతో 2-D గా ఉండే రేడియేషన్, 1970 తర్వాత CT, MRI తర్వాత 1980 లలో PET వంటి వాటితో 3-D గానే కాకుండా ఇమేజ్ గైడెడ్



సైబర్‌నైఫ్® VSI

రేడియేషన్ థెరపి కూడా ఇవ్వగ లుగుతున్నారు. బ్రాకీథెరపి, స్టీరియో టాక్టిక్ రేడియేషన్, రేడియో ఐసోటోప్ థెరపి, ఇమేజ్ గైడెడ్ రేడియేషన్ (IGRT), వంటి ఎన్నో కొత్త పద్ధతులు ఈ థెరపిలో చోటు చేసుకున్నాయి. అయితే రేడియేషన్‌ను తగిన మోతాదు లో ఇవ్వక పోవటం వలన, క్యాన్సర్ కణం లొంగక పోవటం కాని, మోతాదు ఎక్కువ అయిన సందర్భాలలో ఇతర అవయవాలకు రేడియేషన్ ప్రభావం వలన దుష్ఫలితాలు వచ్చి మరణాలు సంభవించిన సందర్భాలూ ఉన్నాయి. రేడియేషన్ క్యాన్సర్ కణితికే కాకుండా ఇతర అవయవాలకు, కణాలకు సోకినప్పుడు అనేక రకాల సైడ్ ఎఫెక్ట్స్ తలెత్తుతూ ఉంటా యి. వీటిలో కొన్ని తాత్కాలికం అయితే మరికొన్ని శాశ్వతంగా ప్రభావం చూపించేవీ ఉంటాయి.

వాంతులు, వికారం, వాపు, రేడియేషన్ ఇచ్చిన ప్రాంతంలో చర్మం కమిలి పోవటం, సాగే గుణం కోల్పోవటం, నోటిలో పుళ్లు, జుట్టు రాలి పోవటం, వంటివి సాధారణంగా కనిపిస్తాయి. అంటే రేడియేషన్ ఇచ్చిన అవయవం మీద ఆధారపడి ఇలా రకరకాలైన సమస్యలు తలెత్తుతూ ఉంటాయి. ఇవన్నీ రేడియేషన్ తీసుకునేటప్పుడు ప్రక్క భాగాలకు ఆ ప్రభావం ఏర్పడటం వలన తలెత్తేవి. బ్రెస్ట్‌క్యాన్సర్‌కు రేడియేషన్ తీసుకున్నప్పుడు గుండె మీద ప్రభావం పడటం, బ్రెయిన్ ట్యూమర్‌కు ఇచ్చే రేడియేషన్ వలన చురుకుదనం, గుర్తించే శక్తి కోల్పోవటం కూడా జరగవచ్చు. కత్తి అవసరం లేకుండా రేడియేషన్‌తో రేడియో సర్జరీ చేసి కణితిని నిర్మూలించడం ఇప్పుడు పెన్సిల్ బీమ్‌తో, అంటే పాయింటెడ్‌గా మనిషి ఇచ్చే సూచల సహాయంతో రోబోట్ చేయగలుగుతుంది.

సైబర్‌నైఫ్ చేయగలిగే ఈ రోబోటిక్ రేడియో సర్జరీ వలన ఉపయోగాలు ఈ విధంగా ఉంటాయి.

01. 5 లేక 6 వారాలలో ఇచ్చే రేడియో థెరపి, సైబర్‌నైఫ్ సహాయంతో ఒకటి లేక 5 రోజులలోనే పూర్తి చేయవచ్చు.
02. నొప్పి అస్సలు ఉండదు.
03. మత్తుమందు, రేడియేషన్ ఇచ్చేటప్పుడు ఫ్రేమ్ (Frames) అవసరం లేదు.
04. ఊపిరి బిగపట్టాల్సిన అవసరం లేదు.
05. క్యాన్సర్ కణాల మీద మాత్రమే రేడియేషన్ ప్రభావం ఉండటం.
06. ఎటువంటి విశ్రాంతి అవసరం లేదు.
07. శరీరంలో ఎంత చిన్న కణితి ఎక్కడ ఉన్నా ఖచ్చితమైన రేడియేషన్‌ను అందించగల్గటం.
08. కొన్ని సందర్భాలలో సర్జరీ అంటే భయపడే వారికి నిమిషాలలో కోత లేకుండా కణితిని నిర్మూలించగలగడం.
09. క్యాన్సర్ కాని మెనింజియోమాస్, పిట్యూటరి గ్రంధిలోని కణతులు, మెదడులోపల, బయట ఉండే కణతులు, వెన్నెముక మీద వచ్చే కణతులను తొలగించగలగటం.
10. రేడియేషన్‌తో తలెత్తే దుష్ఫలితాలను గణనీయంగా తగ్గించడం లేదా పూర్తిగా లేకుండా చేయగలగటం.

రోగి వయస్సు, క్యాన్సర్ దశ, కణితి గ్రేడింగ్, క్యాన్సర్ కణితి ఉన్న అవయవం మొదలగు అంశాలను బట్టి క్యాన్సర్ ట్రీట్‌మెంట్‌ను అందులో భాగంగా అవసరమయితే కొన్ని సంధర్భాలలో ఈ రోబోటిక్ రేడియో సర్జరీని నిర్ణయించటం జరుగు తుంది. కొన్ని సార్లు క్యాన్సర్ తిరగ బెట్టిన అవయవానికి లేదా వాల్యుమెట్రిక్ మాడ్యులేటెడ్ ఆర్క్ థెరపి (Volumetric Modulated Arc Therapy / VMAT) ఇంకా ఇతర రేడియేషన్ పద్ధతులతో పాటు ఈ సైబర్‌నైఫ్ ట్రీట్‌మెంట్ అవసరం కూడా ఉండవచ్చు.

(సశేషం)

డా. మోహన వంశీ
MS,DNB,FRCS (Edinburg)
MCh(Surg Onco)
Dip. Lap. Surg. (France)
Ph: 9848011421
Kurnool : 08518 273001

గుజరాత్‌లో గుణపాఠాలు

రెండు రాష్ట్రాలలో ఎన్నికలు జరిగాయి. కాని దేశం దృష్టి మొత్తం ఒక్క రాష్ట్రం ఫలితాలమీదే ఉంది. దానినిబట్టే అర్థమవుతుంది. ఆ రాష్ట్రం రాజకీయంగా ఎంత ముఖ్యమో, అంతటి ముఖ్యమయిన రాష్ట్రం గుజరాత్. గుజరాత్ రాష్ట్ర ఎన్నికల ఫలితాలు జాతికి కీలకం అనిపించటానికి కారణాలు అనేకం.

ఆ రాష్ట్రంలో బి.జె.పి. గత ఇరవైరెండు సంవత్సరాలుగా అధికారంలో ఉన్నది. అన్ని సంవత్సరాలు ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆ పార్టీమీద ప్రజలలో వ్యతిరేకత ఏర్పడటం సహజం. కాబట్టి గుజరాత్‌లో ఎటువంటి ఫలితాలు వస్తాయి. బి.జె.పి. ఓడిపోతుందా అనే విషయంమీద ఆసక్తి సర్వత్రా ఉండటం ఒక కారణం.

బి.జె.పి తన విధానాలకు ప్రయోగాత్మక రాష్ట్రంగా గుజరాత్‌ని పేర్కొంటున్నది. రెండు దశాబ్దాలకుపైగా అక్కడి తమ పాలన భారతదేశంలోని రాష్ట్రాలకు కొత్తఅభివృద్ధి నమూనాను అందించిందని,అన్నిరాష్ట్రాల కన్నా అత్యంత అభివృద్ధిచెందినదిగా గుజరాత్‌ని నిలబెట్టామని ఆ పార్టీ గర్వంగా పేర్కొంటుంది.

2014 నాటి ఎన్నికల్లో నరేంద్రమోడీ ప్రచారమంతా గుజరాత్ అభివృద్ధి మోడల్ చుట్టూనే జరిగింది. ఆ అభివృద్ధినే జాతీయస్థాయిలో అమలుచేస్తామని లోక్‌సభ ఎన్నికల సమయంలో నరేంద్రమోడీ చెప్పారు.

కాబట్టి గుజరాత్ ఓటర్ల తీర్పు ఆ నమూనాకు అనుకూలంగా వస్తుందా, ప్రతికూలంగా వస్తుందా అనేది రెండవ అంశం. గుజరాత్ రాష్ట్రం ప్రధాని నరేంద్రమోడీ స్వరాష్ట్రం.

ఆ రాష్ట్రంలోనే నరేంద్రమోడీ తిరస్కరణకు గురైతే ఇక దేశ రాజకీయాలు ఎటువంటి తీవ్రమార్పులకు గురవుతాయోనన్న అంశం ఆధారంగా కూడా అందరి దృష్టి గుజరాత్ ఫలితంమీద పడింది.

ఒక సంవత్సరం క్రితంవరకు గుజరాత్‌లో బిజెపికి పోటీ ఉంటుందని ఎవరూ భావించలేదు. సునాయాసంగా గెలుస్తుందనే భావించారు. 2014 లోక్‌సభ ఎన్నికలలో విజయంతర్వాత వరసగా రాష్ట్రాలను గెలుచుకుంటూ వచ్చింది బిజెపి.

ఉత్తరప్రదేశ్‌లో బిజెపి సాధించిన ఘనవిజయం తర్వాత ఆ పార్టీకి గుజరాత్ గెలుపుమీద సందేహాలు వుండవనుకున్నారు. పైగా గుజరాత్‌లో తమది 150కి పైగా సీట్లుగెల్చుకోవాలన్నది లక్ష్యమంటూ అమిత్ షా ప్రకటించాడు.

అటువంటి గుజరాత్ రాష్ట్రంలో ఒక్కసారిగా పరిస్థితులు మారిపోయాయి. ఎన్నికలు దగ్గరపడుతున్నకొద్దీ బిజెపి గెలుపు సందేహంగా మారటం మొదలుపెట్టింది. మీడియాలో వస్తున్న వార్తలు, ఓటింగ్‌సరళి అంచనాలు బిజెపికి ఆందోళన కలిగించాయి. ఒక్కసారిగా ఉలిక్కిపడిన బిజెపి ఎన్నికల యంత్రాంగం ప్రచారంలో ఎన్నిరకాల ఎత్తుగడలు వెయ్యాలో అన్నీ వేసింది. అమిత్ షా తన పూర్తి కాలం గుజరాత్‌కే కేటాయించాడు. ప్రధాని నరేంద్రమోడీ గుజరాత్‌కి పదిరోజులకుపైగా కేటాయించాల్సివచ్చింది.

కేంద్రమంత్రులు, ఇతర బిజెపి పాలిత రాష్ట్రాల మంత్రులందరినీ రంగంలోకి దించింది. దీనికంతటికీ కారణం గుజరాత్‌లో పెద్దనోట్ల రద్దుపైన, జిఎస్‌టి అమలుపైన తీవ్ర వ్యతిరేకత ఉందన్న వార్తలు రావటం. గుజరాత్ ప్రధానంగా వ్యాపార, వర్తక, పారిశ్రామిక రాష్ట్రం. పలు కీలక పరిశ్రమలు అక్కడే ఉన్నాయి. అటువంటి వర్గాలన్నీ పెద్ద నోట్ల రద్దు, జి.ఎస్.టి.ల దెబ్బకు కుదేలయ్యాయని, అవి కోలుకోవటం కష్టంగా ఉందని, ఉద్యోగాలు పోయాయని వరసగా వార్తలు వచ్చాయి.

ఇంతకాలం బి.జె.పి.తో అంటకాగిన ఆ వర్గాలన్నీ ఒక్కసారిగా బి.జె.పి.ని దెబ్బతీసేందుకు సిద్ధంగా ఉన్నాయని ఎన్నికల సర్వేలు చేసినవారు సూత్రీకరించారు. వీటికితోడుగా గుజరాత్‌లో పటేళ్ళ రిజర్వేషన్ ఉద్యమం తీవ్రమైంది. తమకు రిజర్వేషన్‌లు కల్పిస్తామని 2012లో వాగ్దానం చేసి మోసంచేసిన బి.జె.పి.ని ఓడించాలన్న పిలుపు పటేళ్ళ రిజర్వేషన్ ఉద్యమ నేత హార్దిక్ పటేల్ ఇచ్చాడు.

పటేళ్ళ సామాజిక వర్గంలోని యువకులు అంతా బి.జె.పి.కి 'మా సత్తా ఏమిటో చూపిస్తాం' అంటూ బహిరంగంగానే ప్రకటించారు. కొందరు గో సంరక్షకులు చేసిన హడావుడి, హింసాకాండ కూడా బి.జె.పి. మెడకుచుట్టుకుంది. దళితులమీద జరిగిన దాడులకు ప్రతిగా జిగ్నేష్ మేవానీ అనే యువనేత బి.జె.పి. వ్యతిరేక ఉద్యమం ప్రారంభించాడు. దీనితో దళిత వర్గాల నుండి ఆత్మగౌరవం వినాదం మొదలైంది.

ఇన్నిరకాల వ్యతిరేకతల మధ్య ఎన్నికల బరిలోకి దిగింది బి.జె.పి. అధికార పార్టీమీద పెరుగుతున్న వ్యతిరేకతను తమకు అనుకూలంగా మార్చుకోగలిగింది కాంగ్రెస్. క్షేత్రస్థాయిలో పరిస్థితులు అనుకూలంగా మారుతున్నకొద్దీ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీలో కొత్త ఉత్సాహం వచ్చింది.

ఒక రకంగా ప్రధాని నరేంద్రమోడీ అంతటివాడిలో ఓటమి భయం కనిపించింది. ఇక గుజరాత్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయం అనుకున్నారు. ఎన్నికలు ముగిసినతర్వాత వెలువడిన ఎగ్జిట్ పోల్స్ అన్నీ బి.జె.పి. గెలుపును సూచించాయి. 110 స్థానాలకు తగ్గవనే ఆ నిపుణులు అన్నారు.

ఆ అంచనాలను ప్రశ్నిస్తూనే మరోవైపు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల టాంపరింగ్ పాటను కాంగ్రెస్ ఎత్తుకుంది. దీనితో కాంగ్రెస్‌ఓటమిని అంగీకరిస్తున్నదని, ఆ ఓటమి భారాన్ని అంగీకరించలేక ఇ.వి.ఎమ్.లను దోషులుగా నిలిపే ఎత్తుగడవేస్తున్నదని మీడియా ప్రచారం చేసింది. అయితే చివరికి కౌంటింగ్‌మొదలై, గెలుపు ఓటములు అటూ ఇటుగా మారుతూ వచ్చి చివరికి అతికష్టంమీద బిజెపి గెలుపు సాధించినట్టు స్పష్టమవటంతో బి.జె.పి.కి హమ్మయ్య అనుకోగల్గింది. అంచనాలన్నింటిని తారుమారు చేస్తూ గుజరాత్ ఓటర్లు బి.జె.పి.కి ఇచ్చింది వందకన్నా తక్కువ.

2012 ఎన్నికల్లో బిజెపి గెలుచుకున్న సీట్లు 116. 2014 లోక్‌సభ ఎన్నికల ఫలితాల ప్రకారం బిజెపికి 165 సీట్లలో మెజారిటీ వచ్చింది.

ప్రతిపక్ష కాంగ్రెస్‌కి ఒక్క ఎమ్.పి. సీటు నాడు దక్కలేదు. 2017 శాసనసభ ఎన్నికలు వచ్చేసరికి కాంగ్రెస్ డెబ్బైఏడు సీట్లు సొంతగా గెలుచుకుంది. వారి మద్దతుతో గెలిచిన స్వతంత్రులను కలుపుకుంటే కాంగ్రెస్ బలం ఎనభై సీట్లు.

పలు రాష్ట్రాల్లో, పలుదఫాలుగా ఓటమి పాలవుతున్న కాంగ్రెస్‌కి గుజరాతీ ఓటర్ల మద్దతు కొండంత బలం ఇచ్చింది.



ఏ ఒక్క ఎన్నికలో పార్టీని గెలిపించలేదన్న ముద్రను భరిస్తున్న రాహుల్‌గాంధీకి తాను బలవంతుడనే అన్న నమ్మకం కల్గించాయి ఈ ఫలితాలు.

బి.జె.పి. వరసగా ఆరవసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. హిమాచల్‌ప్రదేశ్‌ని కాంగ్రెస్ నుండి కైవసం చేసుకుంది. కాంగ్రెస్‌ని కేవలం నాలుగు రాష్ట్రాలకే పరిమితం చెయ్యగలిగింది. కాని కాంగ్రెస్ పార్టీకి మాత్రం నైతిక బలం దక్కిందంటూ సంబరాలు చేసుకునే అవకాశం దక్కింది.

జాగ్రత్తగా ప్రచారం చేస్తే రాజస్థాన్‌లో అధికారం చేపట్టగలమని ఆ పార్టీ అనుకోగలిగింది.

తమ తప్పిదాలు ఏమిటో తెలుసుకోవాల్సిన అవసరం వుందని బిజెపి అంగీకరించకతప్పలేదు. కాని వాస్తవంలో గుజరాత్ ఫలితాలను అంత తేలికగా విశ్లేషించలేం. గుజరాతీ ఓటర్ల తీర్పు విలక్షణంగా, అంచనాలకు అతీతంగా ఉంది.బి.జె.పికి 49.1 శాతం ఓట్లు వచ్చాయి. గతంలో ఏ పార్టీకి అంత శాతం ఓట్లు రాలేదు. కాని దాదాపు పదిహేడు సీట్లు కోల్పోయింది.

కాంగ్రెస్‌కి 2012కన్నా ఓట్లశాతం పెరిగింది 1.8 శాతంమాత్రమే. అయినా ఆ పార్టీకి డెబ్బైఏడు సీట్లు దక్కాయి.ఇది ఈ ఎన్నికల ఫలితాలలోని విచిత్రం.

గుజరాత్‌లో కాంగ్రెస్ సంస్థాపరంగా బలపడిందనికాని, బిజెపి సిద్ధాంతపరంగా ఓడిందని కాని అనేందుకు వీలులేదు. పట్టణ ప్రాంతాలలో ఉన్న 53 నియోజక వర్గాలలో 45 నియోజక వర్గాలు బి.జె.పి. ఖాతాలోనే పడ్డాయి.

నరేంద్రమోడీ ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో సామాజికవర్గ విభేదాలు తొలగిపోయి, అందరి దృష్టి ఆర్థికాభివృద్ధివైపు మళ్ళించగలిగాడు. దాని ఫలితమే పట్టణాల ఓటర్లు ఇచ్చిన బిజెపి అనుకూల తీర్పు.

రిజర్వేషన్ల ఉద్యమంతో అట్టుడికిన పటేల్ సామాజిక వర్గ ఆధిక్యత కలిగిన ప్రాంతాలలో కూడా బిజెపి గెలిచింది. ఆర్థికపరమైన అంశాల ఆధారంగా బిజెపికి ఎటువంటి ఓటమి ఎదురవలేదు.

కాని వ్యవసాయరంగ సంక్షోభం, గ్రామీణ ఓటర్ల వ్యతిరేకత బి.జె.పి.కి నష్టం కలిగించింది. వ్యవసాయదారులు, కిందిస్థాయి ఓటర్లు సామాజిక వర్గ అంశాలకు ఎంతగానో ప్రభావితం అయ్యారు.

పటేళ్ళ రిజర్వేషన్ అంశం గ్రామీణ ప్రాంతంలో ప్రభావితం చూపించింది. జిగ్నేష్ మేవానీ లేవనెత్తిన దళిత ఆత్మగౌరవ ఉద్యమ ప్రభావం కాంగ్రెస్‌కి అనుకూలమైంది. బి.సి. వర్గాల ప్రయోజనాలకోసం ఆలస్యంగా రంగంలోకి వచ్చినా అల్పేష్ ఠాకూర్ కూడా ప్రభావితం చెయ్యగలిగాడు.

ఆ ముగ్గురు యువవీరులు నడిపిన ఉద్యమమే కాంగ్రెస్‌కి చాలావరకు కలిసివచ్చింది. కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా గుజరాత్‌లో బలపడలేదు.

ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలముగా కాక బి.జె.పి.కి వ్యతిరేకంగా మాత్రమే ఓటు వేశారు. అందుకు సాక్ష్యం గత ఇరవైరెండేళ్ళుగా ప్రతిపక్షంలో ఉండి కాంగ్రెస్‌ను నడిపిస్తున్న ముఖ్య నాయకులు శక్తిసింహ్‌గోహిల్, అర్జున్‌భాయ్ మోద్ వాడియా,సిద్ధార్థ పటేల్, తుషార్ చౌదరీలు ఓడిపోవటం.

ఆ నలుగురు నాలుగు కీలక సామాజిక వర్గాలకు ప్రతినిధులు. రిజర్వేషన్ల ఉద్యమానికి మద్దతునిచ్చిన వారు. అయినా ప్రజలు వారిని విశ్వసించలేదు.

కొత్త తరం నేతలు, పార్టీలకు అతీతంగా ఉద్యమాలు చేసిన వారివెంటే ఓటర్లు నడిచారు. అయితే అందులో పటేళ్ళ ఉద్యమంలో కనిపించిన ఉధృతి, ఓట్లు వెయ్యటంలో కనిపించలేదు.

పటేళ్ళ ఓట్లు బిజెపివైపుకే పడ్డాయి. రేపు ఏదైనా కారణంతో ఆ ముగ్గురు యువనేతలు కాంగ్రెస్ పార్టీకి దూరమయితే గుజరాత్‌లో కాంగ్రెస్ పరిస్థితి మళ్ళీ మొదటికి వస్తుంది.

- అతికష్టంమీద బి.జె.పి. గెలుపు
- కాంగ్రెస్‌కి కలిసివచ్చిన సామాజిక అంశాలు
- పెద్దనోట్ల రద్దు, జి.ఎస్.టి.లకు ఆమోదం
- ఫలించిన బి.జె.పి. పోల్ మేనేజ్‌మెంట్

బి.జె.పి.కి కలిసివచ్చిన అంశం బలమైన సంస్థాగత ఏర్పాటు.బూత్ స్థాయినుండి చురుకుగా వ్యవహరించే కార్యకర్తల వ్యవస్థ బి.జె.పి.కి ఉంది. ఓటింగ్ రోజు కీలకపాత్ర పోషించేది ఈ కార్యకర్తలే. అటువంటి వ్యవస్థాగత లోపం కాంగ్రెస్‌కి కొన్ని సీట్లు పోగొట్టింది. బిజెపికి అనుబంధంగా పనిచేస్తున్న సామాజిక సేవా సంస్థలు పోషించిన పాత్ర తిరుగులేనిది.

'వనవాసి కళ్యాణ్' అనే సంస్థ గిరిజనుల మధ్య పలు దశాబ్దాలుగా పనిచేస్తున్నది. విద్యారంగంలో శిశు విద్యామందిర్, 'సరస్వతీ విద్యామందిర్'లు విస్తృతంగా నిర్మించగలిగారు. ఇది పూర్తిగా క్రైస్తవ ప్రచార సంస్థలను నిలువరించే యత్నం.

దళితులు, గిరిజనుల మతమార్పిడులను విజయవంతంగా అడ్డుకోగలిగాయి ఈ సంస్థలు. హిందూ సమాజంతోనే తమ భవిష్యత్తు అన్న నమ్మకాన్ని అణగారిన వర్గాలలో కలిపించగలిగాయి.

విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాలలో వారికి దక్కాల్సిన అవకాశాలు దక్కేలా చెయ్యటంలో ఆ సేవా సంస్థల పాత్ర ఉంది. ఫలితంగా రాజస్థాన్, మహారాష్ట్రలకు సరిహద్దుగా ఉన్న ప్రాంతాలలోని ఎస్‌సి,ఎస్‌టి వర్గాలు బిజెపికి అనుకూలంగా నిలిచాయి.

గుజరాత్ తర్వాత జరగాల్సిన మిగిలిన రాష్ట్రాల్లో కర్ణాటక మినహా మిగిలినవన్నీ బిజెపి పాలిత రాష్ట్రాలు. ఆ యా రాష్ట్రప్రభుత్వాలమీద కొద్దో గొప్పో ప్రజా వ్యతిరేకత ఉండకపోదు. మరో పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దాని వైఫల్యాలను ఎత్తిచూపుతూ ఎన్నికల్లో ప్రచారం చెయ్యటం సులభం.

2014లో నరేంద్రమోడీ నిర్వహించిన ప్రచారం అదే. కాని ఇప్పుడు పరిస్థితులు మారాయి. తమ ప్రభుత్వ పనితీరును సమర్థించుకుంటూ ప్రచారం చేసుకోవాల్సిన బరువు, బాధ్యత బిజెపిది.

ఇక్కడనుండి 2019 లోక్‌సభ ఎన్నికలవరకు మోడీ తమ పార్టీ ప్రభుత్వాల విజయాలను ప్రజలకు చెప్పి, మెప్పించి ఓట్లు వేయించుకోవాల్సి వుంటుంది.

తమ పార్టీ పనితీరుమీద సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి అమిత్‌షా, నరేంద్రమోడీలది.

ప్రభుత్వ వ్యతిరేకత ఒక్కటే గెలిపించలేదన్న పాఠం కాంగ్రెస్ నేర్చుకోవాలి. ప్రభుత్వ తీరుతో విసుగు చెందివున్న ఓటర్లను పోలింగ్‌బూత్‌కి తెచ్చి ఓట్లు తమకు అనుకూలంగా వేయించుకోగల్గిన పార్టీ వ్యవస్థ కావాల్సివుంటుందని కాంగ్రెస్ అర్థంచేసుకోవాలి.

సంస్థపరంగా కాంగ్రెస్ బలహీనంగా ఉంది పలు రాష్ట్రాల్లో. చేతిలోని పనికాబట్టి పార్టీ అధ్యక్ష పదవిని సులభంగా అందుకోగలిగాడు రాహుల్‌గాంధీ. కాని పార్టీ వ్యవస్థను తిరిగి నిర్మించగల్గిన సమర్థతరాహుల్ గాంధీకి ఉందా! అనేది ప్రశ్న.

దక్షిణాది రాష్ట్రాలలో కర్ణాటక మినహా అధికారం లేదు. ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ మూడు, నాలుగు స్థానాలలో నిలుస్తున్నది.

అధిక కాలం అధికారానికి దూరమైతే పార్టీ వ్యవస్థ అస్థవ్యస్థమవటం కాంగ్రెస్‌లో కనిపించే వాస్తవం. అందుకు ఉదాహరణ యు.పి., బీహార్, గుజరాత్‌లు. ఆ దశనుండి పార్టీని నిర్మించుకుంటూ రావటానికి కాంగ్రెస్ పార్టీ అనుసరించే విధానాలమీదే ఆ పార్టీ భవిష్యత్తు ఆధారపడుంటుంది.

ఈలోగా బి.జె.పి. గుజరాత్‌లో ఓడిపోతుంది. కేంద్రములో నరేంద్రమోడీ బలహీనపడితే మనం పైచేయి సాధించవచ్చు అని ఆశించిన ప్రాంతీయ పార్టీల నాయకులు తమ ఎత్తుగడలను మరికొంత సవరించుకోవాల్సివస్తుంది.

ఎన్.డి.ఎ. నుండి బయటకు వెళ్ళాలని చూస్తున్న శివసేనవంటి పార్టీలు, బి.జె.పి.లో అసమ్మతి గళం వినిపిస్తున్న శత్రుఘ్నుసిన్హావంటివారు తిరిగి తమ గొంతు పెంచేందుకు జంకుతారు.

మరో ఆరునెలలవరకు జాతీయ పార్టీలు తమ ఎత్తుగడలకు పదును పెట్టుకునే పనిలో ఉంటాయి. రాహుల్‌గాంధీ తన సొంత టీమ్‌ని కాంగ్రెస్‌లో సమకూర్చుకున్నతర్వాతనే తిరిగి యుద్ధానికి కత్తిదూయగలుగుతాడు. నాటివరకు రాజకీయంగా గుజరాత్ ఎన్నికల తీర్పుమీద చర్చ అలా సాగుతుంటుంది.

డా॥ దుగ్గరాజు శ్రీనివాసరావు

ఒక చిన్నమాట



డాక్టర్ జె.భాగ్యలక్ష్మి
E-mail: jbhagyalakshmi43@yahoo.in

స్నేహితులను ఎలా పొందాలి, ప్రజల్ని ఎలా ప్రభావితం చెయ్యాలి అనే పేరుతో డేల్ కార్నెగి (1888-1955) 1936లో రాసిన పుస్తకం ఈనాటికీ ఉత్తమ గ్రంథంగానే నిలుస్తుంది.

జీవితంలో సాఫల్యం పొందటానికి ఎన్నెన్ని మార్గాలున్నాయో సూచిస్తూ మార్గదర్శకమైన పుస్తకాలు సమయానుకూలంగా వెలువడుతూనే ఉన్నాయి.

మోటివేషనల్ స్పీకర్స్ (స్ఫూర్తిదాయకమైన వక్తలు) వివిధ రంగాలలో తమ ప్రాచుర్యాన్ని చాటుకొంటున్నారు. ఒక విషయం క్షుణ్ణంగా అధ్యయనం చేయగానే సరిపోదు.

చాలా సందర్భాలలో ఉద్యోగ విధులైనా, చర్చల విషయంలోనైనా, కుటుంబ విషయాలలోనైనా, పిల్లలకు మార్గదర్శకులై సరైన పద్ధతులు తెలియజెప్పటంలోనైనా అవతలివారిని అనునయించవలసి ఉంటుంది. వారు మనం ప్రతిపాదించే విషయాలు అంగీకరించేటట్లు చేయవలసి ఉంటుంది.

అనునయించటమనేది గొప్ప కళ. ఇరుగు పొరుగున ఉన్న ఓ ఇద్దరు ఇతరుల దయా ధర్మాలమీదే బతుకుతుంటారు.అందులో ఒకతను తన అవసరాలకు చాలీచాలనంత సంపాదిస్తుంటాడు.

ఇంకొక అతను ఏమీ లోటులేని సంపన్నునిలా జీవిస్తుంటాడు. ఒకరోజు ఇద్దరూ మాటా మాటా కలుపుకుని తమ సంపాదనగురించి మాట్లాడుకుంటారు.

"నేనూ నీవు పనిచేసినన్ని గంటలూ పనిచేస్తాను నాకు తక్కువ ఆదాయం, నీకు ఎక్కువ ఆదాయం ఎలాగ?" అని మొదటివ్యక్తి అడుగుతాడు.

"నువ్వేమని అడుగుతావు?" అని రెండో వ్యక్తి ప్రశ్నిస్తాడు. "నేను నా పక్కన ఒక బోర్డు పెట్టుకుంటాను. నిస్సహాయుణ్ణి. ఉద్యోగం లేదు. ఆరుమంది బిడ్డలున్న కుటుంబం. ధర్మం చెయ్యండి అని ఆ బోర్డు మీద ఉంటుంది. వచ్చిపోయే జనం తమకు తోచినంత రూపాయో, రెండు రూపాయలో పడేసి పోతారు" అన్నాడు.

"మరి నీ సంగతి" అనికూడా అడిగాడు.

అతను జవాబు చెప్పాడు. "నేనూ ఒక బోర్డు పెట్టుకుంటాను. 'కాశీకి వెళ్ళటానికి నూరురూపాయలే కావాలి.ధర్మం చెయ్యండి. పుణ్యం పొందండి' అంతే. అందరూ కాకపోయినా ఇచ్చేవాళ్ళు నూరు రూపాయలకు తక్కువ కాకుండా ఇస్తారు"

ఇదీ అనునయించే కళ. అనునయించటంలో మాట చాలా ముఖ్యమైనది. వాక్చాతుర్యం అవసరం. అంటే పెద్దపెద్ద మాటలు చెప్పి మన ప్రతిభను చాటుకోవటం కాదు. సకారణంగా, హేతుబద్ధంగామాట్లాడవలసి ఉంటుంది.

ఈ మాట్లాడుతున్న వ్యక్తి విశ్వాస యోగ్యుడనే భావం ఎదుటివారికి కలగాలి. ఆరోగ్యానికి సంబంధించిన విషయమో, శరీర స్వస్థతకు, రోగ విముక్తికి సంబంధించిన విషయమో అయితే ఈ వ్యక్తి వైద్య వృత్తిలో అనుభవం కలిగినవాడై ఉండాలి. అప్పుడు అతని మాటలో విశ్వాసం కలుగుతుంది.

అనునయించి ఇతరులను మన ఆలోచనాధోరణికి మళ్ళించటంలో వారి మనోభావాలకు, ఉత్తేజాలకు దగ్గరగా వెళ్ళగలిగితే అనుకున్న పని సానుకూలమవుతుంది. గొప్ప వక్తలు, రాజకీయ నాయకులు ఈ పద్ధతి అవలంబిస్తారు.



Courtesy : ABHIYAAN

తమ విధానాలు విశదీకరించటంలో హేతుబద్ధంగా మాట్లాడి దీనివల్ల ఈ ఫలితం మీ మేలుకోసం ఉంటుంది అని చెపుతారు లేదా దేశభక్తి, ప్రేమ, అన్యోన్యత, కరుణ వంటి భావాలు కదిలిస్తారు.

ఈనాడు దేశంలో గొప్ప వక్తగా,గొప్ప కమ్యూనికేటర్‌గా ప్రజల మనసులను దోచుకునే వ్యక్తిగా పేరు పొందిన ప్రధాని మోడి వాగ్ధాటిలోనేకాదు,అనునయించటంలో, హేతుబద్ధంగా మాట్లాడటంలో, భావోద్వేగాలను స్పృశించటంలో,అవతలివారికి సన్నిహితంగా రావటంలో గొప్పగా రాణిస్తారు.

రాజకీయాలలో బహిరంగ సభలలో మాట్లాడేటప్పుడు ప్రజల మనోభావాలకు అనుగుణంగా మాట్లాడి వారిని తమ ఆలోచనాధోరణివైపు మళ్ళించటం ఎంత నేర్పరితనంతో కూడిన కళో అర్థంచేసుకోటానికి 'జూలియస్ సీజర్' (షేక్స్‌పియర్)లో బ్రూటస్, మార్క్ ఆంటోనీ ఉపన్యాసాలు వింటే, విశ్లేషిస్తే సమాధానం దొరుకుతుంది.

బ్రూటస్ మేధావి. దేశహితం కోరేవాడు. అందుకే తాను అభిమానించేసీజర్‌హత్యలో తానూ భాగస్వామి అవుతాడు. "నేను సీజర్‌ను తక్కువగా ప్రేమించలేదు కాని రోమ్‌ను ఎక్కువగా ప్రేమించాను" అని ప్రజలకు నచ్చజెపుతాడు.

మార్క్ ఆంటోని ప్రజల ఆలోచనాధోరణినిబట్టి తన మాట, మాట్లాడేతీరు మారుస్తాడు. "మూడుసార్లు కిరీటాన్ని తిరస్కరించిన సీజర్ మహత్వాకాంక్షి అని బ్రూటస్ అంటాడు.బ్రూటస్ గౌరవనీయుడే మరి" అని తన వాదాన్ని బలపరచుకొంటూ,సీజర్ శవాన్ని.

ఆ శరీరంలోని కత్తిపోట్లు చూపిస్తూ "ఇదిగో ఇక్కడ బ్రూటస్ పొడిచాడు.లోపలినుండి రక్తం బయటకు వచ్చి పొడిచింది బ్రూటసేనా అని ఆశ్చర్యంగా చూసింది" అని నాటకీయంగా వర్ణిస్తాడు.

ప్రజలందరినీ ఆ కుట్రదారులమీద పగ తీర్చుకునేటట్లు చేయటమే తన ఉద్దేశం. ఇందులో మార్క్ ఆంటోనీ తన వాగ్ధాటిని సమయానుకూలంగా మార్చుకుని, వ్యతిరేకులను తన అనుయయులుగా మార్చుకున్నాడు. అనుకున్నది సాధించాడు.

అనునయించి చెప్పటం ప్రజాహిత ప్రకటనలలో జరుగుతుంది.స్వచ్ఛభారత్,మలేరియానుండి రక్షణ, బీమా,పొదుపు(ఈకాలం ఎవరూ దీనిగురించి మాట్లాడటంలేదు),నీటి సంరక్షణవంటి ఎన్నో విషయాలను ప్రజల దృక్పథాన్ని మార్చి, సరైన ధోరణి అలవరచుకుని తమకు, సమాజానికి మేలుచేయటంకోసం కార్యోన్ముఖులు కావాలని అనునయింపు కళను మాధ్యమాలలో పరిపరివిధాల వినియోగిస్తారు.

నిజజీవితంలోనూ అనునయింపు అవసరమే. ఎదుటివారిని ఏకంగా ఖండించటంకాకుండా వారిని మనతో కలుపుకుని ముందుకు సాగాలి.

మూత్ర మార్గము సంక్రమణను (యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ (యుటిఐ)) గూర్చిన ముఖ్యమైన వాస్తవాలు


మూత్ర మార్గం అనేది మూత్రపిండాలు (మూత్రాన్ని ఉత్పత్తి చేసేందుకు రక్తాన్ని వడపోసేవి), మూత్ర నాళం (మూత్రపిండాల నుండి మూత్రాశయం వరకు మూత్రాన్ని తీసుకువెళ్ళే గొట్టాలు), మూత్రాశయం (మూత్రాన్ని నిల్వ ఉంచేది) మరియు మూత్రద్వారం (మూత్రాశయం నుండి బయటకి మూత్రాన్ని తీసుకువేళ్ళే గొట్టం) కలిగి ఉంటుంది. సాధారణంగా బాక్టీరియా (క్రిములు) ఈ ప్రదేశాలలో ఉండవు. బాక్టీరియా మూత్రాశయం లేదా మూత్రపిండాల లోనికి ప్రవేశించినప్పుడు సంక్రమణ ఏర్పడే అవకాశం ఉంది. బాక్టీరియా మూత్రద్వారం లోనికి ప్రవేశించి మూత్రాశయం వరకు ప్రయాణించినప్పుడు మూత్ర మార్గ సంక్రమణలు ఏర్పడతాయి. ఒక వేళ సంక్రమణ కేవలం మూత్రాశయంలో మాత్రమే ఉంటే దానిని బ్లాడర్ సంక్రమణ లేదా "సిస్టైటిస్" అంటారు. ఒకవేళ సంక్రమణ మూత్రాశయం గుండా మూత్రపిండాల లోనికి ప్రవేశించినట్లయితే దానిని మూత్రపిండ సంక్రమణ లేదా "పైలోనెఫ్రైటిస్" అంటారు. మూత్రపిండ సంక్రమణలకు ఒకవేళ వెంటనే చికిత్స చేయికపోయినట్లయితే, సంక్రమణ మూత్రపిండాలకు శాశ్వత హానిని కలిగించవచ్చు. అరుదుగా మూత్రపిండానికి జరిగిన హాని జీవిత కాలంలో ఆ తరువాత అధిక రక్తపోటు మరియు మూత్రపిండాల వైఫల్యానికి దారి తీయవచ్చు.

మూత్రాశయం సంక్రమణలు అత్యంత సాధారణమైన సంక్రమణలు, ఇవి మూత్ర విసర్జనలో మంట మరియు తరచుగా లేదా వెంటనే మూత్ర విసర్జన చేయాల్సిన అవసరం కలిగించవచ్చు మరియు క్రింది పొట్టలో అసౌకర్యం మరియు మూత్రంలో రక్తం పడటం కూడా ఉండవచ్చు. మూత్రాశయ సంక్రమణల కంటే మూత్రపిండ సంక్రమణలు తక్కువగా వస్తాయి మరియు అవి ఒకే రకమైన వ్యాధి లక్షణాలను కలిగించవచ్చు. కానీ అవి జ్వరం, వెన్ను నొప్పి మరియు వికారం లేదా వాంతులు కూడా కలిగించవచ్చు. మూత్రపిండ సంక్రమణలు చాలా తీవ్రమైన మూత్ర మార్గ సంక్రమణ రకం ఎందుకంటే ఒక వేళ వెంటనే చికిత్స చేయబడినట్లయితే, సంక్రమణ మూత్ర పిండాలకు శాశ్వతంగా హాని కలిగించవచ్చు. అరుదుగా మూత్రపిండానికి జరిగిన హాని జీవిత కాలంలో ఆ తరువాత అధిక రక్తపోటు మరియు మూత్రపిండాల వైఫల్యానికి దారి తీయవచ్చు.

మూత్రాశయం మరియు మూత్రపిండ సంక్రమణలు రెండూ పురుషులలో కంటే మహిళలలో చాలా సాధారణం. నియంత్రణ లేని మధుమేహ వ్యాధిగ్రస్తులు, రాళ్ళతో లేదా శరీరం లోపల కాథెటర్ ఉన్న రోగులు లేదా మూత్ర మార్గ నిర్మాణ సంబంధమైన మరియు క్రియాత్మక అసాధరణతలు, గర్భం, మోనోపాజ్ లేదా వీర్య కణ వినాశకాలు లేదా టాంపూన్స్ ఉపయోగించడం, బహుళ లైంగిక భాగస్వాములు కలిగిన వ్యక్తులు మరియు రోగ నిరోధక క్షీణించి ఉన్న రోగులలో మూత్ర మార్గ సంక్రమణ వచ్చే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుంది.

మూత్ర మార్గ సంక్రమణలు నివారించడానికి యాంటిబయాటిక్స్ ఉపయోగించబడతాయి. అత్యుత్తమ యాంటిబయాటిక్ అనేది రోగి యొక్క వయస్సు, మూత్ర మార్గ సంక్రమణను కలిగించిన క్రిమి మరియు క్రిములకు ఉన్న నిరోధకత పైన ఆధారపడి ఉంటుంది. చాలా మంది మహిళలలో తక్కువ వ్యవధి యాంటిబయాటిక్స్ చికిత్సతో నయమయ్యే సరళమైన మూత్రాశయ సంక్రమణ ఉంటుంది. పురుషులలో మూత్రాశయ సంక్రమణలు ప్రోస్టేట్ గ్రంధిని కూడా ప్రభావితం చేయవచ్చు మరియు ఎక్కువ కాలం పాటు చికిత్స అవసరం ఉండవచ్చు. మూత్రపిండ సంక్రమణలు సాధారణంగా ఇంటి వద్దనే యాంటిబయాటిక్స్ ద్వారా చికిత్స చేయబడవచ్చు. కానీ చికిత్స సాధారణంగా ఎక్కువ కాలం పాటు ఉంటుంది. కొన్ని సందర్భాలలో మూత్రపిండ సంక్రమణలకు ఆసుపత్రిలో చికిత్స చేయవలసి ఉంటుంది.

కొంతమంది పెద్దవారు ముఖ్యంగా మహిళలు తరుచుగా మూత్రాశయం సంక్రమణలకు లోనవుతూ ఉంటారు మరియు ఏవైనా శరీర



నిర్మాణ సంబంధమైన సమస్యలు లేదా క్రియాత్మక సమస్యలు కారణమేమో అని నిర్ధారించడానికి మరిన్ని పరీక్షలు అవసరమవుతాయి. అటువంటి పరీక్షలు అనగా:

- **డయగ్నాస్టిక్ ఇమేజింగ్:** అల్ట్రా సౌండ్, సిటి స్కానింగ్, ఎంఆర్ఐ స్కానింగ్, రేడియేషన్ ట్రాకింగ్ లేదా ఎక్స్-రేస్ ఉపయోగించడం ద్వారా మూత్రమార్గాన్ని అంచనా వేయడం.
- **యూరో డైనమిక్స్:** ఎంత బాగా మూత్ర మార్గం మూత్రాన్ని నిల్వ చేస్తుంది మరియు విడుదల చేస్తుంది అనే దానిని గుర్తించడానికి ఒక ప్రక్రియ.

సిస్టోస్కోపీ: మూత్ర ద్వారం గుండా ఒక పొడవాటి మరియు సన్నని గొట్టం ద్వారా ఒక కెమెరా లెన్సును చొప్పించడం ద్వారా మూత్రాశయం మరియు మూత్ర ద్వారం లోపల చూడడం మరియు మూత్రం కల్చర్.

పునరావృత మూత్ర మార్గ సంక్రమణలతో ఉన్న



డా॥ జ్యోత్స్న గుత్తికొండ
ఎండి, ఎబి (యు.ఎస్.ఎ)
కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్

స్టార్ హాస్పిటల్స్, రోడ్ నెం.10,
బంజారహిల్స్, హైదరాబాద్.

మహిళలకు గర్భనిరోధ ప్రక్రియలలో మార్పులు, ఎక్కువగా ద్రవాలు తీసుకోవడం మరియు లైంగిక చర్య తరువాత మూత్ర విసర్జన, మోనోపాజ్ వచ్చిన మహిళలో వెజైనల్ ఈస్ట్రోజెన్ వ్రాసుకోవడం లేదా నిరంతరంగా లేదా లైంగిక చర్య తరువాత ముందు జాగ్రత్త యాంటీబయాటిక్స్ ఉపయోగించడం లేదా సంక్రమణ యొక్క మొదటి సంకేతం అందిన వెంటనే స్వయం చికిత్స వంటి వాటితో సహా మూత్రాశయ సంక్రమణలు నివారించేందుకు చర్యలు తీసుకోవలసిందిగా సలహాలు ఇవ్వడం జరుగుతుంది.

పునరావృత్త మూత్ర మార్గ సంక్రమణలు నివారించడం - పునరావృత మూత్ర మార్గ సంక్రమణలతో ఉన్న మహిళలకు మూత్రాశయ సంక్రమణలను నివారించేందుకు క్రింది వానిలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ చర్యలు తీసుకోవలసిందిగా సలహా ఇవ్వడం జరుగుతుంది.

గర్భ నియంత్రణలో మార్పులు - తరచుగా మూత్ర మార్గ సంక్రమణలకు గురి అయ్యే మహిళలకు ముఖ్యంగా డయాఫ్రమ్ కూడా ఉపయోగించే వారికి ప్రత్యామ్నాయ గర్భ నియంత్రణ ప్రక్రియను ఉపయోగించవలసిందిగా సలహా ఇవ్వడం జరుగుతుంది.

క్రాన్ బెర్రీ ఉత్పత్తులు - తరచుగా వచ్చే మూత్రాశయ సంక్రమణలను నివారించేందుకు క్రాన్ బెర్రీ రసం, క్రాన్ బెర్రీ టాబ్లెట్లు లేదా డి - మానోస్వాడకం ఒక మార్గంగా సూచించబడతాయి.

యాంటిబయాటిక్స్ - ఒక వేళ మీకు మరల మూత్రాశయ సంక్రమణలు వస్తూ ఉన్నట్లయితే మరియు ఇతర నివారణా ప్రక్రియలకు ప్రతిస్పందిచనట్లయితే నిరోధక యాంటీబయాటిక్ చికిత్స సూచించబడవచ్చు.

మొదటి అడుగులు

తొలిసారి బిడ్డకు జన్మ ఇచ్చిన తల్లిదండ్రులకు పాపాయిచేసే పనులన్నీ అబ్బురంగానే ఉంటాయి. తొలి ఏడుపు, తొలి నవ్వు, తొలిమాట-ఏదైనా ఎగ్జయిటింగ్‌గానే వుంటుంది. వీటన్నింటికంటే ముఖ్యంగా బిడ్డ లేచి నిలబడి బుల్లి అడుగువేయడానికి చేసే ప్రయత్నం మరీ అబ్బురంగానూ టెన్షన్‌గా వుంటుంది.

మంచం పట్టుకునిలేచి ఏదో సాధించేశానని పాపాయి ప్రదర్శించే పట్టరానిఆనందం పెద్దవారికి ఆర్తిగావుంటాయి. బిడ్డవేసే తొలి అడుగులు ఇల్లంతా సందడి నింపేస్తాయి. పుట్టాక కొన్ని నెలల తర్వాత అంటే దాదాపు 8 నెలల వయస్సులో కాళ్ళు, చేతులపై పాకుతూ తనకుతాను పైకి లేపుకునే ప్రయత్నాలు సాగిస్తుంటారు. కొందరు పిల్లలకుమాత్రం ఏడాదిన్నర వయస్సు వచ్చేదాకా తమకాళ్ళపై తాము స్వంతంగా నిలబడాలన్న ఆలోచనే రాదు.

ఈ పదినెలల వ్యత్యాసం అమ్మకు ఆందోళన కలిగిస్తుంది. అదే వయస్సున్న ఇతర పిల్లలు నడక నేర్చే ప్రయత్నం చేస్తుంటే, తమ ఇంట్లో ఇంకా పాకుతూనే వుండడం చెప్పలేనంత ఆత్రుతకు గురిచేస్తుంటుంది. అయితే, కొన్ని జాగ్రత్తలు తీసుకుంటుంటే పాపాయి పాకేదశనుంచి అడుగులువేయడాన్ని నేర్చుతుంది. తను స్వంతంగా లేచి నడవడానికి ముందు చాలా నైపుణ్యాలకు సిద్ధంగా వుంటాడు.

పాపాయిలో ఇటువంటి నైపుణ్యాలు బిడ్డ పుట్టిన క్షణం నుంచి ఆరంభంఅవుతాయి. పాపాయి ఎక్కువ సమయం నిద్రలో, ఫీడింగ్‌లో గడిపేస్తుందని భావిస్తుంటాం. అయితే, ప్రతికదలికలోనూ మెడ, వెనుక వైపు కండరాలను నిలిపే మెళుకువలు నేర్చుతుంటారు. తన మెడనునిలపగల శక్తిని పెంపొందించుకుంటారు. నడవడానికి ముందు, తన తలను నిలపగల నియంత్రణ సాధించడం తొలి అడుగు.


నెలలకాలంలో కండరాలబలాన్ని పెంపొందించుకుంటారు. నడవడానికి కావాల్సిన అన్ని నైపుణ్యాలను అనుసంధానం చేసుకోవడంలో, వెన్ను చురుకుదనాన్ని సంతరించుకోజేసుకోవడంలో బిజీగా వుంటారు.

ఏ సమయంలోనైనా సౌకర్యంగా కదలగల స్థాయిని అలవరచుకుంటారు. పుష్‌చెయిర్‌లో లేదా కారుసీట్‌లో కూర్చోగల శక్తిని నేర్చుకుంటారు. ఇక్కడినుంచే నడవడానికి అవసరమైన చురుకుదనాన్ని నేర్చుతారు.

తన రెండు బుజ్జికాళ్ళపైనిలబడి,బ్యాలెన్స్ చేసుకుంటూ అడుగులు వేయడానికి అవసరం అయిన నైపుణ్యాలన్నింటినీ ఎవరి ప్రమేయంలేకుండా సహజంగా తనకుతాను పోగుచేసుకోగల నైజంపాపాయి ఎదుగుదలలో సహజంగా సాగుతుంది.

ఇలా బిడ్డలో ఏర్పడిన సహజ చురుకుదనానికి పెద్దవారి ఆలంబనఎదురైతే నడకత్వరగా నేర్చేస్తారు. ఇల్లంతా కేరింతలు కొడుతూ పరుగులు పెట్టేస్తారు.పాకడంనుంచి అడుగులువేసే క్రమం సాధారణంగా రెండుదశలుగా వుంటుంది. ముందుగా మోకాళ్ళను లేపుతూ, మడమలపై నిలిచే ప్రయత్నంచేస్తారు.

తన మోకాళ్ళను బ్యాలెన్స్ చేసుకోవడానికి కదలకుండావుండే సోఫాలు, మంచాలు వంటివాటిని ఉపయోగిస్తారు.వాళ్ళు పట్టు కుని లేవడానికి ప్రయత్నించే వస్తువులపైన ఏవైనా బొమ్మలు ఉంచితే వాటికి ఆకర్షితులై స్థిరంగా పట్టుకుని పక్కకు కదిలే ప్రయత్నాలు సాగిస్తారు. బొమ్మను కొద్దికొద్దిగా జరుపుతుంటేదాని కోసం కొంచెం కొంచెం ముందుకు సాగుతారు.



సాయపడే మార్గాలు

తొలి అడుగుకు ప్రయత్నం మొదలుపెట్టగానే స్థిరంగా నేర్వడానికి వారికి తగిన సమయం ఇవ్వాలి కాని,గబగబా అడుగులేసేయాలని ఆత్రుతపడకూడదు. పిల్లలు నడవడానికి ప్రయత్నిస్తున్నప్పుడు వారికి అందుకు తగిన సమయాన్ని ఇచ్చేపరిస్థితిని సృష్టించాలి.



Courtesy : MOTHER AND BABY

వారునిలబడి అడుగులు వేయాలని ప్రయత్నిస్తున్న ప్రదేశం జారిపోయేదిగా వుండకూడదు. కార్పెట్లపై సులువుగా నిలబడగలుగుతారు కాని, జారుడుగా ఉండే ఉపరితలంపై కాదు. ఉడెన్ లేదా ల్యామినేటెడ్ లేదా టైల్ ఫ్లోరింగ్ అయితే వాటిపైన ఇంటర్ లాకింగ్ మ్యాట్లు పరవాలి. ఇవి నిలబడడానికి మెత్తగా వుండడమే కాకుండా, పాపాయి పాదాలకు గ్రిప్ దొరుకుతుంది. ఒకవేళ అడుగువేసే ప్రయత్నంలో పడిపోయినా ఎటువంటి దెబ్బతగలదు.

- పైన మోగే గంటలు ఏవైనా కడితే ఆ శబ్దానికి తలపైకెత్తి చూస్తారు. పైకి కదలాలన్న కోరిక నిటారుగా నిలబడడానికి అవసరమైన కండరాలను ఉద్దీప్తంచేస్తుంది. ఒక్కసారి బిడ్డ శారీరకంగా సిద్ధం అయితే, నడవాలన్న కోరిక, శక్తి తనతో అడుగులు వేయిస్తాయి.
- ఒకసారి తనంతట తను పాదాలపై నిలబడినాక, ఆసక్తి పెరుగుతుంది. కుతూహలం ఏర్పడుతుంది. ఆ సమయంలో తను నిలబడడంగురించి మాట్లాడుతూ, ఏదైనా ఆట ఆడుతుంటే తల, భుజాలు, మోకాళ్ళు, వేళ్ళు అన్నీ కదులుతాయి.

పాపాయికూడా తనను ఆడించే అమ్మ మాదిరో నాన్న మాదిరో తన శరీర భాగాలనూ కదిలించే ప్రయత్నం చేస్తుంది. ఈ ప్రయత్నంలో బ్యాలెన్స్, అనుసంధానం ప్రాక్టీసవుతాయి.

అప్పటిదాకా ఎక్కువ భాగం పడుకునో, పాకో అడ్డంగా వుండడం అలవాటైన బిడ్డ నిలువుగా తన ప్రపంచాన్ని చూడడం మొదలుపెడుతుంది.

ఈ పొజిషన్‌లో తన శరీరాన్ని పూర్తిగా కొత్త

మార్గంలో కదిలించడాన్ని నేర్చుకుని, కాన్ఫిడెన్స్‌తో వుంటారు. నిలబడి కదలడం నుంచి, ఏదో ఒకటి పట్టుకుని వేలాడుతూ నడవడం కాన్ఫిడెన్స్‌తోపాటు, స్ట్రెంగ్త్‌ను, బ్యాలెన్స్‌ను ఇస్తుంది.

పాదాలులేపడానికి, బరువును కదపడానికి, పాదాల్ని ముందుకు కదపడానికి,ఓ కాలు ఎత్తి, మరో కాలు దించడానికి, శరీరాన్ని బ్యాలెన్స్ చేసుకోవడానికి చిన్నిపాపాయి వర్కవుట్లు చేస్తుందన్నమాట.

ట్రిక్స్ అవసరం

పిల్లలు నడిచే సమయంలో తప్పనిసరిగా పాటించాల్సిన ట్రిక్స్ కొన్ని వుంటాయి.

- నడక ఆరంభించిన తొలిరోజుల్లో తను ప్రయత్ని స్తున్నప్పుడు ఎక్కువగా చెయ్యిపట్టుకోవద్దు. ఇలా చేయడంవల్ల తన బరువును తీసుకున్నవారవుతారు. తమ కాళ్ళకంటే ఎక్కువగా ముంజేతులు వాడుతూ బ్యాలెన్స్ చేసుకునే ప్రయత్నాలు చేస్తుంటారు.ఒకవేళ సపోర్ట్ చేయదలిస్తే, మోకాళ్ళమీదకు ఒంగి, నెమ్మదిగా పిరుదుల దగ్గర పట్టుకుంటే సరిపోతుంది.
- ఏదైనా వస్తువు సపోర్ట్‌తో పాపాయి నడిచే ప్రయత్నాలు చేస్తున్నప్పుడు తనలో భయం లేకుండా తగినంత కాన్ఫిడెన్స్ పెంచాలి. ఫర్నీచర్‌ను అటూ ఇటూ కదపడంద్వారా రెండూ, మూడు అడుగుల్ని స్వంతంగా వేయనివ్వాలి. కొంచెం దూరంగా జరపడంవల్ల అదేబ్యాలెన్స్‌తో ఒక్కఅడుగు ఏదీ పట్టుకోకుండా స్వంతంగా వేయగలుగుతాడు.
- సిట్-ఇన్ వాకర్లు పిల్లలు నడవడానికి ఏమాత్రం ఉపకరించవు. మరీ చిన్న పిల్లలు తమకాలివేళ్ళపై నిలబడి కదలడానికి మాత్రం ఉపకరిస్తాయి తప్ప, ఉదరం,కిందివైపు కండరాలు దృఢపడడానికివి సహకరించవు. పుష్-ఎలాంగ్ వాకర్ల సాయంతో మాత్రమే నడవగలుగుతారు.
- కిందపడిపోతున్నానన్న భయంతో గబుక్కున పట్టుకోవద్దనేది పిల్లల నిపుణుల సలహా. పడడం అనేది ఎంతో ముఖ్యం అంటారు వీళ్ళు.

పడిన ప్రతిసారీ, తిరిగిలేచి బ్యాలెన్స్ చేసుకునే ప్రయత్నం చేస్తుంటారని సూచిస్తుంటారు.

పాకే దశనుంచి లేచి నిలబడి అడుగులు వేసే ప్రయత్నంలో సగటున గంటకు 17సార్లు పడిపోతారని అధ్యయనాలుపేర్కొంటున్నాయి.

కాబట్టి వాళ్ళు ప్రయత్నించే ఉపరితలం మృదువుగా, మెత్తగా వుండాలి. నడిచే ప్రదేశంచిందరవందరగాఉండరాదు.

సపోర్ట్ లేకుండా

- ఏదైనా పట్టుకుని నడుస్తూ, నడుస్తూ ఎటువంటి సపోర్ట్ లేకుండా అదే ఫ్లోలో క్రమంగా వెళ్ళిపోతారు. ఈ దశలో వారికి కాన్ఫిడెన్స్ బాగా అవసరం. తనకు సమీపంలో గాలిబుడగలు వదలడం ఇందుకు సులువైన మార్గం.

వాటినిచూస్తూ, పట్టుకోవడానికి ప్రయత్నిస్తూ ఏ భయం, సాయం అవసరం లేకుండా అసంకల్పితంగా అడుగులువేసేస్తారు.

- శబ్దాలు పిల్లల్ని బాగా ఆకర్షిస్తాయి. కాబట్టి ఫ్లాట్ మ్యాట్స్ కాకుండా మ్యూజిక్ మ్యాట్స్ వాడినట్లయితే సరదాగా అడుగులువేసేస్తారు.
- నడక నేర్చే తొలిరోజుల్లో ఎంతో శక్తి కావాల్సి వుంటుంది. శారీరకంగా ఎంతో కష్టపడాలి. కనుక, నడకకు తను ఏ సమయంలో ఉత్సాహపడితే అప్పుడే ప్రోత్సహించాలి కాని, ఎప్పుడు పడితే అప్పుడు వారిని సిద్ధం చెయ్యకూడదు.


ఒకరోజు అలసిపోయేదాకా సాగిస్తే, రెండోరోజు ఏ ప్రయత్నం చెయ్యకపోవచ్చు.ఇది సహజం. అడుగుల ప్రయత్నంలో చిన్నారి సగటున గంటకు 2,368 అడుగులు వెయ్యగలడంటే అబ్బురంగా వున్న నిజం.

ఏదైనా పట్టుకుని నడుస్తున్నా, ఎప్పుడు ఆగాలి, మళ్ళీ ఎలా ఆరంభించాలివంటి అనేక అభ్యాసాలు వాకింగ్ ప్రక్రియలో వుంటాయి. బ్యాలెన్స్ చేసుకోవడానికి ప్రాక్టీస్ కావాలి.

ఇవన్నీ ఆ చిన్నారి బుర్రకు, శరీరానికి కూడా అలసట తెప్పిస్తాయన్న అవగాహన అవసరం.

ఆటలు

పిల్లలు చక్కగా ఆడుకునే ఆటల నడుమ వారికి బుడిబుడి నడకలు నేర్పించవచ్చు.



- బాల్‌ను రోల్‌చేస్తూ వుంటే పిల్లలు దాంతో ఆడుకోవడానికి అత్యుత్సాహం ప్రదర్శిస్తారు. బాల్‌ను చిన్నగా రోల్ చేస్తుంటే దాన్ని నెమ్మదిగా అనుసరిస్తారు. బాల్ కదలడం ఆగితే, సహజంగానే పిల్లలూ ఆగిపోతారు.
- బ్లాంకెట్, క్విల్ట్, రగ్గు వంటివి పరవాలి. పూర్తిగా ఫ్లాట్‌గా లేని ఉపరితలంపై ఎలా నడవాలో నేర్చుకుంటాడు. ఉపరితలంలో హెచ్చుతగ్గులు వచ్చిన ప్రతిసారీ దాన్ని ఎదుర్కొని, తిరిగి ఎలా నడవాలో ప్రాక్టీస్ చేస్తారు.
- ఎదురుగా అద్దంపెట్టి తనతో నడుస్తూ, ఆగుతూ వుంటే అద్దంలో చూస్తూ తనూ అనుకరించే ప్రయత్నం చేస్తారు.

ఇలా ప్రాక్టీస్‌చేస్తూపోతే అడుగుల్లో పర్‌ఫెక్ట్ అయిపోతారు. తప్పటడుగు స్థిరంగా పడుతుంది. అడ్డదిడ్డంగా వేసే అడుగులు ఓ పద్ధతిగా సాగుతాయి. ఇదంతా ఒక్కనాటితో వచ్చేది కాదు.

తనకు తను నిరంతరం సవాల్‌ను ఎదుర్కొంటూ నేర్చేప్రక్రియ. అలా అలా అడుగులు వేస్తూ, పరుగులంకించుకోగలరు.

నడకలో బ్యాలెన్స్ రావాలంటే విభిన్న ప్రదేశాల్లో నడవనివ్వాలి. విభిన్న ఉపరితలంపై నడవడంవల్ల విభిన్న కండరాలను వాడాల్సి వస్తుంది కాబట్టి,మరింత ఫ్లెక్సిబుల్‌గా వుంటుంది. పార్కువంటి ప్రదేశాలకు అప్పుడప్పుడు తీసుకువెళ్ళి నడిపిస్తుండాలి.


ఇలా బుల్లి బుజ్జాయిల బుడిబుడి నడకలు ఇంటిల్లిపాదినీ ఆనందంలో ముంచెత్తుతాయి.

తొలి అడుగుల తాలూకా జ్ఞాపకాలు హృదయంలో పదిలపడతాయి.

టి.అమృతవల్లి



ఆనందానికి హద్దు



"మేడమ్, సార్ పిలుస్తున్నారు" అటెండర్ వచ్చి చెప్పగానే ఉష భయంగా చూసింది. అమ్మో కబురొచ్చింది. వస్తుందని ఎదురు చూస్తూనే ఉంది ఉదయం నుంచీ.

కానీ ఎంచేతో పిలవలేదు అని ఊపిరి పీల్చుకుంటోంది ఇప్పుడే. ఐదైపోతోంది... ఇవాళ్టికి గండం గడిచింది అని హాయిగా నిట్టూర్చబోతుంటే రానేవచ్చింది ఉరుములాంటి పిలుపు...

ఏమంటాడో ఖచ్చితంగా ఇవాళ్టితో తన పని అయినట్టే... ట్రాన్స్‌ఫర్ ఆర్డర్ అందుకోవాల్సిందే తను.

రెండేళ్ళుగా అతని దగ్గర స్టెనోగా చేస్తోంది ఉష. ఎప్పుడూ ఆప్యాయంగా చూస్తూ, ఆదరంగా మాట్లాడే జనరల్ మేనేజర్ ఆనందరావు గత ఆరునెలలుగా చిత్రంగా మారిపోయాడు.

అతని చూపులు, ప్రవర్తన ఇబ్బందిగా, రోతగా ఉంటున్నాయి. తను ఎదురుపడగానే ఆపాదమస్తకం కామం నిండిన కళ్ళతో ఆకలిగా చూస్తూ ఏ క్షణాన అయినా మీదపడి పంజా విసిరే పులిలా అనిపిస్తున్నాడు. లోపలికివెళ్ళాలంటేనే ఈ మధ్య దడగా అనిపిస్తోంది. రెండురోజుల క్రితం అయితే డిక్టేషన్ అంటూ పిలిచి పొరపాటున జారిపడిన తన చున్నీని టేబుల్

ఎ.జయలక్ష్మి

కిందనుంచి కాళ్ళతో గట్టిగా నొక్కిపట్టుకుని ఆకలిగా, అసహ్యంగా తన గుండెలవైపు చూస్తూ అతనన్న మాటలతో ఒళ్ళంతా జుగుప్సతో నిండిపోయింది.

అతనంటే ఇంతకాలం పెంచుకున్న గౌరవం పటాపంచలయి అతనిమీద అసహ్యం వేసింది. వణుకుతున్న చేతుల్తో అతని కాలు బలవంతంగా తోసి చున్నీ లాక్కుని పరిగెత్తుకుని వచ్చింది.

కళ్ళనిండా నీళ్ళతో వచ్చిన ఉషని చూసి ఏమైంది అంటూ అడిగిన పావనికి జరిగిన విషయం చెప్పి బావురుమంది ఉష. అంతావిని "అతనికి బుద్ధి రావాలంటే నువ్వొక పని చేయాలి. ఇలా ఏడిస్తే ఇంకా ఏడిపిస్తారు ఈ మగాళ్ళు" అంది ఎప్పుడూ మగాళ్ళని తిట్టిపోసే పావని.

"ఏం చేయను?" తడికళ్ళతో బెదురుగా అడిగింది ఉష. ఆమెచెవిలో ఏంచేయాలో చెప్పింది పావని. అమ్మో కళ్ళు పెద్దవిచేసి భయంగా "ఆ తరువాత నన్ను ఖచ్చితంగా ట్రాన్స్‌ఫర్ చేస్తాడు... మా ఆయనది ట్రాన్స్‌ఫరబుల్ జాబ్ కాదు... నన్ను ఏ వైజాగ్‌కో, విజయవాడకో వేస్తే పిల్లలకి, ఆయనకి దూరంగా నేనెలా ఉండను" అంది ఉష.

"ఏమీ చేయడు. ట్రై చేయి... అంతగా చేస్తే మనం స్ట్రైక్ చేద్దాం... అతన్నే ట్రాన్స్‌ఫర్ చేయించే పవర్ నాకుంది" అంటూ హామీ ఇచ్చింది పావని.

భయం భయంగానే పావని సలహా పాటించింది. సలహా పాటించిందేకానీ, గుండె దడదడలాడుతోంది ఎప్పుడే ఉపద్రవం ముంచుకొస్తుందో అని.

ఇప్పుడు పిలుపు రావడంతో గుండె ఆగిపోయింది. అయిపోయింది నా పని. ఇవాళే ఈ ఆఫీసులో ఆఖరి రోజు అవుతుందేమో అని మనసులో ఏడుస్తూ షార్ట్ హ్యాండ్‌బుక్, పెన్సిల్ తీసుకుని లోపలికి వెళ్ళింది.

ఆమెని చూడగానే హుషారుగా అన్నాడు ఆనందరావు "నేను ఇవాళ ఇంటికి త్వరగా వెళ్తున్నాను. మీకే

దన్నా పనుంటే చూసుకోండి" నివ్వెరపోయింది ఉష.. పక్కన పెద్ద విస్ఫోటనంతో కొండచరియలు విరిగిపడినంతగా అదిరిపడింది.

ఊహించింది ఒకటి జరిగింది మరొకటి... ఆనందించాలో, ఏడవాలో అర్థం కాలేదు.ఉషకి ఓ... ముప్పై ఏళ్ళుంటాయి.పెళ్ళయింది, ఇద్దరు పిల్లలు. వారానికో సారి పిల్లలకిబాగాలేదో నో,వాళ్ళస్కూల్‌కి వెళ్ళాలనో ఏదోవంకతో పర్మిషన్‌లు అడుగుతూఉంటుంది.

ఆనందరావుకి కోపం వచ్చినా పాపం ఆడపిల్ల చాలా బాధ్యతలు చేయాలి అనే ఒక సాఫ్ట్ కార్నర్‌తో ఆమె అడిగినప్పుడల్లా పర్మిషన్ ఇస్తూనే ఉండేవాడు. ఎటొచ్చీ ఈ మధ్యే కసురుకోవడం, నీకు ఉద్యోగం ఎందుకు మానేసి ఇంట్లో కూర్చో అంటూ తిట్టడం చేస్తున్నాడు.

రెండేళ్ళుగా అతని దగ్గర పనిచేస్తున్నా ఏనాడూ విసుక్కోని ఆనందరావు హటాత్తుగా ఎందుకలా మారిపోయాడో ఉషకేకాదు, ఆఫీసులో అతనిని ఎరిగిన ప్రతివాళ్ళకి ఆశ్చర్యంగానేఉంది.

పెద్దవాడు అవుతున్నాడుగా బిపి వచ్చిందేమో అనుకున్నారు. లేక కుటుంబంలో ఏవన్నా సమస్యలు వచ్చిపడ్డాయేమో ఆ బాధలో ఇలా తయారై ఉంటాడు అనుకున్నారు.

నిజానికి ఆనందరావుకి ఏ సమస్యలు లేవు. ఇంకో రెండేళ్ళలో రిటైర్ అయిపోతాడు. అతను పనిచేసే సెమీ గవర్నమెంటు కంపెనీ రూల్సుప్రకారంరిటైర్ అయ్యాక పెన్షన్ రాదు కానీ, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ మాత్రం చాలా వస్తాయి. ఆనందరావుకి ఇద్దరు కొడుకులు, ఇద్దరినీ ఐఐటీలో ఇంజనీరింగ్ చదివించి, పెళ్ళిళ్ళు చేసి మరీ అమెరికా పంపించాడు.

అటు ఆర్థికంగాకానీ, ఇటు ఇతరత్రాకానీ ఆనందరావుకి ఎలాంటి ఇబ్బందీ లేదు. ఏ సమస్యాలేదు. కానీ ఇటీవల అతని సమస్యంతా భార్యతోటే.

చక్కనిది, చదువుకున్నది,మంచి గృహిణిగా,మంచి తల్లిగా, మంచి కోడలిగా పేరు తెచ్చుకున్నదీ అయిన విశాలాక్షి ఆనందరావుకి అన్నివిధాలా అనుకూలవతిగానే ఉండేది. పైగా మంచి సరసురాలుకూడా. అలాంటి విశాలాక్షిలో అనూహ్యమైనమార్పొచ్చింది.

వంటింట్లో పని ముగించుకుని మరచెంబుతో మంచినీళ్ళు పట్టుకొచ్చి భర్త సరసన చేరి, ముద్దు, ముచ్చట్లు నెరిపే విశాలాక్షి మారిపోయింది.

ఎంతసేపు ఎదురుచూసినా పక్కన చేరకుండా సోఫాలో పడుకోడం, పడుకుందాం రా విశాలా అని పిలిస్తే "మీరు పడుకోండి నేను కాసేపు టివిచూస్తాను" అంటోంది. "నువ్వు లేకుండా నాకు నిద్రొస్తుందా? నువ్వు జోలపాడాలి, నేను పడుకోవాలి" అంటూ బలవంతంగా ఆమెని పడకగదిలోకి లాక్కెళ్ళడానికి ప్రయత్నిస్తుంటే చీదరించి కొడుతోంది.

విశాలాక్షిలో వచ్చిన మార్పు ఆనందరావుకి ఆశ్చర్యాన్ని, కోపాన్ని, కించిత్తు బాధనీ కూడా కలగచేస్తోంది. పిల్లలిద్దరికీ పదేళ్ళు, పన్నెండేళ్ళు వచ్చిందాకా అప్పుడప్పుడు ఉపవాసాలు చేయించినా ఆ తరవాత మాత్రం అతనికి శృంగారపలహారాలు ప్రతిరోజూ సుష్టుగానే పెడుతుందేమో, ఇప్పుడు పస్తులతో తిండిలేక, కృంగి, కృశించిపోయినవాడిలా తయారయాడు ఆనందరావు.

అంతేకాక వయసు మీద పడుతున్నా ఏ మాత్రం ఆ ఛాయలు కనిపించకుండా చిన్నపిల్లలా సన్నగా, తెల్లగా ఉండే విశాలాక్షి హటాత్తుగా లావైపోయింది. పల్చగా ఉన్న పొట్ట ఉబ్బిపోయి ముందుకు వచ్చింది. నడుం బాగాసాగిపోయింది. జాకెట్లన్నీ బిగుతు అయిపోయి పిటపిటలాడుతోంది.

పొట్ట పెరిగిపోయిందని చిరాగ్గా అనిపించినా బిగుతు జాకెట్టులోంచి వద్దన్నకొద్దీ బైటపడుతున్న ఆ అందం మాత్రం అతని కళ్ళు చెదిరేలా చేస్తోంది. కానీ, ఏం లాభం? విశాలాక్షి అతని పక్కన పడుకోవడం మానేసి ఖాళీగా ఉన్న పిల్లల బెడరూమ్‌లో పడుకుంటోంది.

అక్కడికీ రోజూ ఓసారివెళ్ళి "రా విశాలా! నువ్వు పక్కన లేకపోతే నాకు నిద్రపట్టదు" అంటూ బతిమాలినా "మీరెళ్ళి పడుకోండి నాకు నిద్రొస్తోంది డిస్టర్బ్ చేయకండి" అని కసురుకుంటోంది. బిక్క మొహం వేసుకుని వచ్చేస్తున్నాడు.

ఓ రోజు ఆగలేక ఓ పక్కకి వత్తిగిల్లి పడుకున్న భార్య దగ్గరకు వెళ్ళి, రెచ్చగొడుతున్న ఆమె అందాలు చూస్తూ దగ్గరగా వెళ్ళి మంచం మీద ఆమె పక్కనే కూర్చుని చేయి నెమ్మదిగా ఆమె నడుం మీదకి పోనిచ్చి లాలనగా అడిగాడు.

"ఏమైంది విశాలా ఎందుకు నా మీద హటాత్తుగా ఏవగింపు కలిగింది. నేనేం చేశాను?"

"ఏమీ చేయలేదు.. ఏమీ చేయద్దు... నాకు ఇష్టం లేదు" విరక్తిగా అంది.

"అదే ఎందుకిష్టంలేదు..."

శృంగార జీవితం అనేది కనుచూపుమేరలో కనపడ్డంలేదని చెప్పడానికి అవమానంగా అనిపించింది అతనికి. అమ్మాయిలతో తిరుగుతోంటే తనకి భార్యతో కూడా సుఖం లేదని చెప్పడానికి మనసొప్పలేదు. అందుకే విరక్తిగా నవ్వి ఊరుకున్నాడు అతడు. ఇంతకీ అతడి అసలు సమస్య ఏమిటి?

"ఎందుకేంటండి? చెప్పాగా నాకిష్టంలేదని, పెద్దదాన్ని అయిపోయాను.అన్నీ అయిపోయాయి. మెనోపాజ్‌కూడా వచ్చేసింది ఇంకా ఏంటి దరిద్రంగా"

"నేను ముసలాడిని కాలేదు. నాకు కావాలి... నువ్వు దగ్గరకు రానివ్వలేకపోతే మరో అమ్మాయిని ప్రేమిస్తాను"

అతనివైపు అసహ్యంగా చూస్తూ అంది "సిగ్గులేదూ ఆమాటనడానికి.. వెళ్ళండి ఇంక ఏం మాట్లాడకండి నాకు ఒళ్ళుమండుతోంది"

చేసేదిలేక ఉసూరుమంటూ వెళ్ళి గదిలో పడుకున్నాడేగానీ, నిద్రపట్టలేదు. విశాలాక్షికి ఏమైంది, ఎందుకిలా ప్రవర్తిస్తోంది? ఓ నాలుగు రోజుల తరువాత ఓ రోజు ఆఫీసు నుంచి నేరుగా ఇందిరాపార్క్‌కి వెళ్ళి కూర్చున్నాడు ఇంటికి వెళ్ళడం ఇష్టంలేక...

ఆ పార్కునిండా అందరూ యువజంటలే.. ప్రేమికులే... అందరూ చెట్టుచాటున కూర్చుని ఎండా, వానా లేకపోయినా గొడుగులడ్డం పెట్టుకుని శృంగార సామ్రాజ్యంలో మునిగిపోడం చూసిన ఆనందరావు రక్తం మరుగుతున్నట్టు అయి ఒంట్లోంచి సెగలు, పొగలు రాసాగాయి.

తనలో ఇంకా ఇంతగా కామప్రకంపనలు కలుగుతోంటే విశాలాక్షికి ఎందుకు కోరికలు చచ్చిపోతాయి. అంటే ఆడవాళ్ళకి యాభై ఏళ్ళకే చచ్చిపోతాయా? ఇంక ఈ బతుకింతేనా శృంగారం లేని బతుకు రసహీనం... ఇంక తను మఠానికో, మరో



విద్యాబాలన్ మనీ టిప్స్

- సొంత ఆదాయం లేని మహిళలు కూడా డబ్బు మీద అవగాహన కలిగివుండాలి. ఖర్చు చెయ్యటంలోనే కాదు, ఆదా చెయ్యటంలోనూ మహిళలు నేర్పు సాధించాలి.
- ఉద్యోగంచేసేవారు ప్రతినెలా తమ ఆదాయంలో కొంత పక్కన పెట్టుకోవాలి. డబ్బు అనగానే భయపడతారు. నేనే తొలి రోజుల్లో భయపడ్డా. ఆ భయం వదిలివుంటే ముంబయిలో మరి కొన్ని ఇళ్ళు కొని వుండేదాన్ని.
- నాతొలిపెట్టుబడిచెంబూర్‌లో ఒకఫ్లాట్. ఇప్పుడు ఆదాయం క్రమంతప్పకవచ్చే బాండ్స్‌లో పెడుతుంటా. నీ పెట్టుబడులనిర్ణయం నీదే. ఇతరుల సలహాల మీద ఆధారపడకు. అవసరమైతే రకరకాల పెట్టుబడుల పద్ధతులు, వాటిమీద వచ్చే ఆదాయం గురించి తెలుసుకోవాలి.



ఆశ్రమానికో వెళ్ళి భజన చేసుకోవాల్సిందేనా... అసలు తనకి అలా ఇష్టం లేదు.

జీవితం మీద అనురక్తి చావకూడదంటే చచ్చిందాకా జీవితాన్ని అనుభవించాలి అనేది తన పాలసీ... కానీ, విశాలాక్షి సహకరించకపోతే ఎలా?

అందుకేనా మగవాళ్ళు అరవై ఏళ్ళొచ్చినా గర్ల్ ఫ్రెండ్స్‌ని వెతుక్కుంటారు.

"హల్లో ఆనందం ఎలా ఉన్నావు?" అంటూ వీపు మీద గట్టిగా దెబ్బ, చెవులకి కఠోరంగా ఓ స్వరం వినిపించి ఉలిక్కిపడి కిందపడబోయి నిలదొక్కుకుని తలెత్తి చూశాడు. ఎదురుగా డిగ్రీలో తన క్లాస్‌మేట్ పార్థసారథి. ఆనందరావు కళ్ళు ఆనందంగా విచ్చుకున్నాయి. "అరెరే పార్థు నువ్వెక్కడినుంచి వచ్చావు? అబ్బ ఎంతకాలమైంది నిన్ను చూసి" అడిగాడు.

పార్థసారథి తనకి కొంచెం రెండు అడుగుల దూరంలో నిలబడిన ముప్పై ఏళ్ళ యువతి వైపుచూసి "యూ కెన్ క్యారీ ఆన్ వాణీ... నేను కాసేపు కూర్చుంటాను" అన్నాడు. ఆ వాణి అనబడే యువతి చిరునవ్వుతో "ఓ కె దెన్ బై" అంటూ చిరునవ్వుతో చేయి ఊపి వెళ్ళిపోయింది.


"ఎవరా అమ్మాయి మీ..."

"ఆ, ఆ ఆపు" గట్టిగా అన్నాడు ఆనందరావు మాట పూర్తిచేయనీకుండా అడ్డుపడి.

"అదేంటోయ్ అంత కంగారేంటి?" ఆమె వెళ్ళిన వైపు చూస్తూ అడిగాడు ఆనందరావు.

"ఏం లేదు.. నీ వాక్యం మీ అమ్మాయా, నీ చెల్లెలా అని ఎక్కడ కంటిన్యూ అవుతుందో అని భయపడిఅరిచా. ఆమె నా గర్ల్‌ఫ్రెండ్"

"గర్ల్‌ఫ్రెండా?" ఒకింత అసూయగా మరికొంత ఆశ్చర్యంగా అడిగాడు.



"ఎందుకంత ఆశ్చర్యం"

"మీ ఆవిడ..." మళ్ళీ అరుస్తాడేమో అని ఆపేశాడు ఆనందరావు. పార్థసారథి అర్థంలేకుండా ఓ వికటాట్టహాసం చేసి, అన్నాడు "మా ఆవిడ ఉంది... నేనూ ఉన్నాను. నాకు గర్ల్‌ఫ్రెండూ ఉంది..."

"అదేనోయ్ భార్య ఉండగా గర్ల్‌ఫ్రెండ్ ఎందుకు" అని గర్ల్‌ఫ్రెండ్ ఉండడంలో తప్పులేదు, పాపం కాదు అనే అభయంతో కూడిన మాటకోసం ఎదురుచూస్తూ అన్నాడు. "బాగుందోయ్ ఇంట్లో భోజనం చేశాం కదా అని హోటల్‌కెళ్ళమా ఏం?" ఫిలాసాఫికల్‌గా అన్నాడు పార్థసారథి.

ఆనందరావు కళ్ళల్లో చిన్న వెలుగు, గుండెల్లో ఆశ కలిగింది. గర్ల్‌ఫ్రెండ్ ఎక్కడ దొరుకుతారు అని అడగబోయి నవ్వుతాడేమో అని ఆగిపోయి-

"ఇంతకీ ఎలా ఉన్నావు? ఏం చేస్తున్నావు? ఎక్కడున్నావు?" అడిగాడు.

"నాకేం నేను పూలరంగడిలా ఉన్నాను. పదేళ్ళ క్రితం స్టేట్‌గవర్నమెంటు ఉద్యోగం రిజైన్‌చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం మొదలుపెట్టాను.

> దేశంలో డబ్బు, పరపతి సంపాదించిన విరాట్‌కోహ్లీ, అనుష్కశర్మలు ఇటలీ వెళ్ళి పెళ్ళిచేసుకుని దేశభక్తి లేదని నిరూపించారు. -పన్నాలాల్ శాఖ్య, మధ్యప్రదేశ్ మంత్రి

బాగా సంపాదించాను. లిబర్టీలో నాలుగు బెడ్ రూమ్స్ అపార్ట్‌మెంట్ కొనుక్కుని రెండేళ్ళ క్రితం షిఫ్ట్ అయ్యాను. ఇద్దరు అమ్మాయిల పెళ్ళిళ్ళు చేసి అమెరికా పంపించాను.

నేనూ మా ఆవిడా, ఆవిడకి నాలుగు బీరువాల నిండా చీరలు, రెండు లాకర్లనిండా నగలు, కాలక్షేపానికి ప్లాజ్మా టీవి, డివిడిప్లేయర్, ఓ మహిళా క్లబ్‌లో మెంబర్‌షిప్, బ్యాంకులో బోలెడు డబ్బు... నాకు కాలక్షేపానికి నాఫ్రెండ్స్, మందులు, పార్టీలు, ఎట్సెట్రా, ఎట్సెట్రా నీ సంగతేంటి?"

అతను చెప్పింది విన్నాక తన గురించి చెప్పుకోడానికి సిగ్గుగా అనిపించింది ఆనందరావుకి. పిల్లల్ని తనూ అమెరికా పంపించినా, ఆఫీసులో మంచిహోదాలో ఉన్నా, ఆర్థికంగా అతనంత కాకున్నా కంఫర్టబుల్‌గా ఉన్నా దాంపత్యంలో సుఖంలేదని, యాభై ఆరేళ్ళకే తను ముసలివాడు అయిపోయాడని, శృంగారజీవితం అనేది కనుచూపుమేరలో కనపడ్డం లేదని చెప్పడానికి అవమానంగా అనిపించింది.

అతనింకా అమ్మాయిలతో తిరుగుతోంటే తనకి భార్యతో కూడా సుఖం లేదని చెప్పడానికి మనసొప్పలేదు. అందుకే విరక్తిగా నవ్వి ఊరుకున్నాడు.

"అదేంటోయ్ అలా నవ్వుతున్నావు? ఆర్ యూ నాట్ హ్యాపీ" అడిగాడు సానుభూతిగా పార్థసారథి.

తన మనసులో సుళ్ళుతిరుగుతున్న బాధ అమాంతం తన మిత్రుడికి చెప్పుకోవాలనిపించింది ఆనందరావుకి. గబగబా తన మనసులో ఉన్నదంతా చెప్పేశాడు. అంతా విన్న పార్థసారథి కప్పలు బెకబెకలాడుతున్నట్టు నవ్వాడు. "ఎందుకలా నవ్వుతున్నావు?" ఉక్రోషంగా అడిగాడు ఆనందరావు.

"ఏం లేదు నిన్ను చూస్తుంటే జాలేసి నవ్వాను"

"ఎందుకు జాలి?"

"నీకు గర్ల్‌ఫ్రెండ్స్ లేరు ఇప్పుడేకాదు కాలేజీ రోజుల్లో కూడా నీకెవరూ అమ్మాయిలు స్నేహితులు లేరు అవునా?"

ఆ మాటలకి అవమానంతో కుంచించుకుపోతూ తలదించుకున్నాడు నల్లగా ఉండే ఆనందరావు.

పార్థసారథి పొట్టిగా, నల్లగా ఉన్న ఆనందరావు వైపు జాలిగా చూస్తూ అన్నాడు -

"కానీ నువ్వు మంచి రొమాంటిక్ ఫెలోవనినాకు తెలుసు. ఎందుకంటే నీ పుస్తకాల్లో అప్పటికే రకరకాల ఫోటోలు దాచుకునే వాడివి. అందుకు తగ్గట్టే నీకు దేవుడు చక్కటి భార్య నిచ్చి ఇంతకాలం నీ శృంగార జీవితానికి ఎలాంటిఆటంకాలు లేకుండా చేశాడు.

పాపం బ్యాడ్‌లక్. ఇప్పుడు నీ జీవితంలో అనుకోని మార్పు... అది నువ్వు తట్టుకోలేకపోతున్నావు అవునా?" అవును అన్నట్టు చూశాడు ఆనందరావు మిత్రుడి వైపు.

"ఆవిడ అలా ఉండడానికి ఏదో బలమైన కారణం ఉండి ఉంటుంది. అదేంటో తెలుసుకుని ఆవిడ

సమస్య పరిష్కరిస్తే నీ సమస్య కూడా పరిష్కరించబడుతుంది"

"ఏమై ఉంటుందో నాకెలా తెలుస్తుంది"

"తెలీదు. అందుకే డాక్టర్ దగ్గరకు తీసి కెళ్ళు"

"డాక్టర్ దగ్గరకా ఎందుకు? ఏ డాక్టర్?" ఆశ్చర్యంగా అడిగాడు ఆనందరావు.

"ముందు ఓ లేడీ డాక్టర్‌కి చూపించు. మీ ఆవిడకి జబ్బేమీలేదని ఆవిడ చెప్పిందనుకో ఓ సెక్సాలజిస్టుకి చూపించు. ఆవిడ అంతహటాత్తుగా సెక్స్‌పట్ల విముఖత పెంచుకోవడానికి కారణం ఏంటో అడుగు"

"వాళ్ళకి తెలుస్తుందా?" అమాయకంగా చూశాడు. "మరి నీకూ, నాకూ తెలుస్తుందా?" విసుక్కున్నాడు సారధి. అదికాదు ఏదో అనబోతున్న ఆనందరావుని ఆపుతూ అన్నాడు "ఆనందం! నువ్వో నగ్నసత్యం తెలుసుకోవాలోయ్"

"ఏంటది?" నగ్న అన్నమాట వినగానే ఆరాటంగా చూశాడు ఆనందం. "సాధారణంగా ఆడవాళ్ళం దరికీ మెనోపాజ్ అయ్యాక సెక్స్ పట్ల ఆసక్తి తగ్గిపోతుంది. ఇంక మేము



చెరువు గట్టుమీద కూర్చుని తొమ్మిదో తరగతిలోనే నేను పద్యాలు రాశాను. -కె.సి.ఆర్., తెలంగాణ సి.ఎమ్.

ముసలివాళ్ళం అయిపోయాం అని సైకలాజికల్‌గా ఫీల్ అయి పూజలు, పునస్కారాలతో కాలక్షేపంచేస్తారు. అలాంటి వాళ్ళకి కౌన్సిలింగ్ చేసేవాళ్ళున్నారు.

ఒక్కసారి అక్కడికి తీసుకెళ్ళావంటే మళ్ళీ నీ జీవితం రసరమ్యంగా, మూడు పడకలు, ఆరు ఆనందాలుగా వర్ధిల్లుతుంది"

"నిజంగానా" మెరిసే కళ్ళతో అడిగాడు.

"నిజం నీమీద ఒట్టు" గభాల్న అతనిచేయి అందుకుని అరచేతిలో గిల్లి మరీ చెప్పాడు పార్థసారథి.

"నీకు తెలిసిన డాక్టర్ పేరు చెప్పు" అడిగాడు మిత్రుడ్ని. పార్థసారథి జేబులోంచి డైరీతీసి నాలుగు ఫోన్ నెంబర్లిస్తూ పేర్లు చెప్పాడు.

అవన్నీ నోట్ చేసుకుని గాల్లో తేలుతూ ఇంటికి వెళ్ళిన ఆనందరావు మర్నాడు ఆఫీస్‌కి వెళుతూనే ఫోన్లుచేసి అపాయింట్‌మెంట్ తీసుకున్నాడు. ఆరోజే అపాయింట్‌మెంట్ దొరికింది.

అదీ ఆనందరావు ఆనందానికి కారణం... అందుకే ఆఫీసులో అందరికీ పర్మిషన్‌ల జల్లులు... చిరునవ్వుల పలకరింతలు, మనసులో కౌన్సిలింగ్ తరువాత కలిగే పులకింతల మధురోహలు.

ఆనందరావు ఇంటికి వెళుతూనే "విశాలా! విశాలా!" అంటూ గావుకేకలు పెట్టాడు.

"అబ్బ ఏమైందండీ" గాభరాపడుతూ వచ్చింది విశాలాక్షి.

ఆమెని చూడగానే మూర్ఛ వచ్చినంత పనైంది ఆనందరావుకి. గులాబీరంగు చిన్నపూలున్న తెల్లని గ్లాస్కో చీర, బిగుతు జాకెట్టు, అందులోంచి ఊరిస్తున్నట్టుగా కనిపిస్తున్న ఎదపొంగులు, చాలాకాలానికి వేసుకున్న వాలుజడ, అందులో తరుముకున్న మల్లెపూలమాల విరజిమ్ముతున్న పరిమళాలతో శృంగార దేవతలా వచ్చింది.

"ఏంటండి అలా చూస్తున్నారు కొత్తగా" గోముగా అంది సిగ్గుపడుతూ.

"నువ్వేనా?" కనురెప్పలు రెపరెపలాడిస్తూ అడిగాడు.

"నేనే ఏం గర్ల్‌ఫ్రెండ్‌ని అనుకున్నారా?" కొంటెగా నవ్వింది ఓరకంట చూస్తూ.

"అదికాదు విశాలా నువ్వు వేలుముడి, గుంటూరు జరీ చీర"

"చాల్లే ఊరుకోండి. వెళ్ళి స్నానం చేయండి ఒళ్ళంతా దుమ్ము మీరూనూ" అంటూ వంటగదిలోకి వెళ్ళిపోతున్న భార్యని వెనకనుంచి చూస్తూ 'అబ్బా లావైనా సెక్సీగా ఉంది' అనుకున్నాడు పంటితో పెదాలు రొమాంటిక్‌గా కొరుక్కుంటూ.

కమ్మటి భోజనంతోపాటు తీయటి కబుర్లు చెప్పి బెడ్‌రూమ్ లోకి తీసుకెళ్ళిన విశాలాక్షిని ఆబగా వాటేసుకుని-

"నిన్ను కౌన్సిలింగ్‌కి తీసుకెళ్ళాలనుకున్నాను కానీ, ఆ అవసరం లేకుండా చేశావు... ఏమైంది విశాలా" అడిగాడు చెవిలో గుసగుసగా.

"నాకెందుకండి కౌన్సిలింగ్... ఇంటినిండా వార పత్రికలు, అందులో సెక్సాలజిస్టులు అనేకమంది సెక్స్ సమస్యలకిచ్చే జవాబులు చాలవూ..."

"అంటే..."

"ఏం లేదు మీరన్నట్టు ఎందుకో తెలియదు నాకు అనుకోకుండా సెక్స్‌పట్ల విరక్తేకాక, మీరు నా ఒంటి మీద చేయేస్తే చీదరగా అనిపించసాగింది.

మీరు దగ్గరకు వచ్చినప్పుడల్లా చీదరించుకుంటుంటే మీ కళ్ళల్లో కనిపిస్తున్న బాధ చూసి నా మనసు గిలగిల్లాడేది. ఎందుకలా అవుతుందో నాకే తెలియదు. ఆ మధ్య మీరు వేరే అమ్మాయిని చూసుకుంటానని బెదిరించాక నాకు భయమేసిందండి.

అందుకే నా సమస్య చెబుతూ ఓ పత్రికలో సమాధానాలిచ్చే సెక్సాలజిస్టుకి ఉత్తరం రాశాను. ఆయన చెప్పిన సలహా పాటించాను. మీ చేతుల్లో కరిగిపోతున్నాను"అంటూ గభాల్న అతన్ని అల్లుకుపోయింది.

"ఎంతతెలివైనదానివి విశాలా నా అవసరంలేకుండా నీకొచ్చిన సమస్య నువ్వే పరిష్కరించుకున్నావా?" అంటూ మరింత దగ్గరకు లాక్కున్నాడు.

ఆ మధురిమను అనుభవిస్తూ 'లేకపోతే అనవసరంగా ఒకమ్మాయి జీవితం నాశనం అయ్యేది' అనుకుంది విశాలాక్షి మనసులో...

ఉత్తర+ద్వి+అర+దర్శనం

అందరూ శూన్యమాసమని పిలిచే పుష్యమాసంలో శుద్ధ పక్షంలో వచ్చే ఏకాదశి నాడు ఉత్తరద్వార దర్శనమనే ఉత్సవాన్ని చేస్తారు. ఆలయంలో ఉండే ప్రధాన దైవాన్ని ఉత్తరపు దిక్కునుండి చూసే ఏర్పాటునిచేస్తూ లేదా దేవాలయానికుండే ఉత్తరం వైపు ద్వారాన్ని తెరిచి ఆ దిక్కుగా భక్తులు చూసే ఏర్పాటుని చేస్తారు ఆ రోజున.

అదే భగవంతుణ్ణి, ప్రతి నిత్యం సేవిస్తున్న దైవాన్ని ఏ ద్వారంగుండా చూస్తే మాత్రం విశేషం ఏముంటుంది? అనిపిస్తుంది పై దృష్టితో చూస్తే. ఉత్తరద్వార దర్శనం అంటే పైన అనుకున్నట్లుగా దర్శించడం కాదు - లో భావం తెలిసి దర్శించాలి. ఎలా?

ఉత్తర - దక్షిణ విధానం

ఋషులు మనకి కన్పించే అన్నిటిలోనూ ఉత్తర-దక్షిణ విభాగాన్ని చేశారు.

ఉదాహరణకి రోజులో ఉత్తరం పగలు. దక్షిణం రాత్రి. ఉత్తర, దక్షిణాలలో ఉత్తరమే పవిత్రమైనదైన కారణముగా రాత్రికంటే పగలు గొప్పదైంది. మళ్ళీ ఆ పగటిలో కూడా ఉత్తర దక్షిణ విభాగాలని చేశారు.

పగటిలో ఉదయం ఆరు గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు ఉత్తరం. 12 నుండి సాయంత్రంవరకూ దక్షిణం. అహ్నము అంటే 'రోజు' అని అర్థం.


ఉదయం 6 నుండి 12 వరకూ పూర్వాహ్ణం. 12 నుండి సాయంత్రంవరకూ అపరాహ్ణం.

ఈ ఉత్తర దక్షిణాల్లో ఉత్తరాన్ని పవిత్రంగానూ, దక్షిణాన్ని ఉత్తరమంత పవిత్రం కానిదిగానూచెప్పారు ఋషులు. అందుకే శుభకార్యాలనన్నింటినీ పన్నెండు గంటలలోగా, సాయంత్రం ఆరు పిమ్మట నిర్వహిస్తుంటారు. మధ్యాహ్నం పన్నెండు దాటాక శ్రాద్ధాది కార్యాలని నిర్వహిస్తుంటారు. ఈ సమయాన్నే అపరాహ్ణమంటారని పైన అనుకున్నాంకదా!

ఈ తీరుగానే సంవత్సరాన్నికూడా రెండుగా విభజిస్తూ ఉత్తరాయణం (జనవరి 14 నుండి జూలై 15 వరకు) అనీ, దక్షిణాయనం (జూలై 16 నుండి జనవరి 13 వరకు) అనీ అన్నారు.

పైన అనుకున్నట్లుగానే ఉత్తరాయణం ప్రశస్తమని చెప్పారు. అందుకే భీష్మ పితామహుడు అంపశయ్యమీదే దక్షిణాయనం వెళ్ళేవరకూ ప్రాణాలని నిలబెట్టుకుని ఉత్తరాయణ పుణ్యకాలంలో స్వచ్ఛంద మరణం ఉంది కాబట్టి ప్రాణాలని ఆ కృష్ణునిలో లీనంచేసి మోక్షానికి వెళ్ళాడు. ఇలా ఉత్తరాయణం మాత్రమే పుణ్యప్రదమవుతుంటే ఈ 'ఉత్తర ద్వార దర్శన'మనే పండుగ దక్షిణాయనంలో అందునా శూన్యమాసమైన పుష్యంలో వస్తుంది. ఇక్కడే ఉంది విశేషం.

ఉత్తర, దక్షిణ విభాగాన్ని శరీరంలోకూడా చేశారు ఋషులు. బొడ్డుని కేంద్రస్థానంగా తీసుకుని బొడ్డు



నుండి శిరసువరకూ ఉండే భాగాల్ని ఉత్తరంగానూ, బొడ్డునుండి పాదాలవరకూ ఉండే భాగాన్ని దక్షిణంగానూ చెప్పారు.

శరీరంలో ఉత్తరం

అందుకే శరీరంలోని ఉత్తర భాగంలో అంటే బొడ్డు నుండి తలవరకూ అన్నీ బంగారు ఆభరణాలనీ ధరించాలని చెపుతూ- బొడ్డునుండి పాదాలవరకూ ఉండే భాగానికి వెండి ఆభరణాలనే ఉంచాలనే నియమాన్ని చేశారు.

ఇప్పుడు శరీరానికి ఉత్తర భాగం శిరస్సు అని తేలింది కాబట్టి ఆ ఉత్తర భాగంలో ఉన్న 'ద్వార'మేదో దాన్ని చూడాలి. 'ద్వే అరే యస్య తత్ ద్వారమ్' అని ద్వారమనే పదానికి వ్యుత్పత్తి.

రెండు తలపులున్నది ఏదో అది ద్వారం. శిరసులో రెండు తలుపులా? ఔను. శిరసు మధ్యభాగంలో బ్రహ్మరంధ్రమనేది ఉంటుంది. దానికి, మన తలుపుకి ఉండే తీరులోనే రెండు రెక్కలుంటాయి.

ఆ రెండు రెక్కలు (ద్వి+అర =వ్యాకరణ సూత్రం ప్రకారం 'ద్వార' అవుతుంది) ఉండే కారణంగానే దాన్ని 'ద్వారం' అంటారు. అది వివాహంలో జీలకర్ర, బెల్లం మిశ్రమం పెట్టినప్పుడు తెరుచుకుంటుంది. అలాగే ఈ వైకుంఠ ఏకాదశినాడు కూడా తెరుచుకునివుంటుంది భగవత్ ధ్యానాన్ని చేసిన పక్షంలో.

ఆ కారణంగా శరీరానికి ఉత్తర భాగంలో ఉన్న శిరసులోని బ్రహ్మరంధ్రానికి ఉన్న ద్వారంలో భగవంతుణ్ణి దర్శించడం ఏదుందో దాన్ని 'ఉత్తర ద్వార దర్శనం' అంటారన్నమాట.

ఎలా దర్శించాలి?

ఇంతకీ దర్శనంఇచ్చేందుకు బ్రహ్మరంధ్రద్వారం తెరుచుకునేలాగా భగవత్ ధ్యానాన్ని చేసినా ఎలా దర్శించాలనేది ప్రశ్నకదా!

ఏకాంతముగా, స్థిరముగా బాసింపెట్టు (మఠం) వేసుకుని, ఆసనము పరుచుకుని నేలమీద కూర్చోవాలి.


క్రమంగా భగవత్ ధ్యానాన్ని లోలోపల ప్రారంభిస్తూదైవాన్ని దర్శించే ప్రయత్నం చేయాలి. ఉదాహరణకి మనం అమ్మవార్ని దర్శించాలని అనుకున్నామనుకుందాం!

నేను అమ్మ మెత్తని పాదాలని స్పృశిస్తున్నాను. పాదాలు కొద్ది ఉబ్బెత్తుగా ఉన్నాయి. మెత్తగా ఉన్నాయి. ఎర్రగా ఉన్నాయి. అలా స్పృశిస్తున్న నాకు గజ్జెలు తగిలాయి. నా చేతితో నేను స్పృశిస్తున్న కారణంగా అవి చిన్న ధ్వనిని చేస్తున్నాయి. వాటిపైన అమ్మవారి అందెలు కనిపిస్తున్నాయి.

అందెలనిండుగా మణులు కన్పిస్తున్నాయి. మణులని చూడాలనే ఆలోచనతో అలా తిప్పుతూంటే ఆ మణుల కాంతులు జిగేలుమంటున్నాయి...అని ఈ తీరుగా అమ్మవారి కిరీటం...ఆ కిరీటంమీద కన్పించే శిఖామణి (కిరీటాగ్ర భాగంలో కన్పించే ఎర్రని మణి) వరకూ లోదృష్టిని వ్యాపింపజేస్తూ దర్శించినట్లయితే అదే నిజమైన ఉత్తరద్వార దర్శనమవుతుంది.

మంచి రద్దీలో, దైవక్షేత్రానికి వచ్చామనే సంతృప్తి ఉన్నప్పటికీ, అక్కడున్న సేవకులు, జరుగు, నడువు- పద! పద!- అంటూంటే మనసు ఏ మాత్రమూ నిలువనూ నిలువదు. ఆ కారణంగా ఈ తీరు ఉత్తర ద్వార దర్శనాన్ని శరీరంలో చేసుకోగలిగితే అది నిశ్చయమయిన పండుగ అవుతుంది.

పూర్వ మహర్షులు నిరంతరం దైవదర్శనాన్నే చేసుకుంటూవుండేవాళ్ళు కాబట్టి వారికి ప్రతి రోజా ఉత్తర ద్వార దర్శనమే. కనుక మనమూ ఎందుకు ప్రయత్నించకూడదు?



సి. శివరామమూర్తి

హిస్టారికల్ సీరియల్

సామ్రాట్ సముద్రగుప్త

సౌందర్యానికీ, ఆనందానికీ
అవినాభావసంబంధముందిట!!
సౌందర్యంలేనిదే ఆకర్షణ లేదు
ఆకర్షణ లేనిదే కోరిక
ఉద్భవించదుకోరిక లేకుంటే
సృష్టే లేదు
మనిషికి సౌందర్య నేత్రమే వుండాలే
కాని, ఈ విశ్వంలో ఎంతో
మకరందముంది ఈ జీవితమే
ఒక మధు పాత్ర
అతని ఆలోచనలు ఇలా వుంటాయి
గనుకే సూదంటు రాయిలా
ఓ యువతి ఆకర్షించింది
ఎవరా యువతి?!
ఎవరా యువకుడు?!

19.1.2018 సంచికలో ప్రారంభం!

సీరియల్

వసంతసేనా చారుదత్తం

శకారుడిని చూడగానే "అదిగో, వచ్చాడు అసలయిన నేరస్థుడు" అని అరిచాడు బండివాడు. జనాల గోలలో శకారుడికి ఆ మాటలు వినిపించలేదు.

"ఉస్... దారిండయ్యా, దారి- నోళ్ళుకూడా మూసు కోండి. ఆ పోట్లగొడ్డు ఇలాగే వస్తావుంది" అని జనాలను హెచ్చరించాడు తలారి.

ఖిలండర్

"ఒరేయ్, ఒరేయ్ దారివ్వండి" అని ముందుకెళ్ళి, అక్కడున్న స్థావరకుడ్ని చూసి, "నాయనా, కుమారా! చేరూ! స్థావరకా! బండివాడా! రా... పోదాం!" అని పిలిచాడు శకారుడు.

స్థావరకుడు అనే ఆ బండివాడు వెటకారంగా నవ్వాడు. "దుర్మార్గుడా! వసంతసేనను చంపితే నీకు తృప్తి కలగలేదా? ఇప్పుడు మిత్రులకు కల్ప వృక్షమైన ఆర్య చారుదత్తుడిని కూడా చంపడానికి సిద్ధపడ్డావే, నీకు మనసు వుందా?" అని అరిచాడు.

"ఛా! ఛా! రతనాల కుండవంటి ఆడదాన్ని నేను ఎప్పుడూ చంపను" అన్నాడు శకారుడు తడ బడుతూ. "వీడే చంపివుంటాడు. వీడే చంపి వుంటాడు! ఆర్యచారుదత్తుడు కాదు" అని అక్కడ వున్నవాళ్ళందరూ గట్టిగా అరవసాగారు.

"అలా ఎవడన్నాడూ...?" అంటూ వణికిపోతున్న శరీరంతో అడిగాడు శకారుడు. అక్కడ వున్నవాళ్ళందరూ బండివాడైన స్థావరకుడ్ని చూపి, "ఈ సజ్జనుడు" అన్నారు.

"అయ్యో...! మీకు వీడు చెప్పింది అబద్ధం! వీడు మా ఇంట్లో బంగారం దొంగిలించడంచేత నేను వీడ్ని కొట్టి, చీకటికొట్టులో పడేశాను. ఎలాగో వాడు తప్పించుకొని వచ్చి, ఆ కోపంతో నా మీద లేనిపోనివి చెప్పి, మిమ్మల్ని మోస గిస్తున్నాడు. వీడి మాటలు నమ్మవద్దు" అంటూ శకారుడు అతడి చేతిలో ఒక బంగారు కంకణం పెట్టి,

"కుమారా! స్థావరా! నన్ను ఈ ఆపదనుంచీ గట్టెక్కించు. నేను నీకు కావలసినంత ధనమిస్తాను" అని మెల్లగా అతడికి మాత్రమే విని పించేలా చెప్పాడు.

బండివాడు ఆ కంకణాన్ని తీసుకొని, అక్కడున్న అందరికీ చూపుతూ, "చూడండయ్యా, చూడండి! ఈ బంగా రంతో, ధనంతో నన్ను ఆశ పెడుతున్నాడు ఇతడు" అని అన్నాడు.

శకారుడు వెంటనే అతడి చేతిలోని కంకణాన్ని లాగేసు కొని, "వీణ్ణి ఎందుకు కట్టిపడే శానో, ఇది వీడు దొంగిలిం చిందేననీ చెబుతున్నాను.

ఒకే తలారులూ! నేను వీణ్ణి నగలకొట్టుకు కాపలా పెడితే, బంగారం అపహ రించాననీ చితగ్గొటాను.

మీకు నమ్మకం లేకపోతే, వీడి వీపు చూడండి" అన్నాడు కోపాన్ని ప్రదర్శిస్తూ.


తలారి ఒకడు బండివాడి వీపును చూసి, "నిజమే దెబ్బలు ఉన్నాయి. ఇతడు అబద్ధాలే చెపు తుండవచ్చును" అన్నాడు.

"అయ్యో, సేవకావృత్తి ఇట్టిదే కదా! నిజం చెప్పినా కూడా నేను ఎవరినీ నమ్మించలేకపోయానే..." అంటూ, "ఆర్యా! ఇంతేనా అదృష్టం" అంటూ ఏడుస్తూ బండివాడు చారుదత్తుడి పాదాలపై పడిపోయాడు.

"ఈ దుఃఖ మహాసముద్రంలో పడి నప్పటికీ నాకు భయంగానీ, విచారం గానీ లేవు. ఈ అపవాదనే అగ్నిహోత్ర మొక్కటే నన్ను కాల్చివేస్తోంది.

నాయనా, లే! నువ్వు కష్టంలో ఉన్న సజ్జనులమీద దయగలవాడవు. ధర్మ బుద్ధివి. కారణంలేని చుట్టానికై నన్ను విడిపించడానికి ప్రయత్నించావు. దైవం కలిసిరాలేదు. నువ్వేం చేయగలవు?" అన్నాడు విచారంగా చారుదత్తుడు.

చారుదత్తుడి పాదాలమీద పడి వున్న బండివాడ్ని పైకి లేపి "బాబూ! ఈణ్ణి సితక్కొట్టి లాక్కుని వెళ్ళండి" అన్నాడు తలారి.



శకారుడు అతడ్ని "పద" అంటూనే ముందుకు తోశాడు.

"ఓరే తలారులూ...! రాజుగారి ఆజ్ఞను పాటించకుండా ఎందుకు అలస్యం చేస్తున్నారు? అని వెంటనే శిక్షను అమలుచేయండి..." అన్నాడు శకారుడు.

"మమ్మల్ని ఎందుకు తొందరపెడతావయ్యా! సాయంగా నువ్వు వచ్చి, సంపరాదూ..!?" అని విసుకున్నాడు మరో తలారి.

"తలారులారా! నన్ను చంపి, మా తండ్రిని విడవండి" అని తలారులను వేడుకుంటున్నాడు రోహసేనుడు.

"ఇతడిని కొడుకుతో కూడానే కలిపి చంపండి..." అంటూ పళ్ళు ఇకిలిస్తూ నవ్వాడు శకారుడు.

"నాయనా రోహసేనా! ఈ మూర్ఖుడేమైనా చేయగల సమర్థుడు. నువ్వు అమ్మదగ్గరికి వెళ్ళు..." అని అన్నాడు చారుదత్తుడు. "నేను వెళ్ళను" అని మొరాయించాడు పిల్లవాడు.

"నాయనా! మీ అమ్మను తీసుకొని, ఇప్పుడే నువ్వు ఏ ఆశ్రమానికైనా వెళ్ళు. తండ్రి చేసిన నేరానికి నువ్వు కూడా ఈ దుర్గతి పొందుకు. మైత్రేయా, మిత్రమా! వీణ్ణిక్కడ్నించీ తీసుకువెళ్ళు" అన్నాడు బాధగా చారుదత్తుడు.

"మిత్రమా! నిన్ను విడిచి, నేనైనా ప్రాణాలతో వుంటానని ఎలా అనుకున్నావూ?" అన్నాడు మైత్రేయుడు.

"మిత్రమా..! స్వేచ్ఛగా బ్రతికే నువ్వనవసరంగా ప్రాణాలు పోగొట్టుకోవడం యుక్తం కాదు...!" అన్నాడు చారుదత్తుడు.

"నిజమే... కానీ, ప్రాణమిత్రుడు పోయినతరువాత ఈ ప్రాణాలు నిలబెట్టుకోలేను. ఆ ఇల్లాలికి పిల్లవాణ్ణి అప్పగించిన మీదట నిన్ను అనుసరిస్తాను. మిత్రమా! పిల్లవాణ్ణి తీసుకొని వెళుతున్నాను" అంటూ చారుదత్తుడ్ని కావలించుకొని, అతడి పాదాలమీద పడిపోయాడు మైత్రేయుడు.

"ఒరేయ్, నేను చెబుతున్నాను. కొడుకుతో కలిపి చారుదత్తుడ్ని, అతడి మిత్రుడ్ని కూడా చంపండి. వీరందరూ దొంగతనంలోనూ, హత్యలోనూ భాగస్వాములే" అన్నాడు శకారుడు.

అతడి మాటలు విని చారుదత్తుడు భయపడిపోయాడు. "అదేమిటండోయ్! రాజుగారు చారుదత్తుణ్ణిమాత్రమే సంపమన్నారు" అన్నాడో తలారి.

"పీళ్ళ అబ్బాయిూ, నువ్వు వెళ్ళు" అన్నాడు మరోక తలారి. మైత్రేయుడు ఏడ్చుకుంటూ, చారుదత్తుడి కుమారుడితో అక్కడ్నించి వెనుదిరిగాడు.

"ఇదిగో ఇది మూడో సాటింపుసోటు" అనీ మొదటి తలారి అనగానే, చాటింపు వేశాడు మరో తలారి ముచ్చటగా మూడవసారి!

జరిగిన కథ

న్యాయస్థానంలో చారుదత్తుడిని విచారిస్తున్నారని తెలిసి అతని స్నేహితుడు మైత్రేయుడు పరుగున వచ్చేస్తాడు. మైత్రేయుడు శకారుడి జుట్టు పట్టుకుని కర్రతో బాదుతాడు. ఆ సమయంలో వసంతసేన నగలు బయటపడతాయి.


వసంతసేనను చంపినందుకు చారుదత్తుడ్ని సంహరించమని ఆజ్ఞ చేస్తాడు పాలకరాజు. చారుదత్తుడిని శ్మశానానికి తీసుకెళుతుంటే జనం అంతా కన్నీరు పెట్టుకుంటారు.

తన కొడుకును ఓమారు చూడాలని ఉందని చెప్పేసరికి తలారులు చారుదత్తుడి కొడుకైన రోహసేనుడ్ని పిలిపిస్తారు. రోహసేనుడిని కౌగిలించుకుని కన్నీరు పెట్టుకుంటాడు చారుదత్తుడు.

శకారుడు బంధించిన బండివాడు మేడమీదినుండి కిందకు దూకి తప్పించుకునివచ్చి తలారులతో చెబుతాడు, చారుదత్తుడు నిరపరాధి అని, అసలు నేరస్థుడు శకారుడు అని.

బండివాడు తప్పించుకున్నాడని తెలిసి ముచ్చెమటలుపోస్తాయి శకారుడికి. ఇక తరువాత జరగబోయేది చదవండి.

15



"ఏమిటీ, ఈ పేరులెవరూ నమ్మడంలేదు. నీ నోటితో నువ్వే చెప్పు, వసంతసేనను చంపాననీ" అంటూ అరిచాడు శకారుడు.

చారుదత్తుడు పలకడు.

"ఒరే తలార్లూ! వీడు చెప్పడంలేదు. వాయిద్యం మోయించే కర్రతో రెండు తగిలించిగానీ, వీడిచేత చెప్పించండి" అంటూ చారుదత్తుడివైపు నడుస్తూ అన్నాడు శకారుడు.

"సారుదత్తయ్యా! సెప్పు!" అంటూ కర్ర ఎత్తాడు ఒక తలారి.

"ఈ దుఃఖ మహాసముద్రంలో ఈ అపవాదు అగ్నిహోత్రమొక్కటే నన్ను కాలుస్తోంది. అట్టి ప్రియురాలినీ, జగదేక సుందరినీ నేను చంపలేదు. చంపాననీ చెప్పలేను" అన్నాడు.

"నాలుగు తగిలిస్తే చెబుతాడు వాడు" అన్నాడు శకారుడు.

"సారులారా! ఎవరెన్ని చెప్పినా నేను నేరం చేయలేదు. చేయని నేరానికి నాకీ శిక్ష! నేను వసంతసేనను ప్రేమించాను. ఆమెను చంపలేదు" అన్నాడు మళ్ళీ చారుదత్తుడు.

"చంపానను!" అని బెదిరించాడు శకారుడు.

"సరే, అంతే!" అని ముగించాడు చారుదత్తుడు.

"అరే, ఈరోజు సంపడం నీ వంతు, నువ్వే సంపాలి!" అన్నాడు మొదటి తలారి. "ఒరే, నీదీ వంతు!" అన్నాడు రెండో తలారి.

"ఒరేయ్, లెక్కేసి సూసుకుందాం" అన్నాడు మొదటి తలారి. లెక్కలేసుకొని, "సరే, వొంతు నాదయితే, కుంతసేపుండు" అన్నాడు. "ఎందుకూ?" అన్నాడు రెండవ తలారి.

"ఒరేయ్! మా అయ్య సొరగానికి పోతా ఇట్లా అన్నాడు- 'నాయనా! ఈరూ! సంపేవొంతు నీకొత్తే, సంపవలసినవోణ్ణి బేగి సంపెయ్యకు' అని" అన్నాడు మొదటి తలారి.

"ఒరే, ఎందుకు అలాగన్నాడూ?" అడిగాడు రెండవ తలారి.

"ఒక్కోసారి ఏ గొప్పాయనయినా డబ్బిచ్చి, ఇడిపించగలడు. ఒక్కోసారి రాజుగారికి కొడుకు పుడితేనో, ఏదైనా శుభవార్త అందితేనో ఆ సంతోషంతో సావవలసినవాళ్ళ అందరినీ విడుదల సేయమనీ చెప్పవచ్చు. ఇంకోసారి ఏ ఏనుగేనా గొలుసు తెంపుకుంటే, ఆ



ఆడావిడిలో ఇడుదల రావచ్చు. మరొకప్పుడు రాజే మారిపోవచ్చు. అప్పుడు శిక్ష రద్దుకావచ్చు" అన్నాడు తలారి.

"ఏమిటేమిటీ! రాజుగారి మార్పు అవుతుందా?" ఆశ్చర్యపోయాడు రెండో తలారి.

"ఒరేయ్ తొందరగా సంపడ్నివాణ్ణి" అంటూ శకారుడు బండివాడ్నిలాకెళ్ళి ఓ పక్కగా నిలుచున్నాడు.

"అయ్యా! సారుదత్తయ్యా! రాజుగారి ఆన తప్పుగాని, ఇందులో మాదేమీ కాదయ్యా! తలుసుకోవాల్సిందేమైనా వుంటే తలుసుకో" అన్నాడు తలారి.

"నా దురదృష్టంవలన, అధికారుల నిర్ణయాలవల్ల పాపిననీ పేరుబడ్డాను. నాకు ఏదయినా ధర్మం వుంటే, దానికే శక్తి వుంటే, నా ప్రియురాలు స్వర్గంలో వున్నా, నేను ఎక్కడున్నా తన ఉత్తమ స్వభావంతో ఈ కళంకాన్ని పోగొట్టుగాక!" అని, "ఓయీ! నేనెక్కడికెళ్ళాలి? నన్నెక్కడ నరుకుతారు?" అని అడిగాడు చారుదత్తుడు. అతడికిప్పుడు చావంటేనే భయంపోయింది.

"అదిగదిగో, సావుసిచ్చపడ్డవోరు సూడగానే పానాలు వొదిలే దచ్చినం వైపు సాసానంలోకి నడు. పద, నక్కలు ముందుకు సాగి, కొర్రుమీదున్న శవం

పిచ్చిపిచ్చిగా నచ్చేసింది

హిందీ క్వీన్ నాలుగు దక్షిణాదిభాషల్లోనూ ఒకేసారి రీమేక్ అవుతుండగా 'సాహసం శ్వాసగా సాగిపో' సినిమా ఫేమ్ మంజిమా మోహన్ మలయాళంలో నటిస్తున్నది. ఈ సినిమాగురించి కదిలిస్తే మంజిమ మాంచి ఉత్సాహంతో ఊసులు చెపుతున్నది.

సినిమాలో తాను బీరుతాగే సన్నివేశం పిచ్చిపిచ్చిగా నచ్చేసిందంటున్నది. "ఈ పాత్రలో నటించడం నాకెంతో నచ్చింది. సాదాసీదా పాత్రకాదిది. సరిగ్గా చేయగలనో లేదోనని మొదట్లో చాలా భయపడ్డాను. అయిదారు టేక్స్ తీసుకోవాల్సివచ్చేది. చేసేకొద్దీ కాన్ఫిడెన్స్ వచ్చింది. ఎంజాయ్ చేయడాన్ని ఆరంభించా" అంటూ సరదా సరదాగా చెప్పింది మంజిమామోహన్.

కింద తట్టు దిగలాగుతున్నాయి. పై తట్టుతక్కిన శవం నికనిక నవ్వుతా వున్నట్టుంది" అన్నాడు తలారి.

"అయ్యో! దౌర్భాగ్యుణ్ణి. ఇప్పుడే మరణించాను..." అంటూ నేల మీదికి ఒరిగిపోయాడు చారుదత్తుడు. చారుదత్తుడ్ని చంపుతుండగా చూడాలనుకున్న శకారుడికి ఆలస్యం అయ్యేకొద్దీ కోపంగా వుంది.

"సారుదత్తయ్యా! భయపడ్డావా?" అడిగాడొక తలారి.

లేచి నిలబడి, "నాకెప్పుడూ చావు అంటే భయంలేదు. కీర్తి మలినమయ్యిందనే బాధ" అన్నాడు చారుదత్తుడు.

"అయ్యగారూ! ఆకసంమీద వున్న సూరుడికీ, సెంద్రుడికీ గూడా కట్టం తప్పడంలేదు గందా! ఇంక మామూలు మడసులు సావుకు భయపడితే ఏం లాభం? ఈ పెంపకంలో లెగిసినోడు పుడతాడు. పడ్డవోడు లెగుత్తుతాడు. మనసును బిగబట్టుకోండి..." అని మొదటి తలారి అని, రెండో తలారితో, "ఇది నాలుగవది, చివరి సాటింపు చోటు" అన్నాడు.

చివరి సాటింపు వేస్తున్నాడు రెండవ తలారి. అది వినలేక, తన రెండు చెవుల్ని చేతులతో మూసుకున్నాడు చారుదత్తుడు.

బౌద్ధభిక్షువు వసంతసేనను స్వస్థురాలిని చేశాడు. "అమ్మా! నిన్ను ఎక్కడికి తీసుకువెళ్ళాలి?" అని అడిగాడు వినయంగా.

"ఇంకెక్కడికి? ఆర్యచారుదత్తుని ఇంటికి తీసుకువెళ్ళండి. కలువకు చంద్రుణ్ణి చూపినట్టు ఆయన్ను చూపి, నన్ను సంతోషపెట్టండి..." అని అంది వసంతసేన.

ఉపాసినితో కలిసి, వసంతసేనను వెంటబెట్టుకొని రాజవీధివైపుకు నడిచాడు బౌద్ధభిక్షువు. రాజవీధిలో గొప్ప కలకలం వినిపించింది వారికి.

"ఏం జరుగుతుంది అక్కడ? ఏం జరిగిందీ?" అని ఉపాసిని బౌద్ధభిక్షువుని అడిగింది.

వసంతసేన ముందుకు చూచి, "ఏమిటది! ఎదుట మహాజనం గుంపులు గుంపులుగా మూగుతున్నారు. అయ్యా! ఏమయ్యిందో కనుక్కుందాం పదండి. ఈ ఉజ్జయినీ అంతా బరువెక్కి ఒక పక్కకు ఒరిగినట్టుందే!" అంది.

రాజవీధినిండా జనమే! జనం! గుంపులుగా జనం బారులు తీరివున్నారు. ఆ సమయంలో దక్షిణంవైపునుంచీ తలారి చాటింపు వినిపించసాగింది. అది విన్నవెంటనే, "ఉపాసినీ! ఈఅమ్మగారిని చారుదత్తుల వారు చంపినారనీ, ఆయణ్ణి వధించడానికి తీసుకెళుతున్నారనీ చాటింపు ఇది. అమ్మా తొందరగా పరిగెత్తండి" అరిచాడు భిక్షువు.

"అయ్యయ్యో..! ఎంత దురదృష్టవంతురాలిని! నన్ను ఆర్యచారుదత్తుడు చంపడమా? అయ్యా పదండి!" అనీ పరిగెత్తసాగింది.



తెలంగాణ రాష్ట్రం హిందూ, ముస్లిమ్‌ల ఐక్యతకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

-అసదుద్దీన్ ఒవైసీ మజ్లీస్ ఎమ్.పి.

ప రిగెత్తుతున్న వసంతసేనను చూసి జనం నివ్వెరబోతున్నారు.

"అయ్యో! చోటు ఇవ్వండి! చోటివ్వండి!" అని అరుస్తూ మెరపుతీగలా పరిగెత్తుతోంది వసంతసేన. భిక్షువు, ఉపాసిని ఆమెను అనుసరిస్తున్నారు.

"సారుదత్తయ్యా! ఇది రాజుగారి సెలవు సుమా! ఏం చెయ్యగలం. మీరు మనసులో కూడా మమ్మల్ని శపించకండి" అన్నాడు తిరిగి తలారి.

"వెయ్యేల? స్వర్గంలో ఉన్నా, ఇంకెక్కడ వున్నా గుణవంతురాలయిన ఆ వసంతసేనే నా కళంకం పోగొట్టాలి" తిరిగీ అవే మాటలన్నాడు చారుదత్తుడు. వ్యధపీఠంపై చారుదత్తుడ్ని తలపెట్టమన్నాడు ఓ తలారి. అలాగే చేశాడు చారుదత్తుడు.

"అయ్యా! నిటారుగా, సరిగ్గావుండు! ఒక్కవేటుతో నిన్ను సొరగానికి పంపిస్తాము" అభ్యర్ధించాడు తలారి.

తలారి కత్తిని పైకెత్తాడు. కానీ అది వెంటనే అటువైపుకు జారిపోయి క్రిందపడింది. అంతదాకా కళ్ళుమూసుకున్న చారుదత్తుడు వులిక్కిపడి, దానివైపు చూశాడు. అది అలా ఎందుకు నేల రాలిందో అర్థం కాలేదతనికి.

"హి... హీ... ఇదేమిటి? ఇసురుగా ఒర్లోంచిలాగి, పిడికెల్తో గట్టిగా అడ్డుగున్నా పిడుగులాంటి నా ఈ కత్తి కిందికి జారిపోయినాదేం చెప్పుమా? అయితే, సారుదత్తుడికి మన చేతుల్లో సావు రాసిపెట్టినట్లు లేదు. అమ్మో! కొండమ్మ తల్లీ దయసూపు. నువ్వే గనుక ఈ అయ్యను ఇడిపిస్తే, మా కులాన్నంతట్నీ రచ్చించినట్లే!" అని వేడుకున్నాడు ఆ తలారి.

"సర్లే. ఇంకోసారి రాజుగారి సెలవు జరుపుదాం!"అన్నాడు రెండోతలారి.

"ఏమోయ్! ఆగండి! ఆగండి!"అని తలార్లను ఉద్దేశించి అరిచాడు బౌద్ధ భిక్షువు. వసంతసేన రొప్పుకుంటూ అక్కడ నిలిచి, రెండు చేతులెత్తి ఆపమన్నట్టు సైగజేస్తూ, "ఎవరి నిమిత్తం ఈయన్ని మీరు చంపుతున్నారో, ఆ దౌర్భాగ్యురాలిని నేనే"అరవసాగింది.

ఆమెవైపే చూస్తూ, "ఈవిడెవరు? సెదిరి సిక్కులు పడే జుట్టుతో సేతులెత్తుకొని వద్దువద్దంటూ తొరతొరగా వచ్చిపడింది!?" అడిగాడు మొదటి తలారి. అందరూ చూస్తూవుండగానే వసంతసేన చారుదత్తుడ్ని పైకిలేపి, అతడిని గట్టిగా వాటేసుకొని, అతని ఎదమీద ఒరిగిపోయింది.

రెండవ తలారి వసంతసేనను గుర్తుపట్టాడు. "ఏంటి అది? వసంతసేనమ్మ! సరి. సరి! ఇంకా ఈ దొడ్డ మడిసిని మనం సంపెయ్యలేదు! అమ్మవోరే మనల్ని రచ్చించింది...!" అనీ అతడు వణికిపోసాగాడు.

"అరే, చారుదత్తులవారు జీవించే వున్నారా?" అని ఆశ్చర్యపోతూ అడిగాడు భిక్షువు.

"ఇంకేం, సల్లగా నూరేళ్ళు జీవించాలి" అన్నాడు మొదటి తలారి.

"నే ను బతికిపోయాను..." అంది వసంతసేన సంతోషంగా.

"అయితే యగ్గసాలలో ఉన్న రాజుగోరికి ఈ వోయినం మనవి సేసుకోవాలి. సెలవు..." అనీ తలార్లు ముందుకు కదిలారు.

శకారుడు ఇదంతా చూసి, కంగారుగా, "ఆశ్చర్యం వున్నట్టుండీ దాసి ఎవరివల్ల బతికిందో గదా! ఇక నా ప్రాణాలు ఎగిరిపోయినట్టే" అంటూ పరిగెత్తసాగాడు.

"పుణ్యాత్ముడు బతికిపోయాడు" అన్నాడు మొదటి తలారి.

"అవును. మనకు రాజుగారి ఆజ్ఞ ఏమిటి...? వసంతసేనమ్మను సంపినోడిని సంపమని. కనుక నేరస్తుడైన ఆ రాజుగారి బామ్మర్ది పారిపోతున్నాడు పట్టుకుందాం పదా! అన్నాడు రెండవ




దేశ రాజకీయాలలో నెలకొన్న భయాందోళనల తొలగింపుకు చరమ గీతం పాడతాడు రాహుల్‌గాంధీ.

-మన్మోహన్‌సింగ్, మాజీ ప్రధాని

చిలిపి

'అడ్వర్‌టైజ్‌మెంట్' లేని కంపెనీ పరిస్థితి ఎలా ఉంటుంది?
చీకట్లో అమ్మాయికి కన్నుగొట్టినట్లుంటుంది.

తిథులకు, అతిథులకు తేడా ఏమిటి?
తిథులు ఓ క్రమంలో వచ్చి ఓ రోజుండిపోతాయి. అతిథులు వేళాపాళా లేకుండా వచ్చి రోజుల కొద్దీ తిష్ఠ వేస్తారు.



నెల తప్పిందంటే?
'జూన్' జూలై అవడమేగా.

ఆడపిల్లని అత్తవారింటికి పంపేటప్పుడు ఏడుస్తారు. ఎందుకు?
చేసిన అప్పులు గుర్తుకువచ్చి.

'ఒన్ మాన్ షో' అంటే ఏమిటి?
కథ-మాటలు, పాటలు, సంగీతం, 'కెమెరా', నిర్మాణం, దర్శకత్వం, నటన అంతా తానేచేసి తానొక్కడే ప్రేక్షకుడు కావటం.

'స్టీమ్'తో నడిచే రైళ్ళు ఆలస్యంగా వస్తాయెందుకు?
స్టేషను, స్టేషనులోనూ స్టేషను మాస్టర్లు 'వేడినీళ్ళు' పట్టుకోవాలి కనుక!

ఎవరిని నమ్మాలి?
పెళ్ళిమాటెత్తని ప్రేయసిని.

తలారి. తలార్లిద్దరూ అతడిని పట్టుకునేందుకు పరిగెత్తారు.

కత్తిమెడమీద పడబోతూ ఉండగా, ఎండిపోయిన చేనుమీద కుంభవృష్టికురిసినట్లుగా ఈమె వచ్చిపడిందే! నిజంగా ఈమె వసంతసేనేనా?

మరి ఎవరు? లేక తనని రక్షించడానికి స్వర్గం నుండే దిగివచ్చిందా? అసలు వసంతసేన చావలేదా? మరి అడవిలో నగర రక్షకుడు చూసిన శవం ఎవరిది? ఇలా అనేక ప్రశ్నలు చారుదత్తుడి మదిలో మెదిలాయి.

"నా మనసు భ్రాంతా? వసంతసేనా మరణించ లేదా? నన్ను బ్రతికించుకోవడానికే స్వర్గం నుంచీ దిగివచ్చావా?" ఆశ్చర్యపోతూ ఆమెని అడిగాడు చారుదత్తుడు. వసంతసేన పక్కకు జరిగి, చారుదత్తుడి పాదాలపై వాలింది.

"ఆర్య చారుదత్తా! ఎవరికోసం ఈ దురవస్థపాలు కావలసి వచ్చిందో, ఆ అదృష్టహీనురాలిని నేనే! అదృష్టవశాత్తు చావకుండా బ్రతికాను" అందామె.

వసంతసేన బతికేవుంది, బతికేవుందన్న వార్త రాజవీధికి ప్రాకింది.

"ప్రియా! వసంతసేనా నువ్వు" అన్నాడు అతడు.

"ఆ దురదృష్టవంతురాలిని నేనే!" అందామె.

"ఆగకుండా జారే కన్నీళ్ళతో పాలిండ్లను తడుపుతూ, మృత్యుముఖంలో వున్న నా వద్దకు సంజీవినీ విద్యవలె ఎక్కడినుంచి వచ్చావూ...? ప్రియా వసంతసేనా! నీకోసం నశించిపోయే ఈ నా శరీరాన్ని నీవే రక్షించావు. ఆహా! ప్రేమ ప్రభావం! లేకపోతే మరణించినవారు తిరిగి ఎలా బ్రతకగలరు?

ఈ ఎర్రని వస్త్రం, ఈ పూలదండ... ఇవన్నీ కొత్త పెండ్లికొడుకువలె ఇప్పుడు నాకెంతో ఒప్పుతున్నాయి. ఈ మరణ వాయిద్యాలే నాకు ఇపుడు పెండ్లి బాజాలతో సమానంగాఉన్నాయి" అన్నాడు చారుదత్తుడు ప్రేమపూర్వకంగా వసంతసేనను చూస్తూ.

"ఔదార్యవంతులయి ఏమిటింత కఠిన కార్యానికి ఉపక్రమించారు?" అంది వసంతసేన.

"ఏమని చెప్పను ప్రియా! నిన్ను నేను చంపానని, సమర్థత ఉందని, పూర్వం నుంచీ పగబట్టిన నా శత్రువు తాను నరకంలో పడతానన్న ఆలోచన కూడా లేకుండా, నన్ను పడగొట్టాడు, దోషిగా నిలబెట్టాడు" అన్నాడు చారుదత్తుడు.

వసంతసేన తన చెవులు మూసుకొని, "పాపం శమించుగాక! ఆ రాజ్యశాలకుడే నన్నుచంపాడు" అందామె.

"ఈయన ఎవరు?" అని అడిగాడు చారుదత్తుడు భిక్షువుని చూసి.

"ఆ దుర్మార్గుడు చంపబోయాడు. ఈ సన్మార్గుడు బ్రతికించాడు" అని అంది వసంతసేన.

"అకారణ బంధూ..! ఎవరు మీరు?" అడిగాడు.

"ఆర్యా! మీరు నన్ను గుర్తుపట్టలేదా? నేను ఒక ప్పుడు మీ పాదములు పిసికి బతికిన సంవాహకుడను! జూదగాళ్ళు నన్ను పట్టుకొని పీడిస్తుండగా, ఈవిడ గారు, నేను మీకు చెందినవాడిననీ తన నగయిచ్చి నన్ను విడిపించింది.

జూదంమీద వెగటుపుట్టి,నేను బౌద్ధ సన్యాసిని అయ్యాను. ఈవిడ బండి మార్పిడిచేత పుష్పక రండకం తోటలోకి వెళ్ళింది. ఆ దుర్మార్గుడు, తననితిరస్కరించిందని, తన చేతులతో గొంతు పిసికి వేశాడు. చనిపోయిందని ఆకులు కప్పి వెళ్ళిపోతే, నేను రక్షించాను..." అన్నాడు బౌధబిక్షువు.



జీవితం యాంత్రికమైనప్పుడు పండుగలు కావాలి... ఆ పండుగలు కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయి. -సిరివెన్నెల సీతారామశాస్త్రి
సినీ గేయ రచయిత

"జయహో! జయహో! ఆర్యక మహారాజుకు జయహో! జయహో! వృషాంక కేతునక, క్రేంచభేదికి జయమగు గాక!" అన్న జయజయ ధ్వానాల మధ్య పల్లకీలో ఊరేగుతూ, శర్విలకుడు ప్రజలకు అభివాదం చేస్తున్నాడు.

దుష్ట పాలకరాజును చంపి, ఆ రాజ్యంలో వెంటనే ఆర్యకుణ్ణి పట్టాభిషిక్తుణ్ణి చేసి, రాజును చేశాడు శర్విలకుడు. అందుకు విప్లవవీరుల సహాయం తీసుకున్నాడు. చారుదత్తుడు ఆపదలో ఉన్నాడనీ తెలుసుకోగానే, అతణ్ని రక్షించేందుకై వెంటనే ఇద్దరు వీరులను కూడా పంపాడు అతను. అయితే ఈలోగానే వసంతసేన వచ్చి చారుదత్తుణ్ని రక్షించుకుంది.

ప్రజలందరూ గుంపులుగా గుమ్మిగూడి వున్న ప్రాంతంలో చారుదత్తుడు, వసంతసేనను చూసి, ఆగి, క్రిందికి దిగి, వారిని చేరుకున్నాడు శర్విలకుడు. "ఆర్యక రాజా ఉద్యమం చారుదత్తుణ్ని రక్షించడంలో సఫలీకృతమయ్యిందన్న మాట!" అన్నాడు అతడు నవ్వుతూ.

గ్రహణం నుంచి బయటపడి, వెన్నెలతో కలకల్లాడే చంద్రుడిలా మెరిసిపోతున్నాడు చారుదత్తుడు.

"ఆర్య చారుదత్తులవారికి అభివాదములు" అని అన్నాడు శర్విలకుడు వినయంగా.

"అయ్యా మీరు ఎవరు?" అడిగాడు చారుదత్తుడు.

ఇంకా ఉంది

అరిశెల వాన



అనగనగా ఒక చిన్నవూరు. ఆ వూళ్ళో ఒక బీద ఆమె. ఆమెకి ఒక కొడుకు. కొడుకు పుట్టిన కొద్దిరోజులకే భర్త చనిపోయాడు.

భర్త చనిపోయిన తర్వాత కొంతకాలంవరకూ ఆమె తన దగ్గరవున్న డబ్బు ఖర్చుపెడుతూ సంసారం సాగిస్తూఉంది. కాని సంపాదన లేకుండా, వున్నది తింటూ కూచుంటే ఎంతకాలం గడుస్తుందీ. విధవరాలి దగ్గరవున్న డబ్బు అయిపోవచ్చింది.

చివరికిఒకరోజున ఆమెకొడుకునిపిల్చి,"నాయనా, నీ తండ్రి చనిపోతూ మనకు మిగిల్చిన డబ్బుతో ఇంతకాలం మనం తింటూ వస్తున్నాం.ఆ డబ్బుకూడా ఐపోవచ్చింది. ఇక నువ్వేదైనా ఉద్యోగంచేసి నాలుగు డబ్బులుసంపాయించుకొస్తేనేగాని మనకిగడవదు.

నా ఒక్కదాని పొట్టఅయితే ఏదోవిధంగా రెక్కలు విరుచుకుని నింపుకుంటాను. కాని ఇక నిన్నుకూడా పోషించటం నా వల్లకాదు. ఎక్కడైనా ఉద్యోగంచూసుకుని నీ పొట్ట నీవుపోసుకోవాల్సిందే"అని చెప్పింది.

తల్లి ఇలా చెప్పేసరికి మన శుంఠ సుబ్బన్నకి చాలా విచారం కలిగింది. ఏమనుకున్నాడో ఏమో, "అమ్మా, అమ్మా! ఒకపని చేద్దాం. ఇప్పుడు మన దగ్గిర ఉన్న డబ్బుపెట్టి ఒక గేదెని కొందాం. నేను రోజూ దాన్ని బాగా మేపుకొస్తాను. అది ఇచ్చిన పాలు అవీ అమ్ముకుంటూ బ్రతుకుదాం" అన్నాడు.

తల్లికి కూడా ఈ ఆలోచన నచ్చింది. సరేనని మర్నాడే ఒక గేదెనికొన్నది.రోజూ మన శుంఠసుబ్బన్న గేదెని బయట బీళ్ళల్లో మేపుకొస్తుండేవాడు. పాలు, పెరుగు అమ్మివచ్చిన డబ్బుతో తల్లి సంసారం మళ్ళీ ఎలాగో నెట్టుకొస్తోంది. ఇలా కొన్ని రోజులు గడిచినై. ఒకరోజున సుబ్బన్న గేదెని మేపుతూ వుండగా దగ్గర్లో తొండ ఒకటి పోతూ కనిపించింది.సుబ్బన్న తొండతో "తొండయ్యశాస్త్రీ, తొండయ్యశాస్త్రీ! ఉద్యోగానికి పోతున్నావా?" అని అడిగాడు.

"అవునన్నట్టు తలాడించింది" తొండ.

"నాకు కూడా ఏదైనా ఉద్యోగం చెయ్యాలని ఉంది. నేనుకూడా నీతో రానా?" అనడిగాడు సుబ్బన్న.

"అలాగే" అన్నట్లు తొండ తల ఆడించింది.

సరేనని ముందు తొండ, దాని వెనకనే సుబ్బన్న బయలుదేరిపోతున్నారు. కొంతదూరం పోయేసరికి తొండ ఆగింది. అక్కడ ఒక చెట్టుకింద ఒక పుట్ట ఉంది. తొండ త్వరత్వరగా ఆ పుట్టలోకి పోయింది. సుబ్బన్న 'తొండయ్యశాస్త్రి తిరిగి వస్తాడు'గదా అని పుట్టదగ్గర చతికిలపడ్డాడు.

గంటలు గడిచిపోతున్నాయి కాని తొండయ్య శాస్త్రి బయటికి తిరిగి రాలేదు.

చీకటి కూడా పడుతోంది. సుబ్బన్నకి ఏం చెయ్యాలో తోచలేదు. పుట్ట కన్నంలోకి తొంగిచూశాడు.

అక్కడ ఒక్క రత్నాలేనా, మొహరీలేనా, కాసులేనా ఎంతో ధనం కనిపించింది. అది చూసేసరికి సుబ్బన్నకిచాలా ఆశ్చర్యంవేసింది.'తొండయ్యశాస్త్రి, మొత్తానికి అసాధ్యుడులాగానే ఉన్నాడే! ఎంత పెద్ద ఉద్యోగం చేస్తూండకపోతే ఇంత ధనం సంపాయిస్తాడు.

అతన్ని అడిగితే నాకూ ఏదైనా ఉద్యోగం తప్పక ఇప్పిస్తాడు. ఇవాళ్టికి ఇక ఇంటికి వెళ్ళి రేపు మళ్ళీవచ్చి అడుగుతాను" అనుకుని సుబ్బన్న చీకటిపడుతుండగా గేదెని తోలుకుని ఇంటికి తిరిగి వచ్చాడు.

ఇంత ఆలస్యం కావటానికి కారణమేమిటని తల్లి అడిగింది. జరిగిందంతా సుబ్బన్న తల్లితో చెప్పాడు.



అది వినేసరికి ఆమెకి ఆ ధనం ఎలాగైనా తెచ్చుకోవాలనిపించింది. మర్నాడు తల్లీకొడుకులిద్దరూ తొండయ్య శాస్త్రి వున్న పుట్టదగ్గరికి వెళ్ళారు. తల్లి కన్నంలోకి తొంగిచూసింది. ధనం రాసులుపోసి వుంది.

ఆ ధనం అంతా గబగబ చీరెచెంగులో పోసుకుని కొడుకుతో ఇంటికి తిరిగొచ్చింది.

తొండయ్యశాస్త్రి ఈ సంగతి కనుక్కుంటే తనకెక్కడ ఉద్యోగం ఇప్పించకపోతాడోనని సుబ్బన్నకి దిగులేసింది. ఆ ధనం మళ్ళీ తొండయ్యశాస్త్రి పుట్టలో పెట్టేసి రమ్మని తల్లితో చెప్పాడు.

కాని తల్లి విన్నలేదు. సుబ్బన్న ఎంతో బ్రతిమాలాడు. కాని తల్లి ఒప్పుకోలేదు. చివరికి, "పోలీసులతో చెప్పి నిన్ను దొంగవని పట్టిస్తాను" అని కూడా బెదిరించాడు. అప్పటికీ తల్లి వినలేదు.

కాని ఈ గడుగ్గాయి నిజానికి అంత పని చేస్తాడేమోనని అలాంటిదేదైనా జరిగితే ఎలా తప్పించుకోవటమా అని ఆమె ఆలోచించింది. అలా ఆలోచించగా ఆమెకి ఒక చక్కటి ఆలోచన తట్టింది.

"ఒరే సుబ్బులూ, సుబ్బులూ! ఇవాళ సాయంత్రం మన ఊళ్ళో అరిశెలవాన కురుస్తుందని ఊరంతా చెప్పుకుంటున్నారు. నీకూ అరిశెలంటే ఎంతో ఇష్టం గదా. నిన్ను మన ఇంటి కప్పుమీదికి ఎక్కిస్తాను. అరిశెలవాన వచ్చినప్పుడు నీ కడుపు పట్టినన్ని అరిశెలు తినొచ్చు" అన్నది.

నిజమే గదా అనుకున్నాడు మన శుంఠ సుబ్బన్న. ఒక నిచ్చెన వేసుకుని ఇంటికప్పు ఎక్కి కూచున్నాడు. ఇదే సందుగదా అని తల్లి తను తెచ్చిన ధనం అంతా నేలలో లోతుగా ఒక గొయ్యి తవ్వి, దాంట్లో పూడ్చి పెట్టింది. తర్వాత ఒక బుట్టెడు అరిశెలు వండింది.

సాయంకాలం అయింది. సుబ్బన్న అరిశెలవాన ఎప్పుడు కురుస్తుందా అని కాచుకుని కూచుని వున్నాడు ఇంటికప్పు మీద. తల్లి అరిశెలన్నీ చిన్నచిన్న ముక్కలు చేసి సుబ్బన్నమీద పడేట్టుగా వేసింది.

పడ్డ ముక్కలు పడ్డట్టుగా రెండు చేతులా నోట్లో కుక్కుకుని తిన్నాడు సుబ్బన్న. అరిశెలన్నీ అయిపోయాయి. "ఇక దిగిరా, వాన వెలిసిపోయింది" అని కేకవేసింది తల్లి. సరేనని సుబ్బన్న దిగివచ్చాడు.

కొన్ని రోజులు గడిచినై. కాని సుబ్బన్నకి తల్లిచేసిన దొంగతనం మనస్సులో మెదుల్తూనే ఉంది. తల్లితో చెప్పకుండాపోయి పోలీసులని పిలుచుకొచ్చాడు.పోలీసులు ఇల్లంతా గాలించారు. కాని ఏమీ కనిపించలేదు. "వీడు వట్టి అబద్ధాలరాయుడు. వీడి మాటలు నమ్మి మీరువచ్చారు? చాలుచాల్లే పదండి!"అన్నది తల్లి.

అప్పుడు పోలీసులు శుంఠ సుబ్బన్నని "ఏయ్ సుబ్బన్నా! మీ అమ్మ ఈ దొంగతనం ఎప్పుడు చేసింది?" అని అడిగారు.

సుబ్బన్న కాసేపు ఆలోచించి "సరిగ్గా అరిశెల వాన కురిసిన రోజునే!" అన్నాడు.

ఇది విని "అరిశెలవానేమిటి నీ మొహం. చూస్తే వట్టి అబద్ధాలరాయుడుగా వున్నావ్. అరిశెలవాన కురవటం ఎంతనిజమో, మీ అమ్మ దొంగతనంచేసి వుండటం అంతేనిజం"అని పోలీసులు వెళ్ళిపోయారు.

"బ్రతుకుజీవుడా"అనుకుని ఆ ఇల్లాలు ఆ ధనంతో పెద్ద ఇల్లు కట్టుకుని సుఖంగా కాలం గడుపుతోంది.

కథ కంచికి మనమింటికి.

చందమామ



భార్యా భర్త అంటే పాలు, నీళ్ళలా కలవాలన్నది మన పెద్దల మాట. మరీ అంత పూర్తిగా కలిసిపోవటం సాధ్యంకాకపోయినా ఇద్దరి మధ్య ఎడం, సందేహం వుండకుండా వుండటం అవసరం. ప్రేమికులుగా వున్న సమయంలో కూడా ఒకరిగురించి మరొకరు పూర్తిగా తెలుసుకునే ప్రయత్నం తప్పనిసరిగా జరగాలి.

దాంపత్య అనుబంధంలో ఒకరికోసం మరొకరు ఎదురుచూసేలా వుండాలి. వారి ఆలోచనలదే పెత్తనం అవ్వాలి. ప్రేమికులలో చాలామంది అలా ప్రేమించిన వారికోసం కళ్ళుకాచేలా ఎదురుచూస్తారు. ఎదురుగా కనపడగానే ఎక్కడలేని ఉత్సాహం తన్నుకువస్తుంది. ఎదురువెళ్ళి నవ్వు ముఖంతో స్వాగతం చెపుతారు. వీలైతే చేయి పట్టుకుని నడిపించుకుని వస్తారు.

వివాహం అయిన ప్రారంభ దినాలలో మనసులు అలాగే కొట్టుకుంటాయి. తనవారికోసం తహతహలాడతాయి. కనిపించటం ఆలశ్యంఅయినా, ఏ కారణంచేతనైనా అనుకున్న సమయానికి రాలేక పోయినా మరింత ఆందోళన చెందుతారు.

మనసు పరిపరివిధాలా పోతుంది. అపశకునపు ఆలోచనలు వస్తాయి. అది వారిమీద వున్న ప్రేమ, ఇష్టత. అటువంటి ఇష్టత అలాగే చివరిదాకా కాపాడుకున్నవారే అదృష్టవంతులు. కాని అటువంటి అదృష్టవంతులు తక్కువశాతమే వుంటారు.

కాలంతో క్రమంగా ప్రేమబంధం దూరమవుతుంటుంది. అందుకు కారణాలు అనేకం. ఒకరిగురించి మరొకరు బాగా తెలుసుకున్న తర్వాత నాటివరకు కనిపించని లోపాలు కనిపించి దూరం పెరుగుతుందని కొందరు అంటారు. వారిద్దరి మధ్య విభేదాలు సృష్టించే కుటుంబ పెద్దలు కారణమవుతుంటారు. అసలు తమ ప్రమేయం లేకుండా వెంటాడే సంఘటనలు సమస్యలను జటిలంచేస్తాయి.

ఫలితంగా ఒకనాడు ఎప్పుడు వచ్చి కనిపిస్తుందా అని ఎదురుచూసిన పురుషుడు కనిపించకపోయినా కంగారుపడటం మానేస్తాడు.ఎప్పుడు ఇంటికి వస్తాడా అని ఎదురుచూసిన ఆమె ఎంత ఆలశ్యంగా వస్తే అంత మంచిది అనుకుంటుంది. తలుపు తియ్యటమే చాలాకష్టం అనిపిస్తుంది ఆమెకు. ముఖాలలో తేడాలు స్పష్టం.

నవ్వు ముఖంతో స్వాగతించటం ఆమె మానేస్తే, నవ్వుతూ పలకరించటం ఆయన మానేస్తాడు.


Courtesy : WOMAN'S ERA

ఈ బంధం నీదీ నాదీ

వ్యక్తిగత ప్రాధాన్యతలు

ఫలానా పద్ధతిలో వుండితీరాలన్న నియమనిబంధన పాటించని భార్యాభర్తలది ఉత్తమ సంసారం. ఒకరిగురించి మరొకరు ఫిర్యాదులు చేసుకోరు.

ఎలా చూసినా అందంగానే కనిపించాలి ఒకరికొకరు. కేవలం మంచి డ్రెస్‌లో వున్నప్పుడే మత్తు ఎక్కిస్తుందని అనుకోవటం మొగుడు మొదలు పెడితే ఏదో తేడా వున్నట్టే.

ఆయన రూపం, గడ్డం చేసుకోని రోజుకూడా మెచ్చుకోగలిగిన స్థితిలో ఆమె వుండాలి. అనవసరపు ఫిర్యాదులుమీద ఆమె మొదలుపెట్టకూడదు. ఒకరికి మరొకరి ఇష్టత మానసికమైనప్పుడు, వారిద్దరిది శరీరానికి అవల ఏర్పడిన ఆకర్షణ అయినప్పుడు ఎటువంటి ఇబ్బందులు తలెత్తవు.

ఆమె రూపం నిద్రలోనుండి లేస్తున్నప్పుడు కూడా బాగుందని మనసుకు అనిపించాలి. వివాహమైన తొలి సంవత్సరాలలో ఎలా వుండి వుంటారో ఒక్కసారి గుర్తుకుతెచ్చుకోండి.

ఉదయంవేళ నిద్ర లేవటానికి ఇద్దరికీ బద్ధకమే. వేకువజామున ఆమెను దగ్గరికి తీసుకుని, పట్టుకుని హాయిగా పడుకుని వుంటారు.

తెల్లవారుజామున లేచినప్పుడు, బాత్‌రూమ్‌కి వెళ్ళివస్తుండగా, భాగస్వామి చూడగానే వెళ్ళి పక్కన ఆనుకుని పడుకోవాలని, చెయ్యి వేసుకుని నిమరాలని అనిపించిన రోజులు గుర్తున్నాయా! అటు వంటి రోజులు ఇప్పుడు తగ్గిపోవటానికి తప్పు ఎవరి దన్న ప్రశ్న వద్దు. ఆ రోజులను తిరిగి ప్రారంభిం చటం ఎవరో ఒకరు చెయ్యాలి.

ఆమెకు మీరు, మీకు ఆమె అలంకరణలో సహకరించుకోవటం తగ్గితే అనుబంధం బలహీన పడుతుంది. స్నానాలగదిలో ఆయనకు వీపు రుద్దటం అనేది ఒకనాడు రొమాంటిక్ అంశంగా భావించే భార్యలు ఆ తర్వాత క్రమంగా నా సహాయం అవసరమా! అని అనుకుంటారు.

అలాగే ఆమె అలంకరించుకుంటుంటే అక్కడే నిలబడి అలా బాగుంది, ఇలా బాగుంటుంది అని చెప్పిన భర్తలు దానికన్నా ముఖ్యమైన పని మరేదో వున్నట్టు హడావుడిచేస్తూ ఆమెను ప్రోత్సహించటం, పొగడటం చెయ్యరు. అది కూడా క్రమంగా ఆమెలో నిరుత్సాహాన్ని తెస్తుంది.

భార్యాభర్తలిరువురూ తన వ్యక్తిగత అంశాలకు ప్రాధాన్యత కాపాడుకోవాలి. తామిద్దరిదే లోకం, ఆ లోకంలో మేమిద్దరమే విహరించేవాళ్ళం అన్న ఆలోచన ఎన్నటికి వదలకూడదు. ఒకరికొకరుగా నిలిచిన జంటలు ఎడబాటును భరించలేవు. ◆


Courtesy : VANITHA

గతంలో మెచ్చుకున్న అంశాలను ఇప్పుడు మెచ్చుకోక పోగా విమర్శిస్తాడు. అప్పుడు ఆయనలో కనిపించిన 'గొప్ప'అంశాలు ఇప్పుడు అర్థంలేనివిగా అనిపిస్తాయి. ఇది ఇద్దరిమధ్య వచ్చే తేడా.

ఒకరి పొడ మరొకరికి గిట్టటం లేదనే పదం వినే వుంటారు. మరీ అంత గట్టి పదం అనలేము కాని, వాస్తవంలో ఒకరి ఎదుట మరొకరు నిలబడటానికి ఇష్టపడరు. ఆమె వుంటే అతనికి అసౌకర్యం. అతనికి అంతే. అటువంటి పరిస్థితి తెచ్చుకుంటే సుఖసంసారానికి గుడ్‌బై చెప్పినట్టే.

ఏదైనా చెయ్యగలగాలి

దంపతుల మధ్య అభ్యంతరాలు, ఆంక్షలు అస్సలు తగవు. ఒకరికొకరు ఎటువంటి పేరుతో అయినా పిలుచుకునే స్వాతంత్ర్యంవుండాలి.

తాము ఏకాంతంలో వున్నప్పుడు అనుభవించే ఆనందం, ప్రదర్శించే స్వాతంత్ర్యం,నలుగురిలోవున్నప్పుడు హద్దులు దాటని మాటలు దంపతుల మధ్య అవసరం. ఆ స్థాయికి అటూఇటూగా మారిందంటే వారిద్దరిలో ఏదోతేడావచ్చిందని గుర్తించవచ్చు. విమర్శలు అస్సలుకూడదు.

ఒకరుచేస్తున్నపని, అదిచేసేపద్ధతి రెండవవారికి నచ్చకపోవచ్చు.ఆ విషయం వివరించి, నాకు ఇలాగైతే బాగుంటుందని చెప్పటం సరైనపద్ధతి. అలాకాక వారు చేస్తున్న తీరును తప్పుపట్టి, దాని మీద విమర్శలు కుప్పించి, మరెవరో పోల్చకూడని వారితోపోల్చి ఎగతాళి చెయ్యటంవల్ల భాగస్వామిని దూరం చేసుకుంటున్నారు. ఆ దశలోనేదానిని గుర్తించి సరిదిద్దుకోకపోతే ఇబ్బందులు పెరుగుతాయి.

పరిమితులు దాటకుండా ఎటువంటి పనైనా చెయ్యగలిగిన ధైర్యం వుండాలి దంపతుల మధ్య. ఆయనకు బాధ కలిగినప్పుడు ఆమె ఒళ్ళో తలపెట్టుకుని సేదతీరగలిగిన స్థితిలో ఆయన వుండాలి.

అప్పుడే కష్టసుఖాలు కలిసి పంచుకున్న వారనిపిస్తారు. తానుచేసిన పనిని చెప్పుకోవటానికి భాగస్వామి దగ్గర భయపడే పరిస్థితి వస్తే ఆ సంసారానికి అర్థంలేదు. ఏమిచేసినా, ఎలా చేసినా నా భాగస్వామి మద్దతు నాకువుంటుంది అని అనుకోగలిగిన మానసికస్థితి, ధైర్యం దంపతులుకల్పించుకోవటం కీలకం.

అప్పుడే ఇద్దరూ కలిసి కొత్త పనులు, సాహసాలు చెయ్యగలుగుతారు.అవసరమైన వస్తువులను ఇద్దరూ ధైర్యంగా కొనుక్కోగలిగిన పరిస్థితి వుండాలి.

రెండవ వారికి భయపడి వస్తువులు రహస్యంగా కొని, దాచి పెట్టటంవంటివి ఆ భార్యాభర్తలమధ్య వున్న అపనమ్మకానికి నిదర్శనాలు. ఒకరికొకరు బహుమతులు ఇచ్చుకోవటం ప్రారంభంలో చాలా రొమాంటిక్‌గా వుంటుంది.

నలుగురిలో వున్నప్పుడు తమ జంటకుమాత్రమే అర్థమయ్యే సంకేతాలు. రహస్యాలు పంచుకోగలిగి, ఆ జోక్‌లుగా తీసుకుని నవ్వగలిగితే అదో తమాషా అంశం. మిగిలినవారికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది వారి అనుబంధం.



ఏ అంశం మీదైనా ఇద్దరూ సౌకర్యవంతంగా కబుర్లు చెప్పుకోగలగాలి. శరీరంలో వస్తున్న మార్పుల గురించి మాట్లాడినా ఇబ్బందిపడకూడదు.

కొన్ని పొరపాట్లు చేస్తుంటారు భార్యాభర్తలు. అవి పొరపాటనే విషయంగమనించి, తప్పును ఒప్పుకుని చక్కదిద్దుకుంటే సరిలేకుంటే అవి మరింత పెరిగి ఇద్దరినీ ఇబ్బందిపెడతాయి. మనసులో వ్యతిరేక భావం మొలకెత్తకూడదు. ఒకవేళ మొలకెత్తితే మొగ్గలోనే తుంచివేయాలి లేకుంటే ఇబ్బందులు.

ఒక దశవరకు ఒకరి పుట్టినరోజులు మరొకరు గుర్తుపెట్టుకోవటం, పెళ్ళిరోజు జరుపుకోవటం అవసరం. ప్రారంభ దశలో వాటిని మరువకూడదు. కాని ఆ తర్వాత అవి మరచిపోయినా రెండవవారు ఇబ్బందిగా భావించనంత ప్రేమను కురిపించగలగాలి. పుట్టినరోజుల విషయం మరువక వాటిని ఉత్సాహంగా జరపటం మంచిదే.

కొన్ని పొరపాట్లు

ఒకరు మాట్లాడుతుండగా మరొకరు ఫోన్‌లో వాట్సప్‌లు చూసుకుంటున్నా లేక మెయిల్స్ చెక్‌చేసుకుంటున్నా వారు అందిస్తున్న 'సందేశం మీరంటే మాకు లెక్కలేదు' అనేది.

'త్వరగా వెళ్ళిపోండి' అని నోటితో చెప్పలేక ఇటువంటి చేతలద్వారా చెప్పినట్టు. అటువంటి పద్ధతే భార్యాభర్తలు లేదా ప్రేమికులు ప్రదర్శిస్తుంటే దానిని ఎలా అర్థంచేసుకోవాలి. ఒకరిమీద మరొకరికి మనసు లేదనేదే సందేశం. ఇద్దరూ ఒక గదిలో వున్నా, ఒకేచోట కూర్చుని వున్నా ఇద్దరూ తామిద్దరికీ సంబంధించిన మాటలు మాట్లాడుకోగలిగినప్పుడే ఒకరంటే మరొకరికి ఇష్టత, ప్రేమ వున్నట్టు లెక్క.

పిల్లలతో మాట్లాడేటప్పుడు ఒకరి గురించి మరొకరు ఏదైనా విషయాలు, ఒకరిమీద మరొకరు చెపుతున్నారంటే వారిద్దరి మధ్య చెడిందని వేరే ప్రకటించనక్కరలేదు.నేను మంచా! మీనాన్న మంచివాడా అని తల్లి అడిగినా, మీకు ఎవరంటేఇష్టం నేనా! అమ్మా!అని తండ్రిఅడిగినా అది పిల్లలకు భయంకలిగిస్తుంది.

మా అమ్మా నాన్నా ఒక్కటిగా వుండాలన్నది పిల్లల కోరిక. ఒక్కటేనని మనసులో అనుకుంటారు. అటువంటిది తామిద్దరం ఒక్కటి కాదన్న ధోరణిలో తల్లిదండ్రులు ప్రశ్నలు వేసినా, ఒకరిమీద మరొకరు చాడీలు చెప్పుకున్నా పిల్లలను దూరం చేసుకున్నవారవుతారు. మీ మధ్య ఎడాన్ని పిల్లలమీదికి బలవంతంగా నెట్టినట్టవుతుంది.

కె.సుశాంత్

వారఫలం

డిశంబరు 28, 2017 నుండి జనవరి 3, 2018 వరకు

పిడపర్తి వీరేశ్వరశాస్త్రి, పిడపర్తి భాస్కర సుబ్రహ్మణ్యశాస్త్రి
సెల్ : 94921 56064



మేషం: అశ్విని, భరణి, కృత్తిక 1వ పా. ఈ వారమంతా ఉత్సాహంగా మీ పనులను పూర్తిచేసుకోగల్గుతారు. కుటుంబ వ్యక్తుల నుండి, పెద్దలనుండి సహకారాలు అందుతాయి. వృత్తి, ఉద్యోగాలందు మీదైన తరహాలో సాగగలరు. అవసరాలు తీరునట్లు ఆదాయాలుంటాయి. అధికారులనుండి ప్రశంసాపూర్వక మాటలుంటాయి. ఆరోగ్యం బాగుంటుంది. విద్యార్థులు కాలదుర్వినియోగాలుండకుండా జాగ్రత్తలు వహించుకోవాలి. ఈ రాశివారికి గురు, శుక్ర, సోమ, బుధవారాలు చాలా అనుకూలమైనవి.



వృషభం: కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా. ఈ వారంలో అప్రమత్తంగా వ్యవహరించుకోవాలి. ఖర్చులు, శ్రమలు ఎక్కువగా ఉండి ప్రయోజనాలు అంతంతమాత్రంగా ఉంటాయి. కుటుంబ వ్యవహారాలందు సమిష్టి నిర్ణయాలు ఉండేటట్లు చూసుకోండి. నిత్య కృత్యములు,ఆహార విరామాదులు అనుకూలంగా సాగుతాయి.ఆర్థికంగా సామాన్యతలు కొనసాగుతాయి. కలహ సూచితములందు లౌక్యాలు పాటించుకోవాలి. శని, ఆది, సోమ వారాలందు ముఖ్యమైన పనులను తలపెట్టుకోండి.



మిథునం: మృగశిర 3, 4పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా. ఈ వారంలో కుటుంబంలో చిన్నతరహా ఘర్షణలు చోటుచేసుకుంటాయి. వృత్తి, వ్యాపార, ఉద్యోగాలందు కొన్ని పుష్కలమైన అవకాశాలు ఏర్పడగలవు. పెద్దలు చేసే నిర్ణయాలు కొన్ని మీకు అనుకూలంగా ఏర్పడతాయి.అవసరాలకు కావలసిన డబ్బు అందుతుంది. ఋణభారాలు పెరగకుండా జాగ్రత్తలవసరం.కొన్ని ప్రయాణాలు వాయిదావేసుకోవడం కాని, మధ్యలో విరమించుకోవడం కాని ఉంటాయి. గురు, శుక్ర,సోమ,బుధవారాలు అనుకూలమైనవి.



కర్కాటకం: పునర్వసు 4వ పా, పుష్యమి, ఆశ్లేష. ఈ వారమంతా ఉత్సాహంగా సాగుతుంది. యత్నీకృత కార్యలాభాలుంటాయి. ఆదాయం, ఖర్చు సమానంగా ఉంటాయి. సంతానమునకు తలపెట్టిన శుభకార్య యత్నాలందు చురుకుగా వ్యవహరించుకోగల్గుతారు. ఉపాధి మార్గాలను అన్వేషించి శుభాలను పొందగలరు. పెద్దల సలహాలు మేలు చేస్తాయి. ఊగిసలాటలకు గురైన స్థిర సంకల్పములను నెరవేర్చుకోగలరు. ఈ రాశి వారికి గురు, శుక్ర, శని, ఆదివారాలు ఎంతో అనుకూలమైనవి.



సింహం: మఖ, పూర్వఫల్గుని,ఉత్తరఫల్గుని 1వ పా. పట్టుదలలతో వ్యవహరించుకోవాలి. ఆటంకాలను, భావవ్యక్తీకరణలో లోపాలను సవరించుకోవలసి ఉంటుంది. ఖర్చులను అదుపులో ఉంచుకోగల్గుతారు. ఆదాయాలు పరవాలేనివిగా ఉంటాయి. సంతానపు విద్యా, వివాహ యత్నాలు అనుకూలంగా సాగుతాయి. భవిష్యత్ ప్రయోజనాలకు తలపెట్టుకున్న పనులు మందగతిన సాగుతాయి. కుటుంబసభ్యుల సహకారాలుంటాయి. ఈ రాశివారికి శని, ఆది, సోమ, బుధవారాలు అనుకూలమైనవి.



కన్య: ఉత్తరఫల్గుని 2, 3, 4పా, హస్త, చిత్త 1, 2పా.ప్రణాళికా విధంగా సాగాలి. తొందరపడకుండా వ్యవహరించుకోవాలి.ఆర్థికంగా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముంది. ఎదుటివారిని ముఖ్య విషయాలందు మెప్పించలేకపోతారు.కొన్ని విషయాలందు మౌనమే పరిష్కారాలను ఇవ్వగలదు. ఆరోగ్య పరిరక్షణా చర్యలు అవసరమవుతాయి. వాహన ప్రాప్తి ఉంటుంది. మనోధైర్యాలు కొనసాగుతాయి. ఈ రాశివారు గురు, శుక్ర వారాలందు ముఖ్యమైన పనులను వాయిదా వేసుకోవటం మంచిదే.



తుల: చిత్త 3, 4పా, స్వాతి, విశాఖ 1, 2, 3పా.ముఖ్యం అనుకున్న పనులను పట్టుదలలతో పూర్తిచేసుకోగల్గుతారు. అలాగే ఆశించినవి సాధించుకోగలరు. కొన్ని నిర్ణయాలు మీ భవిష్యత్తుకు పునాదులవుతాయి.వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలు మిశ్రమ ఫలితాలను ఇస్తాయి. కొన్ని నిర్ణయాలు భవిష్యత్‌కు పునాదులను ఏర్పరచగలవు. అంతే కాదు కుటుంబ సభ్యుల సహకారాలు, అన్నదమ్ముల ఆప్యాయతలు పొందగలరు. శుభకార్య యత్నాలకు లౌక్యాలు అవసరం. ఈ రాశివారు ముఖ్యమైన పనులను చేపట్టుటకు గురు, శుక్ర, బుధ వారాలు ఎంతో అనుకూలమైనవి.



వృశ్చికం: విశాఖ 4వ పా, అనూరాధ, జ్యేష్ఠ. శుభయోగాలున్నాయి. అనుకున్నవి సాధించేవరకు పట్టుదలలతో సాగుతారు. స్థిరమైన సంకల్పములతో సాగుతారు. అలాగే సంపదను పెంచగల్గుతారు. ఎదుటివారి తీరును అంచనావేయడంలో ఒకటికి రెండు,మూడుసార్లు యోచించుకోండి.ఆటంకాలు ఎదురైనా తెలివిగా వ్యవహరించుకుని పనులను పూర్తిచేసుకోగల్గుతారు. పెట్టుబడులందు ఆలోచనలతో సాగాలి. విద్యార్థులు వ్యాసంగాలందు ఏకాగ్రతలు చూపాలి. ఈ రాశివారికి సోమ, మంగళ, బుధ వారాలందు అన్నిటా యోచనలు చాలా అవసరం.



ధనుస్సు: మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పా. అనారోగ్య భావనలందు ప్రత్యేక జాగ్రత్తలు అవసరం. వృత్తి, వ్యాపారాలందు మీదైన తరహాలో సాగగలరు. ఉద్యోగాలందు అధికార్లతో సంయమనములతో సాగండి.కుటుంబసభ్యులను మీ బాధ్యతలలో భాగస్వాములను చేయండి. మిత్రులవంటివారి విందులందు పాల్గొనగలరు. వాగ్వాదాలందు నేర్పుగా వ్యవహరించుకోవాలి. వ్యాసంగాలందు చురుకుగా వ్యవహరించుకోగలరు. కొందరికి ప్లేసుమెంటులు ఏర్పడగలవు.ఈ రాశివారికి శని, ఆది, సోమ, బుధవారాలు ముఖ్యమైన పనులను చేపట్టుటకు చాలా అనుకూలమైనవి.



మకరం: ఉత్తరాషాఢ 2, 3, 4పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2పా.నిత్య కృత్య వ్యవహారాలు అనుకూలంగా సాగుతాయి. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలందు మిశ్రమ స్థితులుంటాయి.మీరు చేపట్టుకున్న పనులకు ఎక్కువ పట్టుదలలు చూపవలసి ఉంటుంది. పరిచయాలందు సందేహబుద్ధితో వ్యవహరించుకోండి. యంత్ర, వాహనాదులచే ప్రయోజనాలు ఏర్పడతాయి. మీ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రయత్నాలను ముమ్మరం చేయగల్గుతారు. అంతేకాదు కుటుంబసభ్యులకు మేలుతనాలు ఏర్పరచగలరు. ఈ రాశివారికి ఆది, సోమ, బుధవారాలు ఎంతో అనుకూలమైనవి.



కుంభం: ధనిష్ఠ 3, 4పా, శతతార, పూర్వాభాద్ర 1, 2, 3పా. శుభదినాలుంటాయి. అనుకున్నవి పూర్తిచేసుకోగల్గుతారు. బంధుమిత్రుల రాకపోకలుంటాయి. నూతన పరిచయాలు, తద్రీత్యా ప్రయోజనాలుంటాయి.పూర్వార్జితములనుండి ఆదాయాలేర్పడతాయి. కుటుంబ వ్యక్తులనుండి సహకారాలు పొందుతారు. అంతేకాదు విదేశీయానములకై తలపెట్టుకున్న పనులు, ప్రభుత్వపరమైన పనులు చేపట్టి పూర్తిచేసుకొనేందుకు వీలైన సమయం. పరిస్థితులకు తగినట్లు వ్యవహరించుకోగలరు. ఈ రాశి వారికి గురు, శుక్ర, శనివారాలు ఎంతో అనుకూలమైనవి.



మీనం: పూర్వాభాద్ర 4వ పా, ఉత్తరాభాద్ర, రేవతి. గత సమస్యల్ని ఒక కొలిక్కి తేగల్గుతారు. ఆదాయలను, మీ అవసరాలకు తగినట్లు చూసుకోవాలి. అలాగే కొన్ని అదనపు ఋణాలను చేయవలసి రావచ్చును. వ్యాపారాలన్నీ సాదాసీదాగా సాగుతాయి. కొన్ని అదనపు బాధ్యతలు, బంధుమిత్రులచే ఊహించని ఖర్చులు వంటివి ఉంటాయి. మీమీ రంగాలలో కొంత వృద్ధిని పొందగల్గుతారు. కుటుంబ వ్యక్తులకు బహుమతులు వంటివి ఏర్పరచగలరు. ఈ రాశివారు ముఖ్యమైన పనులను చేపట్టుటకు శని, ఆది, సోమవారాలు చాలా అనుకూలమైనవి.

అంకిత ఫటక్

ముంబయిలో పుట్టి, పెరిగిన అంకిత ఫటక్‌కు చిన్న తనంనుంచి గ్లామర్ పరిశ్రమపట్ల అంతులేని మోజు వుంది. తన కలలకు కార్యరూపం ఇవ్వడంకోసం ముందుగా మోడలింగ్‌ను ఎంచుకున్నది. ఆమె చెప్పిన వ్యక్తిగతం.

▸ **తొలిసారి మోడలింగ్ చేసింది :** ఆరో తరగతిలో ఉన్నప్పుడు పిల్లల క్లాతింగ్‌కోసం మోడలింగ్ చేశాను

▸ **ఇదే కెరీర్‌గాకొనసాగించాలని:** ఆ వయస్సులోనే కోరుకున్నాను

▸ **చిన్నతనంలోమాఇంట్లో:** నాకుఇష్టమైనటెలివిజన్‌షోలుచూడడం కోసం నా సోదరులతో టీ.వీ. రిమోట్‌కోసం ఫైట్‌చేసేదాన్ని

▸ **నటనపట్ల :** చాలా ఫాసినేషన్ ఉంది. ఒక్క నటి విభిన్న పాత్రల్ని, విభిన్న పర్సనాలిటీలను పోషించడాన్ని అబ్బురంగా చూసేదాన్ని

▸ **చదువుకునే రోజుల్లో:** స్కూల్లో,కాలేజీల్లో అవే కలలు కనేదాన్ని

▸ **మోడల్ కావాలన్న కోరికలో:** ఎన్నో సూత్రాలను పాటించేదాన్ని, నాకు ఎదురైన ఛాలెంజ్‌లను స్వీకరించేదాన్ని

▸ **ప్రస్తుతం నేను :** ముంబయి ఫ్యాషన్ రిటైల్ స్టోర్స్‌లో మోడలింగ్ చేస్తున్నాను. తారక్ మెహతా కా ఉల్టా చస్మా వంటి షోలలో చిన్న పాత్రలు చేస్తున్నా. నటించడం అంటే నాకెంతో ఇష్టం

▸ **ఇదంతాకూడా :** ఆరంభంమాత్రమే అని నేను భావిస్తున్నాను

▸ **రానున్న ఐదేళ్ళలో :** నన్ను నేను యశ్‌రాజ్ పిక్చర్స్, ధర్మ, ఇరోస్‌లలో చూసుకుంటాను. ప్లాన్ 'బి' అనేది లేనే లేదు

▸ **షూట్‌లకోసం :** నేను బాగా సిద్ధం అవుతాను. వర్కౌంగ్ అవుట్లు చేస్తాను. ఖచ్చితంగా ఎనిమిదిగంటలు నిద్రపోతాను

▸ **ఆహారం, ఫిట్‌నెస్‌ల విషయంలో:** అస్సలు సమస్య లేదు.ఫిట్‌గా ఉండడమన్నది కష్టంకాదు.దానికి తగినట్టుగా వ్యాయామంచేస్తాను

▸ **నేనెప్పుడూ:** ఆరోగ్యవంతమైన జీవనశైలినే అనుసరిస్తాను.ఇంట్లో తయారైన పదార్థాలు మాత్రమే తింటాను

▸ **నా డైట్ ప్లాన్ :** పండ్లు,కూరగాయలు తెల్లవారుజామున నాలుగు గంటలనుంచి రాత్రి పన్నెండుగంటలదాకా తింటుంటా. మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి ఎనిమిదిగంటల నడుమ రెండుసార్లు ఉడికించిన పదార్థాలు తింటాను. చాక్లెట్లు, వడపావ్‌లు నాకు డెవిల్స్

▸ **నా ఎక్సర్‌సైజ్ రొటీన్ :** చాలా సింపుల్. రోజు మార్చి రోజు యోగ, జిమ్ చేస్తుంటాను. నా ఆరోగ్యంపట్ల శ్రద్ధగా ఉంటాను

▸ **ఒత్తిడిగా అనిపిస్తే :** సంగీతం వింటూ డ్యాన్స్ చేస్తుంటా

▸ **నన్ను బాగా ప్రభావితం చేసింది :** చిన్నతనంలోనే అమ్మపోవడం. ఎదుగుతున్నకొద్దీ జీవితం పూర్తిగా మారిపోయింది

▸ **నా కెరీర్ ఛాయిస్‌ను :** మొదట్లో నా కుటుంబం అంతగా సపోర్ట్ చెయ్యలేదు. తర్వాత నా చుట్టూ ఉండి, మోరల్ సపోర్ట్ ఇచ్చారు

▸ **మోడలింగ్‌పట్ల :** నాకున్న పాషన్ పూర్తిగా నా స్వంతం. ముందుగా నాపట్ల నాకు విశ్వాసం వుండడం ముఖ్యమని భావిస్తాను. ఏదైనా చెయ్యగలం అన్న నమ్మకంతోనే ఎక్కడికైనా వెళ్ళగలగాలి

▸ **ఆత్మస్థైర్యం ఉన్నంత కాలం :** ఏదైనా చెయ్యగలం

పర్సనల్ ఎజెండా




Courtesy : FEMINA

సీరియల్

ఉరుములు మెరుపులు లేకుండానే జోరుగా వాన. వీధుల్లో జనసంచారం తగ్గిపోయింది. క్రమంగా ఇల్లు దగ్గరపడుతోంది - వ్యాన్ ఆ వీధిలోకి తిరుగుతూండగా ఉన్నట్టుండి కీడును శంకించనారంభించింది కార్తికేయ మనసు.

సిక్స్‌సెన్స్ అలర్ట్‌గా ఉండమని హెచ్చరికలు పంపుతోంది.ఇప్పటికిప్పుడు ఏమైంది? ఎలాంటి ప్రమాదం ఎదురుకానుంది.

మనిషి మనిషి



ఆలోచిస్తూనే వ్యాన్‌ని నెమ్మదిగా పోనిస్తూ వీధిని నిశితంగా గమనించాడు. వీధి నిర్మానుష్యంగానే ఉంది. తమ ఇంటి దాపుల్లో కూడ ఎలాంటి సంచారం కన్పించటం లేదు. అనవసరంగా సందేహిస్తున్నాడా... వ్యాన్‌ను నేరుగా గేటుముందుకు పోనిచ్చి ఆపాడు.

మూడుసార్లు హారన్ కొట్టాడు. యజమాని వచ్చినట్టు అది సంకేతం. వృద్ధనౌకరు వచ్చి తాళంతీసి గేటు తెరుస్తాడు. సరిగ్గా మూడో హారనిస్తున్నప్పుడు జరిగిందా సంఘటన. కార్తికేయ సిక్స్‌సెన్స్ హెచ్చరిక నిజమైంది. వర్షంలో తడుస్తూ వ్యాన్ పక్కకు నీడలా వచ్చిందో ఆకారం.

రివాల్వర్‌ని కార్తికేయ తలకు గురిపెట్టింది. చీకట్లో కూడా నిగనిగా మెరుస్తోంది రివాల్వర్.

"కదలకు. ఛస్తావ్" అంటూ కరుగ్గా హెచ్చరించాడు ఆగంతకుడు. ఇంతలో నలుగురు దృఢకాయులు దూసుకొచ్చి డోర్స్ తెరుచుకుని వ్యాన్‌లో జొరబడ్డారు. రాగానే మరొకడు కూడా వెనకనుంచి రివాల్వర్ గురిపెట్టి పట్టుకున్నాడు.

చివరిగా బయటవున్న వాడూలోనకొచ్చి డోర్‌మూసేశాడు. "పోనీ... వ్యాన్ రివర్స్ తీసి నేను చెప్పే డైరెక్షన్‌లో పోనీ. పిచ్చివేషాలేస్తే ప్రాణాలు పోతాయ్ జాగ్రత్త" అంటూ



E-mail: Suryadevaranovelist@gmail.com

సూర్యదేవర రామ్మోహనరావు



జరిగిన కథ

7

కార్తికేయ ఎఫెక్ట్ ఆరంభమయితే స్మగ్లర్స్‌కి కలిగే నష్టం గురించి, కొలంబియా అడవుల్లో మాఫియా కింగ్ దాడుల్లో చనిపోయిన పోలీసుల గురించిన ప్రస్తావన రాజా, కార్తికేయ సంభాషణల్లో వస్తుంది. సంజాకి ప్యాలెస్‌ని చూపించమని తన బావగారైన సూర్యప్రకాశ వర్మకి చెపుతాడు రాజావారు.

ఇండియాలో వున్న తన మనుషులందర్నీ సమావేశపరచి సైంటిస్ట్ కార్తికేయ ఇప్పుడు మన టార్గెట్ అనీ, అతన్ని హత్యచేయమని ఆదేశాలిస్తాడు సాధూభాయ్. కార్తికేయను కనిపెట్టి అంతంచేసే బాధ్యత కిట్టప్పనాయుడు, సురేష్‌భండారీలకు అప్పగిస్తాడుసాధూభాయ్.

పళని ఆశ్రమం నుంచి తన శిష్యులతో వచ్చి రాజావారిని కలుస్తాడు స్వామి సత్యానంద.

సహనాదేవికి రానున్న గండం గురించి, ఆ గండం నుండి బయటపడేందుకు జరగాల్సిన వివాహం గురించి సత్యానందస్వామి, రాజ గురువు కృష్ణశాస్త్రి, రాజావారి మధ్య చర్చ జరుగుతుంది. కార్తికేయ జోరున వర్షంలో పర్లాకిమిడి చేరుకుంటాడు.

ఇక జరగబోయేది చదవండి.

హెచ్చరించాడు.కార్తికేయ ఊహించనిపరిస్థితి ఇది.

వాళ్ళంతా ఎందుకొచ్చారు? అసలెవరు వీళ్ళు? ఏమీ తెలీదు. తను ఏమీ చేయలేని పరిస్థితి. వ్యాన్ రివర్స్ తీసి దూకించాడు. అంతలో గేటు తీసిన వృద్ధనౌకరు వెళ్తున్న వ్యాన్‌ను చూసి ఏమీ అర్థంగాక అలా చూస్తూండిపోయాడు.

కామ్‌గా వ్యాన్ పోనిస్తున్నాడు కార్తికేయ.

తన వెనకే బ్యాక్‌సీట్లోంచి తలకు రివాల్వర్ గురి పెట్టిన వాడు రూట్ చెప్తున్నాడు. వ్యాన్‌పరుగుతీస్తోంది. క్రమంగా ఊరు దాటింది.

చీకట్లను చీల్చుకుంటూ వర్షంలో ప్రయాణం. తాము మహేంద్రతనయ నదీతీరంవైపు పయనిస్తున్నట్టు కార్తికేయ గమనించాడు. తన వ్యాన్ వెనకే ఒక కారు ఫాలో అవుతోంది. బహుశా ఆగంతకుల కారు అయి ఉండొచ్చు. వీళ్ళు అయిదుగురు. ఆ కార్లో ఎంతమంది ఉన్నారో తెలీదు.

సుమారు ఇరవై నిమిషాల ప్రయాణం తర్వాత ఒకచోట వ్యాన్ ఆపించారు ఆగంతకులు. సంజనా తిరిగి ఫోన్ చేయొచ్చని సందేహిస్తూనే ఉన్నాడు. అదే జరిగింది. వ్యాన్ ఇలా ఆగిందో లేదో అలా ఫోన్ మోగింది. వెనకే వస్తున్న కారుకూడ కుడిపక్కగా సమీపంలోకి వచ్చి ఆగింది.

"మీరెవరో నన్నెందుకిక్కడికి తీసుకొచ్చారో తెలీదు. విత్ యువర్ పర్మిషన్. ఫోన్ లిఫ్ట్ చేయొచ్చా" అడిగాడు.

"స్పీకర్ ఫోన్ ఆన్‌చేసి లిఫ్ట్ చెయ్యి. ట్రిక్స్ ప్లే చేస్తే ఛస్తావ్ జాగ్రత్త" రివాల్వర్ మొనతో మెడమీద గుచ్చుతూ అనుమతిచ్చాడు వెనకవాడు.

ఫోన్ లిఫ్ట్ చేశాడు కార్తికేయ.

"కార్తీ! ఇంకా ఇంటికి చేరుకోలేదా?" వెంటనే అడిగింది సంజనా.

"లేదు డియర్. ఇంకా చేరుకోలేదు" చెప్పాడు.

"లేదా... ఏమైంది?"

"అనుకోని అతిథులు ఆతిథ్యం కోసం దారి మళ్ళించి ఊరి బయటకు తీసుకొచ్చారు"

"ఓమైగాడ్... వాళ్ళకి ఏం కావాలట?"

"తెలీదు. ఇంకా మాట్లాడలేదు. ఇంతలో నువ్వు ఫోన్ చేశావు" అన్నాడు కార్తికేయ.

"ఎంతమంది వాళ్ళు?"

"మొత్తం ఆరుగురనుకుంటాను"

"అయితే వాళ్ళ ఖర్మకాలింది. పనిముగించుకుని త్వరగా ఇంటికి చేరుకో. పాడువాన వేరే. దయ్యం పట్టినట్టువదలటంలేదు.కాసేపట్లో మళ్ళీ ఫోన్‌చేస్తాను" అంటూ లైన్ కట్‌చేసింది అవతలనుంచి సంజనా.

ఆ సంభాషణ విని ఒకింత ఆశ్చర్యపోయారు ఆగంతకులు.

"ఎవర్రా... నీ గర్ల్‌ఫ్రెండా?" అడిగాడు ఒకడు.

"అవును" బదులిచ్చాడు కార్తికేయ.

"ఏ మిత్రా మీ ధీమా? అదేమో మా ఖర్మకాలిందంటోంది. రివాల్వర్ తలకు గురిచూస్తున్నా నువ్వునదురుబెదురులేకుండా కూల్‌గా కూర్చున్నావ్. నువ్వేమన్నా మొనగాడివా.. ఆఫ్టరాల్ సైంటిస్ట్‌వి..."

"సైంటిస్టా... వాడెవడు?"

"ఇంకెవరు.... నువ్వే"

"ఏయ్... ఆగండాగండి. నేను సైంటిస్టేమిటి ఖర్మ. మీరు రాంగ్‌అడ్రస్‌కొచ్చి అనవసరంగా టైమ్ వేస్ట్ చేసుకుంటున్నారు. నేను రాజావారి ఎస్టేట్ సూపర్‌వైజర్‌ని"

"ఊహూ" ఊరుజనాన్నినమ్మించినట్టు మమ్మల్ని నమ్మించలేవురా. నీ గురించి వివరాలు సేకరించాకే నీ ఇంటి దగ్గర కాపువేశాం. సూపర్‌వైజరనేది నీకో ముసుగు మాత్రమే. లోన నువ్వు వేరు.

సైంటిస్ట్ అంటే గడ్డం మీసాలు నెరిసిపోయిన ముసలాడనుకున్నాం. నువ్వేమిత్రా కుర్రాడిలా ఉన్నావ్. ఎస్టేట్‌లో ఉండవు. ఇంటికెప్పుడోగాని రావు. ఎక్కడుంటున్నావ్? లాబొరేటరీలోనా? ఎక్కడుందది? మాకు తెలియాలి"

"ప్చ్. మీరేదో ఊహించుకుంటున్నారు బ్రదర్. మీగోల నాకేమీ అర్థంగావటంలేదు"

"డోన్ట్‌వర్రీ! ఇప్పుడర్థమవుతుంది. వ్యాన్ దిగు. మూవ్.." అంటూ రివాల్వర్ మొనతో మెడమీద పొడిచాడువాడు. నరాలు జివ్వుమన్నాయి కార్తికేయకు. గుప్పిళ్ళు బిగుసుకున్నాయి.

కోపం పొంగుకొస్తోంది. కాని ఏమీ చేయలేని పరిస్థితి. తొందరపడితే ప్రాణాలు ఎగిరిపోతాయి. వీళ్ళ

తొలి సంపాదన

మిస్ ఉత్తరాఖండ్ లావణ్యత్రిపాఠి తొలి పారితోషికం ఐదువేలరూపాయలట. "ప్లస్‌టూ చదివే రోజుల్లోనే మోడలింగ్ మొదలుపెట్టాను. తొలిసారి ర్యాంప్ వాక్ చేసినందుకు ఐదువేలరూపాయలు ఇచ్చారు. అదే నా తొలి సంపాదన. కళ్లారా ఓమారు చూసుకుని మా అమ్మకు ఇచ్చేశా.

అలాగే తొలి సినిమాకు వచ్చిన పారితోషికాన్ని కూడా అమ్మకే ఇచ్చేశా. వాటిని అమ్మ నాకోసమే ఖర్చుచేసిందనుకోండి. కెమెరా ముందుకు వెళ్లీ వెళ్ళగానే నాలోని లావణ్యని మర్చిపోయి పాత్రనే గుర్తుపెట్టుకుంటా" అని చెప్పింది.



వరోగాని అల్లాటప్పాగా రాలేదు. చాలా పరిశోధించి డౌట్స్ క్లియర్ చేసుకున్నాకే వచ్చారు.

వీళ్ళలో కొందరు తెలుగు కొందరు ఒరియా మాట్లాడుతున్నారు. లోకల్ వాళ్ళకిన్ని తెలివితేటలుండవు. వెనకాల ఎవరో ఉన్నారు. ఎవరది?"

ఆలోచిస్తూనే వ్యాన్ దిగాడు కార్తికేయ.

అవతల కారు ఇవతల వ్యాను హెడ్‌లైట్ల కాంతిలో మధ్యన కార్తికేయను నిలబెట్టి నలుగురు నాలుగు పక్కలా నిలబడ్డారు కారులో వ్యక్తి కిందకు దిగలేదు. వర్షంలో నిలువునా తడుస్తున్నారంతా.

వాళ్ళ లీడరు కార్తికేయకు ఆరడుగుల దూరంలో ఎదురుగావచ్చి నిలబడ్డాడు.

మొదట తనను రివాల్వర్‌తో కవర్ చేసింది వాడే. ఇప్పుడు కూడా వాడి చేతిలో నిగనిగలాడుతోంది రివాల్వర్. ముఖం సరిగా తెలీటంలేదు.

"చావుకి ఆరడుగుల దూరంలో ఉన్నావ్. ఇప్పుడైనా నిజం ఒప్పుకో. సైంటిస్ట్ కార్తికేయ నువ్వేకదూ?" కరుగ్గా అడిగాడు వాడు.

"నీ పేరేమిటి?" ఎదురు ప్రశ్నించాడు కార్తికేయ కోపంగా.

"సురేష్ భండారీ" చెప్పాడు వాడు.

"వెల్. ఇంతదూరం వచ్చాక మనంకొన్ని నిజాలు మాట్లాడుకోవటం మంచిది కదూ. మీ అంచనా కూడ ఆరడుగుల దూరంలో తప్పిపోయింది"

"అంటే?"

"అంటే ఏముంది. మీరు రైట్ ప్లేస్‌కే వచ్చారు. కాని మీరు అనుకుంటున్న సైంటిస్ట్ కార్తికేయ నేను కాదు. ఆయన అసిస్టెంట్‌ని నేను. ఇంతక్రితం ఫోన్‌లో మాట్లాడిన గర్ల్ ఫ్రెండ్ ఆయన కూతురు.

మీ అంచనా కరెక్టే. సైంటిస్ట్ కార్తికేయకు పిల్లిగడ్డం జుత్తు తెల్లబడిపోయాయి.

నేనుంటున్న ఇల్లు ఆయనదే. ఎప్పుడోగాని ఆయన ల్యాబ్ వదిలి బయటకు రారు. ఆ ల్యాబ్ ఎక్కడుందో నాకు మాత్రమే తెలుసు"

ఒక రాయి విసిరి చూద్దామని అలా చెప్పాడు కార్తికేయ. అది సూటిగా తగిలింది.

ముఖముఖాలు చూసుకున్నారు వాళ్ళు.

"మా చెవిలో పువ్వు పెట్టాలని చూడకు. సైంటిస్ట్ పేరు కార్తికేయ. నీపేరు కూడా అదేనా?" అనుమానంగా అడిగాడు.

"అవును. అదేమన్నా పేటెంట్ హక్కా ఎవరికీ ఉండకూడదనడానికి? నీ పేరు సురేష్ భండారీ అదే పేరుతో లోకంలో ఎంతమంది లేరు?" అన్నాడు కార్తికేయ.

"ఓకే! వాదనలెందుగ్గాని పద. ఆ సైంటిస్ట్‌ని ల్యాబ్‌ని మాకు చూపించు"

"చూపించవచ్చు. కాని మీ వల్ల నాకు ఉపకారం జరుగుతుందో లేదో నాకు తెలియాలిగా!"

"ఉపకారమా?"

"ఎస్! నేను ప్రేమించింది ఆ సైంటిస్ట్ కూతుర్నే. ఇందాక ఫోన్ చేసిన అమ్మాయి.

నాలాంటి జూనియర్‌కి తనకూతుర్నిచ్చి పెళ్ళిచేయటం ఆయనకిష్టం లేదు. ఆయన అడ్డు తొలగిపోతే మేం హ్యాపీగా పెళ్ళి చేసుకోవచ్చు. మీరు ఆయన్ని చంపుతారా లేదా నాకు తెలియాలి"



మనిషిలో ఆలోచనలు రేకెత్తించే
ఏ రచన అయినా గొప్ప రచనే.
-ప్రకాష్‌రాజ్, నటుడు

"డౌటే వద్దు... చంపేస్తాం... మేం వచ్చిందే అందుకు"

"నమ్మకం ఏమిటి? మీరెవరో ఎందుకొచ్చారో ఆ ముసలాడికి మీకు శత్రుత్వం ఏమిటో నాకు తెలియాలిగా" కార్తికేయ మాటల గారడీలోపడి తమ గురించి నిజాలు చెప్పేస్తున్న సంగతి గుర్తించలేకపోయాడు సురేష్ భండారీ.

"ఓకే! అదీ చెప్తాను. కాని మమ్మల్ని మోసం చేయాలని చూస్తే మాత్రం నిన్ను మామూలుగా చంపం. చిత్రవధచేసి నరకం చూపించి మరీ చంపుతాం. గుర్తుంచుకో" హెచ్చరించాడు.

"గుర్తుంటుందిలే. చెప్పు" అన్నాడు కార్తికేయ.

సురేష్ భండారీ ఇక ఏదీ దాచకుండా చెప్పేశాడు. కొలంబియా డ్రగ్ మాఫియాకింగ్ పాబ్లో ఎస్కోబార్ గురించి, ఢిల్లీ డ్రగ్ మాఫియాడాన్ సాదూభాయ్ గురించి, ఆంధ్రా సర్కిల్ స్మగ్లర్ కిట్టప్పనాయుడు గురించి, తన గురించి చెప్పేశాడు.

కార్తికేయతో సైంటిస్ట్ కార్తికేయను ఎందుకు చంపాలని వచ్చింది అన్నీ చెప్పాడు. అయితే ప్రస్తుతం కిట్టప్పనాయుడు వీళ్ళతో రాలేదు.

కార్తికేయకు పరిస్థితి అర్థమైపోయింది.

ఈ కుట్రకు బీజం లాటిన్ అమెరికాలోని కొలంబియా దేశంలో పడింది. పాబ్లో ఎస్కోబార్ చాలా తెలివైనవాడు. వాతావరణం స్వచ్ఛంగా మారితే విషపు మొక్కలు తరిగిపోయి తమ డ్రగ్స్ వ్యాపారం మూత పడుతుందని గ్రహించి తనను అంతం చేయమని ఆర్డర్ వేశాడు.

అందుకే సాదూభాయ్ మనుషులు తనకోసం గాలింపు చేపట్టారు. ఇంతవరకు తన అడ్రస్ ఎవరికీ తెలీదు. ఇప్పుడు వీళ్ళకి తెలిసిపోయింది.

తనేం చేయాలి? వీళ్ళని ప్రాణాలతో వదిలితే తిరిగి తిరిగి అటాక్ చేస్తూనే ఉంటారు. లక్ష్యానికి చేరువవుతున్న ఈ తరుణంలో రిస్క్ తీసుకోలేడు. వీళ్ళ అడ్రస్ గల్లంతు చేయక తప్పదు.

"ఏంటి ఆలోచిస్తున్నావ్? బయలుదేరు. ల్యాబ్‌కి తీసుకెళ్ళు" సురేష్‌భండారీ హెచ్చరికతో ఆలోచనల నుంచి బయటపడి చిన్నగా నవ్వాడు కార్తికేయ. అప్పటికింకా వర్షంపడుతూనే ఉంది. కొంచెం కూడ తగ్గలేదు.

"ఏంటి? ఆ నవ్వుకి అర్థం ఏమిటి?" చిరాగ్గా అడిగాడు సురేష్ భండారీ.

"అర్థం ఉంది. నువ్విప్పుడు రెండు తప్పులుచేశావ్. నా మాటలు నమ్మి మీ వివరాలు చెప్పటం మొదటి తప్పు. ఇంతవరకు నా జేబులు చెక్ చేయకపోవటం రెండో తప్పు. మీ తప్పులే మీకు మరణశాసనం రాస్తున్నాయి. యూ ఆర్ ఫినిష్..."

మాట్లాడుతూనే మెరుపువేగంతో కదిలాడు కార్తికేయ. జేబులోంచి రివాల్వర్ ఎప్పుడు తీశాడో ఎప్పుడు షూట్ చేశాడో కూడా ప్రత్యర్థులకు

అర్థంకాలేదు. అర్థమయ్యేలోపలే సురేష్ భండారీ గావుకేక పెట్టాడు. బుల్లెట్ వాడి చేతిని చీల్చేసింది. రివాల్వర్ ఎగిరి చీకట్లో ఎటో పడింది.

నాలుగు పక్కలా స్థంభాల్లా నిలబడిన అనుచరులు నలుగురూ అదిరిపడి ఆయుధాలు ప్రయోగించేలోపు కార్తికేయ రివాల్వర్ బుల్లెట్లు వాళ్ళ గుండెల్ని చీల్చేశాయి. వెర్రికేకలు చేస్తూ విరుచుకుపడి ప్రాణాలు వదిలారు.

ఊహించని సంఘటనకు ఉలిక్కిపడి వేగంగా కారు దిగాడు డ్రైవరు. దిగీ దిగకముందే ఆరో బుల్లెట్ వాడి తలను ఛిద్రం చేసింది.

కార్తికేయ వేగం చూసి సురేష్ భండారీకి కళ్ళు గిర్రున తిరిగాయి. చేతి గాయం బాధనుకూడ మర్చిపోయి నిర్ఘాంతపడి చూస్తున్నాడు. క్షణంక్రితం వరకు తాము ఆరుగురు. ఇప్పుడు తనొక్కడే మిగిలాడు మిగతా ఐదుగురూ శవాలై పడున్నారు. వాళ్ళ నెత్తురుతో వాననీరు ఎర్ర బారుతోంది. జీవితంలో తొలిసారి సురేష్ భండారీకి మృత్యుభయం పట్టుకుంది.



నా అవినీతి వ్యతిరేక ఉద్యమంలో నుండి మరో కేజ్రీవాల్ వంటి వ్యక్తి రాకుండా నేను జాగ్రత్తపడతాను.

-అన్నాహజారే, ఉద్యమకారుడు

కార్తికేయ రివాల్వర్‌లో ఆరు బుల్లెట్లూ ఖర్చయిపోయాయి. దాన్ని జేబులో వేసుకుని చచ్చిన వాళ్ళలో ఒకడి రివాల్వర్ అందుకుని ముందుకొచ్చాడు. ఓటమిని అంగీకరించాడు సురేష్ భండారీ.

"నీ గర్ల్‌ఫ్రెండ్ కరెక్ట్‌గానే చెప్పింది కార్తికేయ. నిజంగానే మా ఖర్మకాలింది కాస్త అలర్ట్‌గా ఉంటే ఇలా జరిగేది కాదేమో. నిన్ను అంచనా వేయటంలో దారుణంగా విఫలమయ్యాను. ఇంతకీ సైంటిస్ట్ కార్తికేయ..." అడిగాడు సురేష్ భండారీ.

"యూ ఫూల్... ఇంకా అర్థంకాలేదా? చచ్చేముందు నిజం తెలుసుకొని చచ్చిపో. సైంటిస్ట్ కార్తికేయను నేనే. నాకు బాస్ ఎవడూ లేడు"

"వద్దు.నన్నుచంపకు. ప్లీజ్"రిక్వెస్ట్‌చేశాడు వాడు.

"సారీ... నో ఛాన్స్"

నిర్దాక్షిణ్యంగా షూట్ చేశాడు కార్తికేయ.

వరసగా దూసుకెళ్ళిన మూడు బుల్లెట్లు సురేష్ భండారీ గుండెను తూట్లు పొడిచాయి.

వెంటనే ప్రాణాలు వదిలాడు. ఇక ఆలస్యంచేయలేదు కార్తికేయ. శవాలు ఆరింటినీ లాక్కెళ్ళి వాళ్ళ కార్లో పడేసి డోర్స్‌లాక్ చేశాడు.

వాళ్ళ ఆయుధాల్ని కూడ లోనపడేశాడు. కారు స్టార్ట్‌చేశాడు. బరువైనరాయిని ఆక్సిలేటర్‌మీద ఉంచి టాప్‌గేర్ వేసి తప్పుకున్నాడు. అంతే -

బుల్లెట్‌వేగంలో దూసుకెళ్ళిన కారు అంత ఎత్తున రివ్వున గాల్లోకి లేచి ఏటవాలుగా నదివైపు దూకేసింది. నూరు అడుగుల దిగువ ఎక్కడినుంచో దబ్బున కారుపడిన శబ్దం క్షణాల తర్వాత విన్పించింది.

మహేంద్రతనయ నదిలోతు అధికం. శవాల బరువుకి కారు వెంటనే నదీ గర్భంలోకి వెళ్ళిపోయింది. ఇక బయటి ప్రపంచానికి ఆ కారుగాని అందులో మనుషులుగాని ఏమయ్యారో తెలీదు.

కార్తికేయ తన వ్యాన్ స్టార్ట్ చేశాడు. అంతలో శాటిలైట్ ఫోన్ మోగింది. సంజనా ఫోన్ చేసింది. లిఫ్ట్ చేశాడు. "ఏమైంది కార్తీ. ఇంటికి చేరుకున్నావా లేదా?" అడుగుతోంది.

"ఇప్పుడే బయలుదేరాను సంజూ. కొంచెం టైం పడుతుంది" చెప్పాడు.

"అతిథులు ఏమయ్యారు?"

"జలసమాధి చేశాను. మన పనులయ్యేంతవరకు కొంతకాలం నిశ్చింతగా ఉండొచ్చు. ఇంటికి చేరగానే ఫోన్ చేస్తా. గుడ్‌నైట్" "కార్తీ ఒక్క నిమిషం. చెప్పటం మర్చాను.

సాయంకాలం రాజావారు ఫోన్ చేశారు"

"ఏంచెప్పారు?"

"ఏం చెప్పలేదు. నిన్నడిగారు..."

"ఓకే! ఉదయం ప్యాలెస్‌కెళ్ళి కన్పిస్తాలే"

"నోనో... ఇప్పుడొద్దు. తర్వాత ఫోన్‌చేస్తే చూద్దాం. నువ్వు లేట్ చేయకుండా ఉదయం ఆరుగంటలకే బయలుదేరి ల్యాబ్‌కి వచ్చెయ్"

"ఓకే డియర్. అలాగే" అంటూ లైన్ కట్‌చేశాడు కార్తికేయ. వ్యాన్ రోడ్‌మీదకు రాగానే శరవేగంతో ఇంటి దిశగా పరుగు ఆరంభించింది.

స్వామి సత్యానంద పర్లాకిమిడి ప్యాలెస్‌లో మూడురోజులు మాత్రమే ఉన్నారు. జ్యోతిషగ్రంథాలు, పంచాంగాలు అన్నీ తిరగేసి యువరాణి మేఘనా సౌందర్యానంద సహానాదేవికి ఏర్పడనున్న వైధవ్యయోగాన్ని తప్పించేందుకు ఉద్దేశించిన తాంత్రిక క్రతువుకి ఒక సుముహూర్తాన్ని నిర్ణయించాడు. ఆ ముహూర్తానికి ఇంకా పద్దెనిమిది రోజుల వ్యవధి ఉంది.

ఈలోపల లండన్ నుంచి యువరాణిని రప్పించటంతోబాటు వరాన్వేషణ కూడ ఆరంభించమని రాజా వారికి సూచించాడు. అలాగే తను అప్పటికి రెండ్రోజులముందే తిరిగి వస్తానని చెప్పి ఆరోజే శిష్యులిద్దరితో బయలుదేరి వెళ్ళిపోయారు.

ఇక్కడ విశేషం ఏమంటే...

రాకుమారిక్షేమంకోరి ఆమెకుప్రాణగండం తప్పించటంకోసం మహామృత్యుంజయ యాగం ఆరంభానికి క్కాడ రాజగురువు కృష్ణశాస్త్రి అదే ముహూర్తం నిర్ణయించటం. ఇది కేవలం కో-ఇన్సిడెన్స్ మాత్రమే. అభిప్రాయ బేధాలు ఏర్పడ్డాక కృష్ణశాస్త్రి, సత్యానంద

వైఫల్యాలు సహజం

ఒడిదుడుకులు ఎదురైనా ఎట్టకేలకు ప్రేమించిన వాడిని పెళ్ళాడిన అనుష్కశర్మ జీవితంలో వైఫల్యాలనేవి సహజం అంటున్నది.

"నేను ఈ రోజు ఇంత పెద్ద నటిని అయినంత మాత్రాన ఆదినుంచీ అన్నీ కలిసివచ్చాయని అనుకోవద్దు. నాకు పదహారేళ్ళ వయస్సులోనే తిరస్కారం ఎలా వుంటుందో చవిచూశాను.

అవకాశాలు వరుసగా వచ్చినా, వావ్ అనుకునేంతలోనే అవి వెనక్కు వెళ్ళిపోయేవి. ఒక్కసారి అవకాశాన్ని మిస్సయినంతమాత్రాన బాధపడకూడదు. మరో అవకాశం వచ్చేదాకా కష్టపడుతుండాలి" అని సూచనలిచ్చింది.



స్వామి ఎక్కువగా మాట్లాడింది లేదు. కాబట్టి ఇది కూడబలుక్కుని ఉంచిన ముహూర్తం కాదు. అలా ఒకే రోజుకి కలిసొచ్చాయి అంతే.

ఈ లోపల వసంతోత్సవాలు కూడ ఆరంభమయ్యాయి. ఈ ఉత్సవాలకు పిలవడానికే ఆరోజు లేబొరేటరీకి ఫోన్ చేశాడు రాజా విష్ణుచంద్ర గజపతి మహదేవ్. ఆ సమయంలో కార్తికేయ అక్కడలేడు.

రాయగడ వెళ్ళి పర్లాకిమిడి తిరుగు ప్రయాణంలో ఉన్నాడు. సంజనా మాట్లాడిందిగాని ఎందుకు ఫోన్ చేసిందీ రాజావారు చెప్పలేదు.

ఆ రాత్రి సురేష్ భండారీని, అతని మనుష్యుల్ని చంపి జలసమాధి చేశాక ఇంటికొచ్చి నిశ్చింతగా నిద్రపోయాడు కార్తికేయ. ఉదయం ప్యాలెస్‌కు వెళ్ళాలనుకున్నా సంజనా సూచనమేరకు అటుపోకుండా నేరుగా ల్యాబ్‌కి వెళ్ళిపోయాడు.

మరునాడు రాజావారు ఫోన్‌చేసి వసంతోత్సవాలకు ప్యాలెస్‌కు రమ్మని పిలిచారు. కాని ప్రయోగం చివరి దశలోవున్నందున రాలేనంటూ తిరస్కరించాడు.

ఇదిలా ఉండగా ఆంధ్రా సర్కిల్ స్మగ్లర్ కిట్టప్పనాయుడుకి ఇరుకునపడ్డట్టయింది పరిస్థితి. సడెన్‌గా సురేష్‌భండారీతో ఫోన్ కాంటాక్ట్స్ నిలిచిపోయాయి.

ఆరోజు రాత్రి సురేష్ భండారీ వర్గం జలసమాధి అయిపోయిన సమయానికి కిట్టప్పనాయుడు తన మనుషులతో సరిహద్దు అవతల ఆంధ్రా ప్రాంతంలో కార్తికేయ ఆచూకీకోసం గాలింపుచర్యల్లో ఉన్నాడు.

సురేష్ భండారీ పతనానికి అతడు చేసిన తప్పులు చాలా ఉన్నాయి. ముఖ్యంగా మనిషికి పేరాశ పనికిరాదు. కార్తికేయను చంపిన క్రెడిట్ మొత్తం తనకే దక్కాలని ఆ విధంగా సాదూభాయ్ దగ్గర తన పరపతి పెంచుకోవాలని ఆశించాడు.

ఫలితంగా తను ఒరిస్సాలో ఏ ప్రాంతంలో తిరుగుతోంది కిట్టప్పనాయుడికి చెప్పలేదు. చెప్పకుండా జాగ్రత్తపడ్డాడు.

కార్తికేయ ఇంటిని చూసినా అతడ్ని నిర్బంధంగా తీసుకెళ్ళినా... అసలు తమంతా పర్లాకిమిడి వచ్చిన సంగతే చెప్పలేదు.

తన మనుషుల్ని కూడ ఫోన్‌లో తామంతా ఎక్కడ తిరుగుతోందీ చెప్పనివ్వలేదు. దాంతోవాళ్ళు సడెన్‌గా అదృశ్యమయ్యేసరికి అసలేంజరిగిందో ఎవరికీ అంతుబట్టకుండా పోయింది.

ఈ పరిస్థితిలో ఢిల్లీ నుంచి సాదూభాయ్ ఏం జరుగుతోంది సురేష్ భండారీ ఎక్కడ అంటూ ఫోన్లు చేసి చీవాట్లు పెడుతూంటే కిట్టప్పనాయుడికి సంకటంగా వుంది. కార్తికేయ సంగతి ఎలా ఉన్నా ముందు సురేష్ భండారీ ఆచూకీ తెలీక తలపట్టుకుని పిచ్చిపట్టినట్లు సరిహద్దు ఊళ్ళవెంట తిరుగుతున్నాడు.

ఇదిలా ఉండగా -

దేశమంతా వసంతోత్సవాలు ఆరంభమయ్యాయి. ఈసారి రాజావారు ఇక్కడే ఉన్నందున పర్లాకిమిడిలో వసంతోత్సవం అత్యంత వైభంగా ఆరంభమైంది.

ఊరంతా రంగులమయం అయింది. ప్రజలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొంటున్నారు. ప్యాలెస్ వద్ద రంగరంగవైభవంగా ఉంది.

ప్యాలెస్‌నుంచి సిటీలోని వివిధ ఆలయాలకు పసుపుకుంకుమలు అక్షతలతోబాటు కానుకలు వెళ్ళాయి.

ప్రధాన ఆలయాల్లోయువరాణిక్షేమంకోరి ప్రత్యేక పూజలు అర్చనలు జరుగుతున్నాయి. ఈ పనుల్లో రాజగురువు కృష్ణశాస్త్రి క్షణం తీరికలేకుండా ఉన్నాడు. ఇక్కడ ఇలా ఉండగా -

అక్కడ అడవి మధ్య లేబరేటరీలో కూడ ఆనందోత్సాహాలు మిన్నంటుతున్నాయి. కారణం ఆరోజు కార్తికేయ నిర్వహించిన చివరి ప్రయోగంకూడ విజయవంతమైంది. ఇంతకాలం తాముపడిన శ్రమకుఫలితం దక్కడంతో అంతా హ్యాపీ. ఒకరికొకరు అభినందించుకొని స్వీట్స్ పంచుకున్నారు.

ల్యాబ్ ఉన్న ఆ పురాతన రాతిదుర్గంలో దిగువ అంతస్తుపూర్తిగా వారి నివాస ప్రదేశం. రెండోఅంతస్తు ల్యాబ్‌గా మార్చుకొని ప్రయోగాలు నిర్వహిస్తూవచ్చారు. అక్కడ కార్తికేయ సంజనాలుగాక సీనియర్ సైంటిస్టులు నలుగురున్నారు.

అసిస్టెంట్లు నలుగురున్నారు. వీళ్ళుగాక ఇద్దరు వంటవాళ్ళు, ఇద్దరు పనివాళ్ళు ఉన్నారు వెరసిమొత్తం పద్నాలుగుమంది ఉంటున్నారు. ఆరోజు సాయంత్రం అందర్నీ సమావేశపరిచి మాట్లాడాడు కార్తికేయ.

"మీ అందరికీ ఎలా కృతజ్ఞతలు చెప్పాలో తెలీటంలేదు. మనిషిగా పుట్టాక మానవజాతి ప్రగతి కోసం, స్వచ్ఛమైనప్రకృతిపరిరక్షణ కోసం ఏదో ఒకటిచేయాలి. అవి సాధించడానికే మనిషి పుడుతున్నాడు.

నా వంతుగా లోక కళ్యాణానికి ఒక యాగం తలపెట్టాను. మీరంతా ఋత్వికులై నిర్విరామంగా కృషి చేసి యాగాన్ని ముగించారు. మనం పడిన శ్రమకు ఫలితం దక్కింది.

కార్తికేయ ఎఫెక్ట్ ప్రయోగదశ ముగించుకుని ఇక ఉత్పత్తి దశకు వెళ్ళాలి. ఇందుకు కొంత టైమ్ పడుతుంది. అందుచేత ఇంకో నాలుగురోజుల్లో మనం ల్యాబ్‌ని మూసేసి ఇళ్ళకుపోబోతున్నాం.

ముఖ్యంగా నాతో చేయి కలిపి సహకారం అందించిన సైంటిస్టులకు విజ్ఞప్తి చేస్తున్నాను. మన ప్రయోగాలకు సంబంధించిన మొత్తం రికార్డుల్ని కంప్లీట్ చేసి ఎక్కడో ఒకచోట భద్రం చేయాలి.

అలాగే సేఫ్టీ కోసం అంతా కంప్యూటర్‌లో ఫీడ్ చేసి ఉంచాలి. మూడురోజుల్లో ఈ పనులు ముగిస్తే నాలుగోరోజున మనం బయలుదేరబోతున్నాం. తిరిగి నేను పిలిచేవరకు ఎవరూ ఇటుతొంగిచూడకూడదు.

మనకు శత్రువులున్నారని మర్చిపోకూడదు. ఇప్పటికే నామీద అటాక్ జరిగింది. మీరు బయటికెళ్ళాక పొరబాటునకూడా మన ప్రయోగాల గురించిగాని మన లేబొరేటరీ గురించిగాని ఎక్కడా నోరు విప్పకూడదు. అది మీకే ప్రమాదం" సుమారు అర్ధగంట విస్తృతంగా ప్రసంగించాడు కార్తికేయ. ఆరాత్రి -

అంతా నిద్రపోయాక కార్తికేయ గదిలోకి వచ్చేసింది సంజనా. ఆమె వస్తుందని ఊహించని కార్తికేయ ఒకింత ఇబ్బందిగా చూశాడు.

ఇంకా ఉంది



ఉగ్రవాది కసబ్ వర్ధంతిని నిర్వహించే దేశద్రోహులను కాల్చి చంపాలి.

-వాజూభాయ్‌వాలా, కర్ణాటక గవర్నర్






'కీర్తి' కిరీటం

నవ్వులతో సదా కాంతి రేఖలు విరజిమ్మే పాతికేళ్ళ కీర్తిసురేష్ కెరీర్ ఆరంభించిన అనతికాలంలో 'మహానటి'లో సావిత్రి పాత్ర పోషించగల కీర్తికిరీటాన్ని దక్కించుకోగలిగింది.

తమిళ, తెలుగు పరిశ్రమల మధ్య షటిల్‌కొడుతున్న కీర్తి తన కెరీర్‌లో ఇది గొప్ప అవకాశం.అంతకుమించినఛాలెంజ్ కూడా అంటున్నది.

"తొంభైశాతంమంది ప్రేక్షకులకు వెండితెరపై సావిత్రిఎలా ఉంటుందో మాత్రమే తెలుసు. కాని, తెరవెనుక సావిత్రి ఎలా ఉండేదన్న విషయం తెలియదు. కాబట్టి, అటువంటివ్యత్యాసాలను సినిమాలో చూపగలగడం కష్టమైన విషయం.నిజంగా సావిత్రిగానటించడం ఛాలెంజింగ్ అనుభూతి.

సావిత్రిగారు నటించిన కొన్ని హిట్స్‌నుంచి మరువలేని సీక్వెన్సులను మహానటిలో పునఃసృష్టిచేశారు. ఆమె ఒరిజినల్ చిత్రాలనుంచి కొద్దిపాటి సీక్వెన్సులు ఉంటాయి. 'మాయాబజార్'లోని సన్నివేశాన్ని, ఓ పాటలో భాగాన్ని చేశాము. ఇక్కడ ఏ సందర్భంలోనూ నా ఊహల్ని వాడుకోలేను కాబట్టి చాలా హార్డ్‌వర్క్ చేశా. పూర్తిగా తన మాదిరి చేయడానికి వీలయినంత మేరకు ప్రయత్నించాను. ఆమె పదిసెకన్లలో వంద ఎక్స్‌ప్రెషన్లు ఇవ్వగల మహానటి" అని వివరించింది కీర్తిసురేష్.

మహానటి చిత్రాన్ని తమిళ,తెలుగు భాషల్లో నాగ్‌అశ్విన్ దర్శకత్వంలో తీస్తున్న విషయం తెలిసిందే. హిందీలో ఈ సినిమా టైటిల్ నదిగైయార్.

తెలుగు పరిశ్రమలో గొప్ప నటిగా చలామణి అయిన సావిత్రి కన్నడ, మలయాళం, హిందీలలో నటించినప్పటికీ తెలుగులో మాదిరే తమిళంలోనూ ముద్రలువేసింది.

'దేవదాసు', 'అర్ధాంగి', 'మిస్సమ్మ', 'దొంగరాముడు', 'మూగమనసులు' వంటి ఎన్నో గొప్ప చిత్రాల్లో సావిత్రి నటన ఇప్పటికీ కళ్ళకు కట్టినట్లు వుంటుంది. అటువంటి మహానటి పాత్ర కీర్తికి దక్కడం నిజంగా వరంలాంటిది.

"ఆమెకళ్ళు పలికే భావాలు, భావోద్రేకాలను పెదవులు వ్యక్తీకరించే తీరు చూపగలగడం అసాధ్యం. కాని, నాకు చేతనైనంతవరకు ఉత్తమంగా చేయాలని కోరుకున్నాను.

ఈ సినిమాలో నేను వందకుమించి కాస్ట్యూమ్స్ ధరించాలి. సినిమాలో సావిత్రిరూపం కూడా వయస్సుతోపాటు మారుతుంది. కాబట్టి, ప్రతి దశలోనూ రూపాన్ని పూర్తిగా మార్చుతుండాలి" అని చక్రాల్లాంటి కళ్ళు తిప్పుతూ చెప్పింది.


మహానటితోపాటూ సూర్యతో కలిసి 'థానా సెర్న్‌ధ కొట్టమ్'సినిమాకూడా చేస్తున్నది. షూటింగ్ పూర్తిచేసుకున్న ఈ చిత్రం సంక్రాంతికి విడుదల కావాల్సి ఉంది.దర్శకుడు విఘ్నేష్ శివన్ వర్కింగ్ శైలిని కీర్తి బాగా పొగిడేస్తున్నది.

"షూటింగ్ సమయంలో నేను నా డైలాగ్ పేపర్‌ను చూడనే లేదు. నేను షాట్‌కు రెడీకాగానే ఆయన సీక్వెన్సులు వివరించేవారు. డైలాగ్స్ ఎలా వుండాలో చెప్పేవారు. ఆర్టిస్టులు తమ స్వంత స్టైల్‌లో నటించాలని ఆయన వాంఛిస్తారు.

ఏ అసిస్టెంట్ డైరెక్టర్‌కూడా వచ్చి డైలాగ్స్ చదవరు. ఎందుకంటే మాటలు సహజంగా, స్పాంటేనియస్‌గా ఉండాలన్నది తన ఉద్దేశ్యం.స్క్రిప్టు చదివే ఛాన్స్‌కూడా లేకుండాపోయింది. ఇదంతాపూర్తిగా కొత్త అనుభవం" అంటూ కళ్ళు మెరిపిస్తూ నవ్వేసింది. 'సామి 2', 'సండకోజి 2' సినిమాలుకూడా ఆమె కిట్టీలో వున్నాయి. ఈ చిత్రాల్లో విక్రమ్, విశాల్‌ల సరసన నటిస్తున్నది.

సంక్రాంతికి కీర్తికి ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న మరో బహుమతి కూడా ఉంది.అది పవన్‌కల్యాణ్‌సినిమా 'అజ్ఞాతవాసి'. సినిమా డైలాగుల్లో సరదాను నింపగలవ్యక్తి త్రివిక్రమ్ అంటూ పొగడ్తలతో ముంచెత్తింది.

"సినిమాలో నా పాత్రకు చాలా డైలాగులున్నాయి. షూటింగ్ సమయంలోనే ఇటువంటి డైలాగులకు ప్రేక్షకుల స్పందన ఎలా వుంటుందో చూడగలిగాము. త్రివిక్రమ్ సూపర్ పాజిటివ్. ఎంతో ఎనర్జిటిక్. వ్యంగ్యంలో తనకు తనే సాటి" అని ప్రశంసించింది.



Courtesy : MAXIM

SEX AND సైకాలజీ

A good sex life definitely means a better relationship

స మాజం అంగీకరించినా, అంగీకరించక పోయినా సెక్స్ విషయంలో అద్భుతంగా ముందుకు వెళ్ళినవారు అన్ని తరాల్లోనూ ఉంటారు. ఒక్కొక్క తరం సెక్స్ గురించి ఎలా ఆలోచిస్తుంది, ఎలా ఆ సెక్స్‌నుండి ఆనందం అందుకుంటుంది అనేది తర్వాతితరంవారికి తెలిసే అవకాశం లేదు.

ఒకవేళ తెలుసుకోవాలనుకుంటే ఉన్న మార్గం ఒక్కటే. ఆ తరంవారితో ప్రత్యక్షంగా మాట్లాడటమే. ఒకవేళ అడిగితేమాత్రం నిజంగా తమ అనుభవాలను పంచుకుంటారా!

వ్యక్తిగత వివరాలను బయటపెట్టకుండా ఉంటామన్న నమ్మకం కలిగిస్తే తమ పడకగది అనుభవాలను పంచుకునేందుకు ఎవరైనా సిద్ధమేనని తేలింది ఒక అంతర్జాతీయ వారపత్రిక సర్వేలో.

దాదాపు 45 వేలమందిని పడకగది సుఖం విషయంలో ఇంటర్వ్యూలకు ఒప్పించగలిగారు. ఆ వేల మందిలో అన్నితరాలవారు ఉండేలా ఎంచుకున్నారు. షష్టిపూర్తి పూర్తిచేసుకున్న తరం, నలభైలలో ఉన్న తరం, ఇరవైలు దాటిన తరంగా వారిని విభజించి వారి అనుభవాలను నమోదుచేశారు.

అలా క్రోడీకరించిన సమాచారం ప్రకారం పాత తరంకన్నా కొత్త తరం సెక్సీ ప్రయోగాల విషయంలో చాలా ముందుంటుంది. ప్రతీ తరంలో సెక్సీ ప్రయోగాలమీద మనసు ఉంటుంది.

సెక్స్ సుఖం వీలైనంత ఎక్కువగా పొందాలన్న కోరిక ఉంటుంది. అయితే పరిస్థితులు సహకరించక

కె.కె. కోదాడ

ఆత్మన్యూనతాభావం అంటే ఏమిటి? సెక్స్ విషయంలో ఎక్కువమంది పురుషులలో ఆత్మన్యూనతా భావం ఉంటుందంటారు. ఎందులో ఉంటుంది? సలహా చెప్పండి.

తమలో లోపం ఉన్నప్పటికీ, లేనప్పటికీ తక్కిన వాళ్ళకంటే తాము తక్కువ అనుకోవడం, లోపం ఉందనుకోవడం, కృంగిపోవడం ఆత్మన్యూనతాభావం క్రింద వస్తుంది. సెక్స్ విషయంలో చాలామంది పురుషులలో తమకి అంగపరిమాణం చిన్నదనో, సెక్స్ సామర్థ్యం తక్కువుందనో అనుకోవడం ఉంటుంది.

భార్యని తృప్తిపరచలేకపోతున్నామని ఫీల్ అవుతుంటారు. కాని అంగపరిమాణం మామూలుగానే ఉంటుంది. భార్యకూడా ఎటువంటి కంప్లైంట్‌చేయదు. అయినా తమకు ఏదో తక్కువ అన్నట్లు ఫీల్ అవుతుంటారు. ఇటువంటి ఆత్మన్యూనతాభావం ఉన్న వాళ్ళు సెక్స్‌లో పాల్గొనకుండా తప్పించుకుంటూ ఉంటారు. సెక్స్‌లో పాల్గొంటే తమలోని అసమర్థత బయటపడుతుందని భయపడుతుంటారు.

ఆత్మన్యూనతాభావం ఉన్నవాళ్ళు డాక్టర్‌ని కలిసి కౌన్సిలింగ్ పొందడం అవసరం. కౌన్సిలింగ్‌తో చాలా వరకు మామూలు అయిపోతారు.

సి.ఎల్. కర్నూలు

నా వయస్సు 22 సంవత్సరాలు. ఇటీవలనే పెళ్ళి అయింది. నాకు మూతిమీద మీసాలులాగా వస్తున్నాయి. చిరుగెడ్డం కూడా వచ్చింది. గొంతు కూడా కాస్త బొంగురుగా ఉంటోంది. చాలా కాలం నుండి మెన్సస్ రెగ్యులర్‌గా రావడంలేదు.

నేను కాస్త బొద్దుగా ఉంటాను. బొద్దుగా ఉండటం వల్లనే గొంతుదగ్గర నొక్కివేయబడి గొంతు బొంగురవుతోందా? నాలో ఏమైనా ప్రాబ్లమ్ ఉందా?

సాధారణంగా స్త్రీలల్లో పాలిసిస్టిక్ ఒవేరియన్ సిండ్రోమ్ (పి.సి.ఒ.ఎస్.) పరిస్థితి ఉండటంతో మూతిపైన వెంట్రుకలు కింది దవడమీద వెంట్రుకలొస్తాయి. ఇటువంటివాళ్ళల్లో ఓవరీస్ సక్రమంగా పనిచేయవు. ఈస్ట్రోజన్ హార్మోను తక్కువగా ఉంటుంది.

యాండ్రోజన్స్ ఎక్కువగా ఉంటాయి. దానివల్ల వాళ్ళల్లో అండం విడుదల కూడా ఉండదు. అంతే కాకుండా మెన్సస్ 2-3 నెలలకి ఒక్కసారి వస్తుంది. యాండ్రోజన్స్ ఎక్కువగా ఉండటంవల్ల గొంతుకూడా కాస్త బొంగురుపోయే అవకాశం ఉంది.

పి.సి.ఒ.ఎస్. ఉన్నవాళ్ళు కాస్త ఒళ్ళు తగ్గితే పరిస్థితి చాలావరకు చక్కబడుతుంది. మీ విషయంలో డాక్టరుని సంప్రదించి చికిత్స పొందండి.

ప్రతీ తరం సెక్సీ అంశంలో ముందుంటుంది

వాటిని అణచుకోవాల్సివస్తుంది. అరవైల వయసు దాటినవారి మాటల ప్రకారం తమ కాలంలో అబ్బాయిలు, అమ్మాయిలు కలిసి మాట్లాడటమే తక్కువ. ఇక తిరగటం ఎక్కడ. పెళ్ళికిముందే సెక్సీ అనుభవం అతి తక్కువ శాతంలో ఉండేది.

ఇంటిదగ్గర కూడా పెద్దల డేగకళ్ళ నిఘాలో తమ సెక్స్ జీవితం సాగిందని వాపోయారు ఆ పాత తరం. ఏ పొద్దుపోయినతర్వాతో ఏకాంతం దొరికేది. ఆ ఏకాంతాన్ని భగ్నంచేసి వేధించే వాతావరణం నాటి ఉమ్మడి కుటుంబ బంధువులలో ఉండేదన్నది ఆ తరంవారి మాట. ఇప్పుడు నలభైలలో ఉన్నవారు పెరిగిన వాతావరణం భిన్నమైనది.

అబ్బాయిలు, అమ్మాయిలు కలుసుకుని, కబుర్లు చెప్పుకునే అవకాశం ఉండేది. కాని అంతకుమించి ముందుకెళ్ళే అవకాశం వుండేదికాదు. ప్రేమపెళ్ళిళ్ళకు అవకాశముండేది, ఉమ్మడి కుటుంబాలకు ఆవల సంసారాలు చేసుకున్న ఈ తరం, పెద్దల ఆంక్షలకు అతీతంగా సంసారసుఖాన్ని పొందామని చెప్తున్నారు.

సెక్స్ సమయం, రోజు, పద్ధతి వంటివన్నింటినీ దాటి తమకు నచ్చిన రీతిలో సెక్స్‌లో పాల్గొన్నామని, అయితే సెక్సీ ప్రయోగాల విషయంలో తాము అంత ముందులేమని వారు అన్నారు. ఇక ఇరవైకి అటూ ఇటూగా ఉన్న తరంవారు లైంగిక అంశంలో కొత్త పుంతలు తొక్కుతున్నామని చెప్పారు.

అమ్మాయిలు, అబ్బాయిలు హైస్కూల్ స్థాయి లోనే క్లోజ్‌గా ఉండగలుగుతున్నారు. ముద్దు రుచులు ఆ వయసులోనే చూడగలుగుతున్నామని అంగీకరించారు. సెక్సీ అంశాలు అనేకం వారికి అందుబాటులోకి వచ్చాయి. నేటికీ వారికున్న భయం గర్భం ఒక్కటే అంటున్నారు. అది లేకుంటే సెక్స్‌ని ఆ వయసులోనే హాయిగా ఆనందించగలుగుతామన్నారు.

సెక్సీ ప్రయోగాలకు ఈ తరం సై అంటున్నది. చదువుకునేవారు ప్రేమలతో దగ్గరవుతున్నారు. గతంలో ఉన్న హద్దులు ఏవీ వారికి అడ్డంకి కాదు.

వ్యక్తిగత భయాలు, అభ్యంతరాలు పక్కనపెడితే ఈ తరంలోనివారంతా సెక్సీ ప్రయోగాలపట్ల అత్యంత ఆసక్తిని కనపరుస్తున్నారు. అనుభవాల్ని కొత్త రకంగా పొందాలన్న కోరిక వీరిలో ఉంది. ఆ సెక్సీ ప్రయోగాలకు అమ్మాయిలు సై అంటున్నందున ఈ తరం సెక్స్ జీవితం ఆనందంగా గడచిపోతున్నది. ◆



డా॥జి. సమరం

కె.కె.ఆర్. నెల్లూరు

నా వయస్సు 22 సంవత్సరాలు. తరచుగా వేశ్యలతో సెక్స్‌లో పాల్గొంటాను. ఒకటి, రెండుసార్లు గనేరియా, సిఫిలిస్ వ్యాధులు తగిలాయి. డాక్టరుకి చూపించుకుంటే మందులు ఇచ్చారు. తాత్కాలికంగా తగ్గాయి. అసలు సుఖవ్యాధులు రాకుండా ఉండాలంటే ఏంచేయాలి?

సుఖవ్యాధులు రాకుండా ఉండాలంటే వేశ్యలతో సెక్స్‌లో పాల్గొనకుండా ఉండాలి. ఒకవేళ పాల్గొనేటట్లయితే తప్పనిసరిగా కండోమ్ వాడాలి.

ఎప్పుడైనా కండోమ్ జారిపోయినా, చిరిగిపోయినా వెంటనే సెక్స్ నుంచి ఉపసంహరించుకుని సబ్బు నీళ్ళతో పూర్తిగా కడిగేసుకోవాలి. వెంటనే మూత్ర విసర్జన చేయాలి. ఈ జాగ్రత్తలు తీసుకుంటే సుఖ వ్యాధులు రాకుండా జాగ్రత్తపడవచ్చు.

జి.కె. కడప

మా ఆవిడ మనస్తత్వం వింతగా ఉంటుంది. మెన్సస్ అయినాక 10 రోజుల వరకు శృంగారంలో హ్యాపీగా ఉంటుంది. ఆ తర్వాత సెక్స్‌లో ఏమాత్రం ఇంట్రెస్టు చూపదు. వక్షోజాలని తాకనివ్వదు. ముద్దు పెట్టుకోనివ్వదు. చాలా చిరాకుగా, కోపంగా ఉంటుంది. మా ఆవిడకి ఏమైనా మెంటల్ వ్యాధి ఉందా?

కొందరు స్త్రీలల్లో మెన్సస్ అయిన పదిహేనవ రోజు నుంచి మెన్సస్ వచ్చేవరకు ప్రీ మెనుస్ట్రువల్ సిండ్రోమ్ అనే పరిస్థితి ఏర్పడుతుంది.

మెన్సస్ అయిన 15వ రోజునుంచి ప్రొజిస్టిరోన్ హార్మోన్ ఎక్కువ ఉత్పత్తి అవుతుంది. ఆ సమయంలో ఆమెలో అంతకుముందే ఉన్న ఈస్ట్రోజన్ హార్మోన్, ప్రొజిస్టిరోన్ హార్మోన్‌మధ్య సమతుల్యత సరిగ్గా లేకపోవడంతో ప్రీ మెనుస్ట్రువల్ సిండ్రోమ్ ఏర్పడి కొన్ని శారీరక, మానసిక బాధలు తలెత్తుతాయి.

అంతేతప్ప మెంటల్ రావడం కాదు. ఇటువంటి పరిస్థితి ఉన్నప్పుడూ డాక్టర్‌కి చూపించి మందులు వాడితే ఆమె పరిస్థితి మామూలుగానే ఉంటుంది.

జె.ఎమ్. నంద్యాల

నాకు పెళ్ళి అయ్యి ఆరునెలలైంది. మా ఆవిడకి అధికంగా వైట్ డిశ్చార్జ్ అవుతుంది. ఇంతవరకు ఆమెకు గర్భంలేదు. ఆమెకు వైట్ డిశ్చార్జ్ అవడం వలనే గర్భం రాలేదా? వైట్ డిశ్చార్జ్ అయ్యే స్త్రీలల్లో సుఖవ్యాధులు ఉంటాయని ఎప్పుడో విన్నాను. మా ఆవిడకి సుఖవ్యాధులు ఉన్నట్లా? ఇది మీకు సిల్లీగా అనిపించవచ్చుగాని నాకు ఏదో అనుమానం కలుగుతోంది. నా అనుమానం తీర్చగలరు?

ప్రతి స్త్రీలోనూ సహజంగానే కొంత వైట్ డిశ్చార్జ్ అవుతుంది. నిరంతరం నోట్లో లాలాజలం ఊరుతున్నట్లుగానే యోనిలోపల కూడా ద్రవాలు ఊరతాయి. ఈ ద్రవాలు ఊరడంవల్లనే యోని లోపల ఎండిపోకుండా ఉంటుంది.

వైట్ డిశ్చార్జ్ అవుతున్నప్పటికీ మామూలుగానే గర్భం వస్తుంది. సుఖవ్యాధులు ఉన్నవాళ్ళల్లో వైట్ డిశ్చార్జ్ ఉంటుందిగాని ఆ డిశ్చార్జి దుర్వాసన వేస్తూ ఉంటుంది. పసుపురంగులో ఉంటుంది.

యోనిదగ్గర దురద ఉంటుంది. మీరు అనవసరంగా మీ శ్రీమతిని అనుమానిస్తున్నారు. అలా అనుమానించడం తప్పు. హాయిగా ఆమెతో కాపురం చేయండి. త్వరలోనే ఆమెకు గర్భం వస్తుంది.

డి.కె. యలమంచిలి

ఇటీవలనే నాకు హెచ్.ఐ.వి. ఉందని తేలింది. ఏదో కాస్త నీరసంతప్ప వేరే బాధలు లేవు. మందులు వాడుతున్నాను. హెచ్.ఐ.వి. ఉన్నవాళ్ళు ఎటువంటి ఆహారం తీసుకోవాలి? ఎటువంటి ఆహారం తీసుకోకూడదు? ఏదైనా సలహా చెప్పండి.

హెచ్.ఐ.వి. ఉన్నవాళ్ళ విషయంలో ఆహారం ప్రాధాన్యత చాలా ఉంది. హెచ్.ఐ.వి. ఉన్నవాళ్ళల్లో ఇమ్యూనిటీ తగ్గిపోతుంది. ఇమ్యూనిటీ తగ్గడంతో అనర్థాలు కలుగుతాయి. అందుకని హెచ్.ఐ.వి. ఉన్నవాళ్ళు తప్పకుండా మంచి ఆహారం తీసుకోవాలి.

ఇమ్యూనిటీ డౌన్ అవకుండా జాగ్రత్తపడాలి. రోజూ ఉదయంపూట ఉడకపెట్టిన కోడిగుడ్డు, గ్లాసుడు పాలు తప్పకుండా తీసుకోవాలి. దాంతోపాటు ఏదో పండు తినాలి. రోజూ ఆహారంలో పప్పు తీసుకోవాలి. రోజుకొకరకమైన పప్పు తీసుకోవాలి.

కందిపప్పు, పెసరపప్పు, శనగపప్పు, మినప్పప్పు ఇలా రోజుకి ఒక రకం తినాలి. వారానికి కనీసం మూడురోజులు ఆకుకూరలు తీసుకోవాలి.

మాంసం తినేవాళ్ళు తరచుగా మాంసం తినాలి. చేపలు, కోడిమాంసం తినడం మంచిది.

అన్నిరకాల కాయగూరలను తినాలి. ఇలాంటి ఆహారం తీసుకున్నప్పుడే పరిపూర్ణ ఆహారం అవుతుంది. తినకూడని ఆహారం అంటూ లేదు. అన్నీ తినాలి. కడుపునిండా భుజించాలి. కంటినిండా నిద్రపోవాలి. ఎక్కువ అలసిపోకూడదు.

ఎండలో, వానలో, మంచులో ఎక్కువ తిరగకూడదు. రోజుకి కనీసం రెండుమైళ్ళు నడవాలి. మనస్సుని ప్రశాంతంగా ఉంచుకోవాలి.

స్మోకింగ్, డ్రింకింగ్, పాన్‌పరాగ్ పనికిరావు. చక్కని ఆహార సూత్రాలు పాటిస్తే హెచ్.ఐ.వి. ఉన్నప్పటికీ ఆరోగ్యం చెడదు.

డా॥ జి.సమరం వాసవ్య నర్సింగ్‌హోమ్ బెంజిసర్కిల్ విజయవాడ 520 010 ఫోన్ 0866-2472370 E-mail drsamaram@hotmail.com www.gsamaram.com

సీరియల్

బాటిల్లోని ద్రవం తను తాగటం ఆపేసి దీర్ఘంగా దానివైపు చూశాడు. దాన్నలాపెట్టి తనుతాగటం పాపం అనిపించింది. అందుకే ఆ ద్రవాన్ని బాటిల్ మూతలోపోసి నల్లకాకిముందుపెట్టాడు.అది చటుక్కున తాగేసింది.

మరో పక్కన రామ్మూర్తి గ్రూపులో ఉత్సాహం పరవళ్ళు తొక్కుతోంది. దానికి తగినట్లే అతని చేతుల్లోని కోడి కూడా ఎప్పుడెప్పుడు బరిలోకి దిగుదామా అన్నట్లు ఉరకలెత్తుతోంది.ఇంతలో సమయం అవటంతో ఆర్గనైజర్ విజిలేశాడు. కిరణ్ పరుగెత్తుకుంటూ నల్లకాకిని కాంతారావుకి అందించాడు.

పుట్టగంటి గోపీకృష్ణ

బరిలోకి దించబోతూ ఒకసారి దానివైపు చూసిన కాంతారావు కళ్ళు ఆనందంతో విచ్చుకున్నాయి. అప్పటిదాకా కళ్ళు తేలేస్తున్న నల్లకాకి ఉత్సాహంగా కొక్కిరిస్తోంది.

"ఇంతలోకి ఏం చేశావురా దీన్ని..." అడిగాడు.

"ఏదో నాకు తెలిసింది చేశాములెండి" అన్నాడు కిరణ్. కాంతారావు చేతుల్లో నుండి ఎగిరి దూకింది నల్ల కాకి. పోరాటానికి ఆగలేనట్లు కాలు దువ్వుతోంది. రామ్మూర్తి కూడా ఎదుటి పుంజులో వచ్చిన మార్పును పసిగట్టి ఆశ్చర్యపోయాడు.

పోరాటం మొదలయింది.

ఏదో అదృశ్యశక్తి ఆవహించినట్లు నల్లకాకి ఎగిరెగిరి తంతోంది. తెల్ల నెమలి ఎంత ప్రయత్నించినా దానిముందు నిలవలేకపోతోంది.


చూస్తున్న ప్రేక్షకులు ఏం జరుగుతుందో అర్థం చేసుకునేలోపు పోరాటం ముగిసింది.

కాంతారావు తను ఎగరటమే కాకుండా రామ్మూర్తిని కూడా గాల్లోకి ఎత్తబోయి ఎత్తలేక ఆగి అతన్ని కూడా వాటేసుకుని ఎగురుతున్నాడు. రామ్మూర్తి తనకి అలవాటైన ఓటమిని మామూలుగా తీసుకుని మామిడితోటవైపు బయలుదేరాడు.

మామిడితోటలో పూర్తిగా పార్టీ వాతావరణం ఉట్టిపడుతోంది. లక్ష్మివంటల పర్యవేక్షణ చేస్తోంది. మురారి, ఈషిక, మృదుల నేలమీద వేసిన చాపమీద కూర్చుని పేకాడుకుంటున్నారు.

ఈషిక చూపు పేకముక్కలమీద ఉంటే, మురారి చూపు ఈషికమీదా, మృదుల చూపు మురారిమీదా అతుక్కుపోయివున్నాయి.

"పెళ్ళికి వెళ్తూ పిల్లిని చంకనపెట్టుకు వచ్చినట్లు, ఆ మృదులని ఇక్కడకి ఎందుకు తీసుకువచ్చినట్లో?"



జరిగిన కథ 19

కిరణ్ దుబాయ్ నుండి వచ్చాడని కాంతారావుతో చెబుతాడు వ్యాఘ్రం. ఐనా అనుమానం తీరని కాంతారావు అక్కడ అతను ఏ పని చేస్తాడు తదితర వివరాలన్నింటినీ గుచ్చిగుచ్చి అడుగుతాడు. అన్నిటికీ ఓపిగ్గా సమాధానాలిస్తాడు ఆదిత్య.

అనుమాన నివృత్తికోసం తన ఇంటికి వెళ్ళి పొగాకుని తీసుకురమ్మని కిరణ్‌ని కోరతాడు కాంతారావు.వేగంగా కాంతారావు ఇంటికివెళ్ళిన కిరణ్‌కి కాంతారావు కూతురు గౌరి నవ్వుతూ అతడిని ఆహ్వానిస్తుంది.

మామిడితోటకు అందరూ కలిసి వెళ్తుండగా రమేష్‌కు కోడిపందాల గురించి ఎడ్యుకేట్ చేసి పందాలు జరిగే చోటుకి తీసుకువెళ్తాడు. అక్కడ మారువేషంలో తారసపడతాడు కిరణ్.

గౌరి ప్రేమలో పడతాడు కిరణ్. కాంతారావు, రామ్మూర్తితమకోళ్ళను పందెంబరిలోకి వదులుతారు. ఆ తర్వాత జరిగేది చదవండి.





అన్నాడు వ్యాఘ్రం. మామిడితోటకి చుట్టూ వేసిన ఫెన్సింగ్ అవతల నిలబడి లోపల జరుగుతున్న తతంగాన్నంతా గమనిస్తున్నాడు ఆదిత్య.

అతని పక్కన నిలబడివున్నాడు వ్యాఘ్రం. వ్యాఘ్రం దృష్టిలో ఈషికా, మురారి బంధం గట్టిగా పెనవేసుకుపోయింది. ఇక వాళ్ళని ఏ శక్తీ విడదీయ లేదని అనుకుంటున్నాడతను.

ఆదిత్య కూడా మురారిమీద తను ప్రయోగిస్తున్న అస్త్రాల విషయం వ్యాఘ్రానికి చెప్పలేదు.

"అందరూ కనిపిస్తున్నారు ముసలాళ్ళిద్దరూ ఏరి వ్యాఘ్రం?" అనుమానంగా అడిగాడు ఆదిత్య. "రామ్మూర్తీ, మన రమేష్‌కూడా కనపడటంలేదే"

ఇంతలో లీలగా తోట మరోవైపు నుండి మాటలు వినిపించాయి. అక్కడ ఏం జరుగుతోందో చూడటా నికి తోట బైటనుండే అటువైపు నడిచారు వ్యాఘ్రం, ఆదిత్యలు. అక్కడ ఒక అనుపమాన దృశ్యం కనిపిం చింది. ఇద్దరు డెబ్బై ఏళ్ళ ముసలాళ్ళు యుగళగీతం పాడుకుంటున్నట్లు ఒక పాట పాడుకుంటున్నారు.

అంతేకాక అప్పుడప్పుడూ దానికి తగిన హావ భావాలు కూడా ప్రదర్శిస్తున్నారు. 'ఏంటీ ఘోరం?...' అన్నట్లు మొహంపెట్టాడు వ్యాఘ్రం. వేలిని నోటిమీద వేసుకుని నిశ్శబ్దంగా ఉండమని సైగచేశాడు ఆదిత్య.

వారిద్దరూ పాడుకుంటున్న పాట విన్నాక ఆదిత్య మొహంమీద సన్నటి చిరునవ్వు వెలిసింది.

'నా ఆటోగ్రాఫ్' సినిమాలో చంద్రబోస్ రాసిన 'గుర్తుకొస్తున్నాయి...' పాట అది. పల్లవి అప్పటికే అయిపోయినట్లుంది చరణాలు పాడుతున్నారు. 'రేగుపళ్ళకై పట్టిన కుస్తీ, రాగిచెం బుతో చేసిన ఇస్త్రీ...' అని వరసిద్ధిపాడితే.. 'కోతి కొమ్మలో బెణికిన కాలు, మేకపొదుగులో తాగిన పాలు...' అని అందుకున్నాడు వినాయకరావు.

'దొంగచాటుగా కాల్చిన బీడీ, సుబ్బుగాడిపై చెప్పినచాడీ...' అని పాత్రో చితంగా బీడీకూడా వెలి గించాడు వరసిద్ధి.

'మొదటిసారిగా గీసిన మీసం, మొదట వేసిన ద్రౌపది వేషం...' అంటూ పైట సవరించుకుంటున్నట్లు అభినయిస్తున్నాడు వినాయకరావు.

'పంచుకున్న ఆ పిప్పరమెంటూ, పీరు సాయిబు పూసిన సెంటూ...' పిప్పరమెంటు ఒకటి తన నోట్లో వేసుకుని మరోటి వినాయకరావు నోట్లో వేశాడు వరసిద్ధి. "వీళ్ళలో ఇంత టాలెంటుందనుకోలేదే..." ఇక ఆగలేక గుసగుసగా అన్నాడు వ్యాఘ్రం.

ఆదిత్య ఏమీ మాట్లాడలేదు.

తుది లైనులు పాడాడు వినాయకరావు. 'మొదటి ముద్దులో తెలియనితనమూ, మొదటి ప్రేమలో తియ్యందనమూ...'

ఆ తరువాత కాసేపు అలుపు తీర్చుకున్నారిద్దరూ. "అన్నట్లు ఉరేయ్! ఆ రోజుల్లో నువ్వు ఒకమ్మాయి వెంటపడేవాడివి, పేరు భాగ్యమో ఏదో ఉండేది. ఇప్పు డేం చేస్తుందో?" అన్నాడు వినాయకరావు.

"ఏమోరా! ఏ ఊర్లో ఉందో, ఎలా ఉందో? చాలా సార్లు గుర్తుకొచ్చింది.

అడ్రస్ తెలుసుకోవటం పెద్ద విషయం కాదు. కానీ ఈ వయసులో అవన్నీ అవసరమా?... అని ఆగిపోయా. కానీ మనసుని బంధించలేముగా!"

"ఈ వయసులో కాబట్టే భయపడనవసరం లేదు. అయినా ఏంటో ఈ జీవితం... చిన్నప్పుడు పెద్దాళ్ళకీ, మధ్యవయసులో పెళ్ళానికీ, పెద్దాళ్ళమయ్యాక పిల్లలకీ భయపడాల్సివస్తోంది"

"పైగా వీళ్ళకో ఫ్లాష్‌బ్యాక్ కూడానా?" గొణుక్కు న్నాడు వ్యాఘ్రం. ఇంతలో దూరం నుండి గోలచేసు కుంటూ ఊర్లోకి వెళ్తున్న గుంపు ఒకటి కనిపించింది. గుంపు మధ్యలో సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్లా ఉన్నాడు కిరణ్. అన్నిట్లోకీ ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే కాంతారావూ, కిరణూ ఒకరి భుజాలమీద ఒకరు చేతులు వేసుకుని ఆనందంగా ఎగురుతున్నారు.

"ఏంటి వ్యాఘ్రం, ఏంటీ మార్పు? వెళ్ళేటప్పుడు ఉప్పూ, నిప్పూలా వెళ్ళారు. వచ్చేటప్పుడు ఇలా కలసిపోయివస్తున్నారు" అడిగాడు ఆదిత్య.

తల గోక్కున్నాడు వ్యాఘ్రం.

"ఏదయితే మనకేమిటిలే! మనం కోరుకుంది కూడా అదేకదా!! పిల్లతో ఎలానూ సెట్ అయింది, ఇక సెట్ అవవలసింది మామతోనే కదా!..."

మరో పక్కనుండి అదే సమయంలో కాళ్ళీడ్చు కుంటూ వస్తున్నారు రామ్మూర్తీ, రమేష్. వాళ్ళ వెనుక అనుసరిస్తోంది టైగర్. వాళ్ళు సరాసరి మామిడి తోట వైపు చూస్తున్నారు. వాళ్ళకి కనపడకుండా ఒక పొద చాటున దాక్కున్నారు ఆదిత్య, వ్యాఘ్రం.

"వీళ్ళెక్కడి నుండి వస్తున్నారు?" తనలో తాను అనుకున్నట్లు బయటకే అన్నాడు వ్యాఘ్రం. ఆ మాటలు పట్టించుకోకుండా సన్నగా విజిల్ వేశాడు ఆదిత్య.రామ్మూర్తిని అనుసరిస్తున్నరమేష్ శబ్దంవచ్చిన వైపుచూశాడు.అదేసమయంలో కొద్దిగా పక్కకి జరిగి చెయ్యి ఊపాడు ఆదిత్య. రమేష్ గుర్తించినట్లు తల ఊపాక తిరిగి చాటుకు వెళ్ళిపోయాడు.

రమేష్, రామ్మూర్తి భుజంమీద తట్టాడు.

"ఏంటి?" విసుగ్గా అన్నాడు రామ్మూర్తి.

చెప్పకుండా మళ్ళీ భుజం తట్టి, వెనక్కి తిరిగిన రామ్మూర్తికి చిటికెన వేలు చూపించాడు రమేష్.

"తోటలో పీలుంది. వెళ్దువు..."

కొత్త మార్పులు

'టచ్ చేసి చూడు' అంటున్న బూరెబుగ్గల రాశీ ఖన్నా పరిశ్రమలోకి రాక ముందు 'టచ్ మి నాట్' అన్నట్లు ఉండేదట.

"పుస్తకాలు, సంగీతం మినహా నాకు మరో ప్రపంచమే తెలిసేది కాదు. నటిని కాక ముందు నేను ఇంట్రోవర్ట్‌ని. పరిశ్రమలోకి వచ్చాక నా ప్రపంచం విస్తరించింది. స్నేహితులు, సినిమాలకు కీలకస్థానం ఏర్పడింది.

సినిమాలు చేసేకొద్దీ స్నేహితులు పెరుగుతున్నారు. వారితో ప్రయాణం కొత్త మార్పులు తీసుకువస్తున్నది. ఇప్పుడు నా ప్రపంచం ఎంతో విశాలంగా ఉంది" అంటున్నది.



అడ్డంగా తల ఊపాడు రమేష్.

"అర్జంట్..." అన్నాడు.

"సరే అయితే అటు చాటుకి పోయిరా. అందులో అడిగేదేముంది చిన్నపిల్లాడిలా" తన నడక కంటిన్యూ చేస్తూ అన్నాడు రామ్మూర్తి.

పరుగెత్తుతూ పొదదగ్గరకు వచ్చాడు రమేష్. టైగర్ అతన్ని అనుసరించటం మానలేదు. అప్పటికి రామ్మూర్తి దృష్టి కోణంనుండి దూరంగా వెళ్ళటంతో పొదచాటునుండి బైటకొచ్చారు ఆదిత్య, వ్యాఘ్రం.

"ఎట్లా ఉంది అత్తగారింటి మర్యాద?" అడిగాడు ఆదిత్య. "బానే ఉంది. ఇలా..." అన్నాడు రమేష్ తన వెనుక ఉన్న కుక్కని చూపిస్తూ.

"ఇంతకీ ఇదేమిటి నీ వెనుక. ఆఖరికి బాత్రూముకు వెళ్ళినా వదలదా?"

"ఊరికినే వెంటబడితే పరవాలేదు..."

"వెంటబడటంకాక ఏం చేస్తుందేమిటి?"

"నా నోటితో ఆ దారుణాలన్నీ చెప్పించాలని చూడకురా!"

"సరే! నీ ఇష్టం. ఇంతకీ మీ సౌందర్య ఏమంటోంది?"

"నీకు తెలియందేముంది? సౌందర్యకి నేను నచ్చటంకాదు సమస్యఇక్కడ.వాళ్ళఅమ్మా, నాన్నలకి నచ్చటం. అందులో మొదటి ప్రయత్నంగా ఇవాళ ఆయన్ని అనుసరించాను.

అందరూ వద్దంటున్నా కోడిపందాలకి ఆయన వెంట వెళ్ళాను. కానీ, దురదృష్టం వెన్నాడింది. ఇవాళ కూడాఆయనకోడి ఓడిపోయింది"

"సరే! ఈషిక ఏం చేస్తోంది?"

"తన అయిష్టాన్ని ప్రతి ఫ్రేములోనూ నిరభ్యంతరంగా తెలియచేస్తోంది. ఒక విషయం నాకు కూడా అర్థమైంది ఏమిటంటే, ఆ మురారి కూడా ఏదోబలవంతంమీద ఈషిక చుట్టూ తిరుగుతున్నాడు తప్ప నిజానికి అతని మనసు మృదుల మీదే ఉంది"

"నువ్వు ఊరికినే అభిప్రాయాలు సేకరించటం కాదు! కాస్త ఆ మురారీకి మృదులమీద మంచి అభిప్రాయం కలిగేలా నాలుగు ముక్కలు మాట్లాడుతుండాలి" సలహా ఇచ్చాడు వ్యాఘ్రం.

"నా ప్రయత్నం నేను చేస్తూనే ఉన్నాను. ఇవాళ ఉదయం ఆ మురారీకి గట్టిగానే ఎక్కించాను. అతనూ అంగీకరించినట్లే అనిపించాడు. ఆఖరి నిమిషంలో ఎదురుతిరిగాడు"

"ఏం జరిగింది?"ఇద్దరూఏకకంఠంతో అడిగారు.

"గాఢమైన ప్రేమయితే సంకేతాలు తెలుస్తాయని చెప్పాను. ఉదాహరణ అడిగాడు. నీ ఉదాహరణా, నా ఉదాహరణా చెప్పాను"

"ఇప్పుడు కొత్తగా మరొకటి కూడా యాడ్ అయింది"

"ఇంకొకటా? ఎవరిదీ?"

"కిరణ్ ప్రేమకథ గురించి నీకు చెప్పాలి"

"అక్కర్లేదు.ఇప్పుడేకనిపించాడు.వాడేచెప్పాడు"

"ఎక్కడ కనిపించాడు"

"కోడిపందాల దగ్గర అయివుంటుంది! ఇందాక ఎగురుకుంటూ ఆ కాంతారావుతో కలిసి వెళుతున్నాడుగా" చెప్పాడు వ్యాఘ్రం సిగరెట్ వెలిగించుకుంటూ.



మా అమ్మ పార్టీ బాధ్యతలనుండేగాని రాజకీయాలనుండి రిటైర్ కాదు.

-ప్రియాంక వాద్రా, సోనియా కూతురు

"కరెక్ట్. కోడిపందాల దగ్గరే కనిపించాడు. వాడు ఏం మ్యాజిక్ చేశాడో తెలియదుకానీ ఓడిపోవలసిన కోడి గెలిచింది" తనకూ సిగరెట్ ఇమ్మని చెయ్యి చాస్తూ అన్నాడు రమేష్.

వ్యాఘ్రం ఇచ్చిన సిగరెట్ వెలిగించి గాఢంగా ఒకసారి పీల్చి రిలాక్సయ్యాడు.

"ఇప్పుడు చెప్పు. కిరణ్ ప్రేమ సంకేతం గురించి" అన్నాడు ఆదిత్యని ఉద్దేశించి.

"వాడు ప్రేమించిన అమ్మాయిని చూస్తే కళ్ళాపి వాసన వస్తుందంట"

"కొద్దిగా నీ సంకేతానికి సిమిలర్‌గా లేదూ..." నవ్వును ఆపుకుంటూ అన్నాడు రమేష్.

"గూబ పగులుద్ది. నాకు వచ్చే వాసనకీ, కళ్ళాపి వాసనకీ సాపత్యమా?"

"ఎవడి వాసన వాడికి గొప్ప..."

"సరేలే! ఆ వాసనల గొడవ వదిలెయ్... మురారి సంగతి చెప్పు" అన్నాడు ఆదిత్య.

"ఏముంది చెప్పేది? మృదుల నిన్ను ప్రేమిస్తుందీ... నువ్వు ప్రేమించే అమ్మాయికంటే, నిన్ను ప్రేమించే అమ్మాయిని కోరుకోవటం మంచిదని కౌన్సిలింగ్ ఇచ్చాను.

ఇప్పుడు ఎదురుతిరిగి, గాఢంగా ప్రేమించే అందరికీ సంకేతాలు కనిపిస్తుంటే నాకు కూడా ఏదో ఒకటి కనిపించాలి కదా అంటున్నాడు.

మొన్న ఆ అమ్మాయి దగ్గరైనపుడు పగలే కళ్ళ ముందు మెరుపులు కనిపించాయంట. అవి మళ్ళీ కనిపిస్తే తన ప్రేమ గాఢమైనదే అని నమ్మటానికి తయారుగా ఉన్నాడు"

ఆలోచనలో పడ్డాడు ఆదిత్య.

"నాకు ఆలస్యం అవుతుంది! వెళ్ళొస్తాను... ఈ లోపల ఈ సంకేతం విషయం ఆలోచించు..." సిగరెట్ అవతలపారేసి అన్నాడు రమేష్.

ఆదిత్య సమాధానం చెప్పేలోపే టైగర్ తనముందు రెండు కాళ్ళూ రమేష్ గుండెలమీద పెట్టి రొటీన్‌గా చేసే పని చేసేసింది. "ఏయ్!... ఏంటి, ఏంటి" అని అందరూ ఘొల్లుమంటున్నా పట్టించుకోకుండా అది తన పని తాను చేసేసింది.

"ఏంట్రా ఈ ఘోరం..." అడిగాడు ఆదిత్య.

ఏడుపొకటే తక్కువ రమేష్‌కి. "నా ఖర్మ. నేను వచ్చినదగ్గరనుండీ ఇదే గోల. అదేమంటే దానికి నువ్వు నచ్చావంటారు. కాదనటానికి లేదు. ఇది నా నీడలా నన్ను, నా మూతినీ వదలదు"

"ఎంత ప్రేమ ఉన్నా, మరీ ఇంత ఘోరమా?" తనుకూడా సింపతీ చూపించాడు వ్యాఘ్రం.

"ఇప్పుడే కిరణ్ ఒక సలహా చెప్పాడు"

"ఏమనీ?" "మందు తాగించి అడవిలోకి తీసుకువెళ్ళి వదిలెయ్యమని..."

"అడవిలో వదిలెయ్యటానికి మందు కూడా ఎందుకు? అదొక దండగ. అర్ధరాత్రి నడుచుకుంటూ అడవిలోకి వెళ్ళు. ఇదికూడా నిన్ను

అనుసరించివస్తుంది. అప్పుడు వదిలేసిరా!" సలహా చెప్పాడు ఆదిత్య. మీ మాటలన్నీ నాకు అర్థమవుతున్నా యన్నట్లు టైగర్ గుర్రుమంది.

"సరేలే! లేటయితే మళ్ళీ ఎన్ని ప్రశ్నలొస్తాయో" బయలుదేరుతూ అన్నాడు రమేష్.

రమేష్ వెళ్ళిపోయాక ఆలోచిస్తూ ఉండిపోయాడు ఆదిత్య. చాలాసేపటికి ఏదో ఆలోచన వచ్చినట్లు, "ఐడియా" అన్నాడు.

వ్యాఘ్రం ఏమిటన్నట్లు చూశాడు.

కిరణ్, కాంతారావు ఒకరి భుజాలమీద ఒకరు చేతులేసి సంబరంగా నడుస్తున్నారు.

కాంతారావు తన పుంజు గెలిచిందన్న విజయ గర్వంతో పాటు పెద్ద మొత్తంలో డబ్బు రావటంతో డబుల్ ఆనందంతో ఉన్నాడు. ఆ ఆనందంలో పాట ఎత్తుకున్నాడు. "తాటిచెట్టూ తల్లీ కాదు..." అని రెండో పాదం, "ఈతచెట్టు ఇల్లూ కాదు" అని కిరణ్ ఫిల్ చేస్తాడేమో అన్నట్లు ఆగాడు.

"నాకు ఆ పాట రాదు..." చెప్పాడు కిరణ్.

"దుబాయోడివి కదూ. మర్చిపోయాను. సరే! నేనే పాడతా..." అని మిగిలిన పాట అందుకున్నాడు.

వారిని అనుసరిస్తున్నవాళ్ళలో చాలామంది ఎవరి దారిన వాళ్ళు వెళ్ళిపోయారు. రోడ్డు రెండుగా చీలిన చోట ఆగి, రెండు క్షణాలు ఆలోచించి ఇంటివైపు వెళ్ళేదారిలో కాక మరో దారికి మరలాడు.

"దారి ఇటు కాదుగా" అంటున్న కిరణ్‌కి మాట్లాడే అవకాశం ఇవ్వకుండా, తనను అనుసరించమని సైగ చేస్తూ ఆ దారిలో ముందుకే నడిచాడు. కొద్దిదూరం నడిచాక తాటితోపు వచ్చింది.

అక్కడ ఒకతను అప్పుడే తాటిచెట్టుమీదనుండి కల్లుకుండ దించుతున్నాడు.

"ఉరేయ్! కల్లుకుండ ఎక్కడికో తీసుకుపోనవసరం లేదు. ఇక్కడే పొయ్యి" అన్నాడు కాంతారావు.

కల్లు చూడగానే కిరణ్ నోరు ఊరిపోయింది. దీనినే కిరణ్ హ్యాంగోవర్ రాని డ్రింక్ అని సిటీలో అందరికీ చెప్పింది. రెండు సీసాల్లో కల్లు పోసి చెరొకటీ ఇచ్చాడు అతను. సీసాఎత్తి గటగటా మొత్తం తాగాడు కాంతారావు. తను కూడా అనుసరించాడు కిరణ్.

"ఏమో అనుకున్నాను. గొప్పోడివే..." అని అన్నాడు కాంతారావు.

"ఏదో మీ దయ..." అంటూ తనుకూడా మరో బాటిల్ అందుకున్నాడు కిరణ్. ఇద్దరూ కలసి కాసే పట్లో వాడు దించినకుండని ఖాళీ చేశారు. ఇద్దరి డబ్బులూ కాంతారావే ఇచ్చాడు. అక్కడ నుండి ఇద్దరూ ఇంటికి బయలుదేరారు.

ఈసారి కూడా ఒకరి భుజంమీద ఒకరు చేతిని వేసుకోక తప్పలేదు. కానీ మొదటిసారి అలా చేతులు వేసుకుంది ఇష్టంతో అయితే ఈసారి అవసరంతో. కాంతారావు కిందపడిపోకుండా ఉండటానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నాడు. ఇంతకంటే ఎక్కువమొత్తంలో మందు తాగటానికి అలవాటుపడినవాడు కావటంతో కిరణ్‌మాత్రం స్టడీగా ఉన్నాడు.

ఇద్దరూ ఇంటికి చేరేటప్పటికి కాంతారావు ఈ లోకంలో లేడు. కిరణ్ ఊహించినట్లే ఇంటి అరుగు మీద పడిపోయాడు. గోడకి పిడకలు కొడుతోంది

సత్యం, పవిత్రత, నిస్వార్థత- అనే ఈ సుగుణాలుగలవాడిని అణగదొక్కగల సామర్థ్యం ముల్లోకాలలో ఎవరికీ లేదు. జగత్తంతా ఎదురుతిరిగి నిలిచినా ఈ సుగుణాలు గలవాడు ఒంటరిగా వారందరినీ ఎదురించి నిలవగలడు.



గౌరి. పరుగెత్తుకుంటూ బయటకు వచ్చింది. ఆమెతో వచ్చిన వాసనని గట్టిగా ఆఘ్రాణించాడు కిరణ్.

"ఏమయింది అయ్యకి?" అడిగింది.

"ఏంకాలేదు. కొద్దిగా వైట్‌డ్రింక్ ఎక్కువైంది"

"దగ్గరుండి మరీ తాగిచ్చావా?"

"అయ్యో! మీ అయ్యే నాచేత తాగించాడు"

"ఏంటో అంత సంబరం..."

"కోడిపందెం గెలిచాడు. సరే! వెళ్ళొస్తాను"

"అట్టెట్టా పోతావ్?" చేత్తో అతని భుజాన్ని పట్టుకుని ఆపింది గౌరి. ఆమె చేతులకున్న పేడ అతని చేతుల బనియన్‌కి అంటింది. గాఢంగా దాని వాసన పీల్చి ఎంజాయ్ చేశాడు కిరణ్.

"గెలిపించింది నువ్వేనంటగా! అట్టెట్టా పోతావ్? కూడు తినివెళ్ళు" అంది గౌరి.

"అప్పుడే విషయం ఇక్కడిదాకా పాకిపోయిందా" అన్నాడు కిరణ్.

"ఇదేమన్నా సిటీనా ఒకరి విషయం ఒకరికి తెలియకుండా ఉండటానికి. అన్నీ ఎప్పటికప్పుడే తెలుస్తానే ఉంటాయి. ఈ మత్తులో ఇక మా అయ్య తిండేమి తింటాడు? ఎవరూ తినకపోతే కష్టపడి వండిన కోడికూర బయట పారెయ్యాలి. నువ్వయినా తిను" అంది గౌరి.

"కూర బయట పారెయ్యాలని పెడుతున్నావా? ప్రేమతో పెడుతున్నావా?" అన్నాడు కిరణ్.

కిరణ్ ప్రేమ మాట ఎత్తటంతో సిగ్గుపడింది గౌరి. "ముందు ఈయన్ని లోపలకి చేరెయ్యాలి. కాస్త చెయ్యెయ్యి..." అంది. ఇద్దరూ కలసి కాంతారావుని లోపలకు తీసుకువచ్చారు. తరువాత చేతులు కడుక్కుని, చాప పరిచి అతనికి భోజనం పెట్టింది.

"నువ్వు తినవా?" "తరువాత తింటాలే..."

"అట్లా కుదరదు. ఇద్దరం కలసితిందాం"

మామూలుగా తినేదానికి డబుల్ తింటేకానీ వదిలి పెట్టలేదు గౌరి.

"ఇంతమంచి భోజనానికి ఏమివ్వాలి?"

"ఏమిస్తావ్?"

ఆమెఊహించేలోపే ఒక గాఢమైన ముద్దుని ప్రజంట్ చేశాడు కిరణ్. సిగ్గుల మొగ్గైంది గౌరి. మరి కాసేపటి తరువాత

ఎగిరి గంతేశా

లండన్‌లో పుట్టి, పెరిగిన బ్రిటీష్ బ్యూటీ అమీ జాక్సన్ 'రోబో 2.0'తో వెరీబిజీ.

దర్శకుడు శంకర్‌తో కలిసి పనిచేయడానికి ఏకంగా రెండో ఛాన్స్‌కొట్టేసిన లక్కీగాళ్.

"రజనీ సర్‌తో అని తెలియగానే ఎగిరి గంతేసిన నేను, తొలిరోజు షూటింగ్‌లో మాత్రం చాలా నెర్వస్‌గా ఫీలయ్యా. రజనీ సార్ స్వయంగా నా దగ్గరకు వచ్చి ఇంట్లో తయారుచేసిన జ్యూస్ తాగుతారా? అని అడగడంతో ఆశ్చర్యపోయాను. భయంఅంతా ఎగిరిపోయింది" అంటూ గుర్తుచేసుకున్నది.

భారమైన కడుపుతో, మరింతగాఢమైన గుండెతో బయటకు నడిచాడు కిరణ్.

మామిడితోటలో ఆటల సమయం ముగిసి భోజనాల ప్రక్రియ మొదలయింది.

కాళ్ళీడ్చుకుంటూ వచ్చిన రామ్మూర్తిని ఎవరూ పట్టించుకోలేదు. అది వాళ్ళందరికీ అలవాటే! అతను పది పందాలకి వెళ్తే రిజల్ట్ ఎలా ఉంటుందో వాళ్ళకి ముందే తెలుసు. అందుకే అతన్ని పట్టించుకోవటం వాళ్ళు ఎప్పుడో మానేశారు.

అందరూ కిందే వరసగా కూర్చున్నారు. అరటి ఆకుల్లో వడ్డన సాగుతోంది. ఒకటి తరువాత ఒకటిగా ఐటమ్స్ వస్తున్నాయి. మరో ఐటెమ్ వడ్డించేలోపు ముందు పెట్టిన ఐటెమ్స్ పి.సి.సర్కార్ మ్యాజిక్ షోలో వస్తువులు మాయం అయినట్లు మురారి ఆకులో నుండి మాయమవుతున్నాయి.

అయితే సత్యాగ్రహం చేస్తున్న ఖైదీలా వేటినీ పెట్టించుకోనిది ఒక్క రమేష్!

"ఏమయింది రమేష్? మా ఇంట్లో వంట నచ్చలేదా?" అడిగింది సౌందర్య.

"నచ్చటమే కాదు, ఆకలవుతోంది కూడా..."

"మరి ఏదీ పెట్టించుకోవే?"

"ఇది నా వెనుక ఉంటే ఎలా పెట్టించుకుంటాను?" టైగర్ వైపు చెయ్యి చూపి చెప్పాడు. "పాపం అదేం చేసింది బాబూ..." టైగర్ వైపు ప్రేమగా చూస్తూ అంది లక్ష్మి.

"అదేం చేసినా మీకు తప్పు అనిపించదుకదండీ... ఇక చెప్పటం ఎందుకు?"

"అయ్యో నాయనా! దాని ప్రేమ నీకు అంత వెగటుగా ఉంటే వద్దులే..." అంది లక్ష్మి.

"ఏంవద్దంటున్నారు? నేను తినటమా,అది నా వెనుకఉంటమా?"

"ఇదుగో! దాన్ని కాస్త పక్కకి తీసుకువెళ్ళండి" అయిష్టంగా అంది. ఒక పాలేరువచ్చి రానంటున్న టైగర్ని బలవంతంగా పక్కకుతీసుకువెళ్ళికట్టేశాడు.

అప్పుడు కానీ ఆకులో ఐటెమ్స్ పెట్టించుకోవటం మొదలుపెట్టలేదు రమేష్. మరికాసేపటికి అన్నీ మరచిపోయి తినటంలో నిమగ్నమయ్యాడు రమేష్. పక్కపక్కన కూర్చున్న వరసిద్ధి, వినాయకరావులు ఈ లోకంతో సంబంధం లేనట్లు చిన్ననాటి సంగతులు ముచ్చటించుకుంటున్నారు.

మురారి తదేక ధ్యాసతో అరటి ఆకులోని పదార్థాలను మాయంచేసే పనిలో పడ్డాడు. అప్పుడప్పుడూ అటూ ఇటూ కూర్చున్న ఈషిక, మృదుల ఆకుల్లో ఉన్న పదార్థాలను ఎగాదిగా చూస్తున్నాడు.

ఇంకా కోడిపందాల మత్తునుండి తేరుకోని రామ్మూర్తిమాత్రం అవే ఆలోచనల్లో ఉన్నాడు. పక్కన తింటున్న రమేష్‌ని కదిలించాడు.

"అబ్బాయ్! ఆ నల్లకాకి సగం కళ్ళు తేలేసిందికదా, మరి ఎట్లా కోలుకుందంటావ్?"

"నాకేం తెలుసండీ?"

"వాడు ఏదో చేశాడబ్బాయ్..."

"కాంతారావు ఏం చేశాడు? మన కళ్ళముందే ఉన్నాడుగా..." "వాడిబొందవాడికి అన్ని తెలివితేటలెక్కడివి? వాడితో ఉన్నాడే ఒక బండ పనోడు. వాడే ఏదో చేశాడు" అన్నాడు రామ్మూర్తి.

"వాడుదుబాయ్‌లోగద్దలకి ట్రైనింగ్ ఇచ్చివచ్చాడంట..."అన్నాడు రమేష్.

"నీకెలా తెలుసు?"



పంచాయితీలు మొదలు పార్లమెంట్‌వరకు అన్ని ఎన్నికలు ఏకకాలంలో నిర్వహిస్తేనే దేశానికి మంచిది. -రామనాథ్ కోవింద్, రాష్ట్రపతి

"నిన్న నా చేతిలో కోడిని చూసివచ్చి పలకరించాడు. అప్పుడే ఈ విషయాలు చెప్పాడు"

"అలాగా..." ఆలోచిస్తూ అన్నాడు రామ్మూర్తి.

"వాడి దగ్గర మనకి తెలియని టెక్నిక్ ఏదో ఉందబ్బాయ్! అదేదో తెలుసుకోవాలి. వాడెట్లాగూ నీకు పరిచయమయ్యాడుగా!వీలైతే కనుక్కో" అన్నాడు.

"సరేనండీ..."

"ఇంకా వీలైతే రేపటి పందాల్లో మనకి సహాయం చెయ్యమను.అతనిసాయంఊరికేపోనివ్వననిచెప్పు"

"చెప్తానండీ..."

"ఉత్తినే చెప్పటంకాదు. పనయ్యేటట్లుచూడాలి"

టైగర్ వదిలితే ఈయన తగులుకున్నాడే అనుకున్నాడు రమేష్. అందరూ తినటం ముగించి లేచారు. రమేష్‌టైగర్‌వైపు దొంగచూపులు చూస్తూవెళ్ళిమూతి కడుక్కుని శుభ్రంగా తుడుచుకుని వచ్చాడు.

ఆ తరువాత కానీ, టైగర్‌ని వదలలేదు. ఆ కాస్త విరహామే భరించలేనట్లు అది మళ్ళీ రమేష్ దగ్గరకువచ్చేసింది. శుభ్రంగా తుడవబడ్డ అతని మూతినిచూసి నిరాశగా 'కుయ్...కుయ్..." అంది.


పొట్ట నిండటంతో మిగిలిన విషయాలమీదకి పోయింది అతని ధ్యాస. ఎదురుగా సౌందర్య ఉంది. ఆమె కళ్ళతో ఏదో సైగ చేస్తోంది. అదేమిటో అతనికి అర్థంకాలేదు. కాసేపటి తరువాత సౌందర్య తోటలో ఒక పక్కకి నడిచింది.

రమేష్‌కూడా ఆమెను అనుసరించాడు. ఓరకంట దీన్ని గమనిస్తున్న లక్ష్మి, వారిద్దరినీ అనుసరిస్తున్న టైగర్‌నిచూసి ధైర్యం తెచ్చుకుంది.

"ఏంటి రమేష్! అక్కడే నయం... ఫోనులోఅన్నామాట్లాడేవాడివి.

ఇక్కడ ఒక ఇంట్లో ఉంటూకూడా మాట్లాడుకోవటం కుదరటంలేదు" అతని భుజంమీద తలపెట్టి అంది సౌందర్య.

ఇంకా ఉంది



ఆ దేవుడెలా ఉంటాడని ఎవరైనా అడిగితే



ప. అ. ఆ దేవుడెలా ఉంటాడని ఎవరైనా అడిగితే
మా అన్నలా వుంటాడని అంటాను నేను
ఆ. అనురాగమెలా ఉంటుందని ఎవరైనా అడిగితే
మా చెల్లిలా వుంటుందని చెబుతాను నేను

చ. అ. చెల్లెలున్న ఈ ఇల్లే సిరిమల్లె తోట
మా అమ్మలు చిరునవ్వే ముత్యాలమూట
ఆ. అన్నయ్య హృదయమే అందాల తోట
చెల్లాయికి కలకాలం అది చల్లని నీడ
అ. కన్నతల్లి తీపికలల రూపాలం మనము
ఆ. కోవెలలో వెలిగించే దీపాలు మనము ॥ఆ దేవుడెలా॥

చ. ఆ. అల్లారుముద్దుగా పెంచావు నువ్వు
అమ్మను నాన్నను మరిపించినావు
అ. ఇల్లాలివై... నీవు విలసిల్లవమ్మా
పిల్లా పాపలతోటి చల్లగ వుండమ్మా
ఆ. పుట్టినింటవున్నా మెట్టినింట వున్నా
అన్నయ్య దీవెనే శ్రీరామరక్ష ॥అనురాగమెలా॥

సంగీతం జె.వి.రాఘవులు గానం ఘంటసాల, సుశీల

మతోన్మాదం : ఉగ్రవాదులు ఇప్పుడే కాదు, చరిత్రలో ఎప్పటినుంచో వున్నారు. ముఖ్యంగా మతోన్మాదులు. మతం వ్యక్తిగతమైనదిగానే వుండాలి. అది సామాజిక సహజీవనానికి సాధనం కాదు-ఏనాడూ కాలేదు. అన్ని మతాలూ ఒక్కడే దేవుడు అంటూ ఎన్ని దేవుళ్ళను సృష్టించాయి! మతదాస్యంకన్నా మౌఢ్యం మరొకటి లేదు.
మతం దాస్యాన్ని, దాసులను, దాసీ జనాన్ని సృష్టిస్తుంది-సమర్థిస్తుంది. మతం పేరిట చరిత్రలో ఎన్ని మారణహోమాలు, రక్తపాతాలు జరిగినవో లెక్కలేదు. ఇది అనాదిగా జరుగుతున్న చరిత్ర! -ఆచార్య ఆత్రేయ



నల్లవాడే... అమ్మమ్మో అల్లరి పిల్లవాడే

దసరా బుల్లోడు


ప. ఆ. నల్లవాడే... అమ్మమ్మో అల్లరి పిల్లవాడే
ఆ. చిన్నవాడే... అయ్యయ్యో మనచేత చిక్కినాడే ॥2॥
అ. ఓలమ్మి చిన్నవాడనుకుని చేరదీస్తే...
చిన్నవాడనుకొని చేరదీస్తే...
ముంచుతాడే... కొంప ముంచుతాడే...

చ. ఆ. సున్నమైన వెన్నలా మింగుతాడే
ఆ. చద్దినీళ్ళైనా చల్లలా తాగుతాడే ॥2॥
అ. వెన్నముద్దకని వెనకెనక వస్తాడే ॥2॥
కో. వచ్చాడే వచ్చాడే కో. ఇచ్చాడే ఇచ్చాడే ఇచ్చాడే
ఆ. వెచ్చంగ ఒకటిచ్చి, వెక్కిరించి పోతాడే... ॥నల్లవాడే॥

చ. ఆ. నెమలి ఈకపెట్టవే... మురళి చేతికివ్వవే
అ. అబ్బో వాయిస్తాడిప్పుడు ఉండవే ॥2॥
వదలకొడతాడు తుప్పులు చూడు చూడు చూడవే...

ఆ. ఆ ముద్దు కృష్ణుడే ఈ ముద్దుగుమ్మడే
ఆ. ఆలమంద ఎక్కడే కోతిమూక ఉన్నదే ॥2॥ ॥నల్లవాడే॥
చ. అ. ఆనాడు నాకున్న ఆరువేల భామల్లో మీరిద్దరెవ్వరూ...
మీలోన ముద్దుగుమ్మ ఎవ్వరూ... ॥2॥
నువ్వా నా ముద్దుగుమ్మా... ఆ. ఆ....
అయితే ఓ ముద్దు ఇమ్మా... ఆ. అహా...
అ. నువ్వా నా ముద్దుగుమ్మా... అయితే ఓ ముద్దు ఇమ్మా....
ఆ. ఇవ్వనా... ఇవ్వనా... ఆ. ఇచ్చింది చాలునా
కో. ఓహోహో కృష్ణుడు ఓ ముద్దు గుమ్మడు ॥నల్లవాడే॥

సంగీతం కె.వి.మహదేవన్
గానం ఘంటసాల, సుశీల, జానకి బృందం



బోనస్

మానస

నలభై ఐదేళ్ళ క్రితం సంగతి ఇది- సారథి హైస్కూల్లో నా క్లాస్‌మేట్. ఫిఫ్త్‌ఫారం, ఎస్సెస్సెల్సీ ఇద్దరం కాకినాడలో కలిసి చదువుకున్నాం. సారథి నన్నెంతో ఆప్యాయంగా, ప్రేమగాచూసేవాడు. బ్యాంకులో పనిచేసే మా నాన్నగారికి వైజాగ్ నుంచి కాకినాడ ట్రాన్స్‌ఫర్ అయింది.

కొత్తగా స్కూల్లో జేరిన నాకు చాలా బిడియంగా... ఇబ్బందిగా ఉంటే... చిన్ననాటినుంచీ నన్ను ఎరుగున్న వాడిలా వచ్చి పలకరించి... క్షణాల్లో నా బెరుకు పోగొట్టేడు. ప్రియమిత్రుడయ్యేడు.

సారథికి తండ్రిలేడు. తల్లీ... ఇద్దరు అన్నగార్లూ... ఓ అక్కయ్యా! చాలా పేద కుటుంబం. అందులో సారథి పెద్ద అన్నగారు రామచంద్రారావు ఒక్కడికే హైదరాబాద్‌లో రైల్వేలో చిన్న ఉద్యోగందొరికి, అంతా కలిసి హైదరాబాద్ వెళ్ళిపోయారు.

అక్కడ కాచిగూడా స్టేషను వెనకాల ఓ మారుమూల కాలనీలో ఓ చిన్న రైల్వే క్వార్టర్స్‌లో ఉండేవారు. నేను మరో సంవత్సరం కాకినాడలోనే ఉండి పియూసీ చదివాను. ఆ తర్వాత మా నాన్నగారికి హైదరాబాద్ ట్రాన్స్‌ఫర్ అవడంతో అమ్మా,నాన్నా, అక్కయ్యలూ... తమ్ముళ్ళూ... చెల్లాయితో కలిసి నేనూ హైదరాబాద్ వెళ్ళాను.

కొత్తగా మొదటిసారిగా హైదరాబాద్ వెళ్ళాల్సొచ్చినా నేనేం ఇబ్బంది ఫీలవలేదు. మేం హైదరాబాద్‌లో కాలుపెట్టిన రోజునే... అడ్రసు ప్రకారం నారాయణ గూడా వెతుక్కుంటూ వచ్చి కలిసేడు ఆత్మీయ నేస్తం సారథి. ఉద్రూతలూగిపోయాను.

మర్నాడు సారథితో కలిసి వాళ్ళింటికి వెళ్ళాను. సారథి కుటుంబసభ్యులంతా ఆప్యాయంగా పలకరించారు నన్ను. వాళ్ళ కుటుంబ ఆర్థిక పరిస్థితులవల్ల ఎస్సెస్సెల్సీతర్వాత సారథి చదువు సాగలేదు.

సారథి పెద్దన్నయ్య రామచంద్రరావు ఒక్కడిదే సంపాదన. రైల్వేలో గుమాస్తాగా రెండొందలు వచ్చేవి. రెండో అన్నగారు ఉద్యోగ ప్రయత్నాల్లో రోజంతా రోడ్లమీదే తిరిగేవాడు. సారథి అక్కయ్య ఇంటిప్రక్క టైలరింగు షాపువాడికి చొక్కాలకి బొత్తాలు కుట్టీ... కాజాలు కుట్టీ జాకెట్లకి హుక్కులు కుట్టీ... వారానికో ఐదారురూపాయలు సంపాదించేది.

సారథి చిన్నపిల్లలకి ఐదురూపాయలకీ.. పది రూపాయలకీ ప్రైవేట్లు చెప్పడానికి కాళ్ళు అరిగేలా తిరిగేవాడు. తను సంపాదించిన డబ్బుతో మార్కెట్లో బేరమాడి బేరమాడి అప్పుడప్పుడు కూరా... నారాకొనేవాడు ఇంట్లోకి. సారథి అమ్మగారు వంటా వార్పు చూస్తూ పిల్లల్ని కనిపెట్టుకునేది.

సారథి దాదాపు మూడుమైళ్ళు నడిచి రోజూ మా ఇంటికి వచ్చేవాడు. అమ్మ అభిమానంగా చూసేది సారథిని. ఏ వేళకొస్తే ఆ వేళకు తగ్గట్టుగా... భోజనం... టిఫినూ పెట్టేది అమ్మ.

మా అక్కయ్యలూ... తమ్ముళ్ళూ... చెల్లాయికూడా సారథి అంటే చాలా ఆప్యాయంగా, చనువుగా ఉండేవారు. మొదటినుంచీ సారథి కుటుంబసభ్యులెవరూ మా ఇంటికి వచ్చేవారు కాదు... అలాగే మావాళ్ళు ఎప్పుడూ వాళ్ళింటికి వెళ్ళేవాళ్ళు కాదు.

ఎప్పుడూ ఒకళ్ళగురించి ఒకళ్ళు కుశలాలు అడిగి తెలుసుకునేవారంతే. సరదాగా నవ్వుతూ... నవ్విస్తూవుండే సారథి నా చదువూ... ఇంటిపనులూ అన్నింట్లోనూ సాయంచేసేవాడు.

నేను ఎమ్‌బీబీయస్ చదివేద్దాం అన్న ఆశతో పి.యూసి బైపీ గ్రూపు తీసుకుని చదివితే ఎమ్‌బీబియస్ అప్లికేషను ముట్టుకునే అర్హత కూడా లేకుండా సెకండ్ క్లాసే వచ్చింది. చేసేదిలేక బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ సబ్జెక్టులతో బియస్సీల్లో చేరాను. నా రికార్డుల పనంతా సారథే చేసిపెట్టేవాడు. గుండ్రటి చక్కటి దస్తూరి సారథిది.

రికార్డు బుక్కుల్లో అంతకన్నా గొప్పగా వేసేవాడు బొమ్మలు. తరచూ కాకపోయినా అప్పుడప్పుడు వెళ్ళేవాణ్ని సారథివాళ్ళింటికి. ఎప్పుడు చూసినా ఎవరో ఒకళ్ళో. ఇద్దరో కొత్తమొహాలు కనపడేవి వాళ్ళింట్లో.

సారథివాళ్ళకి బంధువుల తాకిడి చాలా ఎక్కువ. హైదరాబాద్‌లో ఎక్కడో మారుమూలగా చిన్న ఇంట్లో అతిదయనీయమయిన పరిస్థితుల్లో ఉన్నా... ఆస్పత్రుల పనిమీదో... ప్రావిడెంట్ ఫండ్ ఆఫీసులో పనిమీదో... పెళ్ళిసంబంధాల పనిమీదో... వెతుక్కుని వెతుక్కుని వచ్చి దిగేవారు చుట్టాలు.

వాళ్ళకున్నదాంట్లోనేవారికీ పెట్టి అతిథిమర్యాదలు చేసేవాళ్ళు సారథివాళ్ళు. "దేనికి సారథి.. మీరింత కష్టపడుతూంటే తరచూ చుట్టాలిలా వచ్చేస్తున్నారు" అన్నా ఒకటికి రెండుసార్లు ఒళ్ళుమండి.

ఒకప్పుడు చాలా బాగా బతికినవాళ్ళు మూర్తీ...! అమ్మవైపువాళ్ళూ... నాన్నవైపు చుట్టాలూ అంతా దగ్గరివాళ్ళే. ఆత్మీయులే! అవసరంకోసం ఇబ్బందుల్లో ఉండివస్తూంటారు. మాదీ కాదనలేని పరిస్థితి.

వాళ్ళ నిస్సహాయ పరిస్థితుల గురించి సారథి చెప్పినప్పుడు విని అసలు ఎందుకు అడిగానా అని నేనే బాధపడేవాడిని.

నేను బియస్సీ సెకండ్ ఇయర్లో ఉండ

నౌకాదళంలో ఎనిమిది విభాగాలలో మహిళలకు అవకాశం కల్పించి లింగభేదం లేదని నిరూపించాం.

-అడ్మిరల్ సునీల్ లంబా
నౌకాదళ ప్రధానాధికారి



గానే అక్కయ్యలిద్దరికీ పెళ్ళిళ్ళైపోయాయి. మా ఇంట్లో పెళ్ళిపనులకి సారథి పడిపడిచేశాడు.

పాతికా... యాభై... అప్పుడప్పుడు సారథికి చేబదులిచ్చేవాడ్ని, నా పాకెట్ మనీలోంచీ... అప్పుడప్పుడు అమ్మని అడిగీ! సారథికూడా పదిహేనిరవై రోజుల్లో ఎక్కువలో ఎక్కువ నెలరోజుల్లోనూ తిరిగి ఇచ్చేసేవాడు. బెంచీ టిక్కెట్టుతో మేమిద్దరం సినిమాలూ... షికార్లూ... పార్కుల్లో పిడతకింద పప్పు తింటూ బాగా ఎంజాయ్ చేసేవాళ్ళం.

నాన్న రిటైరయ్యారు బ్యాంకులోంచి.అప్పట్లో ఉన్న పరిస్థితులనుబట్టీ... బ్యాంకువాళ్ళు నాకు గుమాస్తాగా బ్యాంకులో ఉద్యోగం ఇచ్చి, విశాఖపట్నం పోస్ట్ చేశారు. బియస్సీ మధ్యలో ఆపేసి వైజాగ్ వెళ్ళిపోయాను. ఉద్యోగంలో జేరడానికి.

అమ్మా.. నాన్నా.. తమ్ముళ్ళూ.. చెల్లాయి హైదరాబాద్‌లోనే సెటిలయ్యారు. నేను వైజాగ్ వెళ్తున్నప్పుడు దాదాపు గోలపెట్టేశాడు సారథి.అప్పుడప్పుడు హైదరాబాద్ వచ్చినప్పుడు కలుస్తూంటాగా సారథీ... ప్లీజ్ బీ... ఛియర్‌ఫుల్ అంటూ సారథిని సముదాయించినా నాకూ బాధనిపించింది అతన్ని వదిలేసి వెళ్ళడానికి.

వైజాగ్‌లో ఉద్యోగంలో జేరినతరువాత ఆరు నెలల్లోనే మూడుసార్లు హైదరాబాద్ వచ్చాను. ట్రైనింగ్‌కి ఒక సారీ... విడిగా రెండుసార్లూ...!

అలా హైదరాబాద్‌లో ఉన్నన్నాళ్ళూ సారథిని కలిసేవాడిని. తను మా ఇంటికి వచ్చేవాడు. నేనూ వాళ్ళింటికి వెళ్తుండేవాడిని. సారథివాళ్ళ పరిస్థితి మరీ దయనీయంగా ఉన్నట్టు గమనించాను.సారథి తల్లిగారికి జబ్బుగా ఉంది.

అమ్మకెలాగో రైల్వే ఆస్పత్రి డాక్టర్ల కాళ్ళు పట్టుకుని వైద్యం చేయించుకుంటాం. ఇంటికి చాకిరీ చేసి చేసి చచ్చిపోతోంది అక్కయ్య. ముందు అక్కయ్యకి తగ్గవాడ్ని వెతికి తనకో దారి చూపించాలని నేనూ... మా పెద్దన్నయ్యా తాపత్రయపడుతున్నాం.

మొదట్లో బాగానే ఉండే మా చిన్నన్నయ్య దారి తప్పాడు. ఊళ్ళోవాళ్ళతో పోట్లాటలూ... పోలీసు కేసులూ... మనశ్శాంతి లేకుండా ఉన్నాం" ఏదో అప్పుడప్పుడు ఇంటి కష్టాలగురించి సారథి చెప్పీచెప్పనట్టు చెప్పేవాడు. ఈసారే అలా డీలాపడి అన్నాడు.

సారథిమీద చాలా జాలేసింది. మళ్ళీ కోపంకూడా వచ్చింది. ఆ పరిస్థితుల్లోనూ వాళ్ళ ఇంట్లో ఏదో పనిమీద వచ్చి తిష్టవేసిన చుట్టాల్ని చూసేసరికి.

"బావా నువ్వు పనిచేసిన బ్యాంకులోనే మూర్తికి పర్మినెంటు ఉద్యోగం వచ్చింది. కన్ఫర్మ్ అయ్యాడు. ఇంకా ఆలోచిస్తారేమిటి?



మా అమ్మాయి సుజాత పుట్టినప్పుడే మీ కోడలు అని అనుకున్నాం. అర్జెంటుగా ఈ శ్రావణమాసంలో సుజాత... మూర్తిల పెళ్ళి జరిపించాల్సిందే..." అంటూ పట్టుబట్టాడు మా మేనమామ రాఘవరావు. 'సరే' అనక తప్పలేదు అమ్మా-నాన్నలకీ... నాకూ!

"వైజాగ్‌లో ఏ చిన్న ఉద్యోగం దొరికినా చూడు మూర్తీ, నేనూ వచ్చేస్తా!" అన్నాడు సారథి. తప్పకుండా అన్నాను. హైదరాబాద్‌లోనే పెళ్ళవగానే వైజాగ్ వెళ్ళి కాపురం పెట్టేశాము నేనూ... సుజాతా!

మూడొందల జీతం! ఇంటి అద్దె... సంసారం ఖర్చులూ అన్నీ రెండొందల యాభైలో సర్దేసి యాభై మిగిల్చేది సుజాత. యాభైలో నెలకి ఇరవైరూపాయలు ఫీజుకట్టి బి.కామ్ నైట్ కాలేజీలో జేరు. గ్రాడ్యుయేట్ వయిపోతావు. రెండు ఇంక్రిమెంట్లు వస్తాయి. జీతం పెరుగుతుంది" అంటూ నన్ను బలవంతాన నైట్ కాలేజీలో జేర్పించింది సుజాత.

ఆఫీసూ.. సంసారం.. చదువూ.. సమాంతరంగా సాగుతున్నాయి. మూర్తీ... ఎన్నోసార్లు సాయంచేశావు. ఆదుకున్నావు... కాపాడావు. అడగడానికి నాకే సిగ్గుగా ఉంది. ఐనా అడుగుతున్నాను. రాస్తున్నాను.

అర్జెంటుగా మూడువందలు కావాలి. నాలుగు రోజులే టైముంది. పంపగలిగితే పంపు.

> ఈ రోజుల్లో మహిళలు అన్ని రకాల అడ్డంగులను అధిగమించి దేనినైనా అందుకోగలమని నిరూపిస్తున్నారు. -చందాకొచ్చార్
> సిఇఓ, ఐసిఐసిఐ బ్యాంక్

ఎప్పటికైనా నీ ఋణం తీర్చుకుంటాను. పంపలేకపోతే బాధపడకు. దాంతోపాటు నన్ను క్షమించు. ఆ తరువాత మర్చిపో, ఎందుకంటే నాలుగురోజుల తరువాత నేను ఉండనుకాబట్టి.


సారథి ఉత్తరం చూడగానే ఏ ఇబ్బందుల్లోవున్నాడో అని మనస్సు చివుక్కుమంది. అంతకన్నా ముందు నాకు గగుర్పాటు కలిగింది.

హైదరాబాద్‌లో ఉండే నా చిన్ననాటి నేస్తంఅర్జెంటుగా డబ్బుకావాలని రాశాడు.

నెలాఖరుకి ఫెస్టివల్ అడ్వాన్స్ పెట్టీ... జీతంలో సగంకలిపి ఇచ్చేస్తాను. ఓ మూడువందలు సాయం చెయ్యగలరా ప్లీజ్!" అని బాగా స్థితిమంతులయిన నా సహోద్యోగులు... కామేశ్వరరావునీ, సుబ్బారావునీ, చంద్రశేఖరాన్నీ, ఆదిశేషునీ అడిగాను.

సాయంత్రం అయ్యేసరికి పేకాటకోసం వందలు వందలు జేబులో ఉంచుకునే ఆ నలుగురుమిత్రులూ 'సారీ మూర్తీ' అనేశారు. 'ఏమిటలా ఉన్నావు బావా?' అంది సుజాత నేను సైకిలుదిగి ఇంట్లోకి రాగానే.

అబ్బే ఏంలేదు సుజా... కొంచెం తలనొప్పిగా ఉంది అన్నాను. అయితే ఈ పూట కాలేజీ మానేయ్ అంది సుజాత. అబ్బే! ఎకౌంటెన్సీ క్లాస్ మిస్సవకూడదు. ఫస్టవర్ క్లాసుకి ఎటండై వచ్చేస్తా" అన్నాను.



నిజానికి కాలేజీకి వెళ్ళి నాతో నైట్ కాలేజీలో చదివే పెద్ద ఆఫీసరు బెనర్జీదగ్గరో... రైల్వేలో పెద్దటెక్నికల్ ఆఫీసరు వెంకట్రావుగారిదగ్గరో, పెట్రోలు బంకు ప్రొప్రయిటరు శేషయ్యనదగ్గరో చేబదులుగా మూడు వందలు తీసుకుని అర్జెంటుగా సారథికి పంపాలని నైట్ కాలేజీకి బయల్దేరాను.

“క్షే ఇష్టం... జాగ్రత్తగా వెళ్ళిరా రిక్షాల్లో” అంది సుజాత.

కాలేజీలోనూ నా ప్రయత్నాలు ఏవీ ఫలించలేదు. ముగ్గురూ ఉన్నారు. ముగ్గురూ 'సారీ' అన్నారు.

గబగబా రైల్వేస్టేషనుకి వెళ్ళాను. ఆరెమ్మెస్ పోస్టాఫీసులో ఇరవైపైసలు ఇచ్చి రెండు ఇన్‌ల్యాండ్ కవర్లు కొన్నాను. 'సారథీ! నీ ఉత్తరం చూసి బాధపడ్డాను. ఎంతో అవసరం ఉండి రాసివుంటావు. ఇవాళ నా ప్రయత్నాలు ఫలించలేదు. రేపెల్లుండిల్లో దొరకవచ్చు. తప్పక పంపిస్తాను. దయచేసి నా మాట విను.

చావు దేనికీ పరిష్కారం కాదు సారథీ. అది అందరికీ వచ్చేదే అయినా దాన్ని కావాలని ఎంతమాత్రమూ కోరుకోకూడదు. మూడువందలేకాదు, మూడుకోట్లయినా సరే... మన ప్రాణంముందు అది బలాదూరే! జీవితాన్ని ప్రేమించు. స్థిమితంగా ఉండు. అన్నీ అవే సర్దుకుంటాయి' అని సారథికీ...

'రామచంద్రరావుగారూ... సారథి చాలా వర్రీడ్‌గా, డిప్రెస్డ్‌గా ఉన్నాడు. మూడువందల రూపాయలు రెండుమూడు రోజుల్లో అందకపోతే ఆత్మహత్య చేసుకునే పరిస్థితుల్లో ఉన్నాడు.

రెండుమూడు రోజుల్లో నేను అతనికి ఆ సొమ్ము అందేట్టు పంపిస్తాను. ఈలోపల సారథిని జాగ్రత్తగా కనిపెట్టి కాపాడండి' అని సారథి అన్నయ్యకీ గబగబా ఉత్తరాలు రాసి... లేటు ఫీ స్టాంపులు కూడా అంటించి వాల్తేర్ రైల్వేస్టేషన్లో ఆర్ఎమ్మెస్ లేటు ఫీ డబ్బాలో వేశాను.

అలిసిపోయిన నేను ప్లాట్‌ఫారంమీద టీ స్టాల్‌లో టీ త్రాగడానికి వెళ్ళాను. హైదరాబాద్ నారాయణగూడాలో మా ఇంటికి దగ్గర్లో ఉన్న బట్టలకొట్టులో పనిచేసే స్వామి కనపడ్డాడు. రాత్రి బండికి హైదరాబాద్ వెళుతున్నాను సార్” అన్నాడు.

“నాకు ఓ చిన్న సాయం చెయ్యి స్వామీ... నారాయణగూడానుంచి కాచిగూడా వెళ్ళి రావడానికి నీకు అయ్యే ఖర్చు రూపాయి. నేను నీకు పది రూపాయలు ఇస్తాను. రెండు ఉత్తరాలు రాసి నీకు ఇస్తాను. అవి చాలాచాలా అర్జెంటు. అడ్రసు ప్రకారం వెళ్ళి అవి ఇచ్చి పుణ్యంకట్టుకో స్వామీ...” అంటూ వాడికి విషయం చెప్పి... గబగబా రెండు కాగితాల మీద మళ్ళీ సారథికీ... రామచంద్రరావుకీ ఉత్తరాలు రాసి స్వామి చేతిలోపెట్టి... 'గాడ్ బ్లెస్ యూ... సారథీ!' అంటూ నిట్టూర్చి వెనుతిరిగాను.

పొద్దున్న పదింటికి ఆఫీసుకెళ్ళాను. మా బ్యాంకు ఏజెంటు బ్యాంకింగ్ హాల్లో తన చేతిలో హెడ్డాఫీసు నుంచి వచ్చిన సర్క్యులర్ పట్టుకుని 'మీరు రెవిన్యూ స్టాంపులు తెచ్చుకోవడమే ఆలస్యం. బోనస్ సర్క్యులర్ వచ్చింది. గంటలో బోనసులిచ్చేస్తా మీ అందరికీ' అంటూ సంతోషంగా చెబుతున్నాడు.

మా కొలీగ్ బాలాజీసింగు పోస్టాఫీసుకి పరుగెత్తుకునివెళ్ళి రెవిన్యూ స్టాంపులు తెచ్చాడు. ఆఫీసులో బోనస్ కలకలం. వచ్చిన డబ్బు ఎలా... ఎలా ఖర్చు



వెనక్కి తగ్గటం కాంగ్రెస్ చరిత్రలో లేదు, ఎదురొడ్డి నిలిచి పోరాడటమే కాంగ్రెస్‌కి తెలిసిన విద్య.

-రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు

పెట్టాలి? ఏవేం కొనాలి? పెళ్ళాంపిల్లల్ని ఎలా సంతోషపెట్టాలి? ఇదే టాపిక్కు.

“భూశావురా మూర్తీ... ఫ్రెండుకి సహాయపడాలని మూడొందల అప్పుకోసం తెగ ఆరాటపడ్డావు నిన్న. ఇప్పుడు చూడు.

అనుకోకుండా ఐదువందల బోనస్ వచ్చింది నీకు. అర్జెంటుగా మనియార్డర్ చేసెయ్. రేపటికిగానీ... ఖచ్చితంగా ఎల్లుండికిగానీ అందుతుంది. మిగిలిన రెండొందలూ మా పేకాట క్లబ్బుకి అప్పిచ్చెయ్.

నెలకి వందకీ రెండురూపాయల చొప్పున ప్రతి నెలా నాలుగురూపాయలు నీకు బోనస్‌గానే వస్తూవుంటుంది” వెకిలిగా నవ్వుతూ సలహా ఇచ్చాడు లక్షాధికారి కామేశ్వరరావు.

“నా ఫ్రెండు సారథి చాలా మంచివాడు కామేశ్వరరావు. రాత్రి మా ఇంటి ఓనర్‌గారి ఫోనుకి పీ... పీ... కాల్ చేసి చెప్పాడు. తనకి అందాల్సిన డబ్బు అందిందనీ... నన్ను అనవసరంగా హైరానా పడవద్దనీ...” అంత అర్జెంటుగా నేను ఎలా ప్లేటుమార్చి మాట్లాడానో నాకే తెలీదు.

ఆ తర్వాత క్షణాల్లోనేనూ మిగిలిన మిత్రులలాగానే ఆనాటి ఐదొందలరూపాయల బోనస్ సద్వినియోగంపై ఆలోచన్లూ... ప్రణాళికలూ చేసుకున్నాను.

దానిప్రకారం నూట డెబ్బైఐదు పెట్టి మా మేరేజ్‌డే కోసం సుజాతకి మంచి జార్జెట్టు చీరా... జాకెట్టూ... నాకో టీషర్టూ... యాభై రూపాయల సిలెండర్ డిపాజిట్‌తో నూటపాతిక రూపాయల స్టౌతోసహా...

గ్యాసు కనెక్షనూ, వందరూపాయలుపెట్టి బుల్లి కుక్కరూ... పదిరూపాయల ఖర్చుతో అప్సరాలో డిన్నరూ... ఆ తర్వాత పదిరూపాయలుపెట్టి లీలామహల్లో సెకండ్ షో... మిగిలిన ముప్పైరూపాయలూ జేబులో భద్రంగా ఉంచుకున్నాను.

ఆ మర్నాడూ... ఆ మర్నాడూ... వరసగా రెండు రోజులూ నేను చేసిన పనికి నాకే సిగ్గేసింది. నన్ను నేను మోసంచేసుకుని ఎంత క్షోభపడుతున్నానో నాకు ఇప్పుడు అర్థమైంది.

సారథికీ... వాళ్ళన్నయ్యకీ నేను రాసిన ఉత్తరాలు అందాయో లేదో... అసలు అందుతాయో లేదో... నారాయణగూడా బట్టలకొట్టు కుర్రోడు నేనివ్వమన్నట్టు సారథికీ... రామచంద్రరావుకీ ఆ ఉత్తరాలు ఇచ్చాడో... దార్లో చించి పారేశాడో...

ఆందోళన ఎక్కువై సాయంత్రం ఆఫీసులో గంట ముందు బాస్‌ని బ్రతిమాలి పర్మిషను తీసుకుని టెలిగ్రాఫ్ ఆఫీసుకు వచ్చి, హైదరాబాద్ రామచంద్ర

ఇక హద్దులు లేవట!

తెల్లని అందాల పిల్ల సురభి వరువాలన్నింటినీ 'బీరువా'లోనే దాచేసి తదుపరి సినిమాల్లో ఒద్దికగా, పద్ధతిగా కనపడింది.

ప్రతిభతో సురభి పరిమళాలు వెదజల్లినా తగిన గుర్తింపు, ఆఫర్లు లేకపోతున్నాయి.

గ్లామర్‌కు వెచ్చబెండా ఊపనందువల్లే ఇటువంటి పరిస్థితి అని అర్థం అయినట్లుంది. ఇక లాభం లేదనుకుని అందాలకు తాళాలు తీసేయడానికి సిద్ధం అయిపోయింది.

ఇకపై గ్లామర్ పాత్రలు చేస్తానంటూ సంకేతాలు ఇస్తోంది. తదుపరి అల్లుశిరీష్‌తో నటించే సినిమాలో ఎంతమేరకు హద్దులు చెరిపేస్తుందో చూడాలి మరి!



రావు ఆఫీసుకి పీ.పీ. ట్రంకాల్ చేశాను. ఉత్తరాల్లో నేను రాసిన మాటలే చెప్పాను.

"నీకు తెలీదుగానీ మూర్తీ... ఈ మధ్య కాలంలో చాలా చాలానే జరిగాయి. కష్టాలేతప్ప... సుఖాలు లేవు సారథి జీవితంలో. అన్నీ అవమానాలే. బాధలే.. ఇసుమంతైనా శాంతిలేదు.

అలాంటివాడు పైసాకూడా ఖర్చులేకుండా వాడి క్కావలసిన సుఖం వాడు వెతుక్కుంటున్నాడు.

వాడు చాలా మంచివాడు. పోలీసు కేసులూ... పోస్ట్‌మార్టాలూ దహన ఖర్చులూ... అవేవీ మాకు తగలకుండా... మా మీద పడిపోయి మమ్మల్ని ఇంకా కృంగదీయకుండా శవంకూడా దొరకనిచోటే తనువు చాలిస్తాడన్న నమ్మకం నాకుంది.

అలసి వేసారిపోయిన తమ్ముడు... వాడికి సుఖాన్నిచ్చే మార్గాన్ని కోరుకుంటే అది నివారించి వాడ్నింకా ఎందుకు కష్టాల యమకూపంలోకి నెట్టడమనిపించి... 'బహుశా నువ్వు కోరుకుంటున్న చావులో అయినా సుఖాన్ని పొందు తమ్ముడూ' అంటూ మనసులోనే దీవించాను మూర్తీ! రెండ్రోజులైంది, సారథి వెళ్ళిపోయి" అన్నాడు రామచంద్రరావు.

'చేతినిండా అవకాశం వచ్చినా స్వార్థానికే పెద్దపీట వేసి నిన్ను కాపాడుకోలేకపోయాను నన్ను క్షమించు సారథీ!' మనసులోనే సారథిని వేడుకున్నాను.

సారథి అన్నపేరు విన్నా... బోనస్ అన్నమాట విన్నా ... రెవిన్యూ స్టాంపుని చూసినా కృంగిపోతాను. ఆ తర్వాత చాలా కాలం ఆఫీసులో నాకు బోనస్ వచ్చింది. నా అన్ని ఎల్ఐసీ పాలసీలమీదా... బోనస్ కలిసి మెచ్యూరిటీ అమౌంట్ వచ్చింది.

ఇది కొంటే అది బోనస్. అదికొంటే ఇది బోనస్... నన్ను ఉక్కిరిబిక్కిరి చేసేమాట అది. అయినా నా ప్రమేయం లేకుండా అలా ఎన్నో బోనస్‌లు వచ్చిపడిపోయాయి. కానీ... ఆనాడు ఆఫీసులో బోనస్ వచ్చి ఐదువందలు చేతిలో ఉండి... ఓ మూడువందలు సారథి అత్యవసరానికి పంపి... జీవితకాలం ఆనందం అనే బోనస్ నేనెందుకు పొందలేకపోయానో తల్చుకుంటే మరీ కృంగిపోతాను.

మా పెళ్ళయిన మొదటి సంవత్సరంలో మా ఆయనకి బోనస్ వచ్చిన సందర్భంలో మా మొదటి పెళ్ళి రోజుకి మా ఆయన కొన్న షిఫాను చీర ఇది. ప్రతి సంవత్సరం మేరేజ్ డేకి కొనే కొత్త చీరతోపాటు ఇదీ కట్టుకుంటాను. ఇంట్లో పూజ చేసుకుంటున్నప్పుడు అని మా ఆవిడ అందరికీ ఆ షిఫాన్ చీర చూపిస్తూ చెప్పుకోడం...

పొద్దున్నే లేవగానే కనపడే గ్యాస్‌స్టవ్వూ... పాతదైపాడైపోయినా మొదటిసారిగా కొన్నది అని గుర్తుగా కిచెన్ గాజు అలమరాలో దాచి పెట్టిన ప్రెషర్ కుక్కర్ చూసినప్పుడల్లా సారథే గుర్తొస్తుంటాడు.

దానికితోడు అవి అలా ఎప్పుడూ కనపడుతూనే ఉంటాయి మరి!

అచ్చం సినిమాల్లో కూడా జరిగినట్టే జరిగింది! సారథి చచ్చిపోలేదు.!! తాను ఎక్కిన రైలు హౌరా స్టేషన్‌లో దించింది సారథిని.

'చావు దేనికీ పరిష్కారం కాదు సారథీ... అది తప్పక అందరికీ వచ్చేదే అయినా... కావాలని ఎంత మాత్రమూ దాన్ని కోరుకోకూడదు.

మూడువందలే కాదు. మూడు కోట్లయినా సరే... అది మన ప్రాణంముందు బలాదూరే.

జీవితాన్ని ప్రేమించు... స్థిమితంగా ఉండు. అన్నీ అవే సర్దుకుంటాయి...' ఆనాడు నువ్వు నాకు డబ్బు సహాయం చెయ్యలేకపోయినా... నువ్వు చేసిన మాట సహాయంమాత్రం నాకు శిరోధార్యం... నా జీవితాన్నే మార్చేసింది మూర్తీ!

కూలీగా క్యాటరింగ్ క్లీనర్‌గా మొదలుపెట్టాను. మూడుపూట్లా అన్నం దొరికింది. చిన్నచిన్న టీ బంకులూ, రోడ్డుమీద అమ్ముకునే బిస్కెట్లూ... తోపుడు బళ్ళవాళ్ళ దగ్గర పనిచేశాను. చిన్న చిన్న వ్యాపారాలు చేశాను. చిన్నచిన్న కాంట్రాక్టులతో మొదలెట్టి... పెద్ద పెద్ద కాంట్రాక్ట్‌లు చేశాను.

ఊరుకాని ఊరు! భాష కాని భాష!! అయినా... నాలా నాజీవితంలో అందరూమంచి వాళ్లే.అందరూ నన్ను ప్రేమించే వాళ్ళే తారసపడ్డారు.

ఇంక నేను వెనక్కితిరిగి చూస్కోలేదు మూర్తీ...

జీవితాన్ని ప్రేమిస్తూనే ముందుకు నడిచాను... నడుస్తున్నాను. ఈ ముప్ఫై... ముప్ఫయ్ ఐదేళ్ళలో దాదాపు ముప్ఫయ్‌కోట్లు సంపాదించాను. పెళ్ళి చేసుకున్నాను. మాకు ఇద్దరు పిల్లలు.

పెళ్ళీడుకు వచ్చిన అబ్బాయీ... అమ్మాయీ... బాగా చదువుకున్నారు. నీకూ పెళ్ళి వయసుకు వచ్చిన అబ్బాయీ... అమ్మాయీ ఉన్నారని తెలిసి ఎంతో సంతోషించాను.

మా అమ్మాయిని మీ అబ్బాయికి చేసుకున్నా సరే... మీ అమ్మాయిని మా అబ్బాయికి ఇచ్చినా సరే" నా రెండు చేతులూ పుచ్చుకుని సారథి అడుగుతూంటే అసలు సారథిని చూస్తుంటేనే మైమరచిపోయిన నాకు నోటమాట రాలేదు. అసలేం మాట్లాడాలో కూడా తెలియలేదు.

కానీ... ఎలాగో నోరు పెగుల్చుకుని... ముందు అవసరానికి డబ్బు పంపగలిగే పరిస్థితిలో ఉండీ నేను పంపని నా స్వార్థ ఉదంతాన్ని పూసగుచ్చినట్టు సారథికి చెబితేగానీ నా మనసు కుదుటపడలేదు.

ఛ....ఛ...! అలాంటివేం మనసులో పెట్టుకోకు మూర్తీ! మనం చిన్ననాటినుంచీ స్నేహితులము. దానికితోడు త్వరలో మనిద్దరం వియ్యంకులం కూడా కాబోతున్నాం... బీ ఛియర్‌ఫుల్ అంటూ నన్ను కౌగలించుకున్నాడు సారథి.


నా జీవితానికి బోనస్ దొరికింది.

ప్రేక్షకులకు ఆకర్షణ

'రేసుగుర్రం' సినిమాలో బూచాడే బూచాడే అంటూ హాటెస్ట్ బాంబుల వర్షం కురిపించి కుర్రకారు మదిలో రేసు పెట్టేసిన కైరాదత్ ఇంకోమారు 'ఇగో'లో స్పెషల్ సాంగ్‌కు రెడీ అయింది.

ఎందుకిలా ప్రత్యేక పాట అనడిగితే, గతంలోని తన డ్యాన్సులు బహుశా చిత్ర నిర్మాతలకు నచ్చాయేమో అంటూ నవ్వేసింది.

"ప్రత్యేక పాట ముందుగా ప్రేక్షకులను ఆకర్షించి థియేటర్లకు రప్పిస్తుందని నేను భావిస్తాను. కొన్ని సార్లు సినిమా బాగా హిట్ కొట్టలేకపోయినా పాట ప్రభావం బాగా వుంటుంది. తెలుగు నెమ్మది నెమ్మదిగా నేర్చుకుంటున్నా" అంటున్నదీ పైసా వసూల్ బొమ్మ కైరాదత్.





కండోమ్‌లకన్నా గుట్కాలే ప్రమాదకరం... వాటి ప్రకటనల మీద దృష్టిపెట్టటం అవసరం.

-పహ్లాజ్ నిహలాని

సెన్సార్ బోర్డ్ మాజీ ఛైర్మన్



North Korea and South Korea





అనిల్

Before World War II, there was only one Korea, but now North Korea and South Korea are two different countries.



King Sejong

When King Sejong ruled Korea, there was no writing for the Korean language! The king wanted his people to read and write, so he created the Korean alphabet, called hangeul.

만녕하십니까

hangeul



Taekwondo is a Korean martial art that teaches self-control and respect for other people.


taekwondo



Tower of the Juche Idea

The Temple of Buddha Land in South Korea shows people what Buddhist paradise might be like.

The Tower of the Juche Idea in North Korea shows workers, farmers and thinkers working together for their country.



Temple of Buddha Land



gang-gang-su-wollae

During Chuseok, Koreans give thanks for the harvest. They wear their beautiful hanbok and the women dance the gang-gang-su-wollae!



hanbok



Chuseok



talchum

At night, there is a talcum performance with singing and dancing. Sometimes even the audience starts dancing!



Outside many palaces in Korea, you can find haetae statues. People say that the haetae can eat fire! They stand at the palace gates to protect the palace from fire.




haetae

Gyeongbokgung palace

Isn't Gyeongbokgung palace beautiful? It was the home of Korean emperors for 500 years.


Daeborum

During Daeborum, Koreans climb mountains to watch the moon rise. They believe that the first person to see the moon will have good luck in the new year.





On Mount Maisan, you can find many stone pagodas. A monk built them by putting stones on top of one another for ten years! Some of the pagodas are 10 metres tall.



stone pagodas



Kimchi is made of hot, sour pickled vegetable. Koreans eat it with every meal.

kimchi






ginseng

The ginseng herb grows in the shape of a man!

జై భారత్



ప్రద్యుమన్ సందేహముగా చూశాడు. "నేను బయటకు వెళ్ళాలంటే ఆఫీసర్ పర్మిషన్ తీసుకోవాలి. అందుకే ఆలోచిస్తున్నాను" అన్నాడు ప్రద్యుమన్.

"ఆ విషయం నాకు విడిచిపెట్టు, నేను ఆఫీసర్‌తో మాట్లాడతాను" అన్నాడు సింగ్.

"వద్దు, నేనే వెళ్ళి మాట్లాడతాను. ఇప్పుడే వస్తాను..." అంటూ తిన్నగా అడ్మినిస్ట్రేషన్ ఆఫీసుకు వెళ్ళాడు. ఆఫీసర్‌ను కలుసుకుని విషయం చెప్పాడు.

"మీకు పర్మిషన్ ఇచ్చే అధికారం నాకు లేదు. నాపై ఆఫీసర్‌కు మాత్రమే ఉంది. మీరు ఒక అప్లికేషన్ రాసి ఇవ్వండి. అది తీసుకువెళ్ళి ఆఫీసర్‌కు చూపిస్తాను. ఆయన పర్మిషన్ ఇస్తే మీరు వెళ్ళండి" అని అన్నాడు ఆఫీసర్.

ప్రద్యుమన్ వెంటనే అప్లికేషన్ రాసిచ్చాడు. తను రేపు సురిజిత్ సింగ్ ఇంట్లో ఫంక్షన్‌కు వెళ్ళాలని అనుకుంటున్నానని దానికి అనుమతి కావాలని రాశాడు. అప్లికేషన్ ఇచ్చినతరువాత అడ్మినిస్ట్రేషన్ ఆఫీసునుంచి బయటపడ్డాడు.

అక్కడక్కడ ఉన్న బిల్డింగ్‌లోంచి ఏవో శబ్దాలు గందరగోళంగా వినిపిస్తున్నాయి. అవన్నీ వైర్‌లెస్ ట్రాన్స్‌మీటర్స్ పంపిస్తున్న మెసేజ్‌లు. వాటిని వింటూ తన గదికి చేరుకున్నాడు ప్రద్యుమన్.

గంట తరువాత ఒక మిలిట్రీ జవాను వచ్చి ఒక కాగితం ప్రద్యుమన్‌కు ఇచ్చి వెళ్ళిపోయాడు.


ప్రద్యుమన్ రాసిన అప్లికేషన్‌కు అది జవాబు. ప్రస్తుత పరిస్థితిలో పర్మిషన్ ఇవ్వటం కుదరదని రాశాడు ఆ అధికారి. ఆ కాగితం తీసుకుని తిన్నగా సింగ్‌దగ్గరికి వెళ్ళాడు ప్రద్యుమన్.

"నీతో బయటకు రావటానికి పర్మిషన్ రాలేదు సింగ్ బాయ్. ఇదిగో అధికారి పంపించిన కాగితం" అన్నాడు ప్రద్యుమన్.

తలుపు పక్కన నిలబడివున్న గౌతమ్ రెడీగా ఉన్నాడు. తలుపు తోసుకుని మెల్లగా లోపలికి వచ్చాడు పింగ్‌పాంగ్.

తలుపు తాళం తీసివుండటం చూసి తన ఇంట్లోకి ఎవరో దొంగతనంగా ప్రవేశించారని అతనికి అర్థమైంది. ఎవడో మామూలు దొంగైవుంటాడని అనుకున్నాడు. అందుకే క్యాజువల్‌గా లోపలికొచ్చాడు.

"పింగ్ పాంగ్ లోపలికి రాగానే వెంటనే రియాక్ట్ అయ్యాడు గౌతమ్. చప్పున పిస్టోల్ అతని వీపుకు



జరిగిన కథ (6)

బీజింగ్ ఎయిర్‌పోర్ట్‌లో దిగిన ప్రద్యుమన్ తనని పికప్ చేసుకునే మనిషికోసం ఎదురు చూస్తుంటాడు. ఈలోగా అక్కడ వున్న సెక్యూరిటీ గార్డ్స్ డ్రగ్స్ స్మగ్లింగ్ ఆరోపణతో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకోవటం చూస్తాడు.

చైనాలో డ్రగ్స్ స్మగ్లింగ్‌ని తీవ్రమైన నేరంగా పరిగణిస్తారు. విచారణలో ఆ నేరం రుజువైతే ఉరిశిక్షని వెంటనే అమలుచేస్తారు.

తన దేశంలోని ఓ మంత్రికి మాఫియాతో మాత్రమేకాకుండా ప్రపంచంలో నెంబర్ ఒన్ ఆర్గనైజ్డ్ క్రైమ్ సిండికేట్ ట్రయడ్‌తో సత్సంబంధాలున్నాయనిరుజువుచేసే కాగితాలను సంపాదిస్తాడు చైనా మిలట్రీ అధికారి మావ్. చైనా ఏజెంట్ పింగ్‌పాంగ్‌ని ఎవరో హత్యచేశారని గౌతమ్‌కి సుజికి తెలియజేస్తుంది 'పారు'.

కానీ ఆ ఏజెంట్‌ని గౌతమ్ హత్యచేశాడని అక్కడున్నవారిలో ఎవరికీ తెలీదు.

ట్యూటర్‌గా ఇండియా నుండి సెలక్టయిన ప్రద్యుమన్‌ని మిలట్రీ అధికారులకు పరిచయం చేస్తాడు మావ్. ప్రద్యుమన్‌ని తన ఇంటికి రమ్మని ఆహ్వానిస్తాడు క్యాంటిన్ ఓనర్ సింగ్.

ఇక ఆ తర్వాత జరగబోయేది చదవండి.

గురిపెట్టి మర్యాదగా చేతులు ఎత్తి లోపలికి పద.." అన్నాడు. పింగ్‌పాంగ్ చేతులు ఎత్తుతూనే వెనక్కి తిరిగి చూశాడు. గౌతమ్‌ను చూడగానే నవ్వాడు.

"గౌతమ్ నువ్వా. నువ్వు నా దగ్గరికి ఎప్పుడో ఒకప్పుడు వస్తావని నాకు తెలుసు. కాని ఇంత తొందరగా వస్తావని నాకు తెలియదు. తెలిసివుంటే తగిన జాగ్రత్తలో ఉండేవాడిని" అన్నాడు పింగ్ పాంగ్.

"మాటలు తరువాత ముందు నేను చెప్పినట్టు చెయ్యి. మెల్లగా బెడ్‌రూమ్‌లోకి పద. పిచ్చివేషాలు వేస్తే కాల్చిపారేస్తాను. పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో గురితప్పదని నీకు తెలుసు" అన్నాడు గౌతమ్.

పింగ్‌పాంగ్ భుజాలు ఎగరేసి బెడ్‌రూమ్‌లోకి నడిచాడు. మెల్లగా మంచంమీద కూర్చున్నాడు. అతనికి ఎదురుగా తుపాకీతో గౌతమ్ నిల్చున్నాడు.

"మర్యాదగా నేను అడిగే ప్రశ్నలకు జవాబు చెప్పు. లేకపోతే కాల్చటానికి వెనుకాడను"

"ఇలాంటి బెదిరింపులకు నేను భయపడను గౌతమ్. మీ ఇండియన్స్‌కు ఆరంభ శూరత్వం ఎక్కువ. ఏ పనీ సొంతగా చెయ్యలేరు. ప్రతి చిన్న పనికి అధికారులనుంచి అనుమతి కావాలి. అదెలాగూ ఇప్పుడు నీకు లేదు. అందుకే నువ్వు నన్ను ఏం చెయ్యలేవు" అన్నాడు పింగ్ పాంగ్.

గౌతమ్ మొహం కోపంతో ఎర్రబడింది. మరుక్షణం అతని తుపాకీ ఢాం అంటూ పేలింది. గుండు తిన్నగా వెళ్ళి పింగ్‌పాంగ్ కుడికాలులో దూరింది. బాధతో గట్టిగా అరిచాడు పింగ్ పాంగ్.

వెంటనే గౌతమ్ పిడికిలి బిగించి అతని మొహం మీద కొట్టాడు. ముక్కు పగిలింది. పెదవులు చిట్లాయి. నోట్లోంచి సన్నగా రక్తం కారసాగింది.

"ఇప్పుడే నేను చేసిన పనికి ఎవరి పర్మిషన్ తీసుకోలేదు. మంచి పనులు చెయ్యటానికి అధికారుల పర్మిషన్ అవసరం అవుతుంది. కాని నీలాంటి ఏజంట్లను కాల్చటానికి నాకు ఎవరి పర్మిషన్ అవసరం లేదు. శత్రువులను చంపటానికి నాకు భారతప్రభుత్వం ఎప్పుడో లైసెన్స్ ఇచ్చింది.

సరే, ఆ విషయం పక్కనపెట్టు. నేను అడిగే ప్రశ్నలకు మర్యాదగా జవాబు చెప్పు. లేకపోతే ఏం జరుగుతుందో తెలుసనుకుంటాను. ఇప్పుడే కదా శాంపిల్ చూపించాను" అన్నాడు గౌతమ్.

పింగ్‌పాంగ్ భయంగా చూశాడు.

"బ్లాక్ కోబ్రా తయారుచెయ్యటంలో మీ దేశం ఉద్దేశం ఏమిటి"

"ఆ విమానంతో మీ సరిహద్దులమీద దాడిచెయ్యాలని మా ప్రభుత్వం నిర్ణయించుకుంది. ఈ నిర్ణయం వెనుక మావ్ పలుకుబడి ఉంది"

"అది ఎప్పుడు జరుగుతుంది"

"ఖచ్చితంగా ఇంకా తెలియదు... ప్రస్తుతం విమానం ఇంకా ట్రయల్ రన్‌లో ఉంది. అది విజయవంతమైనతరువాత అప్పుడే తేది నిర్ణయిస్తారు.

"ఆ విమానం బ్లూప్రింట్స్ ఎక్కడ ఉంటాయి"

"ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో ఉంటాయి. చీఫ్ ఇంజినీర్ తన ఛాంబర్‌లో ఉన్న సేఫ్‌లో వాటిని జాగ్రత్తగా దాచిపెట్టి తాళం వేస్తాడు. ఆ తాళంచెవి అతని దగ్గర మాత్రమే ఉంటుంది. అతని పర్మిషన్ లేకుండా ఎవరూ ఆ సేఫ్‌ను తెరవకూడదు. ఒకవేళ తెరవాలనుకుంటే ఇంజినీర్ సమక్షంలో తెరవాలి"

"చీఫ్ ఇంజినీర్ ఛాంబర్స్‌లోకి వెళ్ళే అవకాశం ఎవరికి ఉంది"

"ఆ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసే డ్రాఫ్ట్స్‌మెన్‌కు ఉంది" అన్నాడు.

"అతని పేరేమిటి"

"సుకా" అన్నాడు పింగ్‌పాంగ్.

"ఈ వివరాలు చాలు. ఇంకో చిన్న ప్రశ్న. నా గురించి, నా అసలు ఐడింటి విషయం నీ పై అధికారికి కాని చెప్పావా" అడిగాడు గౌతమ్.

చిత్తే వెంకటేష్



బ్రేకుల్లేని బండి

'అఖిల్' సినిమాతో తెలుగు తెరపై అరంగేట్రం చేసిన భారీ సోయగాల సాయేషా సైగల్‌కు ఎందు కనో ఇక్కడ అవకాశాల్లేకపోయాయి.

బాలీవుడ్ ప్రయత్నమూ అంతగా ఫలించలేదు. దీంతో తమిళ నాటకాలు పెట్టేసింది. ఈ సొగసరి భారీ సిరులు అక్కడివారికి బాగా నచ్చాయేమో వరుస అవకాశాలు వస్తున్నాయి.

జయంరవితో కలిసి ఓ సినిమా చేసిందో లేదో 'జుంగా' చిత్రంలో విజయ్‌సేతుపతితో అవకాశం వరించింది.ఇంతలోనే ఆర్యతో కలిసి నటించగల క్రేజీ ఆఫర్ కొట్టేసిందని వినికిడి.మొత్తంమీద కెరీర్ బండి బ్రేకుల్లేకుండా పరుగు లంకించుకున్నది.

పింగ్‌పాంగ్ చావు బుల్లెట్‌వల్ల కల్గిందని ఉంది. పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో నుదుటి మధ్య కాల్చటం వల్ల అతని ప్రాణం వెంటనే పోయిందని రిపోర్ట్‌లో ఉంది. అంతేకాకుండా ఒక బుల్లెట్ కాలులో కూడా దిగిందని ఉంది. అంటే దాని అర్థం హంతకుడు ముందు పింగ్‌పాంగ్ కాలిమీద కాల్చి తరువాత నుదుటి మధ్యలో కాల్చాడు.

పింగ్‌పాంగ్‌లాంటి ఏజంటును చంపవలసిన అవసరం ఎవరికి వుంది. ఇది శత్రువుల ఏజంట్ల పని కాదుకదా. బహుశా ముందు పింగ్‌పాంగ్‌ను బెదిరించి అతనిదగ్గర నుంచి రహస్యాలు తెలుసుకుని ఉండాలి. పని అయిపోయినతరువాత అతన్ని దారుణంగా కాల్చి చంపేశారు.

రహస్యాలు తెలుసుకున్నతరువాత చంపవలసిన అవసరం లేదు. కాని చంపారంటే శత్రువులు ఎవరో పింగ్‌పాంగ్‌కు తెలిసివుంటుంది. అతను బతికివుంటే తమకు ఎప్పటికైనా ప్రమాదమే అని భావించి అతన్ని చంపివుంటారు.ఇంతకు ఆ శత్రువు దేనికోసం పింగ్‌పాంగ్‌ను బంధించాడు. కొంపదీసి బ్లాక్‌కోబ్రాగురించి తెలుసుకోవటానికి కాదుకదా.

ఈ ఆలోచన రాగానే మావ్ నిటారు అయ్యాడు. అతనికి ఎందుకో ఈ హత్య బ్లాక్ కోబ్రాకోసం జరిగిందని తోస్తుంది. తోచటంకాదు,ఖచ్చితంగా నమ్ముతున్నాడు. టేబుల్‌మీద టెలిఫోన్ రిసీవర్ అందుకుని ఒక నెంబర్‌కు డయల్ చేశాడు. అవలనుంచి రెస్పాన్స్ రాగానే అన్నాడు-

"ఈ రోజు నుంచి విదేశీ వ్యక్తులమీద నిఘా పెట్టండి. ఫీల్డ్‌లో ఉన్న ఏజెంట్‌లు సరిపోకపోతే ఇంకా తీసుకోండి.

గత సంవత్సరం నుంచి మనదేశంలో ఉంటున్న విదేశీయుల గురించి పూర్తిగా ఆరా తియ్యండి. వాళ్ళ సెల్ ఫోన్ కాల్ రికార్డ్స్‌ను చెక్ చేయండి. వాళ్ళకు ఎవరెవరు కాల్ చేశారో వాళ్ళ గురించి పూర్తి వివరాలు సేకరించండి.

ఎవరిమీద అయినా అనుమానం కలిగితే వెంటనే అతన్ని అదుపులోకి తీసుకోండి. తరువాత ఇంటరాగేషన్ చెయ్యండి. ప్రతిరోజూ నాకు రిపోర్ట్ ఇవ్వటం మాత్రం మరచిపోకండి" అన్నాడు మావ్.

"ఎస్ కామ్రెడ్ ఈ క్షణంనుంచి మీరు చెప్పిన పనిలో ఉంటాం" అన్నాడు అధికారి.

సాయంత్రం అయిదుగంటలు కావస్తోంది. చైనా మిలిట్రీ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్‌లోంచి అప్పుడే ఉద్యోగులు ఒక్కొక్కరే బైటకు వస్తున్నారు. అందరూ మెయిన్ గేటుదగ్గర వరుసగా నిలబడ్డారు.

అక్కడ ఉన్న సెక్యూరిటీ ప్రతి ఉద్యోగిని నిశితంగా చెక్‌చేసి తరువాత బయటకు పంపిస్తున్నారు. ఆ లైన్‌లో సుకా కూడా నిలబడివున్నాడు. అతని గుండెలు రాకెట్‌వేగంతో కొట్టుకుంటున్నాయి. శరీరం సన్నగా వణుకుతోంది. అతికష్టంమీద తననితాను సమాధాన పరుచుకుని ధైర్యంగా నిలబడ్డాడు.

ఐదునిమిషాలతర్వాత సుకా వంతు వచ్చింది. ఇద్దరు సెక్యూరిటీ గార్డ్స్ అతన్ని నిశితంగా చెక్‌చేశారు. అయినా వాళ్ళకేం దొరకలేదు. దాంతో అతన్ని బైటకెళ్ళమని గేటు తెరిచి పట్టుకున్నారు.

బయటకు వచ్చిన సుకా తేలిగ్గా నిట్టూర్చాడు. అయినా అతని శరీరంలో ఉద్వేగంమాత్రం తగ్గలేదు. ఎందుకైనా మంచిదని ఒకసారి చుట్టూ చూశాడు. ఎవరూ అతన్ని ప్రత్యేకంగా గమనించటం లేదు. ఎవరి గొడవలో వాళ్ళు ఉన్నారు.

సుకా మెల్లగా నడుచుకుంటూ రోడ్డుకు ఎదురుగా ఉన్న టెలిఫోన్ బూత్‌లోకి నడిచాడు. జేబులోంచి చిన్న కాగితం తీసి చూశాడు. అందులో ఒక ఫోన్ నెంబర్ రాసివుంది. ఆ నెంబర్‌కు డయల్ చేశాడు. అవతలనుంచి రెస్పాన్స్ రాగానే- "ఒకటి ప్లస్ ఒకటి మూడు" అని కోడ్ వర్డ్ చెప్పాడు.

"చెప్పండి సుకా, ఏం జరిగింది, కాయా పండా" అవతలనుంచి గౌతమ్‌గొంతు ఆత్రంగాపలికింది.

"దేవుడి దయవలన అంతా సవ్యంగా జరిగింది" అన్నాడు సుకా.

"ఎవరికీ అనుమానం రాలేదు కదా"

"లేదు. అయినా అంతవరకు రానిస్తానా. అందరిని చెక్‌చేసినట్టు నన్నుకూడా చెక్‌చేశారు. అయినా వాళ్ళకు ఏం దొరకలేదు. దాంతో నన్ను బయటకు పంపించేశారు"



200 మంది ఉగ్రవాదులను చంపితే మరో 200 మంది ఉగ్రవాదులు పాకిస్తాన్ పంపిస్తున్నది... ఏం చేయాలి.

-మహబూబా ముఫ్తీ, జె & కె సి.ఎమ్.

"లేదు, నిన్ననే నీ గురించి పూర్తి వివరాలు సేకరించి ఒక ఫైలు తయారుచేశాను. దాన్ని త్వరలోనే మావ్‌కు అందించాలని భావించాను"

"నీ కోరిక ఈ జన్మలో నెరవేరదు" అని తుపాకీ అతని నుదుటికి గురిపెట్టి కాల్చాడు. గుండు తిన్నగా వెళ్ళి పింగ్‌పాంగ్ నుదుటి మధ్యలో దిగబడింది. నిర్జీవంగా నేలమీద వాలిపోయాడు పింగ్‌పాంగ్. అతని ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.

అతని శవాన్ని అలాగే వదిలిపెట్టి తిరిగి బీరువా దగ్గరికి వెళ్ళాడు. అయిదునిమిషాలపాటు బీరువాను కింద మీద పూర్తిగా వెతికాడు. బ్లాక్ కోబ్రాకు సంబంధించి చిన్న డాక్యుమెంట్ కూడా దొరకలేదు.

బీరువాను యథాప్రకారం మూసి పింగ్‌పాంగ్ శవందగ్గరికి వచ్చాడు. ఏదో తట్టినట్టు ఇల్లంతా వెతికాడు. కిచెన్‌లో అతనికి ఒక పెద్ద గోనెసంచి కనిపించింది. అందులో పింగ్‌పాంగ్ శవాన్ని పెట్టి గట్టిగా తాడుతో మూతి బిగించాడు.ఆ మూటను అమాంతం తన భుజంమీద వేసుకుని ఇంట్లోనుంచి బయట పడ్డాడు. రెండుగంటలతరువాత ఆ శవాన్ని ఒక చెరువులో పడేశాడు. ఇది జరిగింది.

"కామ్రెడ్ పింగ్‌పాంగ్ పోస్ట్‌మార్టం రిపోర్ట్ వచ్చింది" అన్నాడు మావ్ అసిస్టెంట్.

"ఎప్పుడు వచ్చింది" అడిగాడు మావ్.

"ఇప్పుడే హాస్పటల్ నుంచి ఒక మనిషి వచ్చి ఇచ్చాడు" అంటూ ఒక కవరును జాగ్రత్తగా మావ్‌కు ఇచ్చాడు అసిస్టెంట్.

మావ్ ఆత్రంగా కవరు తెరిచి చూశాడు.

"ఎక్సలెంట్ నాకు చాలా సంతోషంగా ఉంది. ఈసారి మీకు పేమెంట్ ఎక్కువ ఇస్తాను"

"ఇంతకీ ఈ కాగితాన్ని ఎక్కడికి వచ్చి ఇమ్మంటారు" అడిగాడు సుకా.

"రేపు సాయంత్రం సరిగ్గా ఆరుగంటలకు మనం ఇంతకుముందు కలుసుకున్న డ్రాగన్ రెస్టారెంటుకు రా... అక్కడ టేబుల్ నెంబర్ తొమ్మిదిలో మీకోసం ఎదురుచూస్తూవుంటాను.

ఇంతకుముందు మీకు చెప్పాను. అయినా ముందు జాగ్రత్తకోసం ఇంకోసారి చెబుతున్నాను.ఎవరికీ అనుమానం కలగకుండా రండి. ఒకవేళ మీకు ఎవరిమీదనైనా అనుమానం కల్గితే రాకండి. కొంచెంసేపు అలా తిరిగి ఇంటికి చేరుకోండి. తెలిసిందా"

"తెలిసింది" అన్నాడు సుకా.

రిసీవర్ క్రెడిల్ చేసి బూత్‌లోనించి బయటకు వచ్చాడు సుకా. అప్పుడే పిర్రలమధ్య సన్నగా నొప్పి మొదలైంది. ఆ నొప్పి ఎందుకు వస్తుందో అతనికి మాత్రమే తెలుసు. అందుకే కొంచెం కూడా కంగారు పడలేదు. మెల్లగా ఆటోలో ఇంటికి చేరుకున్నాడు.

ఆటోఫేర్ చెల్లించి వేగంగా ఇంట్లోకి వెళ్ళాడు. తలుపులు లోపలనుంచి గడియపెట్టి బాత్రూమ్‌లోకి వెళ్ళాడు. కుడిచెయ్యి రెక్టమ్‌లోకి నెట్టి ముందు ఒక సబ్బు, తరువాత ఒక ప్లాస్టిక్ కవరును బయటకు తీశాడు. చేతులు శుభ్రంగా కడుక్కుని ఆ ప్లాస్టిక్ కవరు లోంచి ఒక కాగితం తీశాడు.

ఆ కాగితంలో ఏదో ప్రింటెడ్ సమాచారం ఉంది. కాని, అది ఒరిజినల్ కాపీకాదు, జిరాక్స్ కాపీ. ఒరిజినల్ కాపీ తీసుకువస్తే అధికారులకు తప్పకుండా అనుమానం వస్తుంది. అందుకే ముందు సెల్‌లో ఆ కాగితాన్ని ఫోటో తీసి తరువాత జిరాక్స్ సెంటర్‌లో కాపీ తీశాడు. ఈ పని చెయ్యటానికి సుకా చాలా రిస్క్ తీసుకోవలసివచ్చింది.

దానికి కారణం గౌతమ్ ఆఫర్ చేసిన లక్షరూపాయలు. ప్రస్తుతం సుకాకు డబ్బు చాలా అవసరం. అతని భార్య చాలారోజులనుంచి రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతోంది. ఆపరేషన్ చేస్తేకాని ఆమెకు వ్యాధి నయంకాదని డాక్టర్స్ చెప్పారు.

ఆపరేషన్‌కు దాదాపు మూడు లక్షలు ఖర్చవుతుంది. సుకాదగ్గర కొంచెం మాత్రమే ఉంది. తెలిసినవాళ్ళదగ్గర, స్నేహితులదగ్గర అందినంత వరకు అప్పు చేశాడు. వాళ్ళంతా ఇచ్చింది కలిపితే ఇంకో లక్ష అయింది. అయినా ఒక లక్ష ఇంకా కావలసి ఉంది. ఏంచెయ్యాలో సుకాకు తోచలేదు.

ఆపరేషన్ చెయ్యకపోతే అతని భార్య బతకదు. చచ్చిపోతుంది.ఈ ప్రపంచంలో ఒంటరివాడైపోతాడు. దాదాపు ఇరవై సంవత్సరాలు అతని కష్టసుఖాలలో పాలుపంచుకుంది ఆమె. అలాంటి అనుకూలవతిని పోగొట్టుకోవటం అతనికెంతమాత్రం ఇష్టంలేదు.

అలా అని లక్షరూపాయలు ఎక్కడినుంచి తేవాలో అతనికి అర్థంకాలేదు. తన అశక్తతను తలుచుకుని అతనికి ఏడుపు వచ్చింది. ఏం చెయ్యాలిరా భగ



వంతుడా అనుకుంటూ ఒకరోజు డ్రాగన్ రెస్టారెంట్‌లో కూర్చుని టీ తాగుతున్నాడు సుకా.

ఒక్కరోజు మాత్రమే అతనికి గడువు ఉంది. ఈలోగా లక్షరూపాయలు సంపాదించి డాక్టర్‌కు ఇవ్వాలి. సమయానికి ఆ డబ్బు తీసుకురాకపోతే ఆపరేషన్ చెయ్యనని ఖచ్చితంగా చెప్పేశాడు డాక్టర్. బాధతో తల్లడిల్లిపోయాడు సుకా.

భార్యను కాపాడుకోలేని తన అసమర్థతను నిందించుకున్నాడు. చెయ్యవలసిన ప్రయత్నాలన్నీ చేశాడు. కాని దేవుడు అనుకూలించలేదు.

తన భార్యను కాపాడుకోవటం తనవల్లకాదని అతనికి అర్థమైపోయింది. మానసికంగా, శారీరకంగా అన్నిటికి సిద్ధమైపోయాడు సుకా. అతను ఈ రకమైన మానసిక ఒత్తిడితో సతమతమవుతుంటే అప్పుడే ఒక వ్యక్తి వచ్చి అతని ఎదురుగా కూర్చున్నాడు.

పొడుగ్గా బలంగా ఉన్నాడు. ఖరీదైన బట్టలు వేసుకున్నాడు. అంతకంటే ఆశ్చర్యం కలిగించింది. అతను ఒక భారతీయుడు. డ్రాగన్‌లాంటి చైనీస్ రెస్టారెంటులో ఒక భారతీయుడు కనిపించటం ఆశ్చర్యం కలిగించింది సుకాకు. అతను సుకాను చూసి పరిచయ పూర్వకంగా నవ్వాడు.

సుకా కూడా జవాబుగా నవ్వలేకపోయాడు.

"నా పేరు గౌతమ్" తనని

భాష భయం లేదు

'పెళ్ళిచూపులు' పిల్ల రీతూవర్మ తనకు తమిళం బాగా వచ్చేస్తున్నదంటూ ఆనందంగా పదే పదే చెప్పుకుంటున్నది. ప్రస్తుతం తమిళంలో రీతూవర్మ ఓ సినిమా చేస్తోంది.

"భాష నాకు క్లిష్టంగా లేదు. బహుశా తెలుగు రావడంవల్లనేమో. అదీకాకుండా డైలాగ్స్‌ను నాకు ముందుగానే ఇచ్చేశారు. కాబట్టి పదాల అర్థం త్వరితంగా తెలుస్తున్నది. ఇది నా రెండో తమిళ సినిమా. అన్నిరకాల సినిమాలూ చేయాలన్నది నా కోరిక. ఒకే రకం పాత్రలో నన్ను చూసి ప్రేక్షకులకు బోర్ కొట్టకూడదు కదా" అంటోంది.

తాను పరిచయం చేసుకుంటూ అన్నాడతను.

"నా పేరు సుకా" అన్నాడు సుకా.

"మీరు మిలిట్రీ డిపార్ట్‌మెంట్‌లో డ్రాఫ్ట్స్‌మెన్‌గా పనిచేస్తున్నారు కదూ" అన్నాడు గౌతమ్.

"అవును ఈ విషయం మీకెలా తెలుసు" ఆశ్చర్యంగా చూశాడు సుకా.

"ఇంతకంటే చాలా విషయాలు తెలుసు. ప్రస్తుతం మీరు డబ్బుకోసం చాలా ఇబ్బందిపడుతున్నారు. మీ భార్యకు రొమ్ము క్యాన్సర్. ఆపరేషన్ చెయ్యటానికి మూడు లక్షలు ఖర్చు అవుతుందని డాక్టర్స్ చెప్పారు. కాని మీ దగ్గర ఒక లక్షమాత్రమే ఉంది.

మీ స్నేహితులదగ్గర, తెలిసినవాళ్ళదగ్గర అప్పుచేసి ఇంకో లక్ష సంపాదించారు. అయినా ఇంకో లక్ష కావాలి మీకు. కాని అంత డబ్బు ఎలా సంపాదించాలో మీకు అర్థంకావటంలేదు. అందుకే విచారంతో ఇక్కడ కూర్చున్నారు. ఇది చాలు ప్రస్తుతానికి అనుకుంటాను" అన్నాడు గౌతమ్.


"అంతా చూసినట్టు కళ్ళకు కట్టినట్టు చెబుతున్నారు. ఎవరు మీరు. నా గురించి, నా కుటుంబం గురించి వివరాలు తెలుసుకోవలసిన అవసరం ఏమొచ్చింది" అడిగాడు సుకా.


"మీకు సహాయము చెయ్యాలనే ఉద్దేశంతోనే ఇదంతా చెప్పాను. ఆ లక్షరూపాయలు సంపాదించే మార్గం నేను చెప్తాను. మీరు నేను చెప్పినట్టు చేస్తే ఆ లక్షరూపాయలు నేను ఇస్తాను"

"ఏంచెయ్యాలి" క్యాజువల్‌గా అడిగాడు సుకా.

"మీ ఇంటర్నల్ డిపార్ట్‌మెంట్‌కు పొలిట్ బ్యూరో నుంచి ఒక ముఖ్యమయినసమాచారం

నామినేటెడ్ పదవులు,
ఎన్నికల్లో టికెట్ల విషయంలో
ఇకపై మొహమాటాలకు పోను.
-చంద్రబాబునాయుడు
సి.ఎమ్., ఎ.పి.





వచ్చింది. ఆ సమాచారం చిన్న పేపర్‌లో ఉంది. అది మీ చీఫ్ ఇంజినీరింగ్ ఛాంబర్స్‌లో ఇంటర్నల్ కరస్పాండెన్స్ ఫైలులో ఉంది. అది తెచ్చి నాకు ఇవ్వాలి. ఒరిజినల్ అవసరం లేదు.

జిరాక్స్ కాఫీ ఇస్తే సరిపోతుంది. ఈ సహాయం చేసినందుకుగాను మీకు లక్షరూపాయలు ఇస్తాను. కరెంట్ షాక్ తగిలినట్టు అదిరిపడ్డాడు సుకా. అదే సమయంలో ఆలోచనలో కూడా పడ్డాడు.

ఆ లక్షరూపాయలకోసం డిపార్ట్‌మెంట్‌ను అడిగాడు. నెల నెల తన జీతంలో కట్ చేసుకోమని చెప్పాడు. అయినా ప్రభుత్వం అతని మానసిక వేదన కాని, బాధగాని పట్టించుకోలేదు.

అడ్వాన్స్ ఇవ్వటం వీలుకాదని ఖచ్చితంగాచెప్పేసింది.దాంతో హతాశుడయ్యాడు సుకా. ఉన్న ఒక ఆశ పోవటంతో అతను దాదాపు పిచ్చివాడయిపోయాడు. డిపార్ట్‌మెంట్‌మీద, తన ఉద్యోగంమీద గొంతుదాకా కోపం వచ్చింది. ఈ డిపార్ట్‌మెంట్‌కు ఎంతో సేవ చేశాడు. నీతీ నిజాయితీగా ఉన్నాడు.

లంచాలు తీసుకునే అవకాశం ఉన్నా ఒక్క రూపాయి కూడా లంచం తీసుకోలేదు. వచ్చిన జీతంతో తను, తన భార్య తృప్తిగా బ్రతికారు. ఇప్పుడు ఆమెకు అనుకోకుండా క్యాన్సర్ సోకింది. తన భార్య ట్రీట్‌మెంట్‌కోసం లక్ష రూపాయలు అడిగితే ఏమాత్రం జాలి చూపలేదు ప్రభుత్వం. ఆ డబ్బు ఇవ్వటానికి నిరాకరించింది.

ఇంతకాలం తన నీతీ-నిజాయితీని, వృత్తిపట్ల అంకితభావాన్ని ప్రభుత్వం కొంచెంకూడా గుర్తించలేదు. అలాంటి మనసులేని ప్రభుత్వానికి తను మాత్రం ఎందుకు విధేయుడైవుండాలి.

చైనాలో దేశద్రోహం పెద్ద నేరం. ఫలాన మనిషి ఆ నేరంచేశాడని రుజువైతే వెంటనే మరణశిక్ష విధిస్తారు. దానికి కోర్ట్‌లు అపీల్స్ అంటూ ఉండవు. అయినా సుకా భయపడలేదు. గౌతమ్ చెప్పిన పని చెయ్యటానికి ఒప్పుకున్నాడు.

గౌతమ్ తన ఫోన్ నెంబర్ ఒక కాగితంమీద రాసి ఇచ్చాడు. ఆ రోజురాత్రి ఎంత ప్రయత్నించిన సుకాకు నిద్ర రాలేదు. ఒకవైపు గౌతమ్ ఆఫర్ ఇంకోవైపు తను చెయ్యబోతున్న దేశద్రోహము అతనిని అతలాకుతలం చేసింది. పక్కనే అతని భార్య ప్రశాంతంగా నిద్రపోతుంది. ఆమె భవిష్యత్తు ఇప్పుడు అతని చేతిలో ఉంది. ఆమె లేకపోతే ఖచ్చితంగా అతను ఒంటరిగా బతకలేడు.

ఒకవేళ బతికినా ప్రాణంలేని శవంలా ఉంటాడు. అంత హీనంగా బాధలుపడటంకంటే గౌతమ్‌చెప్పింది చెయ్యటమే మంచిదన్న నిర్ణయానికొచ్చాడు సుకా.

మరుసటి రోజు మామూలుగా ఆఫీసుకెళ్ళాడు. చెప్పటం తేలికకాని చెయ్యటం ఎంత కష్టమో అనుభవపూర్వకంగా తెలిసింది సుకాకు.

చీఫ్ ఇంజినీర్ ఛాంబర్స్ ఎప్పుడూ అధికారులతో కిటకిటలాడిపోతుంది. ప్రతిక్షణం ఎవరో ఒకరు లోపలికి వస్తుంటారు, వెళుతుంటారు. లోపలికి వెళ్ళి ఎవరూ చూడకుండా ఆ చిన్న కాగితం తీసుకురావటం అంత తేలిక కాదు. దాదాపు నాల్గుగంటలు ఓపికగా కాచుకున్నతరువాత సుకాకు మంచి అవకాశం వచ్చింది.

ఆ సమయంలో ఛాంబర్స్‌లో ఎవరూ లేరు. ఏదో ముఖ్యమైన కాల్ వస్తే చీఫ్ ఇంజినీర్ హడావిడిగా బయటకెళ్ళాడు. చీఫ్ ఇంజినీర్ లేకపోతే ఆయన ఛాంబర్స్‌కు వెళ్ళే అవకాశం కాని, అవసరం కాని ఎవరికీ లేదు. **ఇంకా ఉంది**

> **పాఠశాలలో డ్రిల్, డ్రాయింగ్‌లకు టీచర్స్‌వున్నట్టే శాస్త్రీయ నృత్య ఉపాధ్యాయులు వుండాలి.**
>
> -రాజా రాధారెడ్డి
> కూచిపూడి నాట్యాచార్యులు



పంచశుద్ధులు

ఏదైనా ఓ పని విజయవంతం కావాలంటే పంచ (5) శుద్ధులు (పరిశుభ్రంగా ఉంచుకోవలసినవి) అవసరం. మొదటిది మనశ్శుద్ధి.

హృదయపూర్వకంగా చేయాలనే ఆలోచన ఉండాలి. రెండవది కాయశుద్ధి. శరీరంలోని అన్ని అవయవాల సహకారంతోనే ఆ పనిని చేయాలనే భావన ఉండాలి.

మూడవది కర్మశుద్ధి. ఆ పనికోసం చేయబడే విధానం ధర్మబద్ధమైనదే అయ్యుండాలి. నాల్గవది క్రియా శుద్ధి. మనసూ-అవయవ సహకారం-ధర్మబద్ధమైన పనితీరు అనే మాటతోపాటు దానిని అమలుచేసే తీరు సరైనదై ఉండాలి. ఇలా ఉన్నప్పుడు మనలో అనుకున్న వాక్కు (ఈ పనిచేద్దామనుకున్న మాట లేదా ఆలోచన) సఫలం అయితీరుతుంది. ❐

రాశి కుటుంబం

మనకి మేషం,వృషభం, మిథునం... ఇలా 12 రాశులున్నాయి కదా! ఈ రాశులని ఇళ్ళు అని వ్యవహరిస్తుంటాం మనం.(ఉదా:మూడో ఇంట్లో కుజుడూ, నాలుగో ఇంట్లో రవీ...ఇలా)-ఈ కుటుంబానికి తండ్రి 'రవి'.తల్లి 'చంద్రుడు'.

తల్లిదండ్రులు పిల్లలకి ఆస్తుల్ని పంచినట్లుగా రవి-చంద్రులు తమికిద్దరికీ చెరొక ఇల్లూ (రాశి) ఉంచుకుని మిగిలిన 10 ఇండ్లనీ (రాశులనీ) తండ్రివైపు ఒకటీ, తల్లివైపు ఒకటీ అనే తీరుగా కుజ, బుధ, గురు, శుక్ర, శనులనే ఐదు గ్రహాలకీ ఇచ్చారు.

అంటే ఈ 5 గ్రహాలకీ తండ్రివైపు నుండీ,తల్లివైపునుండీ కలిపి రెండ్రెండు చొప్పున ఇళ్ళు (రాశులు) వచ్చాయన్న మాట. 12టిలో మిగిలిన రెండూ రవి-చంద్రులకే ఉండిపోయాయి. నవగ్రహాల్లో రాహుకేతువులు ఛాయా గ్రహాలు కాబట్టి, వాళ్ళకి ఆస్తిలో వాటా లేదు. ఎంత చక్కని వివరణ! ❐

ఆవూ, ఎద్దూ దాంపత్యం

ఎద్దుని ధర్మంతో పోల్చారు మన ఋషులు. గోవుని భూమితో పోల్చారు ఆ ఋషులే.

ఎద్దు లేకుండా గోవు ఫలించదు (గర్భాన్ని ధరించదు) కాబట్టి ధర్మం లేనిదే భూమినుండి పంటరాదు అని దీని లో భావం. కాబట్టి పంటలు పండాలంటే లోకులు ధర్మాన్ని ఆచరించాల్సిందేననేది ఈ పద్యం అంతరార్థం. భూమి పండదనగానే మరో దేశం నుండి పంటలు కొనుక్కుంటామని అనచ్చు.ఐతే భూమినుండి తేగలిగినదీ తెచ్చేదీ పంట మాత్రమేనా?

భూమి నుండి 'నీరూ' విద్యుత్తూ వస్తాయి. కాబట్టి వాటినికూడా పొందాలంటే తప్పనిసరిగా ధర్మబద్ధంగా ఉండాల్సిందేనన్నమాట. ❐

{అహంకారాన్ని త్యాగంచేసి ఆత్మీయతను ధారణ చేయండి.}



సత్యాన్వేషణ

విష్ణు ప్రార్థన

(వైకుంఠ ఏకాదశి : 29.12.2017)

మేఘశ్యామం పీతకౌశేయవాసం
శ్రీవత్సాంకం కౌస్తుభోద్భాసితాంగమ్।
పుణ్యోపేతం పుండరీకాయతాక్షం
విష్ణుం వందే సర్వలోకైక నాథమ్॥

నీలమేఘశ్యాముడూ,పచ్చని పట్టువస్త్రాన్ని ధరించినవాడూ,శ్రీవత్సాన్ని వక్షఃస్థలంమీద ధరించినవాడూ, కౌస్తుభమణి ప్రకాశంతో ఒప్పే సర్వాంగాలూ కలవాడూ, పుణ్యం నిండినవాడూ,పద్మనేత్రుడూ,సర్వలోకాలకీ ఒకే నాథుడూ అయిన విష్ణువుకి నమస్కరిస్తున్నాను. ❐

ఏ ఊళ్ళో ఉండకూడదు

ధనికః శ్రోత్రియో రాజా నదీ
వైద్య స్తు పంచమః।
పంచ యత్ర న విద్యంతే న
తత్ర దివసే వసేత్॥

అవసరమైతే ఆదుకునే ధనవంతుడూ, మంచీ చెడ్డా చెప్పగల శ్రోత్రీయుడైన బ్రాహ్మణుడూ, స్నాన పానాదులకి లోటు రానీయని పారే నది, కష్టం వస్తే మొరపెట్టుకునే చోటైన రాజూ, అనారోగ్య కాలంలో రక్షించే వైద్యుడూ అనే ఐదుగురూ వుంటే ఆ ఊళ్ళో ఉండాలి. ఏ ఒక్కడు లేకున్నా ఆ ఊళ్ళో ఉండరాదన్నాడు కౌటిల్యుడు తన అర్థశాస్త్రంలో. ❐

దిక్కుపోయిన యుగం

ఏ దినమున వైకుంఠుడు మేదినిపై దాల్చినట్టి మేను విడిచినాడా దినమున నశుభప్రతిపాదకమగు కలియుగంబు ప్రాప్తంబయ్యెన్.

కృష్ణుడు ఈ లోకాన్ని విడిచిన రోజూ కలియుగం ప్రారంభమైన రోజూ ఒకటే. కృష్ణుడు అందరికీ పెద్ద దిక్కు కదా! ఆ దిక్కుపోయిన యుగం కాబట్టే కలియుగాన్ని దిక్కు (ఆశ్రయించడానికి అవకాశమిచ్చే ఉత్తముడు) లేని యుగం అంటారు పెద్దలు. అందుకే కష్టాలొస్తూ ఉంటాయి- తీర్చే నాథుడుండడు కలియుగంలో! ❐

ఎవరు ఎవర్ని మర్చిపోతారు?

కృతార్థః స్వామినం ద్వేష్టి
కృతదార స్తు మాతరమ్।
జాతాపత్యా పతిం ద్వేష్టి
గతరోగ శ్చికిత్సకమ్॥

పని తీరిపోయాక సేవకుడు యజమానిని మర్చిపోతాడు లేదా వానికి వంకలుపెట్టి నిందిస్తాడు.

వివాహమై భార్య తన వద్దకి వచ్చిన వాడు తల్లిని మర్చిపోతాడు లేదా తక్కువచేసి మాట్లాడతాడు.

సంతానం కలిగిన స్త్రీ తన భర్తని చులకన చేస్తుంది లేదా నిందిస్తూ మాట్లాడుతుంది.

రోగం తగ్గినవాడు తనకి నయం చేసిన వైద్యుణ్ణి-మరుస్తాడు లేదా ఇంతకంటే గొప్పవాడు మరోడు ఉన్నాడు వంటి మాటలతో చిన్నబుచ్చి మాట్లాడతాడుట. ఇది ప్రస్తుత కాలానికి చెందిన విధానం.

నేనెవరో తెలుసా!

భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ మార్గానికి భిన్నంగా ఆయుధ పోరాటం, తిరుగుబాటు జరిగాయి. చరిత్ర పుస్తకాలలో రాసిన రాణీలక్ష్మీబాయ్, తాంతియా తోపేలతో తిరుగుబాటు 1857లో మొదలైనట్టుగా వుంటుంది.కాని వాస్తవంలో అంతకన్నా ముందే భారతదేశంలో బ్రిటీష్‌వారికి వ్యతిరేకంగా ఆయుధ పోరాట ఆలోచన చెయ్యటమే కాదు, దానిని అనుసరించి, ఒంటరి పోరాటం చేసిన వీరుడు ఒకడు ఉన్నాడు. దురదృష్టవశాత్తు ఆయన గురించి భారతీయులకు తెలియనంతగా మరుగునపరిచారు మన చరిత్రకారులు.

తిలక్ 'స్వరాజ్యం నా జన్మ హక్కు' అన్నాడు. కాని అంతకన్నా ముందే ఈ విప్లవ వీరుడు స్వరాజ్యం గురించి కలలు కన్నాడు. స్వరాజ్యం గురించిన ప్రకటన చేశాడు.భారతదేశం పరాయి పాలకుల నుండి విముక్తి అయితేగాని సమస్యలకు పరిష్కారం లేదన్నాడు. 'ఎందరు నా వెంట వస్తారో రండి, ఎవరూ రాకున్నా నా పోరాటం మాత్రం ఆగదు' అంటూ తుపాకీ చేతబట్టి ముందుకు వెళ్ళాడు.

భారతదేశం ప్రధానంగా హిందూదేశం అని, కాబట్టి తిరిగి వారు ఈ దేశాన్ని తమ చేతిలోకి తీసుకుని నడిపించినప్పుడే ధర్మం నాలుగు పాదాల నడిచి అందరికీ న్యాయం జరుగుతుందని నమ్మాడు. అందుకోసం ఆయన చేసిన పోరాటం, ఆయన పడిన తపన ఆ తర్వాతి కాలంలో వందేమాతరం నినాదం అందించిన బంకించంద్ర ఛటర్జీ రాసిన 'ఆనందమఠ్' నవలలో ముఖ్య పాత్రకు స్ఫూర్తి.

బంకించంద్ర తన ముఖ్య పాత్రకి ఈయన లక్షణాలనే చూపించాడు. ఆయన పుట్టింది మహారాష్ట్రలోని ఒక సాంప్రదాయ కుటుంబంలో. పాలకులకు ధర్మమార్గంలో నడిచే సలహాలు ఇచ్చే కుటుంబాలు వారివి. కాని ఆయన పుట్టే సమయానికే స్థానిక పాలకులందరూ ఒకరి తర్వాత ఒకరిని నిర్వీర్యం చెయ్యగలిగింది వలసపాలన.

అటువంటి సమయంలో పాలితులకు దిక్కు లేకుండాపోయింది. సామాజికంగా వెనకపడివున్న వర్గాలు మరింత అన్యాయమయ్యాయి. అటువంటి వర్గాలనన్నింటినీ కూడగట్టుకున్నాడు. బిల్లులు, కోలీలు ఒకనాడు రాణాప్రతాప్‌కి సహకరించినట్టే ఈయనకు ఎంతగానో సహకరించాయి.

ఒకనాడు వారి కుటుంబం దుర్గాధిపతులు. కాని అతగాడు పుట్టేసరికే బ్రిటీష్‌వారి వశమైంది.ఆయుధం వదిలి, నాగలిపట్టి వ్యవసాయంచేసే కుటుంబమైంది. అటువంటి ఇంట పుట్టిన ఆయన 15వ ఏట తల్లిని కోల్పోయి, దుఃఖంలో వున్న సమయంలో ఒక ఆధ్యాత్మిక గురువు చేరదీసి, అతని మనసులోని దుఃఖ భారం పోగొట్టి, భరతమాత గురించి ఆలోచించమన్న కొత్త లక్ష్యం అందించాడు. నాటినుండి చేతిలో డప్పు పట్టుకుని మరాఠా ప్రాంతంలో తిరుగుతూ బ్రిటీష్‌వారిని పారద్రోలాల్సిన అవసరంగురించి చెప్పటం మొదలుపెట్టాడు. తాను తుపాకీ ప్రయోగించటం నేర్చుకున్నాడు. విలువిద్యలో నేర్పరి అయ్యాడు.

దేశ పర్యటన మొదలుపెట్టాడు. ఆధ్యాత్మిక నగరాలను కేంద్రంగా చేసుకుని, మఠాలలో నివాసముంటూ ఆయా ప్రాంతాలలోని యువతను ఉత్తేజపరిచాడు.

తనతోపాటు చేరిన వారందరినీ దత్తాత్రేయ శపథం చేయించి బృందంలో సభ్యులుగా తీసుకునేవాడు.

ప్రాణత్యాగానికి సిద్ధమైన విప్లవ వీరులుగా వారిని తయారుచేశారు. ఒకనాడు శివాజీ మహారాజ్ దగ్గర పనిచేసి, మరాఠా సామ్రాజ్యం విచ్ఛిన్నమైన తర్వాత వివిధ వృత్తులలోకి వెళ్ళిపోయినవారందరినీ కూడగట్టి ఒక విప్లవ సంస్థను తయారుచేశాడు.

బహుశా బ్రిటీష్‌వారికి వ్యతిరేకంగా ఏర్పడిన తొలి విప్లవ సంస్థ అదేనేమో!గుర్రంమీద స్వారీచేస్తూ గ్రామ గ్రామానికీ తిరుగుతూ మరో శివాజీ మహారాజుగా ప్రజలతో కొనియాడబడుతున్న ఆ విప్లవ వీరుడు ఒక దశలో పూనా నగరాన్ని తన చేతిలోకి తీసుకోగలిగాడు.

అది తాత్కాలికమే అయినప్పటికీ భారతీయులలో ఒక విశ్వాసం తీసుకురాగలిగాడు.

ఆ వీరుడిని పట్టుకుని అప్పగించినవారికి బహుమతిని నాటి బ్రిటీష్ గవర్నర్ ప్రకటిస్తే, ఆ గవర్నర్‌ని చంపిన భారతీయుడికి తాను బహుమతి ఇస్తానని ప్రకటించిన ధైర్యం ఆయనది. మీరు చంపే ప్రతి తెల్లవాడికీ నా సంస్థ నుండి బహుమతి అందుతుంది అన్న తన మాటను ప్రజలలోకి తీసుకువెళ్ళాడు.

ఒక పత్రిక పెట్టి రెండవ శివాజీ, ప్రధానమంత్రి అని రాసి సంతకంచేస్తూ స్వాతంత్ర్య పోరాట సందేశం విస్తరింపచేశాడు. ఎందుకు బ్రిటీష్‌వారిని పారద్రోలాలో వివరిస్తూ ఆ పత్రికలో రాసేవాడు.

పూనాలో అతని ఆధ్వర్యంలో జరిగిన హింసాకాండ తర్వాత ఆ విప్లవవీరుడిని పట్టుకునేందుకు ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించారు.

బ్రిటీష్ పోలీసులు జరిపిన కాల్పుల్లో పలువురు విప్లవవీరులు మరణించారు. ఈ వీరుడు తప్పించుకుని ఆంధ్రప్రాంతంలోని శ్రీశైల మల్లిఖార్జుని సన్నిధి చేరాడు. అక్కడి పూజారి ఆదరణలో ఆరోగ్యం కుదుటపడేదాకా వుండి, తిరిగి మరాఠా ప్రాంతంలోకి వెళ్ళాడు.దేవాలయాలలో తలదాచుకుంటాడని తెలిసిన బ్రిటీష్‌వారు నిఘా పెంచారు.

చివరికి దేవర్నవాడగీ అనే గ్రామంలోని బౌద్ధ ఆరామంలో ఆ వీరుడిని పట్టుకోగలిగారు.

బ్రిటీష్‌వారి విచారణ తంతు తెలిసిందే. రాజద్రోహ నేరం, శిక్ష ప్రకటన చాలా వేగంగా జరుగుతుంది. ఆ సమయంలో ఆయన దేశ ప్రజలను క్షమించమని కోరుతూ ప్రకటన చేశాడు.

మీకు స్వాతంత్ర్యం అందించలేకపోయినందుకు బాధపడుతున్నానన్నది ఆ ప్రకటన.

భారతదేశంలో ఆయన్ని బంధించి వుంచటం కష్టమని బ్రిటీష్ పాలకులు భావించారు. అందుకే తమ అధీనంలో వున్న అరేబియా ప్రాంతంలోని ఏమెన్ దేశపు ఏడెన్ పట్టణానికి తరలించారు.

ఆ సమయంలో బొంబాయిలో ఓడ ఎక్కే ముందు నా మాతృభూమి మట్టిని తనతో తీసుకువెళ్ళేందుకు అనుమతి ఇమ్మని కోరి, పిడికెడు భారత భూమిని గుప్పిట్లో పెట్టుకుని, సంకెళ్ళు వేయబడిన చేతితోనే ఓడ ఎక్కాడు ఆ విప్లవ వీరుడు.

ఏడెన్ జైలు వాతావరణం ఆయన ఆరోగ్యాన్ని దెబ్బతీసింది. ఐనా ఆయన పులిలాగానే వ్యవహరించాడు. ఒకసారి జైలు తలుపులు పెకలించి,జైలు గోడ దూకి పారిపోయాడు. ఐతే ఆయన జైలునుండి బయటపడి స్వాతంత్ర్యం ఒక్కపూట మాత్రమే.

నీరసపడిన ఆయన్ని తిరిగి పట్టి తెచ్చి,కాళ్ళకు, చేతులకు కలిపి బరువైన సంకెళ్ళు బిగించి తిరిగి జైలు గదిలో బంధించివేశారు బ్రిటీష్‌వారు.

ఆ సంకెళ్ళతో అలాగే తన దేశం కాని దేశంలోని జైలులో వుంటూ పిడికిలిలో మాతృభూమి ధూళితో నాలుగు గోడల మధ్య జైలులో మరణించాడు ఆ మహావీరుడు. ఇంతకీ...

1. రెండవ శివాజీ అనిపించుకున్న ఆ విప్లవ వీరుడి పేరేమిటి? 2. ఆయన స్థాపించిన విప్లవ సంస్థ పేరేమిటి?

ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు **ఇన్‌లాండ్ కవర్‌పై** రాసి స్వాతి చిరునామాకు 6 జనవరి 2018 తేదీలోగా పంపించండి. కరెక్టు సమాధానాలు రాసినవారిలో లాటరీ పద్ధతిద్వారా ఒకరిని విజేతగా ఎంపిక చేసి ₹ 500/- నగదు బహుమతిని అందజేస్తాం.

22.1.2017 సంచికలో ప్రచురించబడిన 'నేనెవరో తెలుసా!' శీర్షిక సమాధానాలు : 1.బెజవాడ గోపాలరెడ్డి, 2.బుచ్చిరెడ్డిపాలెం.
విజేత : ఎ.కృష్ణమూర్తి, 1/2 ఆర్‌ఆర్ ఫ్లాట్స్ రాధాకృష్ణన్ వీధి, టి.నగర్, చెన్నై 600 017.



Courtesy : GRUHASOBHA

అతి నిద్ర

సాధారణంగా నిద్రపట్టడంలేదనే వారే ఎక్కువగా కనపడుతుంటారు. ఐతే అవసరానికి మించి అతిగా నిద్రపోయేవారూ ఉంటుంటారు.

పగలంతా తీరికలేకుండా పనిచేసినప్పుడు, లేదా వారాంతాల్లో సుదీర్ఘంగా, గాఢంగా నిద్రపోవడం అనేది సహజం. కాని, ప్రతిరోజూ ఎక్కువ గంటలు నిద్రించడం అనేది ఒత్తిడికి హేతువు. ఏదోక గుర్తించని కారణానికి ఒక సంకేతం.

ఎక్కువగంటలు నిద్రపోవడంవల్ల తాత్కాలికంగా బావున్నట్లు అన్పించవచ్చు. కాని ఎప్పుడూ అలా నిద్రపోతుంటే మాత్రం దీర్ఘకాలికంగా మంచి ఫీలింగ్స్ కలగవు.

ఏడు నుంచి తొమ్మిదిగంటల నిద్ర సాధారణం విషయం. మనస్సూ, శరీరం సేదతీరి, పునరుత్తేజం పొందడానికి అవసరం.

కాని, నిద్రలేస్తూనే అలసటగా వుండడం, మళ్ళీ నిద్రపోవాలన్న కోరిక కలగడం మాత్రం సాధారణ విషయం కాదు. దీనివెనుక ఉన్న కారణాన్ని గుర్తించి, నివారణా ప్రయత్నాలు చేయాలి.

ఎందుకిలా?

ఇలా ఎప్పుడూ నిద్రపోవాలన్న కోరిక కలగడానికి దారితీసే కారణాలు కొన్ని వుంటాయి.



Courtesy : B+VE

డిప్రెషన్ :

ఈ కారణంగా పక్కదిగాలి అని అనిపించదు. స్వయంగా, తమంతటతాముగా మంచం దిగాలంటే అస్సలు నచ్చని విషయం అయిపోతుంది.

చుట్టూగల ప్రపంచం పెద్దదిగా, ఇమడలేనట్లుగా అనిపిస్తూ, ఎప్పుడూ కళ్ళుమూసుకుని పడకపైనే వుండాలనిపిస్తుంటుంది. బుర్రలో పేరుకుపోయిన ఈభావాన్ని ఎంతమాత్రం నిర్లక్ష్యంచెయ్యకూడదు.

అర్ధరాత్రి నిద్ర :

మధ్యాహ్నవేళ నిద్రపోవడం అనేది అవసరమే అయినా కుదరకపోవచ్చు. త్వరగా నిద్రపోవాలనుకున్నా సాధ్యపడకపోవచ్చు. అర్ధరాత్రివేళ నిద్రపోవడంవల్ల ఉదయం వేళ నిద్రలేవగానే రొటీన్‌కు ఆటంకంగా పరిణ మిస్తుంది.

అసంపూర్ణస్లీప్‌సైకిల్స్ ఇందుకు కారణం అవుతుంటాయి. నిద్రమధ్యలో తరచూ మెలుకువ రావడంవల్ల పగలంతా బడలికగా ఉండి నిద్రపోవాలన్నట్లు మత్తుగా ఉంటుంది.

స్లీప్ ఆప్నియా :

ఉదయాన్నే అలసటగా బద్ధకంగా నిద్రలేవడానికి గల కారణాల్లో ప్రధానమైంది రాత్రివేళ సరిగ్గా నిద్రపట్టకపోవడం.

ఎంతసేపు నిద్రపోయినా, నిరంతరం మెలుకువ వస్తుంటే చాలినంత నిద్రపోయినట్లు కాదు. శరీరంలో ఆక్సిజన్ తగ్గుతుంది. దీనివల్ల ఎప్పుడూ నిద్రపోతూనేవుండాలనిపిస్తుంది.

నిద్రలేమి :

అర్ధరాత్రిదాకా నిద్రపట్టకపోవడం, చాలాసార్లు సరిగ్గా నిద్రపట్టకపోవడం నిద్రలేమికి సూచనలు. యాంగ్జయిటీ లేదా డిప్రెషన్‌ల వంటి మానసిక సమస్యలవల్ల నిద్రలేమి సమస్య తలెత్తుతుంది. వీటిని కౌన్సెలింగ్, థెరపీల ద్వారా సాధ్యమైనంత త్వరగా నివారింపజేసుకోవాలి.

క్రమశిక్షణతో కూడిన ఆరోగ్యవంతమైన జీవనశైలి అలవరచుకోవాలి. ఏవైనా సమస్యలు, లోపాలు ఉన్నట్లు అనిపిస్తే వెంటనే వైద్యుని సంప్రదించాలి. రాత్రివేళ గాఢంగా నిద్రించడంవల్ల ఒనగూడే సౌఖ్యాలను అనుభవించాలి.



కామెడీ కథ

చలపతి బాబు - చిత్రవిచిత్రాలు

వి. రాజా రామమోహన రావు

ఆ స్థలం రిజిస్టర్ అయిన దగ్గర్నించీ చలపతి బాబు అత్యుత్సాహం అపరిమితంగా పెరిగిపోయింది. ఓ రకం చాదస్తంగా మారి చెప్పిందే తిరిగి చెప్పటం, చెప్పినవాళ్ళకే మళ్ళీ మళ్ళీ చెప్పటం తనకి తెలియ కుండానే చేస్తున్నాడు.

"ఎంత మంచి స్థలం అనుకున్నారు. 40x45... ఆల్మోస్ట్ నలుచదరం. సిటీ శివారే అనుకోండి. అయినా హైద్రాబాద్ మెట్రోనగరంలో రెండొందల గజాలంటే మాటలా? పైగా ప్లాటంతా ఎంత పచ్చనో తెలుసా... పిచ్చి మొక్కలు, తుప్పలు అయితేనేం ఆకుపచ్చగా.. చూస్తేనే కడుపు నిండిపోతుంది.

ఎంత... కోఠీ వెళ్ళి బస్ మారితే గంట ప్రయాణం... మిమ్మల్ని తీసుకెళ్ళి చూపిస్తాగా" అని ఒకటే చెప్పటం చలపతిబాబు. అది విన్నవాళ్ళు 'ఇది నాలుగోసారి చెప్పటం చలపతి బాబూ' అనో... ఎక్కడ ఆ ప్లాట్ చూపించటానికి లాక్కెళతాడోనని మరికొందరు వాపోవటం మొదలెట్టారు.

ఎదుటివాళ్ళు ఏమైనాసరే, తన ప్లాట్ గొడవ తనదేగా తయారయ్యాడు చలపతి బాబు.

చలపతి బాబు నా కొలీగ్. ఇద్దరం ఒకే సెక్షన్. నాకు బాగా చనువు. ఒకటి రెండుసార్లు నేనూ చెప్పి చూశాను. "చలపతి బాబూ నువ్వు స్థలం కొనుక్కున్నావు సంతోషం. అది నీకు నచ్చింది మరీ సంతోషం. అలా అని ఆ విషయం పదేపదే చెప్పి, జనం ప్రాణాలు తియ్యటం బాగులేదు"

నేనన్నది శ్రద్ధగానే విన్నాడు. అర్థమైనట్టు, ఓ క్షణం గంభీరంగా ఆలోచిస్తున్నట్టు ముఖం పెట్టాడు. అదంతా చూశాక చలపతి బాబుకి స్థల విషయప్రచారంలో మార్పు వచ్చేస్తుందనుకున్నాను. బదులేం చెపుతాడోనని ఆశగా చూశాను.

"నేను మరీ అంత ఎక్కువగా చెపుతున్నాననుకోవటం లేదు. ఫర్ ఎగ్జాంపుల్... మన విషయమే తీసుకో... మనిద్దరం చాలా క్లోజ్ కదా. నీతో ఎన్నిసార్లు చెప్పుంటాను. మహా అయితే ఓ డజన్ సార్లు. అదే మామూలు పరిచయస్థులైతే మూడు నాలుగు సార్లు.. న్యాయంగా ఆలోచించు.

అంత పెద్ద సంతోషం ముందు, ఇది ఎంతచిన్నదో. విన్నవాళ్ళూ నాలాగే పదేపదే ఆనందించాలనేగా... అయినా... ఆ బుజ్జి స్థలం గురించి ఎంత చెప్పినా" అంటూ మళ్ళీ ఊరు చివర, పిచ్చి పచ్చటి మొక్కలు, తుప్పలు... నలుచదరం చదునైన నేల... ఈ వివరాల వరసలో పడిపోయాడు. ఆ దెబ్బతో నాకు బాగా అర్థమైపోయింది. ఈ విషయంలో చలపతి బాబుని నిరోధించటం అసంభవమని.

పాతికేళ్ళుగా నగరంలో నానా రకాల ఇళ్ళలో అద్దెకుండి అనేకరకాల పాట్లుపడి, నిత్య వాడకానికి సరైన నీళ్ళున్న ఇల్లయితే అక్కడినుంచి ఆఫీసుకి సరైన వాహన సౌకర్యం లేక ఇవి రెండూ ఉంటే పిల్లలకి స్కూలు లేక... ఇలా అడుగడుగునా సొంతింటికల తరచుగా కళ్ళముందుకదిలిన బడుగు బతుక్కి సొంతస్థలం గొప్ప సంతోషమే మరి.

చలపతిబాబుకి హౌస్ లోన్ శాంక్షన్ అయింది. డబ్బు కూడా చేతికి వచ్చేసింది. ఇంక చలపతి బాబు పరిస్థితి చూడాలి. రోజుకోరకం ఉపన్యాసం. పూటకో రకం విన్యాసం. మొత్తానికి శంఖుస్థాపనకి ముహూర్తం పెట్టించాడు.

ఈలోపు ఓపదిమంది మిత్రుల్ని విడివిడిగా పట్టుకుని, పట్టుకెళ్ళి తన ప్లాట్ దర్శనం చేయించాడు.

నేను క్లోజ్ కాబట్టి నాకు మూడుసార్లు ఆ ప్లాట్ దర్శనం తప్పలేదు.

ప్లాట్ సంగతి సరే... చలపతి బాబు చెప్పినట్టు పిచ్చి పచ్చటి మొక్కలు, అడుగడుగునా తుప్పలూ అన్నీ ఉన్నాయి. పోతే ఇటూ అటూ ఓ ఫర్లాంగ్ దూరంలో ఒక్క ఇళ్ళు కూడా లేదు.

ఊరికి శివారు కాలనీకి ఫర్లాంగ్ దూరం ఈ స్థలం. అక్కడ ఇళ్ళు కట్టినా చలపతి బాబు ఒక్కడే కాపరం పెట్టగలడా? అన్న అనుమానం మా అందరికీ కలిగింది. అదే అన్నాం.

"ఈనాడు పేరుపడ్డ మహాకాలనీలన్నీ, ఒకప్పుడు ఇలా ప్రారంభమైనవే. పైగా నేను ఊరుకుంటానా... నా శంఖుస్థాపన అవనివ్వండి. చుట్టుపక్కల ప్లాట్ల వాళ్ళ బుర్ర తినయినా నా దారికి లాక్కొచ్చి, ఇళ్ళు కట్టేలా చెయ్యను. ఎంత నాలుగు ఇళ్ళు లేస్తే చాలు... మాదీ ఓ కాలనీ" అన్నాడు వెర్రి ధీమాగా.



అంటమేకాదు, అలాగే చేశాడు చలపతి బాబు. కానీ అతని పనులేవీ అంత తేలిగ్గా జరగలేదు. అడుగడుగునా ఆటంకాలే. పైగా ఆ ఆటంకాలు కూడా అద్భుతాల్లాంటివి.

శంఖుస్థాపనకి ముందే తొలి ఆటంకం. ఆరోజు ఆదివారం ఉదయం 9.40కి ముహూర్తం. ఆఫీసుందని తప్పించుకోటానికి వీలులేని శలవురోజు.

మొత్తానికి ఓ పాతికమందిని అక్కడికి లాక్కొచ్చాడు చలపతి బాబు. శంఖుస్థాపన తతంగం జరగటానికి వచ్చిన బ్రాహ్మడు స్థలం చూశాడు.

ఈశాన్యం వైపు చూసి ఉలిక్కిపడ్డంత పని చేశాడు. అది గమనించి "ఏమైంది బ్రహ్మగారూ" అన్నాడు చలపతి.

"ఏమనటమేమిటండి. ఇంటి స్థలంలో నిలువెత్తు తాటిచెట్టు... అదీ ఈశాన్యం మూల ఎంత అరిష్టం... ముందు ఆ తాటిచెట్టు కొట్టించండి. అప్పుడే శంఖుస్థాపన" అన్నాడాయన. అరిష్టంఏదో ఆయనకే జరిగినంత దుమదుమలాడాడాయన. ఆ తాటిచెట్టువైపే చూస్తూ నిలబడ్డాడు.

"ఇప్పుడు తాటి చెట్టు కొట్టేవాళ్ళు ఎక్కడ దొరుకుతారండీ... నేనుగానీ, ఇక్కడకొచ్చిన వీళ్ళు గానీ ఆ పని చెయ్యలేము. అందుకని ఏదో రకంగా శంఖుస్థాపన చేసేయండి. ఆ తర్వాత చెట్టు కొట్టించేస్తాను" అన్నాడు చలపతి. బ్రహ్మచారికి, చలపతికి ఆ విషయంగా ఘర్షణ జరిగింది.

ఆయన కుదరదుకాక కుదరదని వెళ్ళిపోయాడు. కార్యక్రమం అలా ఆగిపోయినందుకు ఆకలితో నకనకలాడుతున్న మాకు గుండెల్లో రాయి పడింది.

కొద్దిసేపు చలపతి బిక్కచచ్చిపోయాడు. అసలే తప్పనిసరై వచ్చినట్టు వచ్చిన మా అందరికీ ఉండాలో, వెళ్ళాలో అర్థం కాలేదు. కాస్సేపటికి తెప్పరిల్లిన చలపతి బాబు "ఇప్పుడే వస్తాను మీరిక్కడే ఉండండి" అంటూ కొంచెం దూరంలో కనిపిస్తున్న కాలనీకి పరిగెత్తాడు.

ఓ గంటసేపు కొత్త బ్రాహ్మడితో తిరిగొచ్చాడు. ముందొచ్చి వెళ్ళిపోయిన బ్రాహ్మడంత చదువరి రాలేకపోయినా, కొత్తగా వచ్చిన ఈ బ్రాహ్మడు మొత్తానికి శంఖుస్థాపన అయిందనిపించాడు.

మరోమూల ఈతచెట్టో, మరోమొక్కో ఉందని అడ్డు చెప్పనందుకు మేం ఎక్కువ సంతోషించాం.

పూజానంతరం మాకు టిఫిన్లు పెట్టాడు చలపతి బాబు. ఆకలిమీద ఉన్నామేమో ఆవురావురుమని తిన్నాం. చచ్చిచెడి మిట్ట మధ్యాహ్నం దాటాక తిరిగి మా ఇళ్ళకి చేరాం.

ఆ తర్వాత ఆ తాటిచెట్టు గొడవ పెద్ద తాగుడు పీకుడు వ్యవహారం అయింది. తాటిచెట్టు తన స్థలంలోదేఅయినా, కొట్టేయటానికి ఎక్సైజు వారి పర్మిషన్ ఉండాలని తెలిశాక ఆశ్చర్యపోయాడు చలపతి.

ఆశచావక, ఆ గ్రామ పంచాయితీ, ఎక్సైజ్‌వాళ్ళ చుట్టూ తిరిగాడు. పనిజరగలేదు. తాటిచెట్టు, తాటి ప్రమాణంలో వెక్కిరిస్తున్నట్టు అలాగే ఉంది.

చివరికి, ఈ వ్యవహారాల్లో అనుభవమున్న ఓ మధ్యవర్తి తగిలాడు చలపతిబాబుకి.

అతనికి డబ్బు ముట్టచెప్పాక ఆ వ్యవహారం ఓ కొలిక్కి వచ్చింది. తాటిచెట్టు వల్ల లభించే ఆరోగ్యకరమైన నీరు, కల్లు కారణంగా దాన్ని కొట్టకూడదు. నాకు తాగే అలవాటు లేదని చలపతి మొత్తుకున్నా వాళ్ళు వినలేదు.

నచ్చిన పాత్ర

డాక్టర్ కాబోయి యాక్టర్‌ని అయ్యా అని చాలా మంది అంటుంటారు. సినీ పరిశ్రమలో మెరిసిపోతున్న మెహరీన్ మాత్రం టీచర్ కావాలనుకుందట. నిజజీవితంలో టీచర్ కాలేకపోయినా, ప్రస్తుతం తెరపైన తన కోరికను తీర్చుకోబోతున్నానని చాలా ఉత్సాహపడుతున్నది.

"నిజజీవితంలో ఎలా ఉంటానో అటువంటి పాత్రే చెయ్యబోతున్నాను. నిజజీవితంలో పాఠాలు చెప్పలేక పోయిన నేను. కాటన్ చీరలు కట్టుకుని సెట్స్‌పైన టీచర్ పాత్ర చెయ్యబోతున్నాను. పైగా నాకెంతో ఇష్టమైన సామాజిక స్పృహగల టీచర్ పాత్ర" అంటూ మురిసిపోతోంది.



ఓరోజు గాలివానకి తాటిచెట్టు మధ్యకి అలా పడిపోయేలా చేశాడు మధ్యవర్తి.

విరిగిపడిపోయింది. అలా విరిగిన ఆ రెండు తాటిచెట్టు ముక్కల్ని ఫొటో తీసి పనికిరాని దశలోని ఆ తాటిచెట్టుని పూర్తిగా తొలగించటానికి పర్మిషన్ తెచ్చుకున్నాడు.

చివరికి తాటిచెట్టుకథ ముగిసింది.

అది ముగిసేటప్పటికి అటూ ఇటూ తెగ తిరిగిన చలపతి బాబుకి ముచ్చెమటలు పట్టాయి. ఈ చెట్టు సీరియల్ కథ ప్రతిరోజూ నాకూ, మా ఆఫీసువాళ్ళకి వదలకుండా చెప్తూనే వచ్చాడు చలపతి.

ఈసారీ ఆ కథెంత తొందరగా ముగిసిపోతుందా అని మేమే తెగ ఎదురుచూశాం "నీలా, కల్లు తాగే అలవాటు లేదన్నా, నా మాట వినక ప్రాణం తీశారు" అని నాతో వాపోయాడు చలపతి.

తిరుగుడుతట్టుకోలేక, ఇంటినిర్మాణానికివీలుగా ఉంటుందని మకాం స్థలం దగ్గర కాలనీకిమార్చాడు చలపతి బాబు.

అయినా ఏరోజు సమాచారం ఆ మర్నాడు ఆఫీసులో మాకు పోస్ట్‌చేస్తూనే ఉన్నాడు.ఆ ప్లాట్‌చూడగానే మా అందరికీ పిచ్చి మొక్కల్లా, తుప్పల్లాగే కనిపించిన చిన్నాపెద్దా మొక్కలు, అప్పుడు చలపతికి హరిత ఉద్యానవనంలా కనిపించాయి.

కానీ వాటిని శుభ్రం చేసి, చదునుచేస్తున్నప్పుడు మాత్రం తల ప్రాణం తోకకొచ్చింది. పైగా రోజూ పాములదర్శనం. కనపడి వాటిదారిన అవి వెళ్ళిపోయిన వాటిని వదిలేస్తే, తప్పనిసరై చంపిన పాములు మొదటినెలలోనే ఓ పది హేనుదాకా తేలాయి.



ఆ నెలరోజులు మాకు ఆఫీసులో పిల్లలకి చందమామ కథల్లా మాకు రకరకాల రంగు, పొడుగు, మెరుపు పాముల కథలు. అయినా చలపతి బాబు ఎక్కడా వెనకడుగు వెయ్యలేదు.

ధీరుడిలాగే ముందుకి సాగాడు.వీరుడిలాఇల్లు పూర్తిచేశాడు. ఈలోపు నలుగురైదుగురు అటూ ఇటూ ఇళ్ళు కట్టటం ఆరంభించారు. దానితో ధైర్యం చేసి చలపతిబాబు గృహప్రవేశంకానిచ్చి, కొత్త ఇంట్లో కాపరం పెట్టాడు.

గృహప్రవేశం తర్వాత, చలపతిబాబు న్యూస్ రిపోర్టింగ్ జోరు తగ్గింది. క్లోజ్ కదా, అందుకని.... "ఏమిటి సంగతి?" అని నేనే అడిగాను.

"ఏం చెప్పను... ఒంటరి ఇల్లు. రాత్రిళ్ళు చుట్టూ చిమ్మచీకటి. పైగా పాములు... చచ్చే భయంగా ఉంటోంది. మా ఆవిడ, అలా ఒంటరి కాపరానికి తీసుకొచ్చినందుకు తెగ తిడుతోంది.." అని నెమ్మదిగా అసలు విషయం బైటపెట్టాడు.

ఒంటరి అంటే... ఒంటరి ఇంటి కాపరం. చలపతి బాబు కుటుంబ పరిస్థితి మీద నాకు నిజంగా జాలేసింది. కొత్తిల్లంటే ఎంత ఆనందం ఉండాలి.

అది లేదు సరికదా చచ్చే భయం ఒకటి. ధైర్యం చెప్పటం తప్ప చెయ్యగలిగిందేం లేదు కాబట్టి అదే చేశాను.

చలపతి కొత్తింటికిఆఫీసుకి పదహారు కిలోమీటర్ల దూరం. అలాగే తిరుగుతూ తంటాలు పడుతు

త్రిపుల్ తలాక్‌ని మతంతో ముడిపెట్టవద్దు... అది ముస్లిమ్ మహిళల హక్కులకు సంబంధించిన అంశం. -నరేంద్రమోడీ, ప్రధాని

నటనంటే ప్రాణం

ఇంజినీరింగ్ రెండో సంవత్సరంనుంచి నాటకాల్లో పాల్గొనడం ఆరంభించిన షాలినీపాండేకు చిన్నతనం నుంచి నటన ఊపిరిగా ఉందట.

నటనే తనప్రాణం అనుకున్నానంటుంది. "ఎలా అయినా సరే సినిమాల్లో నటించాలన్న లక్ష్యంతో ఉండేదాన్ని. సినిమాలకోసం కుటుంబాన్ని సైతం వదులుకునేటంతటి పిచ్చి వుండేదంటుంది.

"ఓ దశలో ఇంట్లోవాళ్ళతో సంబంధాలుసైతం తెగిపోయాయి. నాన్నతో దాదాపు ఏడాదిపాటు మాట్లాడలేకపోయాను. అర్జున్‌రెడ్డి విజయం తర్వాతే మాటకలిసింది. కుటుంబానికి దగ్గరకాగలిగాను" అంటూ అనుకున్నది సాధించగలిగానన్న విజయ గర్వాన్ని వ్యక్తంచేసింది.



న్నాడు. పోనీ కాలం అలా సాఫీగానే గడవలేదు. రకరకాల సంఘటనలు జరిగాయి. అన్నీ అనుకోనివీ, అసాధారణమైనవి. చలపతి ఆఫీసు నుంచి ఇంటికి వెళ్ళేదారిలో ఓ చెరువు కట్టవస్తుంది.

దానిమీద ఓ ఫర్లాంగ్ ప్రయాణం చెయ్యాలి. ఓ రాత్రి అలా వెళుతుండగా, ఎక్కడో బెదిరిన ఓ గుర్రం అతని స్కూటర్‌కి ఎదురొచ్చింది.

స్కూటర్‌లైట్‌కి మరీ బెదిరి రెండుకాళ్ళు ఎత్తి తన్నింది. చలపతి స్కూటర్‌తో సహా చెరువు కట్ట పక్కన పడిపోయాడు. నడుము దగ్గర బాగా బెణికి నాలుగురోజులు హాస్పిటల్‌లో ఉన్నాడు. ఆ గంట గడిచిందనుకుంటే మరొకటి.

ఇంటి ప్రహరీగోడ ఓవైపు మిగిలిపోయింది. దగ్గరుండి కట్టిస్తున్నాడు. కింద ఉండి చూస్తే సరిగ్గా కనపడదని పక్కనున్న గోడెక్కాడు. అంతకుముందు రోజే కట్టిన ఆ గోడ పచ్చిమీద ఉందేమో కూలిపోయింది.కూలిపోయినగోడతోటేచలపతికిందపడ్డాడు. ఎడం చెయ్యి విరిగిపోయింది.

అది బాగవటానికి నాలుగు నెలలు పట్టింది. చలపతి చేతి కట్టుతో ఉండగానే, నలుగురు నానావ్యాఖ్యలు చేశారు.

అతను ఇల్లు కట్టిన స్థలమే మంచిది కాదని, ముహూర్తం వాస్తు సరైనవి కావని, ఏదో నాగదోషం ఉంది లేకపోతే అన్ని పాములేమిటని, ఒక్కొక్కళ్ళూ ఒక్కోరకంగామాట్లాడారు.

వాస్తు బాగులేకపోవటానికి, నాగ దోషానికి... గుర్రం తన్నటానికి సంబంధం లేనేలేదని చలపతి అందరి దగ్గర చెప్పిచెప్పి బాధ పడ్డాడు. ఎవరూ పెద్దగా సానుభూతి చూపించలేదు.

చలపతి చెయ్యి బాగుపడింది. పరిస్థితి బాగానే ఉందనుకుంటే మరోగొడవ జరిగింది.

ఇదివరకంతగా పాములు కనపట్టంలేదని ఇంట్లో కొంచెం ధీమాగానే ఉంటున్నారు. ఇంట్లో ప్రహరీ వారగా పూలమొక్కలు పెంచుతున్నారు. ఓ రోజు పొద్దున్నే, ఏం తోచక ఆ పూలమొక్కల్ని కాలితో ఇటూ అటూ కదుపుతుంటే, అక్కడ పడుకున్న పాముపిల్ల చలపతిబాబు కాలిని కరిచింది.

నానాగోల... మంత్రం హాస్పిటల్ ఏంటీవెనమ్ ఇంజక్షన్... మొత్తానికి ఆ ప్రమాదం నుంచీ బైట పడ్డాడు. కెలికి పాముతో కావాలని కరిపించుకున్నట్టయింది. అరిష్టాలైనా, అదృష్టాలైనా వరసగా వస్తాయంటారు. ఇల్లు ప్లాన్ వేయించగానే ల్యాండ్ లైన్ ఫోన్‌కి అప్లై చేశాడు చలపతి.

ఆరోజు వచ్చి అతనింటి ముందు ప్రత్యేకంగా పోల్ వేసి కనెక్షన్ ఇచ్చి వెళ్ళారు.

వర్షం... కొత్తఫోన్ వచ్చిందన్న హుషారులో ముందుగా నాకే ఫోన్ చేశాడు. చేసి...

"నువ్వు నాకు క్లోజ్‌గా, ముందుగా నీకే చేస్తున్నా... నెంబర్ నోట్ చేసుకో" అని నెంబర్ చెప్పాడు... నెంబర్ చెప్పి-

ఇంకా ఏదో వర్షం గురించి చెపుతున్నాడు. చాలా పెద్ద చప్పుడొచ్చి ఫోన్ కట్ అయిపోయింది. ఆ తర్వాత నేను ఎంత ప్రయత్నించినా ఆ కొత్త నెంబర్ కనెక్ట్ అవలేదు.

రెండురోజులు వరసగాప్రయత్నించాను.ఆరెండు రోజులు చలపతి బాబు ఆఫీసు కూడా రాలేదు.

మూడోరోజు ఆఫీసుకి వచ్చాడు. చెవి దగ్గర ఇంత దూది, ప్లాస్టర్ పెట్టి ఉన్నాయి. విషయం ఏమిటంటే, ఆరోజు ఫోన్‌లో నాతో ఆ వర్షం అప్పుడు మాట్లాడుతుండగానే, వాళ్ళింటి దగ్గర్లో పిడుగు పడింది.

ఆ లైటినింగ్‌కి టెలిఫోన్‌లోంచి మంటలొచ్చి చలపతి కుడిచెవి కాలింది. వాడి దరిద్రంకాకపోతే ఇంతటి సిటీలో పిడుగుపాటు... చలపతి చెవి కాలటం... ఆ తర్వాత చలపతిబాబు మరీ మొండిగా మారాడు.

ఆ స్థలంలో ఇంటిలో ఏదో దోషం ఉంది. లేకపోతే ఇన్ని గొడవలేమిటి?

అయినా తన మొండితనం చలపతివదల్లేదు. గుర్రం తన్నటం, కొత్తగా కట్టిన గోడకూలి చెయ్యి విరగటం, పాము కరవటం, పిడుగుపడటం...

అందులో సిటీలో సాధారణంగా ఒకరికే వెంట వెంటనే జరిగే విషయాలు కావు.

వీటి గురించి ఎవరికి చెప్పినా, చలపతి బాబుమీద జాలి పడటం అటుంచి చాలామందికి నవ్వు రావటం, పగలబడి నవ్వటం మామూలైంది.

ఆ తర్వాత... అంటే నవ్వు ఆగాక అయ్యయ్యో అనేవారు. కానీ అప్పటికే చలపతి బాబు ముఖం ముడుచుకుపోయేది.

ఇంత జరిగినా చలపతి బాబుది ఒకటేపట్టు-


"నా స్థలం మంచిది, నా ఇంట్లో ఏ దోషం లేదు. ఏదైనా అలాంటిది ఉంటే, నేను ఇలాంటి ఈ ప్రమాదాల నుంచి బైటపడగలనా?" అని వాదన. ఆ వాదనతోనే నెగ్గుకొచ్చాడు.

నాలుగేళ్ళు గడిచేటప్పటికి, చలపతి బాబు ఇల్లు కట్టిన చోటు చిన్నకాలనీగా మారిపోయింది. టింగు రంగా అంటూ ఆ ఇంట్లోనే కాపరం ఉన్నాడు.

పైగా ఆ కాలనీకి కొత్తగా ఎవరైనా కాపరానికివచ్చి, ఏ ఇబ్బందైనా పడితే చలపతి బాబు, అతని అసాధారణ ప్రమాదాలే ఆదర్శం.

చలపతి బాబే కొండంత ధైర్యం. అలాంటి వాళ్ళకి ధైర్యం రావటంకోసం తనకి జరిగిన... గుర్రం తన్నటం... చెయ్యివిరగటం..పాము కరవటం... చెవి కాలటం..

పాముల్ని చంపటం లాంటివి కథలు కథలుగా చెపుతూంటాడు. (నా మిత్రుడి జీవితంలో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా)



మా పనితీరు మాకు తెలుసు,మా పార్టీ అధినేతకు తెలుసు.ఎవరో వచ్చి మా పనితీరు సమీక్షించాల్సిన అవసరంలేదు.

-అశోక్ గజపతిరాజు, కేంద్రమంత్రి

అంతా రాజకీయమే

1 వారు వీరవుతున్నారు

కాంగ్రెస్, బిజెపి పార్టీలు తమ తమ సిద్ధాంతాల గురించి ఏమిచెప్పినా చివరికి ఆ రెండు పార్టీలు చేస్తున్నది ఒకరి పద్ధతులను మరొకరు అనుకరించటమే. కాంగ్రెస్‌లో అన్ని నిర్ణయాలు అధిష్ఠాన వర్గం తీసుకుంటుంది. ఇందిరాగాంధీ హయాం నుండి బలమైన అధిష్ఠానం వారి పద్ధతి. దీనివలన పార్టీమీద పట్టు ఉంటుందన్నది నమ్మకం.

సరిగా ఆ పద్ధతిని ఇప్పుడు బి.జె.పి. కాపీ కొడుతున్నది. అన్ని నిర్ణయాలు అమిత్‌షా మాత్రమే తీసుకుంటున్నాడు. పార్టీమీద పట్టు వుండాలంటే అదే సరయినది అని వివరిస్తున్నారు.

దేవాలయాల దర్శనం బి.జె.పి. వారి రాజకీయాల్లో భాగం. దానికి మీడియా 'హిందూత్వ' అని పేరు పెట్టింది. అది ఆ పార్టీకి కలిసివచ్చిన అంశంకాబట్టి దానిని ఇప్పుడు కాంగ్రెస్ అనుకరిస్తున్నది. రాహుల్ గాంధీ దేవాలయాలు చుట్టిపెట్టాడు. బి.జె.పి. అనుకరణ ద్వారానే తాము హిందువుల ఓట్లను గెలుచుకోగలమన్న నమ్మకంలోకి కాంగ్రెస్ వచ్చింది. ◆

2 పార్టీ పదవుల పోటీ

కొత్తగా కాంగ్రెస్ అధ్యక్షుడైనా రాహుల్‌గాంధీ తనకంటూ ఒక జట్టును పార్టీలో నిర్మించుకోవాల్సి వుంది. కాబట్టి ఆ జట్టులో ఇప్పుడే చేరితే, రేపు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా మంచి పదవి గ్యారెంటీ కదా అనే ఆలోచన కాంగ్రెస్ నేతలది.

సోనియాగాంధీకి సలహాదారులుగా, ఆమె హయాంలో పార్టీ పదవులు పొందినవారి స్థానంలో కొత్తవారిని నియమించుకోవాలన్న ఆలోచన రాహుల్ గాంధీలో ఉందన్న సూచన రాగానే పార్టీ పదవుల కోసం పోటీ మొదలైంది.

పార్టీకి నిధుల సేకరణ యువనేతకు అప్పగించి పాత ట్రెజరర్ మోతీలాల్ ఓరానితప్పించి పారిశ్రామికవేత్తలతో సత్సంబంధాలు కలిగిన నేతను ఆ పదవిలోకి తేవాలనుకుంటున్నాడు రాహుల్‌గాంధీ.

ఈలోగా ఆంధ్రాకు చెందిన ఒక మాజీ ఐ.ఎ.ఎస్. ఇప్పటికి కాంగ్రెస్ హెడ్ క్వార్టర్స్‌లో చక్రం తిప్పుతున్న వ్యక్తి రాహుల్‌గాంధీకి రాజకీయ కార్యదర్శి కావాలని తన యత్నంలో తానున్నాడు. ప్రజలతో సంబంధం లేనివారికి కీలక పదవులనే కాంగ్రెస్ సంస్కృతికి ఆయన చక్కగా సరిపోతాడు. ◆

3 పరిమిత ఆహ్వానాలు

పేరుకు ప్రపంచ తెలుగు మహాసభలే, అవి ప్రభుత్వం ఖర్చుతో జరిగినవే. అయినా టిఆర్ఎస్ ఎజెండా ప్రకారం జరిపినవి ఆ సభలు. ఆ ప్రాంతం వారే నిరసనలు తెలియచేసిన సభలయ్యాయి.

ప్రాంతీయ దురభిమానం, రాజకీయ స్వప్రయోజనాలను దాటి ముందుకెళ్ళలేకపోయిన సభలయ్యాయి. పొరుగున వున్న రాష్ట్ర సి.ఎమ్.ని ఆహ్వానించలేకపోవటమనే సంకుచితాన్ని ప్రశ్నించకతప్పదు.

పురాతన కాలపు కవులు, పండితులకు ప్రాంతీయ భావాలను కట్టిపెట్టే యత్నం ఎందుకో అర్థంకాలేదు. వైభవాలు చెప్పుకుంటే ఒప్పు పొందుతాయా!

అన్నింటా మేమే తొలి అని రాజకీయ వేదికలద్వారా చెప్పే యత్నంలో అసలు భాషా విలువలు, భాషకోసం కృషి చేసినవారు తెరమరుగయ్యారు. భాషాపరంగా జరగాల్సిన సభలు పదే పదే అవే తప్పులతో, అవే భావోద్వేగాలతో జరగటంవలన సాధించిందేమిటో అర్థంకాని పరిస్థితి. ఆహ్వానాలదగ్గర భాషపోయి రాజకీయ పెత్తనం కనిపించటమే విడ్డూరం. ◆

4 సిద్ధూకి ఇబ్బంది

తదుపరి ఎన్నికలు జరగాల్సింది కర్ణాటకలో. ఆ రాష్ట్రం ప్రస్తుతం కాంగ్రెస్ చేతిలో ఉంది. దానిని నిలబెట్టుకోవాలి. పోటీగా బి.జె.పి. హిందూత్వ ఎజెండాతో సవాలు విసురుతున్నది. దీంతో దానిని తట్టుకుని గట్టి పోటీ ఇవ్వగలగాలి.

అటువంటి పోటీ గుజరాత్‌లో ఇచ్చేందుకు రాహుల్ గాంధీ అనుసరించిన విధానం కర్ణాటకలో సి.ఎమ్. సిద్ధరామయ్యకు ఇబ్బంది అవుతున్నది.

హిందూ సమాజాన్ని ఏకంచేస్తున్న బి.జె.పి. విధానానికి వ్యతిరేకంగా హిందూ సమాజాన్ని చీల్చి వీరశైవులు వేరే మతంవారంటూ, దానిని ఒక కొత్త మతంగా గుర్తించాలని తీర్మానం కూడా చేయించాడు సిద్ధరామయ్య. కాని గుజరాత్‌లో రాహుల్ గాంధీ దేవాలయాలవెంట తిరిగి, 'నేను భక్తుడిని', 'హిందువును' అని ప్రకటించి, హిందూ దేవాలయాలనన్నింటినీ వరసపెట్టి దర్శించాడు.

దేవాలయాలు దర్శించిన నియోజకవర్గాల్లో అధికశాతం కాంగ్రెస్ గెలుచుకుంది. ఇక ఇప్పుడు కాంగ్రెస్‌కి వచ్చే హిందువుల ఓట్లను చీల్చే ప్రచారం చెయ్యటం కష్టమవుతుంది రాహుల్‌గాంధీకి.

మరి ఆ ఎత్తుగడకు సవరింపు ఎలా తేవాలన్నది సిద్ధరామయ్యకి తలనొప్పి. ◆

5 వారిద్దరు ఒక్కటే

సి.పి.ఎమ్., బి.జె.పి. బద్ధ శత్రువులన్నది ప్రజలందరికీ తెలిసిన విషయం. పార్టీలపరంగా ఆ రెండూ భిన్నమేమో కాని ఆ రెండు పార్టీల నేతల లక్ష్యం మాత్రం ఒక్కటే కావటం గమనించాల్సిన విషయం. బి.జె.పి. అధ్యక్షుడు అమిత్‌షా నినాదం కాంగ్రెస్ ముక్త్ భారత్.

బిజెపి ఇతర విధానాలలో ఏ ఒక్కదానిని సిపిఎమ్ దాని నేతలు అంగీకరించరు. కాని అమిత్‌షా కాంగ్రెస్ ముక్త్ భారత్ నినాదం వినగానే సి.పి.ఎమ్.లోని ఒక నేత హృదయం పొంగుతుందట. ఆ సి.పి.ఎమ్. నేతే ప్రకాష్ కారత్. తాను పార్టీలో కీలకంగా ఉన్నంత కాలం కాంగ్రెస్‌ని వ్యతిరేకించటమే లక్ష్యం.

ఆ పార్టీకి ఎంత నష్టం జరిగినా పరవాలేదు. కాంగ్రెస్ ఎంతగా వెనకపడితే, ఆ స్థానాన్ని సిపిఎమ్ నింపగలదు. అప్పుడు బిజెపికి ధీటైన జాతీయ పార్టీ మనదే అవుతుందనేది ప్రకాష్ కారత్ పార్టీలో వాదిస్తున్నాడట. కాని సి.పి.ఎమ్.కి అంత సీన్ లేదన్నది ఆ పార్టీలోని మరో వర్గం వాదన.


అందువల్ల ఏ విషయం తేల్చక కాంగ్రెస్‌తో కొత్త అంశం వాయిదావేసుకుంటూవస్తున్నారు. కాంగ్రెస్‌తో చేతులు కలిపే మన పార్టీ 'మటాష్' అయింది. ఇక కాంగ్రెస్ ముక్త్ భారత్‌తో ముందుకెళదాం అంటున్నాడు కారత్. అది షాకి నచ్చుతున్న విషయం. ◆

6 పొత్తు చిక్కులు

గుజరాత్‌లో బి.జె.పి. ఓడిపోతుందేమోనన్న భావనతో కేంద్రంమీదికి పోలవరం ఆధారంగా గళం ఎత్తిన సి.ఎమ్.ని చూసి తెలుగు తమ్ముళ్ళు రెచ్చిపోయారు. గుజరాత్‌లో గెలుపుతర్వాత బి.జె.పి. రాష్ట్రస్థాయి నాయకులు గళంవిప్పి మిత్రపక్షంమీద విమర్శలు మొదలుపెట్టారు.

నిప్పు రాజేసిన సి.ఎమ్. చంద్రబాబునాయుడే హడావుడిగా పార్టీవారికి విమర్శలు వద్దు అని హెచ్చరికలు జారీచేయాల్సివచ్చింది. అది విని బిజెపి కూడా వెనక్కితగ్గవచ్చు. అయితే పైస్థాయిలో సర్దుబాట్లు, కిందిస్థాయిలో కొట్లాటలవల్ల ప్రజలకు ఎటువంటి సందేశాన్ని పంపుతున్నామన్నది ఇరు పార్టీలు కొద్దిగానైనా ఆలోచించాల్సిన విషయం.

ఒకరి అవసరం మరొకరికి ఉన్నచోట సర్దుబాట్లు తప్పవు. ఆ సర్దుబాటు ఏమేరకు, ఎలా ఉండాలనేది పైస్థాయిలో నిర్ణయం తీసుకుని కిందివారికి చెప్పకపోతే ఎవరి గల్లీలో వారు యుద్ధాలు మొదలుపెడితే పరిస్థితి ఎలా ఉంటుందో శివసేనతో జరుగుతున్న యుద్ధం చూస్తే బి.జె.పి.కి అర్థమవుతుంది.



ఆడిషనంటే హారిబుల్

తాలినుంచి తాప్సీపన్ను సినిమా ఛాయిస్‌లు భిన్నంగానే ఉంటూవచ్చాయి. తెలుగులో సంఖ్యలో చాలా సినిమాలే చేసినా సరైన ఛాయిస్ లేదంటూ బాలీవుడ్‌కు చెక్కేసింది.

అక్కడ వరసవిజయాలు చేజిక్కించుకుంటూ తనఐరన్‌లెగ్‌ఇమేజ్‌ను లక్కీ 'బేబీ' ఇమేజ్‌గా మార్చుకోగలిగింది. మరోసారి 'ఆనందోబ్రహ్మ' అంటూ తెలుగులో ట్రైచేసింది. తాప్సీపన్నుతో ఇంటర్వ్యూ విశేషాలు.

సాఫ్ట్‌వేర్ వృత్తినుంచి గ్లామర్ ప్రపంచంలోకి ఎందుకు వచ్చేశారు?

నాకు మేథమేటిక్స్ అంటే ఇష్టం. కాబట్టి అందులో డిగ్రీచేశాను. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను అయ్యాను.

చాలామంది నేనుమోడల్‌ను ఐతే బావుండేదనేవాళ్ళు. నా జీవితం ఎడ్వెంచరస్‌గా వుండాలన్న కోరిక ఉన్న నేను అనుభవం కోసం షూట్ ఇచ్చాను.

అదృష్టవశాత్తూ వెంటనే మంచి స్పందన లభించింది. చాలా ప్రింట్ ఎడ్వర్‌టైజ్‌మెంట్లకు షూటింగ్ ఆరంభించాను.తర్వాత చాలామందికాస్టింగ్ డైరెక్టర్లు నన్ను అప్రోచ్ అయ్యారు.

మీ కెరీర్‌ఛాయిస్‌లను మీ కుటుంబం సపోర్ట్ చేసిందా?

లేదు. మొదట్లో అంగీకరించలేదు. మా అమ్మ సపోర్ట్‌చేసేదికాని, మా నాన్న బాగా షాకయ్యారు.

ఇదంతా నా చదువుకు ఆటంకం అవుతుందని భయపడ్డారు. కాని, అలా ఏమీకాదని ఆయనకు హామీ ఇచ్చాను.అయినా, ఆయన నన్ను నమ్మలేదు. తర్వాత నాపిక్చర్లనుమంచి ఎడ్వర్‌టైజ్‌మెంట్లలో, బ్యానర్లు, మేగజైన్లలో చూసి, గ్లామర్ ప్రపంచం చెడ్డది కాదని విశ్వసించారు. నేను మంచి పనే చేస్తున్నానని ఆయన నన్ను ఆమోదించడానికి అంత టైమ్‌పట్టింది.

తర్వాతసినిమాల్లోకి ఎలావచ్చారు?

నాలోని హైపర్‌యాక్టివ్ గుణంవల్ల నేమో ఏ మోడలింగ్ ఎసైన్ మెంట్లు వచ్చినా చేయాలని నిర్ణయించు కున్నాను. దక్షిణాదినుంచి ఆఫర్లు బాగా రావడం మొదలైంది.

భాషరాదు, నటనరాదు ఎలాచేస్తుందని చాలామంది అన్నారు. ఎవరైనా నేర్చుకుంటారు. ఇక్కడికి వచ్చిన తారలు చాలామంది ఉత్తరాదివాళ్ళే. వాళ్ళంతా అన్నీ నేర్చుకున్నారు. నా పిక్చర్లతో అవకాశాలే తప్ప, ఆడిషన్లు చెయ్యలేకపోయాను. ఇప్పటికీ నేను సరిగ్గా ఆడిషన్లు చెయ్యలేను.

మరప్పుడు వాళ్ళు మిమ్మల్ని ఏ విధంగా జడ్జ్ చేస్తారు?

నటనలోని తొలిదశలో నన్ను ఫోటోలు తీసేవాళ్ళు.నా పాత పని ఆధారంగా కొత్తపని లభించేది. బాలీవుడ్‌కు వెళ్ళినప్పుడుకూడా 'చష్మే బద్దూర్' కోసం డేవిడ్ సర్ కాని, ఇతరులు కాని నన్ను ఆడిషన్ చెయ్యలేదు. విభిన్న యాంగిల్స్‌లో ఫోటోలు తీశారు.

ఆడిషన్ ఆధారంగా నేను ఒక్క సినిమా ఛాయిస్ కూడా పొందలేదు. నాకు ఆడిషన్లంటే భయం, హారిబుల్. ట్రైనింగ్ తీసుకున్న తారను కాదు. మొదటి నుంచి నటించాలని ఆత్రుత పడలేదు. అంటే నటనను నేర్చుకోవడం వంటివన్నీ సెట్స్‌పైనే సాధ్యపడ్డాయి. నటన నాకుస్పాంటేనియస్‌గావచ్చింది.

డేవిడ్‌ధావన్‌తో 'చష్మే బద్దూర్' చేశారు. 'జుడ్వా 2'చేస్తున్నారు. ఎటువంటి అనుభవం ఉంది?

రెండింటిఅనుభవం ఒక్కటే. ఆయ నకేంకావాలోస్పష్టంగాచెప్తారు. సెట్స్‌లో ఆయనచాలా ఎనర్జిటిక్‌గావుంటారు.

బ్రేక్‌డౌన్ క్షణాలున్నాయా?

లేదు. నేను ఏ దశలోనూ బ్రేక్‌డౌన్ కాలేదు. అయితే ఫ్రస్టేషన్ భావాలు కలిగిన సందర్భాలున్నాయి.

'జుద్వా 2'లో షూటింగ్‌లో జాక్వెలిన్‌తోమీ ఈక్వేషన్ ఎలాఉంది?


నిజానికి, షెడ్యూల్‌రీత్యా మేము అసలు కలిసి షాట్ చెయ్యనే లేదు. రెండు రోజులపాటు విడివిడిగా ఎవరి షాట్స్ వాళ్ళం చేసేశాం.


తర్వాత ఓసారి కలిశాం అంటే కూర్చుని మాట్లాడుకునేంత ఖాళీమాకు అస్సలు దొరకలేదు. అంతేకాని మా నడుమ ఎలాంటి వ్యత్యాసాలూలేవు.

విజయం త్వరగా వచ్చిందనుకుంటున్నారా? ఆలస్యంగానా?

'పింక్' సినిమాకు ముందు నా విషయంలో అన్నీ స్లోగా సాగుతున్నాయని అన్నవారున్నారు. 'పింక్'తర్వాత సుదీర్ఘ కాలం వేచి చూశాక ఫలం దక్కిందని అన్నారు. అదే 'పింక్'కు, 'నామ్ షబనా'కు నడుమ ఎక్కువ గ్యాప్‌వుంటే ఏమనేవారో. త్వరగా, ఆలస్యంగా... అని చెప్పడానికి లేదనుకుంటున్నాను. నెమ్మదిగా, స్థిరంగా సాగానేమో.

ఎవరితో కలిసి పనిచేయాలనుకుంటున్నారు?





దక్షిణాదికి తొలి ఛాయిస్ ఎందుకు ఇచ్చారు?

నేను ఛాయిస్ ఇవ్వలేదు. నన్ను అక్కడ ఎంచుకున్నారు. నటించాలన్న ఆలోచన ఉన్నప్పుడు బాలీవుడ్ అవకాశం ఇవ్వలేదు. పెద్ద బ్యానర్లనుంచి, దక్షిణాదిలో పెద్ద అవకాశాలు వచ్చాయి. బాలీవుడ్‌లో కొత్త దర్శకులు, నిర్మాతలు, నటులు ఉన్న అవకాశాలు వచ్చాయి. మొదట్లో ఎవరో ఒకరులే అని పనిచేయాలని అనుకోలేదు. దక్షిణాదిలో పెద్ద అవకాశం రావడంతో మొదటి సినిమా విడుదలకాకముందే మూడు సినీ అవకాశాలు వచ్చాయి.

చాలామంది దర్శకుల్తో ముఖ్యంగా మణిరత్నం గారితో. ఈ విషయాన్ని నా మొదటిసినిమానుంచి చెప్తున్నాను.

'నామ్ షబనాకు' మీకు శారీరక, మానసిక ఫిట్‌నెస్ అవసరమైంది కదా-ఎలా సిద్ధం అయ్యారు?

దాదాపు ఏడాదిపాటు ప్రిపేర్ అయ్యాను. 'బేబీ' చేయగానే వాళ్ళు నాకు మార్షల్‌ఆర్ట్స్ నేర్చుకోవాల్సిందిగా చెప్పారు. దాంతో ప్రతిరోజూ రెండున్నర గంటలు నేర్చుకునేదాన్ని.

మీగురించి ఇతరులకు తెలియని విషయం ఏమిటంటారు?

నేను పోషించిన పాత్రలవల్ల మాత్రమే తాప్సీ చాలా సీరియస్, స్ట్రాంగ్ అని భావిస్తారు.

నేను స్ట్రాంగే కాని, బాగా క్లమ్సీ కూడా. నాతో కలిసి పనిచేసిన వారికి నాలోని వ్యంగ్యం, చతురత, సరదా అర్థం అవుతాయి. నేను చాలా అల్లరి చేస్తుంటా అని చెప్పింది తాప్సీ.

అయినపూరి సుజాత

ఫర్ U

It is only happiness can keep us young

పగటి కలలు

వయస్సుతో నిమిత్తం లేకుండా ఎటువంటివారైనా, ఏదో ఒక సందర్భంలో పగటి కలలు కనడం కద్దు. పగటి కలలు కనేవారు ఎందుకూ పనికిరానివారని అంటుంటారుకాని, పగటి కలలు కనడం మంచిదే నన్నది జార్జియా పరిశోధకుల అభిప్రాయం.

కలలు కనేవారిలో మెదడు చురుగ్గా వుంటుందని, ప్రభావవంతంగా పని చేస్తుందని ముఖ్యంగా టీనేజ్ పిల్లల్లో సృజనాత్మకత వుంటుందని పరిశోధకులు వివరించారు. అదేపనిగాకాక అప్పుడప్పుడు పగటి కలల్లో విహరించడం మంచిదేనంటున్నారు. ◆

ఒకే సమయం

శారీరక గడియారం సక్రమంగా పనిచేయాలంటే ప్రతిరోజూ రాత్రివేళ ఒకే సమయానికి పడుకుని, ఒకే సమయానికి నిద్ర లేస్తుండాలి. పడుకునేముందు లేదా సాయంత్రం వేళల్లో కెఫైన్ పదార్థాలు తీసుకో కూడదు. వీలైతే ఉదయం వేళ వ్యాయామాలు చేస్తుం డాలి. దీనివల్ల రాత్రులు నిద్రపడుతుంది.

సాయంవేళల్లో వ్యాయామాలు నిద్ర సరిగ్గా పట్టనీ యవు. చల్లగా, తగుమాత్రం వెలుతురు గల గదిలో నిద్రకు ఉపక్రమించాలి. నిద్రపోయేముందు కంప్యూ టర్లు, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్లు వంటివి వాడకుండా మెదడును నిద్రకు సిద్ధంచేయాలి. ◆

జీర్ణకారి

ఏ రెస్టారెంట్‌కు వెళ్ళినా భోజనం పూర్తవగానే షుగర్ కోటెడ్ సోంపు ఇస్తుంటారు. తిన్న ఆహారం సులువుగా జీర్ణంకావడానికి ఇది సహకరించడమే ఇందుకు కారణం. ఆరోగ్యాన్ని పరిరక్షించగల అనేక అత్యవసర గుణాలు వీటిలో లభిస్తాయి.

డైటరీ ఫైబర్, కాపర్, ఐరన్, పొటాషియం, మెగ్నీ షియంవంటివి లభిస్తాయి. ఎనర్జీని ఇవ్వగలరు.

ఎ, ఇ, సి విటమిన్‌లు, బి కాంప్లెక్స్ లభిస్తాయి. ఆహారం తిన్నతర్వాత కొన్ని సోంపు గింజలు నోట్లో వేసుకుని నెమ్మదిగా నములుతూ మింగితే జీర్ణవ్యవ స్థపై మంచి ప్రభావం ఉంటుంది. సోంపును పొడిచేసు కుని పదార్థాల తయారీలోనూ కలుపుకోవచ్చు. ◆

ఫ్లేవర్ కాదు ప్లెయిన్

ఏ పదార్థాలయినా మంచి ఫ్లేవర్ వుంటే వెంటనే ఆకర్షిస్తాయి. చూడగానే తినాలనిపిస్తుంది. అయితే ఫ్లేవర్ కాకుండా ప్లెయిన్‌గా వుండేవాటికి ప్రాధాన్య మివ్వాలని నిపుణులు సూచిస్తున్నారు.

ఉదాహరణకు ప్లెయిన్ యోగర్ట్ ప్రొటీన్‌కు, క్యాల్షి యమ్‌కు మంచి ఆధారం. అదే ఫ్లేవర్డ్ రకాలు ఎంచు కోవడంవలన అనవసర చక్కెరలు, ఇతరాలను ఆహా రంలో జొప్పించినవారవుతారు.

క్విక్ ఓట్స్, అదనపు చక్కెర ఎడిక్టివ్‌లకు మరో ఉదాహరణ. సాదా ఓట్స్ ఎంచుకుని స్వంతంగా, ఆరోగ్యపూరిత పదార్థాలు జతచేసుకోవడం మంచి ఛాయిస్. ఇలాగే ఎన్నో పదార్థాల ఎంపికలో ఫ్లేవర్‌కు ప్రాధాన్యం ఇవ్వక సాదాగా వుండే సహజ పదార్థా లకు ప్రాధాన్యం ఇస్తుండాలి. ◆

వెయిట్‌లాస్

వెనిగర్ అనే పదం తరచూ వినపడుతుంటుంది. వెనిగర్‌లో ముఖ్యంగా యాపిల్ సిడార్ అనేక సౌందర్య, ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి.

యాపిల్స్‌ను, ఈస్ట్‌ను కలిపి పులియబెట్టి తయారుచేసేదే యాపిల్ సిడార్ వెనిగర్.

ఈ విధంగా పులియబెట్టడంవల్ల ఎసిడిక్ యాసిడ్ బలహీనపడుతుంది. దీనిలో యాంటీ మైక్రోబియల్ గుణాలవల్ల జీర్ణశక్తికి సహకరిస్తుంది. ప్రొబయాటిక్‌గా పనిచేస్తుంది. వేడినీళ్ళలో కొద్ది చుక్కలు వెనిగర్ వేసు కుని తాగడంవల్ల బరువు తగ్గుతారు.

హార్ట్‌బ్లాకేజ్ లేదా అత్యధిక కొలెస్ట్రాల్‌గలవారికి సహజ క్లెన్సర్‌గా ఉపకరిస్తుంది. కొద్ది చుక్కలు వెని గర్ వేసుకుని వేడినీరు తాగడంవల్ల గొంతునొప్పి, మంట తగ్గుతాయి.గొంతులో బ్యాక్టీరియాను నశింప జేయగల గుణం కలిగివుంటుంది. ◆

తినాల్సిన వేళలు

కోడిగుడ్లలో లభించే పోషకాల గురించి ప్రత్యే కంగా ప్రస్తావించుకోనవసరంలేదు. ఉడికించిన గుడ్డును తినడంవలన శరీరానికి తగినంత శక్తి లభి స్తుంది. అయితే చాలామందికి గుడ్డు ఉడకబెట్టాక ఎంతసేపటిలో తినాలన్న విషయం తెలియదు.

గుడ్డును ఉడికించగానే తినేయడం మంచిది. అలా కుదరని పక్షంలో మూడుగంటల్లోగా తినే యాలి. లేనట్లయితే గుడ్డుపై వైరస్, బ్యాక్టీరియా చేరిపోతాయి. ఉడకబెట్టిన గుడ్డును ఫ్రిజ్‌లో భద్రపరి చినా దాన్ని ఒక్కరోజులో తినేయాలికాని, ఓ రెండు మూడు రోజులు అలాగే ఉంచేయకూడదు.

ప్రతిరోజూ తాజాగా ఉడకబెట్టిన గుడ్డు తింటుంటే వ్యాధినిరోధకశక్తి పెరుగుతుంది. ◆



Courtesy : FEMINA

ప్రయోజనాలు అనంతం

క్యాబేజీ ఉడుకుతుంటే వచ్చే వాసన చాలా మందికి నచ్చదు. ఇదే కారణంతో దాన్ని దూరంగా ఉంచేస్తుంటారు కూడా. కాని, ఈ కూరగాయలో లెక్కలేనన్ని ప్రయోజనాలు ఉంటాయి.

సి విటమిన్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది ఫ్రీర్యాడి కల్స్‌ను అడ్డుకుంటుంది. ఇన్‌ఫెక్షన్ల నివారణకు క్యాబేజీలోని సల్ఫర్ ఉపకరిస్తుంది. యాంటీ-ఇన్‌ఫ్లమే టరీగా పనిచేస్తుందికాబట్టి కీళ్ళనొప్పులు, జ్వరం, ఎలర్జీలు, దురదలు రాకుండా అడ్డుకుంటుంది.

మెదడు పనితీరుమీద మేలుచేస్తుంది. వయస్సు పెరిగేకొద్దీ వచ్చే మతిమరపు, అల్జీమర్స్‌ల నుంచి పరిరక్షించగలదు. ఇన్‌ఫెక్షన్‌లను నివారించడంలో క్యాబేజీలోని సల్ఫర్ ఉపయోగకరంగా ఉంటుంది.

సల్ఫర్ లోపిస్తే గాయాలవంటివి త్వరగా తగ్గవు. మెగ్నీషియం, క్యాల్షియమ్, పొటాషియం సమృద్ధిగా ఉండి ఎముకపుష్టికి దోహదపడుతుంది.

Cell : *81860 00039* www.themoneyworkshop.com



సురేష్ పద్మనాభన్



చాలామంది ఆఫీసు సమస్యలను ఇంటికి, ఇంటి సమస్యలను ఆఫీసుకి తీసుకురావడం చేస్తుంటారు. అలాకాక ఆఫీసు పనిని, ఇంటి బాధ్యతలను సమన్వయంతో నిర్వహించగలిగే వారికి ఒత్తిడి వుండదు. వారు ప్రశాంతంగా జీవించగలుగుతారు.

Slow and steady wins the race.

మనీబాబా జీవితంలో విజయం సాధించిన ఉద్యోగి. ఆఫీసులో ఎప్పుడూ ఆనందంగా కనిపిస్తాడు. మనీబాబాకి ఆప్తమిత్రుడు, సహ ఉద్యోగి అయిన చింతా మోహన్‌కి అతన్ని చూస్తే అసూయగా వుండేది. మనీబాబా ఆనందం వెనుకవున్న రహస్యం ఏమిటో తెలుసుకోవాలని మనీబాబా దగ్గరికెళ్ళి-

"మీకు అభ్యంతరం లేకపోతే నేను ఒకరోజు మీతోపాటు మీ ఇంట్లో వుండి మీరు ఆనందంగా ఎలా వుండగల్గుతున్నారో చూడాలనుకుంటున్నాను" అని అడిగాడు. మనీబాబా అంగీకరించాడు.

ఆ రోజు ఆఫీసులో పనిఒత్తిడి బాగా వుంది. మనీ బాబా అనుకున్నట్లుగా పని చేయలేకపోయాడు. చెయ్యాల్సిన పనులు అనేకం మిగిలిపోయాయి.ఎంత కష్టపడినా, పనులు పూర్తికాక అలసిపోయాడు.

ఇది చదివినవారికి డబ్బు వశమవుతుంది

అలాంటి సాయంత్రాన ఆఫీసు టైమ్ తర్వాత చింతామోహన్‌మనీబాబా వెంట అతని ఇంటికెళ్ళాడు. ఇంట్లోకి అడుగుపెట్టేముందు మనీబాబా ప్రత్యేకంగా ఒక పనిచేయుటం గమనించాడు. ఇంటిగుమ్మం బయుట వున్న ఒక మేకుకు తన భుజం మీదున్నసంచిని తీసి తగిలించినట్టు చేశాడు నిజానికి అతని భుజాన సంచి లేదు. ఐనా ఊహాజనితంగా తీసి తగిలించాడు. అలా తగిలించి ఇంట్లోకి అడుగుపెట్టాడు.

అలాసంచి తగిలించినట్టుచేయగానే మనీబాబాలో మార్పు వచ్చింది. అప్పటివరకు ఆఫీసులో అనుభవించిన బాధ, ఒత్తిడులు మాయమయ్యాయి. హాయిగా పిల్లలను, భార్యను పలకరించాడు. పిల్లలతో ఆటలాడాడు. భార్యకి వంటఇంటిలో సహాయం చేయటంతో ఆమె ఎంతో ఆనందపడింది. మనీబాబా భార్యా, పిల్లలతో ఆనందంగా గడిపాడు.

ఒక సాధారణ రోజును కూడా పండుగరోజులా గడిపిందా కుటుంబం. ఇదంతా అతిథిగా వచ్చిన చింతామోహన్ గమనిస్తున్నాడు.ఇదే కాదు... మరుసటిరోజు మరో వింతను గమనించాడతను. మనీబాబా ఉదయం ఆఫీసుకు బయలుదేరేముందు గత రాత్రి గుమ్మం బయుట తగిలించిన సంచిని తిరిగి తీసుకుని భుజాన వేసుకున్నట్టుగా చేసి ఆఫీసువైపు బయలుదేరాడు. ఆఫీసుకు చేరగానే మళ్ళీ పనిలో పడ్డాడు. పూర్తిగా పనిలో నిమగ్నమయ్యాడు.

నిన్న ఆఫీసులో మిగిలిపోయిన పనులు, పరిష్కారం కాకుండా వున్న అంశాలను వడివడిగా చేయసాగాడు. ఇదంతా వెంటవుండి శ్రద్ధగా గమనిస్తున్న చింతా మోహన్ 'ఆ సంచి తగిలించి తిరిగి తీసుకునే పని ఏమిటి?' అని మనీబాబాని అడిగాడు.

"ఆఫీసులో సమస్యలు ఇంటిలోకి తీసుకువెళ్ళకూడదనేదానికి ప్రతీకగా నేను ఇంటిగుమ్మం దగ్గర ఆఫీసునుండి తెచ్చిన సంచిని వదిలేస్తాను.

అయితే ఆఫీసులో పనులు ముఖ్యమైనవి. వాటిని పరిష్కరించాలి కాబట్టి ఆఫీసుకు వచ్చేటప్పుడు తిరిగి ఆ సమస్యలసంచినిమళ్ళీ ధరించి బయులుదేరతాను. ఇంటిదగ్గరి సంగతులను అక్కడే వదిలేసివస్తాను. కాబట్టి కొత్తఉత్సాహంతో ఆఫీసులోపనిచేయుగల్గుతాను.సమస్యలను పరిష్కరించగల్గుతాను. అదే నా విజయురహస్యం"అని మనీబాబా వివరించాడు.

అసలు సమస్య ఏమిటంటే చాలామంది ఆఫీసు సమస్యలను ఇంటికి మోసుకువెళ్ళటం, ఇంటి సమస్యలను ఆఫీసుకు తీసుకురావటం చేస్తుంటారు. దాని వలన ఆఫీసులో పూర్తి సమర్థతతో పనిచేయులేరు. ఇంటిదగ్గర కుటుంబసభ్యులతో జీవితం ఆనందంగా గడపలేరు. దీనిమూలాన కీలకమైన వృత్తిబాధ్యతల్లోను, కుటుంబబాధ్యతల్లోనూ విఫలమవుతారు.

ఉదయుం ఆఫీసుకు రాగానే 5 నుండి 10 నిముషాలు ధ్యానం చేస్తే ఎంత బాగుంటుంది. దీనివలన ఆఫీసుపనిని కొత్తశక్తితో తాజాగా ఆరంభించగల్గుతాం. ఇలాగే ఇంటికి చేరినప్పుడూ చేయాలి.

ఇటు ఆఫీసుపనికి, అటు ఇంటి బాధ్యతలకు మధ్య స్పష్టమైన గీత గీయుగలగటం అవసరం.

అలా గీసుకుని ఆ గీత వెనుక ఆ పనిచేయుగలిగినవారికి ఒత్తిడి వుండదు. వారు ప్రశాంతంగా జీవించగలుగుతారు. **(వచ్చేవారం వస్తా)**


ఈ చలిలో...






5.1.2018

Courtesy: VANITHA





కదిలే బొమ్మల కబుర్లు

అయ్యో! పాపం!

పరిశ్రమలోకి వచ్చి చానాళ్ళయిపోయినా ప్రేక్షకులుమాత్రం ఎందుకనో శ్రద్ధాదాస్‌ను శ్రద్ధగా చూడడం లేదు.

సినిమాల సంఖ్యా ఓకే, గ్లామర్ విందూ పసందే. కాని, పిల్ల ఇమేజ్‌మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందాన ఉంది. ఆ మధ్య 'గరుడవేగ' సినిమా గురించిన ప్రమోషన్లలో ఎడాపెడా పాల్గొంటూ, తనేదో పేద్ద రోల్ చేసినట్లు బిల్డప్ ఇచ్చింది.

కాని సినిమా విడుదల తరువాత ఆమె రేంజ్ ఏమీ పెరగలేదు. దీంతో సినీ అవకాశాలకోసం ఎదురుచూస్తూ, పబ్లిక్ ఫంక్షన్లకు బుల్లి బుల్లి పీలికల దుస్తులతో వచ్చి హడావిడి చేస్తోంది. వస్త్రధారణ వర్కవుట్ అవుతుందా? ఏంటి? ◆





భాషల్లో సాయం

'సాహో' సినిమా గురించో, సహనటుడు ప్రభాస్ గురించో శ్రద్ధాకపూర్ ఏం చెప్పినా, ఏది పోస్ట్ చేసినా సదరు వార్త వైరల్ అయిపోతున్నది. బహుశా ఆమెకు గల ఫాలోయింగ్ దీనికి కారణం కావచ్చునేమో.

ప్రభాస్ గురించి ట్విట్టర్‌లో అడిగిన ప్రశ్నలకు ప్రశంసలతో జవాబులు ఇచ్చింది.

"నేను తినే ఆహారం విషయంలో కూడా ప్రభాస్ ఎంతో శ్రద్ధ వహించారు.

పరిచయం అయిన కొద్దిరోజుల్లోనే మేం ఇద్దరం స్నేహితులం అయ్యాము.

తెలుగు డైలాగుల విషయంలో ప్రభాస్ నాకు సాయపడితే, హిందీ డైలాగుల్లో నేను సాయపడతాను అని మా ఇద్దరి నడుమ ఒప్పందం కుదిరింది" అంటూ నవ్వులతో చెప్పింది శ్రద్ధాకపూర్. ◆

Review

కొత్త ఓకె. పాత రోతే

పాడిందే పాడరా అన్నది గతకాలపు సామెత. తీసిందే తీయరా అన్నది టాలీవుడ్ దర్శకులు వంటపట్టించుకున్న సామెత. అందుకే వండిన కథలే మళ్ళీ మళ్ళీ మైక్రో ఓవెన్‌లో పెట్టి, వేడిచేసి, కొత్తడిష్ అన్నట్లు వడ్డిస్తుంటారు. ఆ మధ్య వచ్చిన రేసుగుర్రం, హైపర్, జవాన్‌ల తరహాలో మరో సినిమా ఇప్పుడు వచ్చింది. అదే ఎమ్‌సిఎ (మిడిల్ క్లాస్ అబ్బాయ్).

ఇంట్లోవాళ్ళకి విలన్‌నుంచి ఆపదరావడం, హీరో వాళ్ళకి బాసటగా నిలవడం. సింగిల్ లైన్‌లో చెప్పాలంటే ఇదీ సినిమా. దీనికి కాస్త వదిన-మరిది అనుబంధాల మసాలా జోడించారు. దానికి యూత్ ఫుల్ ప్రేమ, మధ్యతరగతి భావజాలం అనే తాళింపు జత చేశారు. ఇలా తయారయిన వంటకం ఎలా ఉందో చూసేముందు కథ ఏమిటో చూద్దాం.

జ్యోతి (భూమిక) రవాణాశాఖలో ఉన్నతాధికారి. ఆమెకు వరంగల్ బదిలీ అవుతుంది.

ఆమెకు తోడుగా వస్తాడు మరిది నాని (నాని). అక్కడ పల్లవి (సాయిపల్లవి) పరిచయం అవుతుంది. వారిద్దరిమధ్య ప్రేమ చిగురిస్తుంది.

ఇలాంటిటైమ్‌లో వరంగల్‌లో అక్రమంగా బస్సులు నడిపే శివ (విజయ్) ఆటకట్టిస్తుంది జ్యోతి. దాంతో ఆమెను చంపేయాలని చూస్తాడు శివ. వదినకు అండగా నిలబడతాడు నాని. ఇలా మలుపు తిరిగిన కథ ఎలా ముగిసిందన్నది మిగిలిన సినిమా.

దర్శకుడు అనుకున్న లైన్ చిన్నది. అతి చిన్నది. దీనికి అతగాడు జోడించిన వ్యవహారాలు బోలెడు. వదిన-మరిది మధ్య ఆప్యాయత అనురాగాలు.మధ్యతరగతి బతుకు శైలి. ఓ యువజంట ప్రేమ్ కహానీ. ఓ సైకో విలనిజం. ఇవన్నీ కలిస్తే, బేసిక్‌గా ఆ ఉన్న ఆ ఓల్డ్‌థ్రెడ్‌కాస్తా కొత్తగా కనిపిస్తుందని అనుకున్నాడు దర్శకుడు వేణు శ్రీరామ్.

మధ్యతరగతి జనాల లివింగ్ స్టయిల్ అన్నది ఓ కొత్త పాయింట్‌గా తీసుకుని, దాంట్లో హీరో-విలన్‌ల పోరు అనే మాస్ ఎలిమెంట్‌ను జోడించాలనుకున్నాడు. కానీ దర్శకుడి స్టామినా అందుకు సరిపోలేదు. తొలి సగాన్ని ప్లాన్డ్‌గానే నడిపాడు.

కానీ మాస్ ఎలిమెంట్ అయిన విలన్ ఎపిసోడ్‌ను కొత్తగా ఆలోచించలేకపోయాడు. నిజానికి ఇదే కథను అన్నదమ్ములు-వదిన-మరదలు మధ్య భావోద్వేగాలతో కూడిన కథనంగా మలుచుకోవచ్చు. దానికి



మధ్యతరగతి నేపథ్యం తీసుకోవచ్చు. కానీ యువతకు పట్టదేమో? మరీ డ్రయ్‌గా ఉంటుందేమో అని అనుకునివుండొచ్చు. అందుకే ఈ దారి తొక్కాడు.

అలాంటప్పుడు పాతదో, కొత్తదో బలమయిన విలన్ ట్రాక్, విలనిజం ఉండాలి. అది పండాలి. పైగా ఇప్పుడు జనం వినోదాన్ని కోరుకుంటున్నారు. అది మిస్‌కాకూడదు. ఇక్కడే దెబ్బతినేశాడు దర్శకుడు. తొలిసగం మొత్తం కాస్త విభిన్నంగా, కాస్త కొత్తగా నడిచింది. మరీ అద్భుతంగా లేకపోయినా ఓ మంచి సినిమానే చూస్తున్నామన్న భావన కలిగించింది.

కానీ తీరా ద్వితీయార్థం ప్రారంభమయ్యాక తొలి సగంలోని ఫ్రెష్‌నెస్ మాయమైంది. ఫన్, రొమాంటిక్ మూవ్‌మెంట్స్ ఎగిరిపోయాయి. కేవలం ఓ పక్కా మాస్ యాంగిల్‌మాత్రం మిగిలిపోయింది. అదికూడా చాలా సాదాసీదాగా పేలవంగా జారిపోయింది.

దీంతో ఎమ్‌సిఎ సినిమా తొలిసగం బాగున్నట్లు, మలిసగం తలపోటు అన్నట్లు మారిపోయాయి.

తొలిసగంలో కాస్సేపు మధ్యతరగతి వ్యవహారాలు, మరికాసేపు యువతకుపట్టే లవ్‌ట్రాక్ పక్కాగా మిక్స్ చేయుగలిగిన దర్శకుడు మలిసగంలోకి వచ్చేసరికి పరమరొటీన్ విలన్ యాంగిల్‌ను ఎంచుకున్నాడు.

హీరో ఫొటోగ్రాఫిక్ మెమరీ అనే పాయింట్ చుట్టూనే విలన్-హీరో కాన్‌ఫ్లిక్ట్ రన్ చేసుకునివుంటే, దానికి తగినట్లు సన్నివేశాలు రాసుకునివుంటే భలే సినిమాగా మారివుండేది.

కానీ అలాంటి సన్నివేశాలు రాసుకోవాలంటే దర్శకుడికి చాలా స్టామినా కావాలి.కానీ వేణు శ్రీరామ్‌కు అంత వున్నట్లు కనిపించలేదు.

ఇలాంటి సినిమాకు మాంచి అనుకూల అంశం ఏమిటంటే హీరో నాని,హీరోయిన్‌సాయిపల్లవి. బ్రహ్మాండమైన జోడీ. ఇద్దరికి ఇద్దరు మంచి ప్రతిభా ప్రదర్శన చేయగలిగినవారు. వాళ్ళిద్దరు కలిసి ఈ సినిమాను చాలావరకు కాపాడారు.

కానీ వాళ్ళు కాకుండా మిగిలినవాళ్ళు ముఖ్యంగా విలన్ విజయ్ చేసిందికానీ, అతనిచేత చేయించుకున్నది కానీ ఏమీలేకపోయింది.

భూమిక చాన్నాళ్ళతరువాత స్క్రీన్‌మీద కనిపించినా సింగిల్ ఎక్స్‌ప్రెషన్‌కే పరిమితమైపోయింది. సాంకేతికంగా కూడా సినిమా దెబ్బతినేసింది. బలమైన డైలాగులు ఏమీలేవు.

తొలి సగంలో ఫన్ కాస్త పండించగలిగారు. సంగీతం సినిమాకు అతిపెద్ద మైనస్. పాటలు ఓ మాదిరి అనుకుంటే నేపథ్య సంగీతం పూర్తిగా పాతవాసన కొట్టింది. సినిమాటోగ్రఫీ జస్ట్ ఓకె.

మొత్తంమీద కేవలం నాని, సాయిపల్లవి చరిష్మా మీద ఆధారపడి నడిచే సినిమా. వాళ్ళకోసం వెళ్ళి, వాళ్ళను చూసి ఆనందిస్తూ, ద్వితీయార్థం చూసి నిట్టూర్చి వెనక్కురావాల్సిందే.

ప్లస్‌పాయింట్స్...

తొలిసగం

నాని, సాయిపల్లవి

మైనస్‌పాయింట్స్...

మలిసగం, విలన్ ట్రాక్

పంచ్‌లైన్

మంచి సినిమా అవ్వలేదు (ఎమ్‌సిఎ) ◆



పనిపట్ల నమ్మకం

'చంబల్' పాత్రకోసం భూమిపడ్నేకర్ బోల్డన్ని యాక్షన్ సన్నివేశాలు చేయాల్సివుంటుందట. డెకాయిట్‌గా నటిస్తున్న భూమి ఈ ప్రాజెక్టుకోసం ఇప్పటికే చాలా కసరత్తులు చేశానంటున్నది.

సినిమా షూటింగ్ ఆరంభానికి ముందుగా కుటుంబంతో వీలున్నంత సమయం గడపాలి అన్నది తన కోరిక అని చెపుతోంది.

"ఎందుకంటే సినిమా మొదలయ్యాక చాలా కాలం దూరంగా ఉండాల్సివస్తుంది. మంచి సినిమాల ఎంపికను ఇలాగే కొనసాగించగనని భావిస్తున్నాను. పనిపట్ల నాకు వున్న నమ్మకమే నాకు ఉపకరిస్తుందని భావిస్తా" అని చెప్పింది. ◆

Review

సోల్‌మేట్... సెల్‌ఫోన్

గతంలో ఒకటికి రెండుసార్లు వచ్చిన లైన్‌నే తీసుకుని 'హలో' అంటూ కొత్తగా చెప్పే ప్రయత్నం చేశాడు దర్శకుడు విక్రమ్ కె.కుమార్. చిన్నప్పుడు ఇష్టపడ్డ ఇద్దరు వేరువేరు తీరాలకు చేరి, పెద్దయ్యాక ఒకరి కోసం ఒకరు అన్వేషించి,ఎలా కలిశారన్నది ఆ లైన్.


గతంలో 'మనసంతా నువ్వే'లాంటి సినిమాలు ఈ లైన్‌తోనే వచ్చాయి. అయితే ఈసారి విక్రమ్ కుమార్ అదే లైన్‌ను, తనదైన స్టైల్‌లో కాస్త భారీగా చెప్పే ప్రయత్నంచేశాడు. ఇంకా క్లియర్‌గా చెప్పాలంటే మరి కాస్త అందంగా, వర్ణమయంగా, ఫెయిర్ టేల్ మాదిరిగా చూపించాలని ప్రయత్నించాడు.

ఇంతకీ పాతదే అయిన 'హలో' కథేంటంటే... అనాథైన శీనుకు కలవారి అమ్మాయి జున్ను పరిచయమవుతుంది. రోజూ వందరూపాయలు ఇస్తుంటుంది. అలాంటి టైమ్‌లో జున్ను తండ్రికి ఢిల్లీకి బదిలీ అవుతుంది. వెళ్ళిపోతూ, వెళ్ళిపోతూ ఓ వందనోటుమీద తన ఫోన్ నెంబర్ రాసి ఇచ్చి వెళ్తుంది.

కానీ తోటి రౌడీ కుర్రాడు శీను దగ్గరనుంచి ఆ నోటు లాక్కుని చక్కా పోతాడు. ఆ నోటుకోసం పరుగెడుతూ కారు కిందపడతాడు శీను. కారును నడిపే పెద్దావిడ (రమ్యకృష్ణ), ఆమె భర్త (జగపతి బాబు) శీనును దత్తత తీసుకుని అవినాష్(అఖిల్)గా పేరుమార్చి పెంచి పెద్దచేస్తారు.

అక్కడ జున్నుకూడా ప్రియగా పెద్దవుతుంది. ఇద్దరూ ఇద్దరినీ మరిచిపోరు.అలాంటి టైమ్‌లో ప్రియ జాడ తెలుస్తుంది అవినాష్‌కు. కానీ అంతలోనే ఆమె జాడ తెలిపే నెంబర్ వున్న ఫోన్‌ను ఎవరో కొట్టేస్తారు. ఇంతలోనే ప్రియ వేరేవిధంగా అవినాష్‌కు పరిచయం అవుతుంది.ప్రియే జున్ను అని అవినాష్‌కు తెలియదు. అవినాషే శీను అని ప్రియకు తెలియదు.

ఇలాంటి దాగుడుమూతల కథ చివరకు ఎలా ముగిసిందన్నది మిగిలిన సినిమా. 'హలో' సినిమా ఒక సెక్షన్ ఆఫ్ నచ్చుతుంది. రెగ్యులర్ ఆడియన్స్‌కు నచ్చదు. మామూలు కథను కాస్త క్రిటికల్ చెప్పడం, అలా చెప్పడంలో తనదైన స్టయిల్ చూపించడం దర్శకుడు విక్రమ్‌కుమార్ పద్ధతి.



సినిమా అరంభం నుంచి చివరివరకు ఓ కొత్త పంథాలో సాగుతుంది. చైల్డ్ ఎపిసోడ్‌లు వచ్చినప్పుడు రంగుల హరివిల్లు నేపథ్యంలో స్లో మోషన్‌లో కురుస్తున్న వానజల్లు మాదిరిగా ఉంటుంది.

పెరిగి పెద్దయిన హీరో ఎపిసోడ్ సునామీమాదిరిగా సర్రున దూసుకుపోతూవుంటుంది. చిన్నప్పటి ఎపిసోడ్‌లు, హీరో పెద్దయ్యాక తల్లిదండ్రుల పార్ట్ అన్నీ ఎమోషనల్‌గా కనెక్ట్ కావడానికి ప్రయత్నించాల్సినవి. మిగిలిన ఎపిసోడ్‌లు యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ల మాదిరిగా ఉంటాయి.

కానీ రెండింటికీ సింక్ కాదు. ఆ సంగతి తెలిసీ దర్శకుడు అదే దారిలో వెళ్ళాడు. సినిమా తొలిసగం గంటలోపే వుంటుంది. ఇందులో చైల్డ్ ఎపిసోడ్‌నే ఎక్కువ సమయం తీసుకుంటుంది.

అసలు సినిమా అంతా ముందు ఉందనే భావంతో మళ్ళీ లోపలకు వస్తాడు. తొలిసగం పూర్తై మలిసగం ప్రారంభమయిన పదినిమిషాలకు కానీ కథానాయిక కథలోకి రాదు. అక్కడినుంచి కాస్త ఆసక్తికరంగా ఉంటుంది. కానీ సినిమాకు సరైన క్లయిమాక్స్ కాదనిపిస్తుంది. కేవలం డెస్టినీకి వదిలేయడంవల్ల.

దాంతో అంతవరకు నడిపిన తతంగం అంతా కేవలం సినిమాకోసమే అనిపిస్తుంది. సో, ద్వితీయార్థంలోని రెండో సగం సాగినట్లు అనిపిస్తుంది. ఈ సాగదీతవల్ల హీరో హీరోయిన్ కలిసిపోగానే వాళ్ళకన్నా ఎక్కువగా ప్రేక్షకుడే రిలీఫ్ అవుతాడు.

అప్పుడు మళ్ళీ ప్రేక్షకులు రెండు వర్గాలుగా చీలిపోతారు. సింపుల్ కథే అయినా భలే తీశాడు కదా, ఎమోషన్లు బాగా పండాయి కదా? అని కొందరు.

ఏముంది? ఇందులో? ఈ కథను నిర్మాతగా నాగార్జున ఎలా ఓకె చేశాడు? విక్రమ్‌కుమార్ దగ్గర కూడా కథలు కరువైపోయాయా? ఇలాంటి కామెంట్లు వినిపిస్తాయి. కాస్త గట్టిగా ఆలోచిస్తే రెండో వాదన కూడా అంత కొట్టిపారేయలేం.

ఎందుకంటే విక్రమ్ కె కుమార్‌లాంటి దర్శకుడు లాజిక్‌లు గాలికి వదిలేసి, డెస్టినీ అనేదాన్ని అడ్డంపెట్టుకుని, కథ కాకుండా కేవలం కథనాన్ని నమ్ముకుని సినిమా తీయడం ఏమిటి? పైగా సినిమాలో సరైన విలనిజం లేదు. వినోదం లేదు. ఆ రెండూ మైనస్‌లే అని అనుకోకతప్పదు.

ఇలా రెండురకాల అభిప్రాయాలను పోగుచేసుకునే 'హలో' సినిమాలో హీరోగా అఖిల్ మెరుగయిన ప్రదర్శనే అందించాడు. హీరో అంటే డ్యాన్స్‌లు, పాటలు, ఫైట్లు. అవన్నీ బాగానే చేశాడు. ఎమోషన్లు వీలైనంత పండించాడు. కొత్త అమ్మాయి కళ్యాణి క్యూట్‌గా ఉంది. బాగా చేసింది. మిగిలినవారు ఓ.కె.


సినిమా సాంకేతికంగా చాలా ఉన్నతంగా ఉంది. వినోద్ సినిమాటోగ్రఫీ చాలా అద్భుతంగా ఉంది. అనూప్ సంగీతం కూడా బాగుంది. నేపథ్య సంగీతం మీద కాస్త గట్టి కసరత్తే చేశాడు. మొత్తంమీద చూసుకుంటే, ఇష్క్, మనం రేంజ్ సినిమా కాదు హలో.

ఇదోరకం. ఇది అందరికీ నచ్చేది కాదు. అలా అని వచ్చి మెచ్చేవారికి లోటూ ఉండదు.

ప్లస్‌పాయింట్స్...
కథనం, రిచ్‌నెస్, హీరో, హీరోయిన్లు

మైనస్‌పాయింట్స్...
కథ

పంచ్‌లైన్
హలో... సిగ్నల్ కాస్త వీక్ ◆



స్పోర్ట్స్‌పై ప్రీతి

సినిమాలకంటే ముందు సయామీఖేర్‌కు స్పోర్ట్స్ అంటే అమిత ప్రీతి. బాడ్మింటన్ కోర్టులో గంటల కొద్దీ సమయాన్ని గడిపేసేది.

"నా కాలేజీ రోజులదాకా క్రికెట్, బాడ్మింటన్ ప్రొఫెషనల్‌గా ఆడేదాన్ని. ఇండియన్ ఉమెన్ క్రికెట్ టీమ్ సెలక్షన్‌కు కూడా పిలిచారు. కాని అప్పటికే నటన వైపునకు దృష్టి మళ్ళిపోయింది. స్పోర్ట్స్ స్టార్ బయోపిక్ చేయాలన్నది నా కోరిక" అని చెప్పింది. ◆

ఎలా ఆడుతున్నాయి?

- సినిమాకు డివైడ్ టాక్ వచ్చినా, కలెక్షన్లు కుమ్మేశాయి 'ఎమ్‌సిఎ'కు. తొలిరోజు తొమ్మిది కోట్ల వరకు వసూళ్ళు సాగించింది. ఓవర్‌సీస్‌లో కూడా తొలి రెండురోజులు మంచి ఫలితాలు నమోదు చేసింది. 'ఫిదా' తరువాత సాయిపల్లవి క్రేజ్ అలా వుంది మరి.
- అఖిల్ రెండో సినిమా 'హలో' కూడా ఈ వారమే థియేటర్లలోకి వచ్చింది. విక్రమ్‌కుమార్‌కు వున్న క్రేజ్‌కారణంగా ఓపెనింగ్స్ బాగానే వచ్చాయి.
- ఇయర్ ఎండింగ్‌లో కూడా రెండు సినిమాలు వున్నాయి. ఆ తరువాత క్రేజీ, భారీ సినిమాల తాకిడి మొదలవుతుంది.

చివరి రోజుల్లో...



రొనాల్డ్ రాస్
(1857-1932)

చలిజ్వరం అని మనం పిలుస్తాం... దానిని 'మలేరియా జ్వరం' అంటారు ఇంగ్లీషు వాళ్ళు.జ్వరం లక్షణం చూసి దానిని చలిజ్వరం అన్నారు మనవాళ్ళు. ఇంగ్లీష్‌వాళ్ళు మలేరియా అని ఎందు కన్నారో తెలుసా... అది చెడుగాలివల్ల వచ్చే జ్వరం అని అనుకోవటంవల్ల.

ఒక ప్రత్యేక ఋతువులో గాలి మారుతుంది కాబట్టి ఆ సమయంలో ఆ జ్వరం వస్తుంది కాబట్టి మాల్ = చెడు,ఎయిర్= గాలి అనే రెండు పదాలను కలిపి 'మలేరియా' అన్నారు. అస్సలు అర్థంలేని పేరు పెట్టి దానిని స్థిరపరచిన నేర్పరులు ఇంగ్లీషువారు.

ఆ జ్వరానికి, గాలికి సంబంధంలేదని మనవాళ్ళకు తెలుసు, ఇంగ్లీషువారికీ తెలుసు.ఆ జ్వరం ఏదో ఒక కీటకం కుట్టటంవల్ల వస్తుందని అనుకునేవారు కాని ఆ కీటకం ఏదో సరిగా తెలియదు.

ఆ సమయంలో అది దోమ కుట్టటంవల్ల వచ్చే జ్వరం అని ఇండియన్ మెడికల్ సర్వీస్‌లో పనిచేస్తున్న బ్రిటీష్ డాక్టర్ రొనాల్డ్ రాస్ కనిపెట్టాడు.

అదికూడా పరాన్నజీవులనే దోమ తాను పీల్చిన రక్తంతో తీసుకువెళుతున్నదని,దోమ శరీరంలో మలేరియా పరాన్న జీవి తన జీవిత చక్రం పూర్తిచేసుకుంటున్నదని ఆయన చెప్పాడు.

అయితే ఆయన కనుక్కున్నది పక్షుల్లోని పరాన్న జీవిగురించి అని, మనుషులలోని పరాన్న జీవిగురించి కాదని, అందుకని ఆయనకు మలేరియా జ్వరపు వైద్యం కనుక్కున్న ఖ్యాతి ఇవ్వకూడదని వాదించిన వారు ఆ రోజుల్లో లేకపోలేదు.

అటువంటి మాట వినటమే రొనాల్డ్ రాస్‌కి ఇష్టం వుండేది కాదు. మొత్తం ఖ్యాతి తనదేనని వాదించేవాడు. కాదన్నవారిమీద విరుచుకుపడేవాడు. నిజానికి ఆయన కనుక్కున్న మలేరియా పరాన్న జీవి పక్షులదని, మనుషులకు సంబంధించిన మలేరియా పరాన్న జీవిత చక్రం ఇటలీకి చెందిన వైద్యుడు జియోవాని గ్రాసిదని 1897లో రుజువైంది.

1902లో నోబెల్ బహుమతి కమిటీ సమావేశమైనప్పుడు ఈ సందేహమే కమిటీకి కలిగింది. వైద్య శాస్త్రంలో నోబెల్ బహుమతి రాస్‌కి ఇవ్వాలా, గ్రాసీకి ఇవ్వాలా అన్న మీమాంసలో వున్న కమిటీమీద రొనాల్డ్ రాస్ విమర్శలు గుప్పించాడు. గ్రాసికి అనవసరపు ఖ్యాతి ఇస్తున్నారని,గ్రాసి పెద్ద మోసగాడు, తన పరిశోధనను అనుకరించి ఫలితాలు ప్రకటించాడుఅంటూ బహిరంగంగా విమర్శించాడు.

ఒక దశలో రొనాల్డ్ రాస్,గ్రాసికి సంయుక్తంగా బహుమతి ఇద్దామనుకున్న కమిటీ రొనాల్డ్ రాస్ నోటిదడికి మరో సభ్యుడిని అదనంగా పిలిచి బహుమతి ఎవరికి ఇవ్వాలో నిర్ణయించమని ఆ కొత్త సభ్యుడికి అప్పగించారు. ఆయన్ని రొనాల్డ్ రాస్ ప్రభావితం చేసి తనకు అనుకూలంగా మలచుకుని 1902 మెడిసిన్ నోబెల్ బహుమతిని సొంతం చేసుకున్నాడు.

బ్రిటన్‌కి ఆవలపుట్టి నోబెల్ బహుమతి గెలుచుకున్న తొలి ఇంగ్లండ్ పౌరుడు రొనాల్డ్ రాస్ అన్నది నాటి మీడియా.

అవును...రొనాల్డ్ రాస్ 1857 మే 13న భారతదేశంలోని అల్మోరాలో పుట్టాడు. రాస్ ఇంగ్లాండ్ వెళ్ళి చదువుకున్నాడు.

తండ్రివల్ల మెడిసిన్‌లో చేరి 1879లో మెడిసిన్ పూర్తిచేసి 1881లో ఇండియన్ మెడికల్ సర్వీస్‌కి ఎంపికై తిరిగి భారత్ వచ్చాడు రొనాల్డ్ రాస్.

బ్రిటన్‌కి ఆవల పుట్టి నోబెల్ బహుమతి గెలుచుకున్న తొలి ఇంగ్లండ్ పౌరుడు రొనాల్డ్ రాస్ అన్నది నాటి మీడియా. అవును... రొనాల్డ్ రాస్ 1857 మే 13న భారతదేశంలోని అల్మోరాలో పుట్టాడు.

రాస్ ఇంగ్లాండ్ వెళ్ళి చదువుకున్నాడు. తండ్రివల్ల మెడిసిన్‌లో చేరి 1879లో మెడిసిన్ పూర్తిచేసి 1881లో ఇండియన్ మెడికల్ సర్వీస్‌కి ఎంపికై తిరిగి భారత్ వచ్చాడు. కాని అతనికి బాగా ఇష్టమైంది సంగీతం, కవిత్వం, పెయింటింగ్ రచనలు చేసేవాడు.

పలు నవలలు రాశాడు. పాటలు రాసి ట్యూన్ కట్టేవాడు. మాథమాటిక్స్ బాగా వచ్చు. తాను కనుక్కున్న జీవశాస్త్ర అంశాలకు ఆ రోజుల్లోనే మాథమాటికల్ మోడల్స్ తయారుచేసేవాడు.

చెన్నపట్నం, బెంగళూరు, సికిందరాబాద్, కలకత్తా వంటి ప్రదేశాలలో పాతికేళ్ళు పనిచేసి, ఇండియన్ మెడికల్ సర్వీస్‌కి రాజీనామా చేసి 1899లో బ్రిటన్‌కి వెళ్ళిపోయి మెడికల్ కాలేజీలో అధ్యాపకుడయ్యాడు. పరిశోధనలు మలేరియా జ్వరంమీదే.

బ్రిటీష్ దళాలతోపాటుగా మలేరియా జ్వర ప్రాంత ప్రదేశాలకు వెళ్ళి శాంపుల్స్ తీసుకునేవాడు. అలా సైనికదళాలతో వెళుతుండగా తొలి ప్రపంచ యుద్ధం మొదలైంది.

ఆ యుద్ధంలో ఆయన ప్రయాణంచేస్తున్న నౌక మీద టార్పెడో ప్రయోగం జరగ్గా దాదాపుగా ప్రాణాలు పోయే పరిస్థితినుండి తప్పించుకున్నాడు.

తన పరిశోధనలన్నింటినీ కలిపి 'ప్రివెన్షన్ ఆఫ్ మలేరియా' అనే పుస్తకాన్ని 1910లో ప్రచురించాడు. మాథమాటికల్ మోడల్స్‌లో ప్యూర్, అప్లైడ్ మాథమాటిక్స్‌లోనూ దిట్ట అనిపించుకున్నాడు. రాస్‌ని పరిశోధకుడిగా ఇష్టపడేవారు. కాని వ్యక్తిగా ఇష్టపడేవారు కాదు. అదే ఆయన వ్యక్తిగత జీవితానికి ఇబ్బందిగా తయారైంది. ఆయన్ని కదిలించాలంటే భయం.

తనకు పోటీ అనుకున్న గ్రాసీ వంటివారిని చిన్నబుచ్చుతూ వ్యాసాలు రాస్తుండేవాడు.

లివర్‌పూల్ స్కూల్ ఆఫ్ ట్రాపికల్ మెడిసిన్‌లో ఉత్తమ స్థానంలో వుండేవాడు. కాని ఎప్పుడు ఎవరితో ఒకరితో కయ్యం.అదేమిటని ప్రశ్నిస్తే నేను రాజీనామా చేస్తా అని బెదిరించేవాడు. అతనిలోని పరిశోధకుడి కోసం రొనాల్డ్ రాస్‌ని భరించారు.

కాని అప్పటికే రెండుసార్లు రాజీనామా చేశాడు. మళ్ళీమళ్ళీ అదే బెదిరింపులు చేస్తున్నాడు. ఆ బెదిరింపులు భరించలేకపోయింది ఇన్‌స్టిట్యూట్.

చివరికి రొనాల్డ్ రాస్‌ని భరించలేమని ఆయన్ని బలవంతంగా బయటకు పంపించింది. కుటుంబ జీవితంలోనూ ఏ కారణంచేత నా అంతగా ఆనందంగా వుండేవాడు కాదు.ఆయనకు ఇద్దరు కూతుళ్ళు, ఇద్దరు కొడుకులు.

ఒక కొడుకు చిన్నవయసులోనే మరణించాడు. కాని ఒక కూతురు 1925లో మరణించింది.

ఆ తర్వాత ఆయన పేరును ఒక ఆసుపత్రికి పెట్టినా రొనాల్డ్ రాస్ మానసికంగా ఆనందంగా లేడు. తన ప్రవర్తనే తనకు కష్టాలు తెస్తున్నాయని అంగీకరించేవాడు కాదు.

ఆర్థిక సమస్యల దృష్ట్యా, తోటి పరిశోధకులను బెదిరిస్తూ తన పరిశోధనా పత్రాలను అమ్ముతున్నట్టు ప్రకటించి, ఒకామెకు రెండువేల పౌండ్లకు అమ్మాడు. కాని వాటిని బ్రిటీష్ మ్యూజియం, లైబ్రరీవారు ప్రదర్శనకు అంగీకరించకపోవటంతో రొనాల్డ్ రాస్ అహం మరింత దెబ్బతిన్నది.

అలా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలోనే భార్య రోస 1931లో మరణించింది. ఆ తర్వాత సంవత్సరంలోపే ఆరోగ్యం క్షీణించింది. దానికితోడు ఆస్త్మా సమస్య ఏర్పడింది.

అనారోగ్యంతో తన పేరు పెట్టిన ఆసుపత్రిలోనే చేరాడు. తన పేరువైపు అలా చూసుకుంటూ ఆసుపత్రిలోకి వెళ్ళిన రొనాల్డ్ రాస్ తిరిగి ప్రాణాలతో బయటకు రాలేదు.

1932 సెప్టెంబర్ 16న మరణించేసరికి ఆయన వయసు 75 సంవత్సరాలు. మానవ సంబంధాలు సక్రమంగా లేక, తన మేధస్సును సరిగా పంచక అలా ఒంటరివాడై, ఒంటరి జీవితంతో లోకం వదిలి వెళ్ళిన 'మలేరియా వీరుడు' రొనాల్డ్ రాస్.

ఈ శీర్షిక మీదే

ఉత్తమ ప్రశ్న-సమాధానం

ఉత్తమ ప్రశ్నకు ₹500
ప్రతి ప్రశ్నకు ₹300 బహుమతి

* పి.యోబు, ముదునూరు
  సిరా?
  'సి'ద్ధాంతం చేయుగలదు,
  'రా'ద్ధాంతం చేయుగలదు.

* జి.ఎస్.శ్రీనివాసరావు, విజయనగరం
  చమత్కారి స్టూడెంట్?
  'ఎక్కువగా మాట్లాడితే పళ్ళురాల గొడతా' అని టీచరంటే 'మీరు చెట్టు ఎక్కలేరు సార్!' అనేవాడు.

* ఎస్.ఎస్.చంద్రబోస్, విశాఖపట్నం
  సేల్స్‌మెన్' పోస్ట్ 'ఇంటర్వ్యూ'లో 'అబద్ధాలు' చెబుతున్నట్టు 'గ్రహిస్తే' ఏం చేస్తారు?
  వెంటనే ఉద్యోగం ఇచ్చేస్తారు.

* కె.కిషోర్‌బాబు, కాటేపల్లి
  మనిషి ఎప్పుడు బిజీగా వున్నట్టు?
  నవ్వడానికి టైమ్ లేనప్పుడు.

* పి.యోబు, ముదునూరు
  రైతు?
  వ్యవసాయ 'పండి'తుడు.

* ఎ.అశోక్‌కుమార్, హైదరాబాద్
  తండ్రికి తగ్గ తనయుడు?
  'నిన్ను హాస్టల్‌లో వేస్తా' అంటే, 'నిన్ను వృద్ధాశ్రమంలో వేస్తా' అనేవాడు.


* కె.ఎస్.శ్యామ్‌ప్రసాద్, విశాఖపట్నం
  అబద్ధం ఎక్కడుంది?
  'లై'ఫ్‌లో.

* ఎ.అశోక్‌కుమార్, హైదరాబాద్
  గొప్ప నటులు?
  అస్సలు గొడవపడని భార్యాభర్తలు.

* ఎస్.ఎస్.చంద్రబోస్, విశాఖపట్నం
  సుఖమెప్పుడు?
  'కష్ట'పడడానికీ 'సుముఖం'గా ఉన్నప్పుడు.

* జి.వి.మురళీమోహన్, ముచ్చుమిల్లి
  'కత్తిలాంటి' అబ్బాయికు ఎలాంటి అమ్మాయి కావాలి?
  'పండు'లాంటి అమ్మాయి.

ఈ కార్టూన్ మీదే



B హ్యాపీ

భార్యాభర్తలు గొడవపడుతుండగా ఫోన్‌మోగింది. ఫోన్ తీసుకుని భర్త ఎవరితోనో మాట్లాడుతున్నా ఆమె ఏవేవో అరుస్తోంది.

ఎంతసేపటికి ఫోన్ పెట్టటంలేదని "ఎవరు అవతల?" అని అరిచింది భార్య.

"ఎవరో... అది చేపల మార్కెటేనా అని అడుగుతుంటే ధరలు చెపుతున్నా..." అన్నాడు భర్త.

హఠాత్తుగా తలకిందికి దించి కళ్ళు గట్టిగా మూసుకున్నాడు బస్‌లో ఒక ప్రయాణీకుడు.

"ఏమైంది ఏదైనా అనారోగ్యమా!" అని పక్క ప్యాసింజర్ అడిగితే "అబ్బే ఆడవాళ్ళు నిలబడి ప్రయాణం చేస్తుంటే చూడటం నాకిష్టం వుండదు" అందుకని కళ్ళు మూసుకుంటున్నా.

నిన్న క్లాస్‌కి రాలేదేం.

మా అన్నయ్య పెళ్ళికి వెళ్ళా టీచర్.

ఎవర్ని పెళ్ళిచేసుకున్నాడు మీ అన్నయ్య.

ఓ అమ్మాయిని టీచర్.

ఏడ్చినట్టుంది... అమ్మాయిని కాక ఎవర్ని చేసుకుంటాడు! మరో అబ్బాయిని ఎవరైనా చేసుకుంటారా! అంది టీచర్.

ఎందుకు చేసుకోరు టీచర్... మా అక్క అబ్బాయినేకదా చేసుకుంది.

ఇలాగే తాగటం కొనసాగిస్తే నీకు చెవుడు వస్తుంది అని హెచ్చరించాడు వైద్యుడు.

"అయితే ఇక మానేస్తారా" అడిగింది భార్య.

"అబ్బేలేదు.నేను వినేవాటికన్నా...తాగేదే మెరుగు" అంటూ బాటిల్ అందుకున్నాడు సుందరం.

వాకింగ్‌లో ఎవరికి నమస్కారం చేసినా చెయ్యక పోయినా ఒకరికి మాత్రం వంగి మరీ నమస్కారం చేస్తుంటాడు గోవింద్.

ఏమిట్రా ఆయన ప్రత్యేకం అని స్నేహితుడు అడిగితే మా ఆవిడ నోరు కొద్దిసేపు అయినా మూయించ గలిగిన డెంటిస్ట్ రా ఆయన... ఆ గౌరవం కొద్దీ...

ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ప్రకాశంపంతులు ప్రభుత్వం పతనం చెయ్యటంలో కళా వెంకట్రావు కుట్రలగురించి కాంగ్రెస్ పార్టీ హైకమాండ్‌కి వివరిస్తూండగా సర్దార్ పటేల్ జోక్యంచేసుకుని "వెంకట్రావు మీ శిష్యుడే కదా" అని చురక అంటించాడు.

వెంటనే ప్రకాశంపంతులు "అవును నా శిష్యుడే... అందుకే బతికుండగానే నన్ను పాతిపెట్టాడు. ఇప్పుడు మీ శిష్యుడయ్యాడు...మిమ్మల్ని ఆ భగవంతుడే కాపాడాలి" అనేసరికి పటేల్ ముఖం మాడిపోయింది.

బి.సి.రాయ్ ప్రముఖ వైద్యుడు, రాజకీయవేత్త, బెంగాల్ ముఖ్యమంత్రి కూడా. ఆయన్ని ఒకసారి మెడికల్ కాన్ఫరెన్స్‌లో మనిషి చచ్చిపోయాడని మీరెలా గుర్తిస్తారు అని అడిగారు ఎవరో.

ఏముంది... మగవాడికైతే గుండె ఆగినప్పుడు, మగువలకైతే నాలుక ఆడటం ఆగిపోయినప్పుడు అని చమత్కరించాడు బి.సి.రాయ్.

మీ నైజాన్ని అర్థంచేసుకుని, ఆ నైజానికి సరిపోయే కర్తవ్యాన్ని ఎంచుకొని, దానికే అంటిపెట్టుకొని పనిచేయండి.



ఇప్పుడు పొందండి
సిని తారలలాంటి
మెరుపుదనం
Minissha Lamba
మినిషా లాంబా
బాలీవుడ్ నటి మరియు
వి-జాన్ సాఫ్రాన్ ఫెయిర్‌నెస్ క్రీమ్ యూజర్
VI-JOHN
WOMEN
SKIN FAIRNESS CREAM
WITH SAFFRON
NEW
SAFFRON & gold
FAIRNESS CREAM
ALSO AVAILABLE IN : REGULAR & ADVANCE (50G.)
in technical collaboration with
CELLULE BLANC
ICHIMARU PHARCOS JAPAN
సిని తారలలాంటి చర్మం, సిని తారలలాంటి మెరుపుదనం.

SWATI SAPARIVARA PATRIKA. PRINTED AT ANIL SWATI PRESS AUTONAGAR VIJAYAWADA
RNI 38008 / 1984 REGD NO.VJ / 025 / 2015-17 L.NO.PMG/VJA/PWPP/2/2015-17